భారతి

సాహిత్య మాసపత్రిక

జనవరి 1984



వ్యవస్థాపకులు

దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు

భారతి

మాసపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938-1972)

జనవరి 1984

సంపుటము : 61 సంచిక : 1

విడిపత్రిక వెల నాలుగు రూపాయలు




కళా ప్రపూర్ణ, దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

స్వ విష యం

భారతి మొదటి సంచిక వెలువడి అరవయి ఏళ్లు దాటుతోంది. రజతోత్సవ సంచికా, స్వర్ణోత్సవ సంచి మదరాసునుంచే వెలువడ్డాయి. షష్టిపూర్తి విజయవాడలో జరుగుతోంది! సాహిత్య పత్రికలకి ఒకప్పుడు ఉ ఆదరణ ఇప్పుడు లేదనే అనాలి. అయినాసరే, భారతి – ఈ మధ్య కొన్ని నెలలపాటు ఆగిపోయినప్పుడు తప్ప – చేస్తూ వచ్చిన సాహిత్యసేవ బాగానే కొనసాగుతూ వచ్చింది. చదివేవారూ, రాసేవారూ తమ చేయూత నివ్వకపోయినట్లయి ఇదికూడా వీలయ్యేదికాదు! భారతియ భాషల సంగతి అలాఉంచి, ఇంగ్లీషు సంగతి తీసుకుంటే, ఆ భాషలోను సాహిత్య పత్రికలు అనతగినవి ఇంచుమించు లేనట్లే లెక్క. ఇంగ్లాండులోనూ, అమెరికాలోనూకూడా ఇవి క్షీణిం పోయాయి. రాజకీయ సంస్థల సబ్సిడీలతో కొన్ని ఎలాగో నడుస్తున్నాయి. సాహిత్య పత్రికలు ఎందుకు నిలవలే పోతున్నాయో తెలుసుకోవటానికి ''న్యూయార్క్ టయిమ్స్'' పత్రికవారు ఒక 'సర్వే' కూడా జరిపించి చూశారుట వారి సమీక్ష ఫలితాలు ఆశ్చర్యం కలిగించే వివరాలని వేటినీ తెలిపిఉండటానికి వీలులేదు కాని పాశ్చాత్య దేశాలలోకన్నా కనీసం అమెరికా, ఇంగ్లాండులలోకన్నా – భారతదేశంలోనే, అందులోనూ ఆంధ్రదేశంలోనే సాహిత్య పత్రికలకి ఎక్కు ఆదరణ లభిస్తోందని మాత్రం అనుకోవాలి! భారతిని వెలువరించటం ఈ సంస్థకి చాలా కష్టంగా ఉంటోంది ఎంత కష్టంగాఉన్నా ఇంతకాలం ఎలాగో భారతి ప్రచురణని కొనసాగిస్తూనే ఉన్నాము. ఏమాత్రం వీలుఉన్నా భారతిని నడపాలనే అనుకుంటున్నాము! ఒకప్పుడు భారతిలో కథలూ, నవలలూ ఎక్కువగానే కనిపించేవి. ఎందుకోగాని భారతిలో వాటికి చోటుతగ్గింది. ఇది లోపం అయితే ఆ లోపాన్ని దిద్దుకుని భారతిలో వీలయినన్ని కథలనీ, నవలలనీ వేద్దామని నిశ్చయించుకున్నాము. ఈ సంచికలో రెండు నవలలు మొదలవుతున్నాయి. రెండు కథలు వేస్తున్నాము పాఠకులూ, రచయిత(త్రు)లూ ఎప్పటిలాగే భారతి అభివృద్ధికి తోడ్పడగలరని ఆశిస్తున్నాము. వారి ఆదరాభిమానాలకి మించిన రక్ష భారతికి ఉండలేదు!

విషయానుక్రమణిక

జనవరి 1984



కీ॥ శే॥ శివలెంక శంభుప్రసాద్ గారు
సంపాదకుడు 1938 – '72

శ్రీ బులుసు వేంకట రమణయ్య

అరవైయేండ్ల భారతి - నా యెరుకలో

ఆంధ్రుల అభిమాన సాహిత్య మాసపత్రిక 'భారతి'కి 1983 సం. డిసెంబరు నెలతో అరవై ఏండ్లు పూర్తి అయినాయి. అరవై ఏళ్లనుంచీ అవిచ్ఛిన్నంగా సాగుతూ ఉన్న ఈ రీతి పత్రిక తెలుగు దేశంలో మరొకటి లేదు. అసలు, సాహిత్య పత్రికల ప్రకటనయే తెలుగునాట కష్టసాధ్యమైనది. దానికి చందాదారులు ఎక్కువమంది ఉండరు. మార్కెట్టులో పెడితే కొనేవాళ్లుకూడా చాలాతక్కువే. ప్రతీ నెలా కొంత నష్టమే కలుగుతూ ఉంటుంది. అందువల్ల ఔత్సాహికులైన సాహిత్యాభిమానులు ఇలాటి పత్రికను కొద్ది పుటల్లో ప్రకటిస్తూఉన్నా, ఆ పత్రిక కొన్ని నెలతో, కొద్ది సంవత్సరాలలో మాత్రమే నిలిచి ఉంటుంది. అది ఆగిపోయాక "అయ్యో! ఆగిపోయిందే!" అని విచారించేవారేకాని ఉన్నప్పుడు ప్రోత్సాహం ఇచ్చేవారు అరుదు. ఇట్టి స్థితిలో "భారతి"ని అవిచ్ఛిన్నంగా - కష్టనష్టాలకోర్చి, కేవలం సాహిత్యాభిమానంతో నడుపుతున్న పత్రికాధిపతులనూ, సంపాదకులనూ మనం ఎంతైనా అభినందించవలసి ఉన్నది.

"భారతి" పుట్టుపూర్వోత్తరాలను గురించి చెప్పవలెనంటే-దాని పూర్వరంగాన్ని గురించి కొంత ప్రస్తావించవలసియున్నది.

దేశోద్ధారకులు - కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారికి పత్రికాప్రచురణపైని, జాతీయోద్యమంపైని, ప్రజాసేవపైని ఎలాటి ప్రగాఢమైన ఆసక్తి ఉన్నదో, సాహితీరంగంపైని కూడా అలాటి ఆసక్తి ఉండినది. ఆయన స్వయంగా గొప్ప రచయిత, పరిశీలకులు కావడంకూడా దానికి కారణం కావచ్చును.

ఆంధ్రవారపత్రిక బొంబాయినుంచి మద్రాసునకు వచ్చి, కొద్ది కాలంలోనే దినపత్రిక కూడా ప్రకటితమై తెలుగువారిలో పత్రికా పఠనా సక్తిని పెంపొందింపజేసింది. ప్రజలలో పెక్కు రంగాలలో ప్రబోధాన్ని కలిగించింది. పంతులుగారు సారస్వత విషయాలను, కవితలను ప్రకటిస్తూ రచయితలకు ఎక్కువ ప్రోత్సాహాన్ని కలిగించారు. ప్రతి వారం ప్రత్యేకంగా "సారస్వతానుబంధం" ప్రకటించేవారు. అంతేకాదు. ప్రతి ఉగాదికీ వందలకొలది పుటలతో "సంవత్సరాది సంచిక" లను పెక్కు ఛాయా చిత్రాలతోనూ, చిత్రాలతోనూ ప్రచురించేవారు. ప్రథమ ప్రపంచ మహాసంగ్రామం ప్రారంభమై, ముమ్మరంగాఉండి, తెల్ల కాగితం దొరకని కాలంలోకూడా ఎర్ర కాగితంపైనే సంవత్సర సంచికలు వచ్చేవి.

కవి, పండితుల ప్రార్థనపయి పంతులుగారు వారు చెప్పి గ్రంథాల ముద్రణచేయించి ఎంతో తోడ్పడేవారు. మానవల్లి-రామకృ కవిగారు, పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు, వంగూరి సుబ్బారా గారు అట్టి సహాయం పొందినవారే! వంగూరివారిచేత శతక వాఙ్మ చరిత్ర వ్రాయించి ప్రకటించడమే కాకుండా విలువైన వృషాధి శతకం, దేవకీ నందన శతకం మొదలైన శతకాలను పంతులుగా తమ అమూల్యమైన పీఠికలతో ప్రకటించారు. సుప్రసిద్ధ విద్వత్కవి రేణ్యులు వేటూరి ప్రభాకరశాస్త్రిగారిచేత బసవపురాణాని పరిష్కరింపజేసి, వారి విపులపీఠికతో చక్కగా ముద్రిం ప్రకటించారు. ఇట్టి సాహిత్యాభిమానమే పంతులుగారిని 'భారతీ పత్రికా ప్రకటనకు ప్రోత్సహించినది.

1923లో పంతులుగారి సంకల్పం కార్యరూపం పొందినద సర్వాంగసుందరంగా, సచిత్రంగా రమారమి 200 పుటలు, క్రౌన్ 1/ సైజులో సాహిత్య పత్రికను ప్రకటించడానికి గట్టి ప్రయత్నా జరిగాయి. ఆయన సుప్రసిద్ధ విద్వత్కవి వరేణ్యులు, విమర్శకులు శాసన పరిశోధకులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి సలహాలన తీసుకుని పత్రికకు రూపురేఖలు నిర్ణయించారు. ప్రముఖులకు వ్రాసి చక్కని వ్యాసాలు తెప్పించారు. పత్రికను 1924 జనవరినుం ప్రారంభించాలని అనుకున్నా, 1923 డిసెంబరు మూడవ వారాని ముద్రణ పూర్తి అయింది.

అవి అసహాయోద్యమం ముమ్మరంగా సాగుతున్న రోజులు ఆ సంవత్సరం కాంగ్రెస్ మహాసభ కాకినాడలో జరపడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. జాతీయవాదులు, అసహాయోద్యమ నాయకులు, గాంధీమహాత్ముని ఆదరాభిమానాలకు పాత్రులూ అయిన పంతులుగారు 1923 డిసెంబరు చివర జరిగే ఆ మహాసభల సంద ర్భంగా ఏర్పడిన ఎగ్జిబిషన్‌లో "భారతి" ప్రథమ సంచికను ఆవిష్క రింప సంకల్పించుకొని, అనుకొన్న ప్రకారం జరిగించారు. ఆ సంగతి నాకు మరికొన్ని రోజులకు తెలిసింది. పండుగ సెలవులు ముగిసి,

క్కి వచ్చిన తర్వాత 1924 జనవరి మూడోవారంలో - ఒక సల్ తరగతి విద్యార్థి చేతిలో "భారతి" తొలిసంచికను చూచాను. ని, అటువంటి పత్రిక తెలుగులో వస్తున్నందుకు పరమానందభరితు నాను. ఆ విద్యార్థి మూలంగానే "భారతి" కాంగ్రెస్ ఎగ్జిబిషనులో ర్శించబడిన సంగతీ. దానిని చూచినవారందరూ ఆశ్చర్యాన్ని దించిన సంగతీ తెలిసింది.

ప్రతీనెలా 7 వ తేదీని ప్రకటింపబడే 'భారతి' 8 వ తేదీ యంకాలానికి అందేది. పోస్టుమేను తీసుకొని వస్తే-రాత్రి ఆరు టితేనే గాని మాకు అందదు. అందువల్ల కాలేజీ మూయగానే రెండు ళ్లకు పైచిలుకు దూరంలో ఉన్న పెద్దపోస్టాఫీసుకు వెళ్లి, అక్కడనే బీట్‌పోస్టుమేన్ వద్దనుంచి దానిని తీసుకునే సంఘటనలు ఇప్పటికీ రపునకు రాలేదు. ప్రభాకరశాస్త్రిగారి వంటి మహావిద్వాంసుల శాసన రిశోధనలు, వ్యాసాలు, కథలు, ఖండకావ్యాలు, పంతులుగారి ంపాదకీయాలు విద్యార్థుల మైన మమ్మల్ని ఎంతో ఆకర్షించేవి.

"భారతి" రాకపూర్వమే నా చిన్న చిన్న వ్యాసాలు, పద్యాలు ంధ్రపత్రిక సారస్వతాను బంధంలో పడుతూఉండేవి. ("'భారతి' లో ాడా నా వ్యాసాలు పడితే బాగుంటుంది. అయితే, అందులో నా ంటి వారికి స్థానం ఉంటుందా ?" అని అనుకునేవాడను. ఏమంటే- ారతిలో పడే వ్యాసాలు, కథలు మున్నగునవి వేటూరివారు, మానవల్లి ామకృష్ణకవిగారు రచించినవే. 'భారతి' లో వ్యాసం పడితే - ఆ వ్యాసకర్తకు సాహితీరంగంలో గౌరవం లభించేది. కలకత్తానుంచి శ్రీ రామానందచటర్జీ సంపాదకత్వాన ఇంగ్లీషులో వెలువడే "మాడరన్ రివ్యూ" కు ఉన్నంత గొప్పపేరు "భారతి" కి వచ్చింది. అంతకు ముందు కౌతా శ్రీరామశాస్త్రిగారి సంపాదకత్వాన వస్తున్న "శారద" సాహిత్యమాసపత్రికకు కొంత ప్రచారం ఉండేది. 'భారతి' రాగానే దాని ప్రచారం తగ్గి, కొద్దికాలంలోనే నిలిచిపోయింది. 'భారతి' కి నా ఉత్సాహం ప్రోత్సహించగా కొన్ని చిన్న వ్యాసాలను పంపడమూ, అవి ప్రచురించబడడమూ జరిగేది. కొన్ని రోజులయాక ఒకనాడు నేను ప్రిన్సిపలు గారి క్లాసులో ఉండగా పోస్టుమేన్ రు. 30/-ల మని యార్డరు తెచ్చి యిచ్చాడు. నాకు మనియార్డరు పంపేవారుగాని, పంపినా అంత మొత్తం పంపేవారుగాని ఎవ్వరూ లేరు. నాకు ఆశ్చర్యం కలిగింది. పంపినవారి చిరునామా చూడగా "భారతి" సంపా దకులని ఉన్నది. "భారతి" పత్రిక నుండి పారితోషికం పొందిన నన్ను సహాధ్యాయులూ, మిత్రులూ అభినందించారు.

తెలుగు పత్రికలు వ్యాసాలను ప్రకటిస్తాయే తప్ప వ్యాసకర్త లకు పారితోషికం ఇవ్వడం నే నెరగను. ఆ పద్ధతిని పంతులుగారే ప్రవేశపెట్టి, అందరికీ మార్గదర్శులైనారు. వారి ఔదార్యం సాటిలేనిది.

1933 మధ్యకాలంలో నేను ఉద్యోగం అన్వేషిస్తూ మద్రాసు వచ్చాను. ఒకయేడాదికొంత శ్రమపడినా, తర్వాత స్థిరమైన ఉద్యోగం దొరకడం వల్ల అక్కడనే స్థిరపడిపోయాను. అవకాశం ఉన్నప్పుడల్లా ఆంధ్రపత్రిక ఆఫీసుకు వెళ్లి 'భారతి' సంపాదకులను కలుసుకునే వాడను. అప్పుడు ఆ పత్రికను గురించిన వివరాలు కొన్ని తెలుసు కున్నాను.

పంతులుగారు, ప్రారంభంలో 'భారతి' సహాయ సంపాదకులుగా తమ 'ఆంధ్రపత్రిక'లో పనిచేస్తున్న బసవరాజు వెంకట అప్పారావు గారిని నియమించారు. కాని, అప్పారావుగారు కొద్దికాలం మాత్రమే పనిచేశారు. మల్లంపల్లి సోమశేఖరశర్మగారు సమర్థులయినా, ఆయనను పంతులుగారు వేరొక పనిలో నియమించడంవల్ల శర్మగారు "భారతి"లో పనిచేయడం కుదరలేదు. చాలాఏళ్ల క్రిందటి కొమర్రాజు వెంకట లక్ష్మణరావుగారు విజ్ఞాన చంద్రికా గ్రంథమండలిని స్థాపించి, దానితో పాటు "ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని అకారాది క్రమంలో ప్రారంభించి పెద్ద అచ్చులో (గ్రేట్‌ప్రిమర్ బాడీలో) సంచికలవారీగా ప్రకటించడం ప్రారంభించారు. "అ"లో కొంతవరకూ వచ్చేక ఆపని నిలిచిపోయింది. అప్పటికే ఎన్నో సంచికలు తయారైనాయి. దానిని పునరుద్ధరించాలని పంతులుగారి సంకల్పం. ఇంగ్లీషుబాడీ టైపులో కొలది సంపుటాలలోనే విజ్ఞాన సర్వస్వాన్ని పూర్తి చెయ్యాలని నిర్ణయించి వెనుకటి సంచికలను సంస్కరించి, కొత్త విషయాలు చేర్చి ప్రకటించే పనిలో శర్మగారు నియమితులైనారు. ఆయనకు వేలాల సుబ్బారావుగారు, పురాణం సూర్యనారాయణ తీర్థులుగారూ సహాయులుగా ఉండేవారు.

పంతులుగారు వేటూరి ప్రభాకరశాస్త్రిగారి సలహాపై,గన్నవరపు సుబ్బరామయ్యగారిని భారతి సహాయ సంపాదకులుగా నియమించడం జరిగింది. కొన్నాళ్లయాక కార్యభారం కొంత తగ్గించడానికి ప్రతివాది భయంకరం రంగాచార్యులుగారినీ, కొంపెల్ల జనార్దనరావుగారినీ సుబ్బరామయ్యగారికి సహాయులుగా పంతులుగారు ఏర్పరచారు. నేను మద్రాసు వచ్చేటప్పటికి ప్ర. రం. గారు లేరు. వారి స్థానే టి. వి. రంగాచార్యులుగారు వచ్చారు.

స్వయంగా పత్రికను స్థాపించే సంకల్పంతో మరి కొన్నాళ్లకు జనార్దనరావుగారు "భారతి"ని విడిచిపెట్టారు. ఆయన "ఉదయని" అనే త్రైమాసిక సాహిత్య పత్రికను ప్రారంభించి కొద్ది సంచికలనే ప్రకటించగలిగారు.

"భారతి" ప్రకటించని సాహిత్య ప్రక్రియ లేదు. శాసన పరిశోధనలు, చరిత్ర పరిశోధనలు, కథలు, ఖండకావ్యములు, నవలలు,

నాటికలు, నాటకాలు, ఛందో, వ్యాకరణాలంకార విషయాలు, సాహిత్య విమర్శనలు, గ్రాంథిక, వ్యావహారిక భాషాభేదం చూపకుండా అన్నీ ప్రకటింపబడేవి. పిట్ట కథలు, మీగడ తరకలు, కలగూరగంప, మనని మాటలు, గ్రంథవిమర్శలు, పంతులుగారి సంపాదకీయాలు 'భారతి' గ్రహించిన విశిష్ట శీర్షికలు! మహనీయుల జీవిత చరిత్రలకు ప్రత్యేక స్థానం ఉండినది. తలిసెట్టి రామారావుగారి వ్యంగ్య చిత్రాలు పిన్నల నుండి పెద్దలవరకూ అందర్నీ ఆకర్షించేవి. భమిడిపాటి కామేశ్వరరావు గారి హాస్యరచనలు బహుజనామోదాన్ని పొందేవి. ఎన్నో ఛాయా చిత్రాలు ప్రకటింపబడేవి. సీరియల్స్‌గా కొన్ని గ్రంథాలే క్రమంగా కొన్ని సంచికలలో ప్రకటింపబడేవి. భోగరాజు నారాయణమూర్తిగారి "ఆంధ్రకవిత్వచరిత్రము", శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి "శ్రీనాథ కవిరాజీయ" నాటకం, క్రొత్తపల్లి సూర్యారావుగారి "ఆనందకందము" నవల, పరవస్తు వెంకట రామానుజస్వామిగారి "భాషాకుటుంబములు" అనే భాషా శాస్త్ర వ్యాసం, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి "ప్రేమపాశం", విశ్వనాథవారి "ఏకవీర" నవల, "త్రిశూలము" నాటకం, కావ్యకంఠ గణపతిశాస్త్రిగారి "పూర్ణ" (అసంపూర్ణ నవల), వేలాలవారి "తగిలిన వేలికే తగులుతుంది" నవల, పంగనామముల రామచంద్రరావుగారి "జీవితాదర్శ" ఖండకావ్యం, నండూరి వెంకట సుబ్బారావుగారి "ఎంకిపాటలు", చింతా దీక్షితులుగారి కథలు, ముని మాణిక్యంవారి కాంతం కథలు, వేటూరి శివరామశాస్త్రిగారి "ఓబయ్య" ప్రత్యేకంగా పేర్కొనదగిన సీరియల్ రచనలు. మల్లంపల్లి సోమశేఖర శర్మ, నేలటూరి వేంకట రమణయ్యగార్ల శాసన వ్యాసాలు శాసన పరిశోధకులకు విజ్ఞానదాయకాలై ఉండినవి. అడివి బాపిరాజుగారు, బొడ్డు బాపిరాజుగారు, పెమ్మరాజు లక్ష్మీపతిగారు, మంగిపూడి వేంకటశర్మగారు, నిడుదవోలు వేంకటరావుగారు, కోరాడ రామ కృష్ణయ్యగారు వజ్ఝల చిన సీతారామస్వామిశాస్త్రిగారు, గిడుగు వెంకట సీతాపతిగారు, మొదలైన సాహితీవేత్తల వ్యాసాలు, గొబ్బూరి వెంకటానంద రాఘవరావుగారి "నక్షత్రమండలం" అనే ఖగోళవ్యాసాలు విజ్ఞానదాయకాలయి ఉండినవి. దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రిగారి భావకవిత్వానికి ప్రచారం కలుగజేసినది "భారతి" పత్రికయే అని చెప్పవలసి ఉన్నది. దానిపైని వచ్చిన విమర్శలకూ, దాన్ని ఆక్షేపించే సంప్రదాయ కవిత్వానికీ కూడా అందులో తగిన స్థానం లభించేది. పురాణం సూర్యనారాయణ తీర్థులు గారి కవితలకూ, పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారి మోసగాంధ్ర కథలకూ, తాపీ ధర్మారావుగారి 'విజయవిలాస' వ్యాఖ్యోపన్యాసా లకూ, పానుగంటి లక్ష్మీనరసింహారావుగారి 'సాక్షి' ఉపన్యాసాలకూ తగిన స్థానం ఇవ్వబడేది. ఇలా ఎందరనయినా పేర్కొన వచ్చును. జ్ఞప్తికి వచ్చిన కొందరిని గురించే చెప్పగలిగాను. ఇంకా ప్రముఖులైన "భారతీ" వ్యాసకర్తలు నా జ్ఞప్తికి రానివారు ఉండిపోవచ్చును అట్టి వారూ, వారి అభిమానులూ నన్ను క్షమించాలని ప్రార్థిస్తున్నాను

"భారతి" కి, ఆంధ్రపత్రిక' కు సంపాదకులుగా పంతులుగారి పేరు మాత్రం ప్రకటింపబడేది. కాని, జాతీయోద్యమ నాయకులూ, అసహాయోద్యమ ప్రచారకులూ అయిన పంతులుగారు ఉప్పుసత్యా హంలో పాల్గొన్నందున కొన్ని నెలలు జైలుశిక్ష అనుభవించవలసి వచ్చినది. ఆ సమయంలో పంతులుగారి పేరుతోపాటు, 'భారతి సంపాదక వర్గంలో గన్నవరపు సుబ్బరామయ్య, మల్లంపల్లి సోమశేఖర శర్మగార్ల పేర్లు చేర్చబడినవి. ఈ పద్ధతి కొన్ని నెలలు మాత్రమే పంతులుగారు తిరిగి వచ్చిన తర్వాత వెనుకటి పద్ధతియే అనుసరించ బడింది.

పన్నెండేళ్ల తర్వాత అనుకుంటాను, భారతి సైజు మార్చ బడింది. ముద్రణ సౌకర్యం కోసం ఇప్పుడు వెలువడుతున్న సైజులో ఆరునెలలపాటు వచ్చింది. కాని, తర్వాత వెనుకటి సైజుకే మార్చ బడినది.

పంతులుగారి అనంతరం శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారు పత్రికల నిర్వహణ బాధ్యతను స్వీకరించారు 1938 లో. ఆయన అధికారానికి వచ్చాక కొన్ని మార్పులు జరిగాయి. ఆయనను చూస్తే 'నిండు మనంబు నవ్యనవనీతము' అనే నన్నయగారి పద్యపాదం స్ఫురణకు వచ్చేది. కార్యకలాపాలు సక్రమంగా జరగడానికి ఆయన గట్టి చర్యలు తీసుకోవలసి వచ్చింది. "భారతి" లో సుబ్బరామయ్య గారి స్థానంలో సోమశేఖర శర్మగారు నియమితులైనారు. శర్మగారు అదనపు బాధ్యతలు నిర్వహించవలసి వచ్చిందన్నమాట. అదీ కొలది నెలలు మాత్రమే! తర్వాత గిడుగు వేంకట సీతాపతిగారు కొన్ని నెలలు భారతి సంపాదక వర్గంలో పని చేశారు. ఆయన, భారతిలో ప్రక టింపబడిన వ్యాసాలపయి సమీక్షలు వ్రాస్తూ ఉండేవారు. అది చాలా మందికి నచ్చినట్లు లేదు. శంభుప్రసాద్‌గారికి కూడా నచ్చలేదేమో! సీతాపతిగారు తమ పదవి నుండి విరమించుకున్నారు. సూర్యా రాయాంధ్ర నిఘంటు నిర్మాణం కూడా వారి పదవీ విరమణకు కొంత వరకు కారణం కావచ్చును. తర్వాత శంభుప్రసాద్‌గారే 'భారతి' బాధ్యతను వహించినట్లున్నారు. రంగాచార్యులుగారు మాత్రం స్థిరపడి, ఆయన సలహాల ననుసరించి ఆయా పనులు జరుపుతూ ఉండేవారు.

'భారతి'కి పాతిక సంవత్సరాలు నిండేక రజతోత్సవాన్ని శంభుప్రసాద్‌గారు మిక్కిలి వైభవంగా జరిపారు. ఆ సందర్భంగా రజతోత్సవ సంచిక పెక్కు వ్యాసాలతో పెద్ద సంపుటంగా వెలు వడింది. సాహితీ ప్రియులందరూ ఆ మహోత్సవానికి ఆహ్వానింప

డ్డారు. మద్రాసు, మైలాపూరులోనివారి "శ్రీబాగ్" ఆవరణలో పెద్ద ండపం తాత్కాలికంగా నిర్మించబడింది. అల్పాహారవిందు జరిగింది. ాటి మహాసభ వేలూరి శివరామశాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. హ్వానితులందరికీ రజతోత్సవ సంచిక బహూకరించబడింది. నాటీ జతోత్సవం ఇప్పటికీ నాకు కన్నులకు కట్టినట్లున్నది.

కొన్ని ఏండ్లు గడచిన తర్వాత వి. డి. ప్రసాదరావుగారు ఆంధ్రపత్రికా కార్యాలయంలో ప్రవేశించారు. శంభుప్రసాద్‌గారు, సీ. వి. రంగాచార్యులుగారిని వారపత్రికకు మార్చి, ఆయన స్థానంలో భారతి సహాయ సంపాదకులుగా ప్రసాదరావుగారిని నియమించారు. ప్రసాదరావుగారు కొంతకాలం మాత్రమే పనిచేసినట్లున్నారు. తర్వాత తెన్నేటి సూరిగారు కొంతకాలం భారతి సహాయ సంపాదకులుగా చేరినట్లు తెలిసినది. పయి యిద్దరితోనూ నాకు పరిచయంలేదు. అందువల్ల వివరాలు తెలియలేదు.

తిరుమల రామచంద్రగారు ఆంధ్రపత్రికా కార్యాలయంలో చేరిన తర్వాత 'భారతీ' నిర్వహణ బాధ్యత చాలా వరకూ ఆయనకు అప్పగించబడింది. ఆయన "సాహితీసుగతుని స్వగతం" అనే శీర్షికతో అనేక విషయాలు వ్రాస్తూఉండేవారు. తర్వాత కొద్దికాలం పిలకా గణపతి శాస్త్రిగారు భారతి పనులు చూచేవారు. తర్వాత ఆంధ్రపత్రిక అసిస్టెంట్ ఎడిటరు సాంబశివరావుగారు తమ పనులు చూచుకుంటూ, భారతీ కార్యనిర్వహణలో శ్రీ శంభుప్రసాద్‌గారికి సహాయపడుతూ ఉన్నట్లు తెలిసింది.

"భారతి" కి ఏభై యేండ్లు నిండినప్పుడు "స్వర్ణోత్సవ సంచిక" ప్రకటించబడింది. నిర్వాహకులు ఆర్భాటంగా ఉత్సవాన్ని జరిపించుటకు సంకల్పించలేదు. ప్రసిద్ధ రచయితలకు ప్రత్యేకంగా జాబులు వ్రాసి, ఉత్తమములైన వ్యాసాలు తెప్పించి స్వర్ణోత్సవ సంచికను ఎక్కువ పుటలతో అతిసుందరంగా ప్రకటించారు. రజతోత్సవ సంచికవలెనే స్వర్ణోత్సవ సంచిక కూడా ఆంధ్రవాఙ్మయానికి ఒక అమూల్యాలంకారమని చెప్పవలసి ఉన్నది.

మరి ఒకటి రెండు నెలల తర్వాత "భారతి" సైజు మారి ఇప్పుడున్న సైజు (డెమ్మీ1/8) కు మారింది. ఈ సైజువల్ల ముద్రణ సులభంగా జరుగుతుంది. ఎక్కువ విషయం పాఠకులకు అందించుటకు అవకాశమూ ఏర్పడుతుంది.

కాలం మారుతూ ఉండడంవల్ల దానితోపాటు ప్రజల అభిరుచులలో మార్పు రావడమూ సహజమే! పాఠకుల అభిరుచుల ననుసరించి 'భారతి' లోనూ కాలానుగుణంగా మార్పులు జరుగుతున్నవి. నవ్య కవిత్వం పట్ల ప్రజలు మొగ్గు చూపుతూ ఉన్నందున 'భారతి' సంప్రదాయ కవిత్వం కంటె నవ్యకవితకే ప్రాధాన్యం ఇస్తున్నది. పాఠక లోకానికి ఎక్కువ ఉపయోగించని విషయాలను విడిచి విజ్ఞానదాయకాలైన విషయాలకే ఎక్కువ అవకాశం కలిగిస్తున్నది. 'కలగూరగంప' శీర్షికను విస్తృతం చేసి, పెక్కు విషయాల పరిశీలనకు స్థానం ఇస్తున్నది. అనుస్యూతంగా వస్తున్న గ్రంథవిమర్శ శీర్షిక కొనసాగుతూనే ఉన్నది. పరిశోధకులకు ఉపయోగించే చారిత్రక, వైజ్ఞానిక విషయాలకు ఎక్కువ పుటలు ప్రత్యేకింపబడుతున్నవి. ఇది అందరూ మెచ్చుకోదగిన అంశం.

కాలాన్ననుసరించి వచ్చే క్లిష్ట పరిస్థితులను ఎదిరించి, స్థిరంగా నిలిచియున్న "భారతి" పుట్టుపూర్వోత్తరాలను గురించి ఇప్పటివారిలో చాలా మందికి తెలియకపోవచ్చు. తెలుసుకోవాలనే అభిలాష ఎంతో మందికి ఉండవచ్చు. అందువల్ల "భారతి" షష్టిపూర్తి సందర్భంగా, ఈ వ్యాసం వ్రాసే అవకాశం నాకు కలిగించినందుకు పత్రికాధిపతులను అభినందిస్తున్నాను.

1933 నుండి ఇప్పటివరకూ "భారతి" కి సమీక్షకు వచ్చే పుస్తకాలపై "గ్రంథవిమర్శ" లను వ్రాసే వారిలో నేనొకడను. వందల సంఖ్యలో గ్రంథాలను చదివి, పెక్కు విషయాలను గ్రహించడానికి, ప్రత్యేకంగా వ్యాసాలు వ్రాయడానికి దీనివల్ల గొప్ప అవకాశం కలిగింది.

షష్టిపూర్తి చేసుకుంటున్న "భారతి" క్రమంగా వజ్రోత్సవాన్ని, శతవార్షికోత్సవాన్ని జరుపుకుంటూ ఆంధ్రసాహిత్యానికి తాను చేస్తున్న అపూర్వ సేవను కొనసాగించగలదని నా దృఢవిశ్వాసం.

షష్టిపూర్తి సౌభాగ్య భారతి

శ్రీ బులుసు వేంకటేశ్వరులు

భారతి! షష్టిపూర్తి యయి భాసిలు నీ కభినందనం బిదే
చారుయశస్వులన్ దలఁతు సౌమ్యుల నిర్వురఁ గీర్తిశేషులన్
తీరిచి దిద్ది నిన్ను గడిదేరఁగఁ జేసిన పుణ్యమూర్తులన్
భారత భాగ్య రత్నములఁ బావన జీవన ధన్యమూర్తులన్. ౧

కాశీనాథ కులాబ్ధికిన్ శశియు విఖ్యాతుండు నాగేశ్వరుం
డా శీతాచల సేతుమధ్యగత రాష్ట్రి నీక మందెంతయున్
"దేశోద్ధారకు" బిడ్డవై మిగుల సందీప్తిం గనం గాంచి నా
వాశీస్సంపద నాయుషం బిడఁగ నీ కాతం డనన్యంబుగన్. ౨

శివలెంక వంశవిశిష్టుండు శంభుప్రసాదు కూరిమి నిన్ను నాడు కొనియె
నవరసాలంకార కవితాధునివి గాఁగ, కథలకు నిధివను ఖ్యాతి గాఁగ
సద్విమర్శనలను చక్కని చుక్కగా, వైజ్ఞానిక శ్రేష్ఠపత్రికవుగ
పరిశోధనా వ్యాసభాండారమవనంగఁ గలగూర గంపతో ఖ్యాతి గంటి

వెలువదేండ్ల యౌవనమున నలరుచుఁ గడు
ప్రాఁత క్రొత్తల కలయిక వఱలుచు నెఱ
నిత్య నూతన సృష్టివై నెగడు చుండు
భారతీ! షష్టి పూర్త్యభివందన మిదె. ౩

ఆ మహనీయుల ఋణమును, మేమున్ మఱినీవు కూడ మేదిని దీర్పన్
లేముకద! యెంత చేసిన, ప్రాముఖ్యము వారి దంత భరతోర్విపయిన్. ౪

తాత తండ్రులకీర్తి ధరణి నిల్పుటె కాదు
వృద్ధిగావించి సమృద్ధిగాఁగ
సర్వాంగ శోభిత సౌందర్య రాశివి
నిను దీర్చు చున్నారు నిస్తులముగ
కన్న బిడ్డలకంటెఁ గడు ముద్దుగా నిన్ను
పెంచుచు నున్నారు ప్రియమెసంగ
నీ యశంబును జూచి నిర్భరానందులై
పొంగిపోవుచు నుండ్రుపూర్ణముగను

మహితుఁడైన రాధాకృష్ణ మాన్యుఁడు మఱి
రమ్య గుణుఁడు నాగేశ్వర రావుభయులు
అండదండలుగా నీకు నలరినారు
భారతీ! నీవు పరమ సౌభాగ్యవతివి.

జరగుత ! షష్టిపూర్తులిటు చక్కగ నూఱు మనోజ్ఞ భారతీ !
జరగుత ! నిత్యమున్ శుభము సర్వవిధంబుల నీకు భారతీ !
జరగుత ! ఉత్సవంబులు ప్రశస్తముగా నొకవేయి భారతీ !
నిరతము తన్పుచుండఁగను నీవు మహాంధ్రుల నిల్లై భారతీ !

పొయిటిక్ వెదర్

జ్యోత్స్న

క్షలల బంగాళాఖాతంలో
వాయుగుండం!
లైట్నింగ్ స్పీడ్‌తో
ఆలోచనల ఈదురు గాలులు!
ఏ ఆడపిల్లో, రాత్రంతా
నిదురోయి లేచాక
నలిగిన పక్కలా
మనసు ఆకాశం!
ఒకటి రెండు
మినీ కవితల చినుకులు గాని
వచన కవితా ప్రవాహంలో
గుండెల్ని కొట్టుకు పోయే
పరిమళపు తుఫాన్లు గాని
రావొచ్చు!



పాముకథ

బల్లా రాధాకృష్ణశర్మ

గేటు ముందు ఆటో ఆగింది.

ఏనుగు బొమ్మతో ఆడుకుంటున్న గోపి ఏనుగెక్కినంత సంతోషంతో "నాన్న....నాన్న ...." అంటూ గేటువద్దకు వచ్చాడు ఐదేళ్లవాడు.

అప్పుడే ఆటోవాడికి డబ్బిచ్చి సూట్‌కేసూ సంచీ చేత్తో పుచ్చుకుని గేటు తెరిచాడు మూర్తి. తెరవడం తరువాయి, కాళ్ళని పెనవేసుకున్న కొడుకుని ముద్దు పెట్టుకున్నాడు. తాను యింట్లోలేంద మూడు రోజులే అయినా, ఎన్నోయేళ్ల తర్వాత చూసినట్టుగా చూశాడు కొడుకుని. సంచీలోంచి బిస్కట్ ప్యాకెట్టూ, ఆపిల్ పండూ తీసి గో చేతిలో పెట్టాడు. మూర్తి గడపయెక్కాడు.

"నాన్నా... మరే.. పాము..." అన్నాడు గోపి పండ కొరుక్కుతింటూ.

గడప యెక్కిన మూర్తి అలాగే నిలబడిపోయాడు. "పామా మనింట్లోకి పామొచ్చిందా? ఎప్పుడొచ్చింది?" అడిగాడు ఆదుర్దాగా.

"నాన్నగార్ని లోపలికి రానివ్వరా... తర్వాత అన్నీ చెపుదు గాని...." అంటూ మూర్తి చేతిలోంచి సూట్‌కేసు తీసుకుం

టింట్లోంచి వీథిలోకి వచ్చిన కమల. చీర బొడ్డులోకి దోపుకునివుంది. ...టబొట్లు ముత్యాల్లా మెరుస్తున్నాయి ముఖం మీద.

"ప్రయాణం కులాసాగా జరిగిందా? వెళ్లినపని కాయా డా?...." అడుగుతోంది కమల.

"ఆ, ఆ" అని సమాధానమిచ్చాడు మూర్తి. మనస్సుమాత్రం ...మీదే వుంది.

"పామంటున్నాదేవిఁటి గోపి...మనింట్లోకి రాలేదు గదా?" ...ఫాలో కూర్చుంటూ అడిగాడు మూర్తి.

అతని మాటల్లో ఆందోళన గూడు కట్టుకుని వుండడం పసి ...కపోలేదు కమల. "వచ్చీ రాగానే వాడు చెప్పడం, మీరేమో ...గారు పడడం.... బాగానేవుంది వరస..." లేని విసుగుని తెచ్చి ...ట్టుకుని అంది. వంటింట్లోకివెళ్లి, రెండు నిమిషాల్లో భర్తవద్దకు ...చ్చింది, కాఫీ గ్లాసుతో

"మీరింకా పాము గురించే ఆలోచిస్తూ కూచున్నారా యేవిఁటి... ...ర్టుకూడా విప్పలేదు. రాత్రంతా బస్సులో ప్రయాణంచేసివచ్చారు..."

పండు సగం తిని, బిస్కెట్ ప్యాకెట్టు విప్పుతూ, "నాన్నా.... ...రే.... పేద్ధపాము...." అన్నాడు గోపి.

"కొండపక్కన యిల్లాయె యిది. పాములు రాకుండా ...ంటాయా యేవిఁటి? వస్తుంటాయి పోతుంటాయి....కాఫీ తాగండి. ...ల్లారిపోతుంది." ఆమె అతని పక్కన కూర్చుంది.

"తాగుతాగాని, పామును చంపేశారా?" అడిగాడు మూర్తి. ...తనిలో పుట్టిన అదురు యింకా తగ్గుముఖం పట్టినట్టు లేదు. కాఫీ ...గుతూ భార్యవంక చూశాడు, పాము కథ చెప్పమన్నట్టుగా.

"నిన్న సాయంకాలం దీపాలు పెట్టేవేళ ఎక్కడినుంచో ...చ్చింది పాము. కొండవైపునుంచే అనుకుంటా మరి..."

"అది రావడం ఎవ్వరూ చూళ్లేదా?"

"నేనప్పుడు బాత్‌రూంలో వున్నాను. గోపీయేమో హాల్లో ...చుని ఆడుకుంటున్నాడు పక్కింటి పిల్లలతో. మన పాలమ్మాయి ...సిందట పాము రావడం. పాము పామంటూ అది యిల్లదిరి ...య్యేలా కేకలు పెట్టడంతో, ఆడుకుంటున్న పిల్లలు కూడా పాము ...మంటూ కేకలు పెట్టారు..."

"పక్కింటి బామ్మగారిచేత గోపికి విభూది పెట్టించావా, వాడు ...డుసుకున్నాడేమో!"

"వాడా! దడుసుకోవడమా! మీ కంటె వెయ్యిరెట్లు నయం..."

మూర్తి మందహాసం చేశాడు కొడుకుని చూసి. అయినా అతని అదురు మాత్రం పూర్తిగా తగ్గలేదు.

కమల మళ్లీ చెప్పడం మొదలు పెట్టింది.

"వాడు వీథిలోకి పరుగెత్తబోతుంటే నేను బాత్‌రూంలోంచి హాల్లోకి వచ్చాను. వచ్చి చూద్దును గదా, మన గేటుముందర జనం మూగున్నారు. కొందరైతే కర్రలు పుచ్చుకుని అటూ యిటూ తిరగ సాగారు. మీరు లేరు గాని, ఆ దృశ్యం చూడవలసింది..."

"ఇంతకూ పాముని చంపారా లేదా?"

"అది కనిపిస్తేగా చంపడానికి.."

"ఎవరింట్లోకి పోలేదుగదా..." మూర్తి మాటలో అసహనం, ఆదుర్దా తొంగి చూశాయి.

"మీరు మరీను... ఎవరింట్లోకన్నా వెళ్లుంటే ఇంతసేపక్కడ కూచుంటుందా యేవిఁటి ?"

"అయితే ఎటుపోయిందని ?"

"నేననుకోవడం మన పక్కింటి గేటుముందు యిటికరాళ్లగుట్ట వుంది చూశారు...అందులోకి వెళ్లుండాలి..."

గోడగడియారం తొమ్మిది కొట్టడంతో, మూర్తి యీ లోకం లోకి వచ్చాడు. లేకపోతే, మరికొన్ని యక్షప్రశ్నలు వేసివుండేవాడే.

"అప్పుడే తొమ్మిదయిందీ..ఇంకా కూర వుడకాలి, పులుసు కాగాలి..." అంటూ కమల వంటింట్లోకి వెళ్లింది.

బద్ధకంగా లేచి మూర్తి గదిలోకి వెళ్లాడు. కొన్ని క్షణాలు అనంతకాల వాహినిలో కలిసిపోయాయి. ఆఫీసుకి వేళవుతోందని గొణుక్కుంటూ గదిలోంచి బయటపడి, బాత్‌రూంకి దారి తీశాడు. తండ్రిని చూడగానే తింటున్న బిస్కెట్టు కింద పారేసి గోపి, "నాన్నా...పామే...బెల్టులా..." ఏమిటో యింకా చెపుతూనేవున్నాడు. అవి వినిపించుకోకుండా చరచరా ముందుకి వెళ్లాడు మూర్తి.

అతని మనస్సు పాముని గురించే ఆలోచిస్తోంది. అది ఎవ రింట్లోనైనా తిష్ట వేసిందా? లేకపోతే రాళ్లగుట్టలో నిద్రపోతోందా? ఒకవేళ వచ్చిన దారినే వెళ్లిపోయిందా ? వెడితే ఎక్కడికి వెళ్లుం టుంది? మళ్లీ వస్తుందేమో! చూసినవాళ్లు చంపకుండా ఎందుకు విడిచిపెట్టినట్టు ?...రకరకాల ప్రశ్నలు అతని మెదడుని తొలిచివేస్తు న్నాయి. ప్రత్యుత్తరం మాత్రం చిక్కు ప్రశ్నగా నిలిచిపోయింది.

భోజనం చేస్తూన్నంతసేపూ పరధ్యాసగా వున్నట్లే కనిపించాడు మూర్తి. మజ్జిగ పోసుకున్నాడు. ఆఖరి ముద్ద చేతిలో వుండగా

"అసలు సంగతి మీతో చెప్పడం మరిచిపోయ్యాను'' అంటూ కమల మొదలు పెట్టింది.

మూర్తి కళ్లల్లో కొత్తకాంతి కనిపించింది. కళ్లు పెద్దవి చేసుకుని చూశాడు భార్యను.

"నలుగురూ కర్రలు పుచ్చుకుని ఆ రాళ్లగుట్ట చుట్టూ తిరుగుతూ గుట్టని బలంకొద్దీ కర్రలతో కొట్టారు. కొందరైతే రాళ్ల సందుల్లో కర్రలు పోనిచ్చి రాళ్లని ఎడం చేసి చూశారు. ఆ పాము ఏ మూల నక్కిందో యేవిటో, అది మాత్రం ఎవరి కంటా పడలేదు. ఇదంతా చూస్తున్న మన గోపి, వాడికేం తోచిందో యేవిటో, బుడు బుడుమంటూ వంటింట్లోకి వెళ్లి అట్లకాడ తీసుకుని వీధిలోకి బయలుదేరాడు. వాడి వెనకాలే నేను వెళ్లి, చేతిలోంచి అట్లకాడ తీసుకున్నా. తీసుకున్నానని ఎంతయేడ్చాడనుకున్నారు...పామక్కడ లేదురా, అదెక్కడికో వెళ్లిపోయిందిరా అంటే వింటేనా ! దాన్ని కొడతానంటూ కూచున్నాడు. వాణ్ణి సముదాయించి ఇంట్లోకి తీసుకు వచ్చేసరికి నాకు తల ప్రాణం తోకకు వచ్చినంత పనయింది. పాముని చంపుతా, చంపుతా నంటూ ఒకటే మొండిపట్టు పట్టాడు..."

అప్పుడక్కడికి వచ్చిన గోపిని చూసి వాడి ధైర్యాన్ని తలుచుకుని కమల ఎంతగానో మురిసిపోయింది. "మగధీరుడనిపించుకున్నాడు'' అన్నాడు మూర్తి ముక్తిసరిగా. భార్యను సంతోషపెట్టాలని అన్నట్టుగా కనిపించింది కాని, అతని కా సంగతి నిజంగా సంతోషం కలిగించినట్టు కనిపించలేదు.

ఆఫీసుకి వెడుతూ కూడా దారిలో మూర్తి ఆలోచిస్తూనే వున్నాడు. పాము విషజంతువే. సందేహం లేదు... అది కనక కాటు వేసిందంటే ఎలాంటి మనిషైనా తట్టుకోలేడు. అంతమాత్రాన దాన్ని చంపాలా ? అది ఎవర్నీ కరవలేదు. ఎవరింటికీ పోలేదు. మనుషుల అలికిడికి కాబోలు, ఎందుకో వచ్చిన పాముకాస్తా రాళ్ళగుట్టలో తల దాచుకుంది. అలా ఎక్కడో దాక్కున్న పాముని బయటికి రప్పించి చంపవలసిన అవసరమేముంది? పామంటే మనిషికింత ద్వేషమా!.... బొడ్డూడని మా గోపికూడా పాముని చంపాలని బయల్దేరాడా?.....

ఆఫీసులో సీట్లో కూర్చున్నాడు మూర్తి. ఆలోచనలన్నీ పాముమీదే వున్నాయి. గత్యంతరం లేక కళ్ళని టేబిలుమీదవున్న ఫైలుమీద నిలిపాడు. ఫైలు భూతంలా కనిపిస్తోంది.

ఇంతలో ప్రతిరోజూ కాఫీ తీసుకువచ్చి టేబిలు మీద పెట్టే కుర్రాడు "సార్, సార్'' అన్నాడు.

మూర్తి తల పైకెత్తి "వద్దులే'' అన్నాడు.

"అయ్యగారెందుకో యివాళ్ల విసుగ్గావున్నారు'' గొణుక్కుంటూ పక్కసీటుకి వెళ్లాడతను.

ఫైలులో మూర్తి చూస్తున్నది ఒక కంట్రాక్టరు సమర్ బిల్లు. ఆ బిల్లుని ఎంత త్వరగా పాసు చేస్తే అందరికీ అంత దన్నట్టుగా దాన్ని తనకిస్తూ మేనేజరు సలహా యిచ్చాడు. అదే సరిగా అర్థం కాలేదు మూర్తికి కాని ఆ బిల్లు బుసలు కొడు పాములా కనిపిస్తోందతని కంటికి; దాని దగ్గరికి వెళ్ళ భయపడిపోతున్నాడు. బిల్లుమీద ఏదో రాయాలనుకున్నాడు. వణికింది. ఎలాగోశక్తినంతా కూడగట్టుకుని తీరా రాయబోయే పెన్నులో సిరా లేదన్నవిషయం తెలియవచ్చింది. "ఛీ ఛీ విఘ్నాలే'' అనుకుని వంచినతలను పైకెత్తాడు.

"మూర్తిగారూ, ఏవిటి విశేషాలు ? మూడ్రోజులుగా లేనట్టున్నారు ?'' ఇది రావు కంఠం.

చూస్తున్న ఫైలుని అలాగే వదిలేసి, తెచ్చి పెట్టు నవ్వుతో "కూచోండి'' అన్నాడు. "కులాసాగా వున్నారా అడిగాడు.

రావుని చూడగానే స్మృతిపథం లోంచి మరుగున పడిపోత ఆ పాము నేనున్నానంటూ మళ్లీ పైకి వచ్చింది.

రావూ మూర్తీ ఒకే సెక్షన్లో పని చేస్తున్నారు. వా విద్యార్హతలూ, ఉద్యోగానుభవం యించు మించు ఒకటే. అ రావుకి ఊళ్లో పలుకుబడి యెక్కువ. ఆఫీసులో కూడా అతని మా సాధారణంగా తిరుగనేది వుండదు. చివరికి మేనేజరు కూడా అ మాటకు తల వూపుతూ వుంటాడు. అంత పలుకుబడికి కారణ వస్తుతః ధనవంతుడు. కొంచెం ఉదారస్వభావం కలవాడు. నలుగ తక్కువ వడ్డీకి అప్పులు పెడతాడు. ఊళ్లో పరపతి వున్నవాడు కన మిత్రుల పనులు చేసిపెడుతూ, తలలో నాలుకలా మెలుగు వుంటాడు. అందువల్ల అతనికి సంబంధించిన ఆఫీసు కాగితా అప్పుడప్పుడు వాళ్లు చూసిపెడుతూ ఆ విధంగా అతని రు వుంచుకోరు.

అందరికీ ఆపద్బాంధవుడుగా కనిపించే రావు తనకు మా ఎందుకు పాములా కనిపిస్తున్నాడు ? మూర్తి యీ ప్రశ్న వేసు న్నాడు. అతను తనకేమీ అపకారం చెయ్యలేదు...ముందేమన చేస్తాడేమో...

రావుని చూడగానే తమ ఆఫీసులో వచ్చేవారం మొదట్లో జర బొయ్యే ఇంటర్వ్యూ గుర్తుకి వచ్చింది మూర్తికి. పి. ఆర్. వ పోస్టుకి దరఖాస్తు పెట్టుకుని ప్రయత్నించే వాళ్లలో వాళ్లిద్దరితోపా మరికొందరూ వున్నారు. అయితే రావుకి గల పలుకుబడి కారణం ఆ పదవి రావుకే వస్తుందని మూర్తి గట్టి నమ్మకం. అతను కన ఇంటర్వ్యూకి హాజరు కాకపోతే, అప్పుడా ఉద్యోగం తనకే ఖా మనుకున్నాడు. అందుకనే మూర్తి కంటికి రావు పాములా కనిపించాడ

"మా చెల్లెలికి సంబంధం చూడ్డానికి రమ్మని మా నాన్నగారు రాశారు. మా వూరు వెళ్లొచ్చాను." అన్నాడు మూర్తి.

"కుదిరిందా ?"

"కుదిరినట్టే."

"శుభం...త్వరలోనే మాకు పెళ్లి భోజనం వుందన్నమాట!"

మూర్తి చిరునవ్వు నవ్వి, "మీ సహాయం కావల్సి వస్తుంది" వు కళ్ళలోకి చూశాడు.

"అలాగే లెండి...అందులోనూ శుభకార్యానికి చేసిందే నిజమైన ప మనుకోండి.."

రావు మాటలు మూర్తికి ఎంతో తృప్తినిచ్చాయి. తలమీది ని తీసి కిందపెట్టినట్టు ఒక అనుభూతి కలిగింది. తాను రావుని గా తలచుకుని భయపడిపోయినందుకు సిగ్గుపడ్డాడు.

"ఏవిఁటి, అంత దీక్షగా చూస్తున్నారు? ఆ ఫైలెవరిదేవిఁటి?" డు రావు మాటవరసకి.

జవాబు చెప్పక తప్పలేదు. తడబడుతూ ఏదో చెప్పాడు ర్తి.

"చూడండి మూర్తిగారూ...ఆ కంట్రాక్టరు నాకు తెలిసిన వాడే. ఘంది కంట్రాక్టర్ల కంటె ఎంతో మంచివాడు. నిక్కచ్చి మనిషి. పూర్తిచేసి డబ్బడుగుతాడు. చేసేది వ్యాపారం. ఎంతమంచి నా లాభం లేంది సెట్టి వరద పోడుగదా..."

"అయితే బిల్లు పాసు చెయ్యమంటారా?"

"మీకు తృప్తి కలిగితేనే పాసు చెయ్యండి. అంతే కాని మాటానికి పోయి పనిలో మాత్రం పొరపాటు చెయ్యకండి."

రావు మీద సదభిప్రాయం కలిగింది మూర్తికి. అతను యింత వాడా? అతన్ని గురించి తాను విన్న కొన్ని విషయాలు వట్టి లేనా? అసూయకొద్దీ ఎవరైనా కల్పించిన విషయాలా అవి? అనుకున్నాడు గాని, రావు మూర్తి కంటికి పాములా కనిపించాడు ఇంటర్వ్యూ గుర్తుకి వచ్చేసరికి.

ఆ తర్వాత ఎవరి పనిలో వాళ్లు మునిగిపోయ్యారు. సాయం మయింది. ఇంటికి వెళ్లాలని సీట్లోంచి లేచాడు మూర్తి. అప్పటికే వరు సహోద్యోగులు వెళ్లిపోయ్యారు. ముఖం కడుక్కుని రావు దువ్వుకుంటున్నాడు.

ఇంటికి బయలుదేరిన మూర్తి రావు సీటువద్ద ఆగి నవ్వుతూ స్తాబవుతున్నారు. ఎక్కడన్నా పార్టీయా ?" అన్నాడు.

"పెళ్లి రిసెప్షన్."

"మీ కెక్కణ్ణుంచో టెలిగ్రాం వచ్చింది సార్" అంటూ జరు గదిలోంచి వచ్చిన ప్యూను రావుకి టెలిగ్రాం యిచ్చాడు.

ఎప్పుడూ నవ్వుతూ పేలుతూ కనిపించే రావు వణుకుతున్న లతో టెలిగ్రాం తీసుకుని చదువుతున్నాడు. అంతే. అతని కళ్ల నీటి బుంగలయ్యాయి. వెక్కి-వెక్కి- ఏడవసాగాడు. అప్పుడు మూర్తి ఆ టెలిగ్రాముని చూశాడు. ఆపుకోలేనంత దుఃఖం వచ్చిందతనికి. "ఈ వయస్సులో మీకు రావలసిన కష్టం కాదిది... మీకు అన్యాయం చేశాడు... ఆ పాడు దేవుడు... ఊరుకోండి రావుగారు.... ఇప్పుడే మీరు ధైర్యంగా వుండాలి..." అప్రయత్నంగా అనునయవాక్యాలు మూర్తి నోటివెంట వచ్చాయి.

మరికొన్ని క్షణాల్లో రావుగారి భార్య మగపిల్లాణ్ణి కని మరణించింద' అనే విషాద వార్త ఆఫీసంతా వ్యాపించింది. ఉన్న నలుగురూ అక్కడికి చేరారు. ఆ నలుగురూ అనుకున్న మాటల్నిబట్టి రావు కుటుంబ విషయాలు మూర్తికి తెలిశాయి. రావుకి ముసలి తల్లి వుంది. ఇద్దరు ఆడపిల్లలు...అవిటి అన్నయ్య...రావుపట్ల మూర్తికి నిజంగానే జాలి కలిగింది.

దుఃఖంలోంచి ఎలాగో తేరుకున్న రావు, "మూర్తిగారూ, యింటిపద్ద మీకేమీ పనిలేకపోతే, నాతోపాటు స్టేషన్‌దాకా వస్తారా?" అడిగాడు. సహర్షంగా తన అంగీకారాన్ని తెలిపాడు మూర్తి.

ఆ సాయంకాలం రావు తన భార్య మరణించిన ఊరికి బయలు దేరాడు,ముసలి తల్లినీ పిల్లల్నీ వెంట బెట్టుకుని.

రావుని చూసేకొద్దీ మూర్తికి చెప్పలేనంత జాలి కలిగింది.

రైలు కదలబోతుంటే మూర్తి కళ్లు నీళ్లతో నిండిపోయాయి. "ధైర్యంగా వుండాలి మీరు.... మీరుకనక కంట తడిపెడితే, పిల్లలు మరీ దిగులు పడతారు..." అన్నాడు.

గార్డు పచ్చజెండా చూపాడు.

అంత దుఃఖంలోనూ రావు "విష్ యూ సక్సెస్" అన్నాడు. మూర్తి వెర్రివాడిలా చూశాడు రావుని. "నాకింక జీవితంలో ఆసక్తి తగ్గిపోయింది... ఇంటర్వ్యూకి రాను... మా అన్నయ్యను చూస్తూ వుండండి... విష్ యూ.... అంటున్నాడు రావు, రైలు కదులుతూ వుండగా. రైలుతోపాటు నడుస్తూ, "రావుగారూ... మీరు...." అంటున్న మూర్తి మాటలు వినిపించలేదు. అప్పుడే రైలు ప్లాటుఫారం దాటింది.

నీరసంగా యిల్లు చేరుకున్న మూర్తి గేటు తెరుస్తుంటే, "నాన్నా ...మరే...పామే...పోయింది..." అన్న గోపి మాటలు వినిపించాయి. "ఇప్పటికైనా మీరు కుదుటపడండి. ఆ పాము వచ్చిన దారినే వెళ్లి పోయింది." అంది భార్య.

పాముని ఎవ్వరూ చంపనందుకు సంతోషించాడు మూర్తి. అది ఎవ్వరికీ అపకారం చెయ్యనప్పుడు, దాన్ని ద్వేషించడమో, చంపడమో ఎంతపాపం! అనుకున్నాడు. అలాగే... సాటిమనిషిని పాముగా తలచుకుని ద్వేషం, కోపం పెంచుకోవడం ఎంత అవివేకం....

"మిమ్మల్నే.... ఏవిఁటలా వున్నారు? ఇంకా పాముని గురించే ఆలోచిస్తున్నారా?" అడిగింది కమల.

భారతీ !

డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు

భారతీ
కళాహారతీ
నిత్యకల్యాణ కళ్యాణీ అనురాగ రాగగీతి !
సుధామధుర సుందర సురచిర స్వప్నరీతి !

భారతీ
నవయుగ నియతీ
మాణిక్యవీణా నినదిత ఓంకార వేదశ్రుతి !
ప్రణాద ప్రణుహిత ఉపనిషద్రస శ్రావ్య స్రవంతి !

భారతీ
విశ్వప్రేమామృత ఆనంద నిరతీ
దివ్య భవ్య రమ్య అసమాన్య భావలాలితి !
అవిరామ రామ గుణధామ పరంధామ సరిగమసామగాన
మాలతి !

భారతీ
ఆర్ద్ర హృదయాంతర్య నైర్మల్య కైవల్య ఉద్ధృతీ
తత్త్వ సత్వ సహిత రహిత శివకేశవ ప్రకృతి !
అఖండ ప్రచండ వితండ మార్తాండ నిఖిలాకృతి !

భారతీ
ఆర్షధర్మ ఆర్యరాగ భగవతీ మహంతీ
చరాచర అజరామర హృషీకేశ ఉపదేశరీతి !
అనంతానంత సతతహారిత పరబ్రహ్మ వికసిత సారస్వతి !

భారతీ !
రాజనీతి
అంచగీతి !
అచ్యుతధృతి
ద్యుమణిద్యుతి !

భారతీ !
జాతి సంస్కృతి
మహిత మహిమాన్విత మానవ ప్రగతి !
భాగ్యోదయ భవిష్యద్ప్రాగ్జ్యోతి
శాంతీ సౌభాగ్యాల పరిష్కృతి !

భారతీ
పరమావధూతి !
విభూతీ
నరనారీ జీవనక్రమగతి !
దివ్యానుభూతి !
మహాహ్లాద సంభూతి !

నిరతం
సతతం
హారితమై
శోభితమై
కర్పూర నీరాజనమై
జన్మభూమి ఆత్మబంధువై

చిరంజీవివై
నిత్య సంజీవివై
జాతి ఖ్యాతివై
పరంజ్యోతివై
మోక్షించవే భారతీ !
ధన్యించి ధన్యించి ఎద ధ్వనించవే పుణ్యవతీ !

శ్రీ సి. వి. సర్వేశ్వరశర్మ

ప్రకృతి బలాల ఐక్యతాభావ సిద్ధాంతము

నోబెల్ బహుమతి ప్రదానం మొదలైన తరువాత ఇప్పటికి భౌతిక శాస్త్రంలో ఆ బహుమతి మన ఆసియాఖండ వాసులలో ఇద్దరికి మాత్రమే లభించింది. మొదటిసారిగా 1930 వ సంవత్సరంలో సర్ సి. వి. రామన్‌కు, రెండవసారి 1979 వ సంవత్సరంలో పాకిస్తాన్‌కు చెందిన అబ్దుస్ సలామ్‌కు లభించింది. విదేశీ భారతీయులు హరగోబింద్ ఖొరానాకు కూడా (జెన్యూ ఇంజనీరింగ్) నోబెల్ బహుమతి లభించింది. 1983 వ సంవత్సరంలో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి విదేశీ భారతీయుడు ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్‌కు లభించింది.

పదార్థ భౌతిక శాస్త్రవేత్త అయిన అబ్దుస్ సలామ్ ఐక్యతా బలాల సిద్ధాంతానికి సంబంధించి చేసిన వైజ్ఞానిక కృషికి గాను ఆయనకు నోబెల్ బహుమానం ఇచ్చారు. ఈయనతోపాటు అదే విషయంలో కృషి సలిపిన ప్రొఫెసర్ షెల్డన్ గ్లాషో, ప్రొఫెసర్ స్టీవెన్ వీన్‌బర్గ్‌లకు కూడా 1979 వ సంవత్సరపు భౌతిక శాస్త్రానికి సంబంధించిన బహుమతి పంచి యిచ్చారు.

పదార్థ కణ భౌతిక శాస్త్రంలో శ్రీ సలామ్ ఎంతో కృషి చేశారు. ఆయన చేసిన కృషిలో కొన్ని విషయాలు చర్చిస్తాను. 1931 వ సంవత్సరం వరకూ పదార్థ నిర్మాణంలో ఉండే సూక్ష్మ కణాలు నాలుగు మాత్రమే తెలుసు. అవి ప్రోటాను, న్యూట్రాను, ఎలక్ట్రాను మరియు న్యూట్రీను. ఇందు ప్రోటాను, ఎలక్ట్రాను విద్యుదావేశం గల కణాలు. న్యూట్రాను, న్యూట్రీనులు తటస్థవిద్యుదావేశం కల కణాలు.

పరమాణువు న్యూక్లియస్ ప్రోటాను, న్యూట్రానుల వల్ల నిర్మిత మౌతుంది. పరమాణువు ఎలక్ట్రానులు, న్యూక్లియస్‌ల వలన తయారౌతుంది. న్యూట్రాను బీటా రేడియోధార్మికతతో చర్య పొందడం వల్ల న్యూట్రీనుగా తయారౌతుంది. న్యూట్రాను విఘటనం చెందడం వల్ల ప్రోటాను, ఎలక్ట్రాను, న్యూట్రీను తయారౌతాయి. ఈ నాల్గు కణాలకు ఉమ్మడి పేరు ఫెర్మియాన్‌లు. ఈ కణాలు తమ అక్షంమీద తాము తిరుగుతాయి, అంటే ఆత్మ భ్రమణము చేస్తాయి. ఈ నాలుగు కణాలు నాలుగు రకాల బలాలకు లోనవుతాయి. ప్రకృతిలోగల ఈ నాలుగు రకాల ప్రాథమిక బలాలలోను రెండు రకాల బలాలు అందరికీ తెలిసినవే. అవి గురుత్వాకర్షణ బలము మరియు విద్యుదయాస్కాంత బలము. ఈ రెండూ కాక బలహీనమైన న్యూక్లియారు బలాలు మరియు బలమైన న్యూక్లియారు బలాలు అనే రెండు రకాల బలాలు ఉన్నాయి. ప్రకృతిలో తారసపడే ఈ నాలుగు రకాల బలాలు వాస్తవానికి ఒకే బలానికి చెందిన వివిధ రూపాలుగా రుజువు చేయడానికి ఐన్‌స్టీన్ దశాబ్దాల తరబడి కృషి చేశాడు. ఆయన కన్న కలలకు వాస్తవరూపం యివ్వడానికి పదార్థవైజ్ఞానిక జగత్తులో ఎంతో కృషి జరిగింది. ఈ కృషిని చర్చించే ముందు ప్రకృతిలో తారసపడే బలాలు గురించి సూక్ష్మంగా వివరిస్తాను.

గురుత్వాకర్షణ బలము

రెండు కణాల మధ్య ఆకర్షణ బలము వాటి ద్రవ్యరాశుల లబ్ధానికి అనులోమానుపాతంలో వుంటుంది. ఇదే గురుత్వాకర్షణ బలము. దీనివల్ల గ్రహగతులు, గెలాక్సీల చలనము మొదలగునవి అదుపులో వుంటాయి. మొత్తం విశ్వం అసలు తత్వాన్ని ఈ బలం నిర్ణయిస్తుంది.

విద్యుదయస్కాంత బలము

రెండు విద్యుదావేశిత కణాల నడుమ ఈ బలం వుంటుంది. ధన విద్యుదావేశం గల ప్రోటాను, ఋణవిద్యుదావేశం గల ఎలక్ట్రాను ఆకర్షించుకుంటాయి. ఈ ఆకర్షణ బలము ఆవేశాల లబ్ధానికి అనులోమానుపాతంలో వుంటుంది. ఈ బలం కారణంగా పరమాణువులు ఒక దానితో మరొకటి బంధితమై వుంటాయి. మన భూమి మీది అన్ని జీవ వ్యవస్థల యందలి ధృగ్విషయాలు ఈ బలం వల్ల జరుగుతూంటాయి. కాంతి తరంగాలు, రేడియో తరంగాలు, ఎక్సు-కిరణాలు, విద్యుదయస్కాంత తరంగాలే. విద్యుదయస్కాంత తరంగాలు విద్యుదయస్కాంత బలాలను మోసుకుపోయే వాహనాలని చెప్పుకోవచ్చు.

బలహీనమైన న్యూక్లియారు బలాలు

ఈ బలాల కారణంగా హెచ్చు పరమాణు భారములుగల మూలకాలు రేడియో ధార్మికతను ప్రదర్శిస్తున్నాయి. మన భూమిమీద, విశ్వంలో ఇతర ప్రాంతాలలోను రేడియో ధార్మిక మూలకాలు లభ్యమవ్వేందుకు ఈ బలాలు మాత్రమే కారణము.

బలమైన న్యూక్లియారు బలాలు

ఈ బలం కారణంగా, పరమాణు న్యూక్లియస్ స్థిరంగావుంటోంది.

విద్యుదయస్కాంత బలంతో పోలిస్తే బలహీనమైన న్యూక్లియారు బలాలు వాటిలో వెయ్యోవంతు బలహీనతను కలిగి వుంటాయి. బలమైన న్యూక్లియారు బలాలు విద్యుదయస్కాంత బలంకన్నా వందరెట్లు బలంగా వుంటాయి. అన్నిటికంటె గురుత్వాకర్షణ బలము చాలా బలహీనమైనది.

విద్యుదయస్కాంత బలము, గురుత్వాకర్షణ బలాలు హెచ్చు దూరాల్లో ఉన్నవాటికికూడ అనువర్తిస్తాయి. బలమైన న్యూక్లియారు బలాలు చాలా దగ్గరగా ఉన్న కణాలకు మాత్రమే వర్తిస్తాయి. ఎంతో దగ్గరగా ఉన్న కణాలకు మాత్రమే బలహీనమైన న్యూక్లియారు బలాలు వర్తిస్తాయి.

లెప్టాన్లు - క్వార్కులు

లెప్టానులు అనే కుటుంబంలో ఆరు రకాల కణాలు ఉన్నాయి. అందులో ఎలక్ట్రాను న్యూట్రినోలు రెండు కణాలు. మరికొంచెం పెద్ద కుటుంబమైన హైడ్రానులకు చెందినవి న్యూట్రానులు, ప్రోటానులు. హైడ్రాన్స్ రెండు తెగలు. మొదటి తెగ బేరియానులు. రెండవ తెగ మేసానులు. బేరియానులు క్వార్కులవల్ల తయారౌతాయి. మేసానులు, క్వార్కులు యాంటీక్వార్కులువల్ల తయారౌతాయి.

క్వార్కులు, లెప్టానుల వల్ల ప్రాథమికంగా పదార్థం నిర్మితమై వుంటుంది. ఇవి పైన పేర్కొన్న నాలుగు బలాలకు లోనవుతుంటాయి. లెప్టానులు మాత్రము బలమైన న్యూక్లియారు బలాలకు లోనుకావు. వీటినే ప్రాథమిక లేదా మూల ఫెర్మియానులు అంటారు. ఇవి పదార్థానికి సంబంధించిన అంతిమ ఘటక కణాలు.

సలాం సిద్ధాంతం

పైన పేర్కొన్న బలాలకు సంబంధించిన అతి ముఖ్య సిద్ధాంతాలను సలామ్ చెప్పారు. సహజ దృగ్విషయాలను భౌతిక శాస్త్రవేత్తలు సంక్షిప్తం చెందించి ఐక్యతాభావంతో చెప్పాలని ఊహించారు. ప్రకృతిలో కనిపించే నాలుగు విభిన్న బలాలను ఐక్యత చెందింపజేసి వివరించాలని శాస్త్రవేత్తలు కలలు కన్నారు. గురుత్వ బలాన్నీ విద్యుత్ బలాన్నీ ఐక్యత చెందించి ఆ రెండూ ఒకే రకమైన బలానికి చెందినవని నిరూపించడానికి ఐన్‌స్టీన్ ఎంతో ప్రయత్నించారు. కాని సఫలీకృతుడు కాలేకపోయాడు. విడివిడిగా ప్రొఫెసర్ సలామ్, ప్రొఫెసర్ స్టీవెన్ వీన్‌బర్గ్ వివిధ రకాల బలాలను ఐక్యత చెందించడంలో సఫలీకృతం అయ్యారు. బలహీనమైన న్యూక్లియారు బలాలు, విద్యుదయస్కాంత బలాలు ఒకటేనని నిరూపించగలిగారు. మిగిలిన రెండు బలాలు, బలహీనమైన న్యూక్లియార్ బలాలు ఒకటేనని నిరూపించడానికి ఈ ఐక్యతాసిద్ధాంతం ఎంతో ఉపయోగపడుతుంది.

విద్యుదయస్కాంత బలానికి సంబంధించిన క్వాంటం సిద్ధాంతంలో సలామ్ ఎంతో కృషి చేశారు. ముఖ్యంగా క్వాంటమ్ ఎలక్ట్రో శాస్త్రంలో సామాన్యీకరణకు సంబంధించిన అంశంపై చాలా కృషి చేశారు. సూటిగా చెప్పాలంటే సైద్ధాంతికంగా ఎదురయ్యే కొన్ని అసందర్భాలను పరిష్కరించి సైద్ధాంతిక ఫలితాలను చక్కగా నిర్వచించి ప్రయోగాల సరళికి సరిపోల్చే విధంగా మలిచారు.

అతి స్వతంత్రంగా సలామ్ ప్రతిపాదించిన అతి ముఖ్యమైన సిద్ధాంతం లా ఆఫ్ ఇన్‌వేరియన్స్. దీనినే గామా ఐదు ఇన్‌వేరియన్స్ సిద్ధాంతమని కూడా అంటారు. ఈ సిద్ధాంతం న్యూట్రినోకు కూడా అనువర్తిస్తుందని, అది ఎప్పుడూ అపసవ్యదిశలో ఆత్మభ్రమణం చేసే స్థితిలో వుంటుందని కూడ చెప్పారు. తర్వాత ప్రకృతిలో దీని ఉనికి కనుగొన్నారు.

సలామ్ మొట్టమొదట ప్రతిపాదించిన గామా అయిదు సౌష్ఠవ సూత్రాన్ని న్యూట్రినోలకు, తదితర లెప్టానులకు వర్తింపచేశారు. తరువాత శాస్త్రవేత్తలు ఈ సౌష్ఠవతను మిగిలిన హైడ్రానులకు కూడా వర్తింపజేశారు. ఇప్పుడు బలహీనమైన చర్యలకు సంబంధించిన భౌతిక శాస్త్రంలో సర్వదా ఆమోదయోగ్యం అయిన సిద్ధాంతం రూపొందింది.

క్వాంటమ్ సిద్ధాంతంలో గాజుసూత్రం ప్రాముఖ్యతను మొట్టమొదటిసారిగా గుర్తించిన వ్యక్తి సలామ్. 1957వ సంవత్సరంలో పదార్థ కణ భౌతికశాస్త్రంలో పగిలిన సౌష్ఠవతలను ప్రతిపాదించారు. ఈ రెండు భావాల ఆధారంగా బలహీనమైన న్యూక్లియార్ బలాలు విద్యుదయస్కాంత బలాలు ఒకటేనని ఐక్యతా సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు సలామ్. ఈయన వాదన ప్రకారం ప్రాథమిక బలం యొక్క ఒక ముఖం బలహీనమైన న్యూక్లియార్ బలం కాగా, రెండవ ముఖం విద్యుదయస్కాంత బలము.

సలాం - వీన్‌బర్గ్ సిద్ధాంతం

పై సిద్ధాంతాన్ని స్టీవెన్ వీన్‌బర్గ్ కూడా స్వతంత్రంగా ప్రతి దించాడు. అందుచేత ఈ సిద్ధాంతానికి సలాం - వీన్‌బర్గ్ సిద్ధాంతము ని నామకరణం చేశారు. 19వ శతాబ్దంలో విద్యుత్ బలాన్ని, యస్కాంత బలాన్ని సంయుక్తం చెందించి ఐక్యతా భావంతో ర్పాటుడిన విధంగా బలహీనమైన న్యూక్లియారు బలాలు, విద్యుదయ స్కాంత బలాలను ఐక్యం చేసారు. పైన చెప్పిన సిద్ధాంతం వల్ల న్ని ముఖ్య విషయాలూహించారు.

1. కొత్త తరహా తటస్థ బలహీనమైన చర్యలు (బలం) వుండి గాలన్నది మొదటి ఊహ. న్యూట్రాను — బీటా విఘటనంలో తటస్థ ద్యుదావేశం గల న్యూట్రాను, ధన విద్యుదావేశం గల ప్రోటానుగ మారింది. దీనివల్ల ఏకమాత్ర విద్యుదావేశంలో మార్పు వచ్చింది. టస్థ బలహీనమైన చర్యలో ఈ విధమైన విద్యుదావేశపు మార్పిడి ండదని ప్రతిపాదన.

2. బలహీనమైన న్యూక్లియారు బలాలు, విద్యుదయస్కాంత లాల నడుమ ఐక్యత ఉన్న కారణంగా మాత్రమే ఈ కొత్తతరహా టస్థ బలహీనమైనచర్య జరుగుతుంది.

3. ఒక ఫోటాన్ (విద్యుదయస్కాంతవికిరణ క్వాంటమ్) ఆత్మభ్రమణం విద్యుదయస్కాంత అంతర చర్యను తెలియపరుస్తుంది. నితో బాటు విద్యుదావేశిత కణం (ఆవేశిత బలహీన సదిశ బోసాన్) ఆత్మభ్రమణం (దీనినే డబ్ల్యుప్లస్ కణం అంటారు) ఆవేశిత బలహీన చర్యను తెలియపరుస్తుంది. ఈ సిద్ధాంతం తటస్థ సదిశ బోసాన్ జడ్ కణం) ఉంటుందని ప్రతిపాదించడమే కాక తటస్థ బలహీన అంతర్‌చర్యను గుర్తు చేస్తుందని చెప్పారు (సదిశ బోసాన్‌లను గాజు కణాలు అంటారు).

1978వ సంవత్సరంలో సలామ్ - వీన్‌బర్గ్‌లు ఊహించిన సిద్ధాంతాలను ప్రాయోగాత్మకంగా గుర్తించగల పరికరాల నిర్మాణం జరిగింది. దీనివల్ల కొత్త తరహా తటస్థ బలహీనమైన అంతర చర్యలు ఉన్నట్లుగా ధృవీకరణ జరిగింది. ఈ ప్రయోగాల్లో న్యూక్లియస్‌పై న్యూట్రినోల పరిక్షేపణం చెందింపజేశారు. ఈ ప్రయోగాలు జెనీవా, ఆర్గోన్, బ్రూక్ హేవన్‌లలో మాత్రమేగాక సోవియట్ యూనియన్‌లో కూడ చేశారు. ఊహించిన సిద్ధాంతాలను ప్రయోగాత్మకంగా గుర్తించారు.

న్యూక్లియస్‌పై ధృవీకరణం చెందిన ఎలక్ట్రాన్లను పరిక్షేపణం చెందించి ప్రయోగాలు చేశారు. ఈ ప్రయోగ ఫలితాలు సలామ్ - వీన్‌బర్గ్‌ల సిద్ధాంతాలకు ఎంతో దోహదాన్ని చేకూర్చాయి. ఈ సిద్ధాంతం ప్రకారం బలహీనమైన కేంద్రకబలం, విద్యుదయస్కాంత బలం ఒకే బలంయొక్క రెండు రూపాలు. బలహీనమైన చర్యలు కుడి, ఎడమ ధృవణాల మధ్య వేరుగా గుర్తించవచ్చు. అంతేగాక అవి పేరిటీ నిత్యత్వ నియమాన్ని పాటించవు. దీని భావం ఏమిటంటే విద్యుదావేశిత కణాలు విద్యుదయస్కాంత బలంతో చర్యకు గురయి నపుడు వాటి కుడి, ఎడమల ధృవణాల మధ్య భేదం గుర్తించడానికి వీలవుతుంది. అంటే పేరిటీ ఫలితాలను పాటించని స్వల్ప సందర్భాలను గుర్తించవచ్చు. ప్రధానమైన విద్యుదయస్కాంత ఫలితాలు రద్దైన సందర్భాలలో పైన పేర్కొన్న ఫలితాలను ముఖ్యంగా గుర్తించవచ్చు. అంటే పేరిటీ అతిక్రమణలకు నియమిత పరిమాణాన్ని (హైడ్రోజన్ లేదా డ్యుటీరియం టార్గెట్ మీద ప్రయోగం చేసినట్లు వూహించి) అంచనా వేశారు.

సైద్ధాంతికంగా ఊహించిన అంచనాలు ప్రయోగాలు చేసినపుడు సరిగా సరిపోయాయి. ఎడమ ధృవణం ఎలక్ట్రానులు కుడి ధృవణం ఎలక్ట్రానులకన్నా హైడ్రోజన్ (లేదా డ్యుటీరియమ్) టార్గెట్‌పై ఎక్కువ పరిక్షేపణం చెందినట్లు కనుగొన్నారు. దీని ఫలితంగా వచ్చిన అసౌష్టవత సలామ్ - వీన్‌బర్గ్ సిద్ధాంతం ఊహించినంతగా ఉంది.

డబ్ల్యు ప్లస్, మైనస్, జడ్ కణాల ద్రవ్యరాశులు ప్రోటాను ద్రవ్యరాశికి ఎనభై, తొంభై రెట్లుంటాయి. అంతేగాక హిగ్స్, స్పింజీరో, బోసాన్ ఉనికిని సలామ్ - వీన్‌బర్గ్ సిద్ధాంతం ముందుగా ఊహించింది. దీని ద్రవ్యరాశి ప్రోటాన్ ద్రవ్యరాశికి పదిరెట్లుంటుంది. వీటిని ప్రయోగాత్మకంగా గుర్తించగల హెచ్చుశక్తి త్వరణకాల నిర్మాణం పంతొమ్మిది వందల తొంభై సంవత్సర ప్రాంతానికి పూర్తి కావచ్చు.

బలాల ఐక్యతా భావ సిద్ధాంతము

సలామ్ - వీన్‌బర్గ్ సిద్ధాంతము ప్రకృతిలోగల నాలుగు ప్రాథమిక బలాలను మూడింటిగా ఐక్యత చెందింపచేసింది. అవి బలమైన న్యూక్లియార్ బలాలు, బలహీనమైన విద్యుత్ బలాలు, గురుత్వాకర్షణ బలము.

తరువాతి దశ బలహీనమైన విద్యుత్ బలం, బలమైన న్యూక్లియార్ బలాన్ని ఐక్యత చెందించడం సలామ్, పాటీ సంయుక్తంగా

బలహీనమైన విద్యుత్ బలం, బలమైన న్యూక్లియార్ బలాల ఐక్యతా భావాన్ని సూచించారు. అంటే బేరియానులు, లెప్టానుల ఐక్యత అవసరం అవుతుంది. ఈ సిద్ధాంత ఫలితంగా ప్రోటాను అస్థిరత కలిగి విఘటనం చెందాలి. ప్రోటాను జీవిత కాలం పది తరువాత ఇరవై తొమ్మిది సున్నాలు గల సంవత్సరాల నుండి పది తరువాత ముప్పది మూడు సున్నాలు గల సంవత్సరాల వరకూ ఉండవచ్చు. (భవిష్యత్‌లో అమెరికాలో చేయబోయే ప్రయోగం ప్రోటాన్ జీవితకాల వ్యవధిని చెప్పగలదు. దీని ఆధారంగా మొత్తం ఐక్యతా సిద్ధాంతం నిర్ణయమవుతుంది.

పైన పేర్కొన్న సిద్ధాంతాలను మాత్రమే ప్రతిపాదించి తన పరిశోధనా సరళిని విడనాడని సలామ్ మరెన్నో విశేషాలను ప్రాథమిక కణాలకు చెందిన విజ్ఞానాన్ని సమకూర్చారు. ముఖ్యంగా భౌతిక శాస్త్రంలో బలమైన అంతర్ చర్యలు, సౌష్ఠవత ధర్మాలు ఈ సందర్భంలో బలంగా అంతర చర్య జరపగల ఆత్మభ్రమణం చెందే కణం ఉనికిని ఊహించారు. తరువాత గురుత్వాకర్షణ ప్రయోగాల్లో ఈ కణాన్ని గుర్తించారు. పదార్థ భౌతిక శాస్త్రంలో ఈ కణ ప్రాముఖ్యతను వివరించారు.

ఈ వ్యాసం తయారీకి కావలసిన సమాచారాన్ని ఇటలీనుండి నాకు పంపిన నోబెల్ బహుమతి గ్రహీత శ్రీ అబ్దూస్ సలామ్‌గారికి సవినయ నమస్కృతులతో కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

గట్టి సృష్టి

శ్రీ జోశ్యుల సూర్యనారాయణమూర్తి

ఆంధ్రత్వమన్నదే యాందోళనౌన్నత్య
మభినవ వ్యక్తిత్వ హర్షసిద్ధి
ఆరంభశూరత్వమను నయాధీనత్వ
మల్పసంతోష విఖ్యాత బుద్ధి
ఆలోచనాశూన్య కాలానుకూల ప్ర
చార ప్రియాధీన శౌర్య శుద్ధి
అన్యోన్య శత్రుత్వ ధన్య జీవన ధుర్య
చర్యావినీత సత్కార్యశక్తి

బహుముఖ ప్రజ్ఞ యన్నట్టి వ్యాధిపరత
హాస్య మధికమ్ము: హాస్యాస్పదాస్య శోభ
పరుల చేష్టల నిరతానుకరణ దీక్ష
ఇట్టిదని చెప్పలేనట్టి గట్టి సృష్టి.

కొల్లూరు సూర్యనారాయణ

జననాథపుర చాళుక్యుల కాలనిర్ణయము

తెలుగునాటి ఉత్తరకోస్తా తీరమందు పరిఢవిల్లిన సామంతరాజ వంశాల్లో ముఖ్యమైన ఒకశాఖ, జననాథపుర చాళుక్యవంశము. వీరినే పిఠాపుర చాళుక్యవంశమని, [1] బేత విజయాదిత్యుని సంతతి[2] అనికూడ కొందరు చెబుతుంటారు. ఎలమంచిలి, శ్రీకూర్మము మొదలైన ప్రాంతాల్లోని చాళుక్యకుటుంబాలకన్న ముందుగా వేంగిచాళుక్య వంశముతో తమకుకల సంబంధ బాంధవ్యములను శాసనములలో చెప్పుకొనినది వీరే. రాజమహేంద్రవరం, పిఠాపురం, ద్రాక్షారామ ప్రాంతాల్ని పాలించిన యీశాఖ వేంగిచాళుక్యులవలెనే అనేకమైన వారి బిరుదుల్ని ధరించటం గమనార్హం. వారు శాసనాల్లో చెప్పుకోవటాన్నిబట్టి వేంగి చాళుక్యవంశంలోని పదిహేడవ రాజైన బేతవిజయాదిత్యుని వీరి మూల పురుషునిగా గుర్తించటం జరుగుతోంది.


గతంలో యీ వంశీయుల విషయమై జరిగిన చర్చ చరిత్ర పరిశోధకులందరకూ తెల్సిన విషయమే. సివెలు, హుల్ట్జ్, ఫ్లీటు, శ్రీమతి యశోదాదేవి, శ్రీయుతులు మల్లంపల్లి సోమశేఖరశర్మ, ఆదిత్యశర్మ గారలు, శ్రీ ముసునూరి సాంబశివరామమూర్తిగారివంటి ప్రముఖ పరిశోధకులు చాలామంది యీ విషయమై తీవ్రపరిశోధనలు సల్పి అమూల్య విషయములను వెలికి తెచ్చినారు. కాని ఎవ్వరెంత కృషిసల్పినప్పటికీ నేటివరకు యీ వంశీయుల విషయమై సరియైన వంశానుక్రమణిక, కాల నిర్ణయములు నిర్ధారింపబడలేదు. పరస్పర సమన్వయము కుదురని శాసనాంశములందలి క్లిష్టతయే అదిజరుగకపోవుటకు కారణము. ఈశాసనాంశముల సమన్వయించుట సాధ్యమగుటలేదని చాలకాలము క్రిందటే గవర్నమెంటు ఎపిగ్రఫిస్టు ప్రకటించెను.[3] శ్రీ సాంబ శివరామమూర్తి గారు తమ ఎడరుపల్లి పునర్దత్త శాసనచర్చలో చాలవరకు విషయమును బయల్వరచియు భావిపరిశోధనలే యీ విషయమును తేల్చవలెనని ముగించినారు.[4] పై పండితుల అందరి పరిశోధనాకృషి ఫలితములను, నేటికి వెలుగునకొచ్చిన అసంఖ్యాక శాసనములను దృష్టిలో నుంచుకొని పరిశీలించినచో యీ వంశీయుల వంశానుక్రమణిక, కాల నిర్ణయములు నిర్ధారించుట అసాధ్యమేమియును కాదు.

ఈ వంశీయుల కాలనిర్ణయము చేయుటకు ముందు వంశానుక్రమణిక నేర్పరుచుట ముఖ్యము. దాని నేర్పరుపనిదే, దానికనుగుణము కానిదే, ఏ కాలనిర్ణయమును ప్రామాణికముకాదు. కనుకముందుగా వీరి వంశానుక్రమణిక రూపేర్పరచటం చాలా అవసరం.

ఈ విషయచర్చలో ప్రముఖాధారములు శాసనములే. ఎడరుపల్లి పునర్దత్త తామ్రశాసనము,[5] మద్రాసు మ్యూజియమందలి ఒక తామ్ర శాసనమైన చంద్రవూరు దానశాసనము,[6] పిఠాపురమునందలి కుంతీ మాధవస్వామి ఆలయమునందలి ఒకశాసనము,[7] వీరి వంశక్రమమును వివరముగా వర్ణించిన ముఖ్యశాసనములు. ఇవికాక ద్రాక్షారామము, సామర్లకోట, సర్పవరము, రాజమహేంద్రవరము, జుత్తిగ మున్నగు ప్రాంతాల్లోని అనేక శాసనాలు యీ వంశీయుల వివరాలు తెలుసుకోవటాన్కి తోడ్పడుతున్నాయి.

ఎడరుపల్లి శాసనము ఒక పునర్దత్తశాసనము. పూర్వమెన్నడో పల్లవరాజైన ముక్కంటి కాడ్వెట్టి యనునాతడు గుద్దవాటి విషయమునందలి యీ గ్రామమును ఒకసూర్యగ్రహణ సమయమున అనేకమంది బ్రాహ్మణులకు దానము చేయగా కాలగతిలో ఆ తామ్రశాసనము ఖిలమై నశించినట్లును, తర్వాతి కాలమున ఆ దాన గ్రహీతల వంశీయుల కోరిక ననుసరించి యీ చాళుక్యవంశమునకు చెందిన ఒక విష్ణువర్ధనుడుదానిని క్రీ. శ. 1179 లో పునర్దత్తము చేసినట్లును దీనియందు పేర్కొనబడినది. మరియొక తామ్రశాసనమైన మద్రాసు మ్యూజియములోని చంద్రవూరు దానశాసనము యీ వంశీయుల సామంతుడైన మలయావనికి చెందిన మహాదేవునిది. చెంగూరు నాటి విషయములోని చంద్రవూరు గ్రామమును నూటముప్పై మంది బ్రాహ్మణులకు దానమొసంగించిన విషయమందు పేర్కొనబడినది. ఈ బ్రాహ్మణులు శ్రీరాముని

చేత తమ కనుగ్రహింపబడిన ఆంజనేయస్వామి విగ్రహమును నిరంతరము అర్చించు హనుమద్భక్తులట! ఈ దానకర్త మలయావనిరాజైన మహాదేవుడే అయినను అతడు శాసనమున తన ప్రభువు చాళుక్య విష్ణువర్ధనుని రాజ్యవత్సరములే కాక వారి వంశావళి నంతను పేర్కొనుటచే యీ సందర్భమున కీ శాసనముపయోగపడును. ఇది క్రీ. శ. 1205 న దత్తపరుపబడినది. ఇక మూడవది పిఠాపురపు కుంతీమాధవాలయము నందు విష్ణువర్ధన మల్లపుడు క్రీ. శ. 1202 న ఒసంగిన శాసనము. ఇది తన పట్టాభిషేకోత్సవ సందర్భమున మల్లపుడు కుంతీమాధవస్వామికి గుడివాడ గ్రామమును దానమెటను తెల్పుటకై వ్రాయించిన దానశాసనము. ఈ శాసన మూడింటను వీరి వంశానుక్రమణికతోపాటు, (వేంగీచాళుక్యుల పురాణపురుషులను, చారిత్రక వ్యక్తులను కూడ కలిపి చెప్పుకొ గమనింపదగినది. ప్రస్తుత చర్చలో యీ కుటుంబమునందలి వ్యక్త మాత్రమే పేర్కొనుచున్నాము. కొద్దిపాటి భేదములున్నను మూడు శాసనములును వీరి వివరముల నొక్క రీతిగనే పేరొ చున్నవి. గమనింపుడు—



ఈ శాసనములు మూడింటిలో అనుమానించుటకు తావులేని రీతిలో సత్యాశ్రయుని ముందువాడైన బేత విజయాదిత్యుడే యీ జననాథపుర చాళుక్యవంశమునకు మూల పురుషుడని చెప్పబడినాడు. దీనిని బట్టి తూర్పు చాళుక్యులలో పదిహేడవ రాజై, క్రీ॥ శ॥ 929 ప్రాంతమున నివసించిన బేత విజయాదిత్యుని వీరు తమ పూర్వీకునిగా భావించుచుండిరనుట స్పష్టము. ఈ శాసనములందు తప్ప వేరెచ్చటను బేత విజయాదిత్యుడొక వంశ స్థాపకుడను విషయము తెల్పబడలేదు. ఈ శాసనములైనను బేత విజయాదిత్యునికి సుమారు రెండున్నర శతాబ్దుల తరువాతి నాటివి. ఈ శాసనముల నాధారముగా తీసుకొనియే గతములో, ఫ్లీటు,[8] శ్రీమతి యశోదాదేవి[9] మున్నగువారు 'ఉత్తమ చాళుక్య' బిరుదాంకితుడైన యీ సత్యాశ్రయుని, బేత విజయాదిత్యుని పుత్రునిగా, వారసునిగా గుర్తించిరి. వాస్తవమునకు శాసనములందట్లే యున్నను అట్లు గుర్తించుట పొసగదు. ఇచ్చటి శాసనాంశము పూర్తిగా సందేహింపదగియున్నది. సత్యాశ్రయుని బేత విజయాదిత్యుని యనిగా శాసనవాక్యము వెల్లడించినయెడల నెట్టి అభ్యంతరమునుండ కాని అట్లుకాక పుత్రునిగా చెప్పుటనుబట్టి శాసన వాక్యమును సందేహి వలసివచ్చుచున్నది. ఇచటి అవాస్తవికతను తొలుత గుర్తించినది సి పండితుడు.[10] అతడే సత్యాశ్రయుడు బేత విజయాదిత్యునికి సుమ నూటయాభై సంవత్సరముల తరువాతివాడని గుర్తించెను.

సత్యాశ్రయుని శాసనములు లభ్యముకానప్పటికీ అతడు గా వంశజయు, అనంతవర్మ చోడగంగదేవుని బంధువునైన గౌరీదేవిని ణయమాడుటనుబట్టి, [11] అతడు సుమారు పదకొండవ శతాబ్ది ఆ మున గాని, 12వ శతాబ్ది ఆరంభమునగాని నివసించి యుండు భావింప బడుచున్నది. గౌరీదేవి అనంతవర్మ చోడగంగుల బాంధవ్య ఊహలపై ఆధారపడినదని త్రోసి పుచ్చినను, యీ సత్యాశ్రయ మనుమడైన విష్ణువర్ధనుడు క్రీ॥ శ॥ 1124 నందును,ముని మన

విజయాదిత్యుడు క్రీ॥ శ॥ 1158 నందును[12] సింహాసనముల ంచుట వాస్తవ విషయములగుటచే సత్యాశ్రయుడు క్రీ॥ శ॥ ండవ శతాబ్ది అంతమున నుండినట్లు భావించుట సక్రమమే. కనుక ం పండితుడు[13] గుర్తించినటుల సత్యాశ్రయుడు బేత విజయా ని వంశమున అర్వాచీనకాలమందు (సుమారు శతాబ్దిన్నరతరువాత) సుడు కాదగును గాని, పుత్రుడు మాత్రము కాదు.

అయితే యీ వంశీయులు తమకు రెండున్నర శతాబ్దుల దరి వాడైన బేతవిజయాదిత్యుని తమకు పూర్వీకునిగా ఎందుకు కొని యుందురనునది ప్రశ్న. సమకాలీనసామంతపాలక వంశాల్లో ఖ్యాతినినుమడింప చేసుకొనుటకు మధ్యయుగాల్లో ఆవిధంగా చెప్పు టం ఓగొప్ప సంప్రదాయం. వాటిని చారిత్రక వాస్తవాలుగా కరించటాన్కి చాలవరకు వీలుండదు. తర్వాతి కాలంలో చెప్పు ఆ యీ యీ విషయాల్ని రూఢి పరచుకుందికి తొలిదశల్లో నామ త్రపు ఆధారమైనా లభ్యమయితే వీటి సత్యాసత్యాల్ని తర్కించ ు. అలాంటిదేమీ లేకపోవటంచేత వీటిని చారిత్రక సత్యాలుగా ర్తించక పోవటమే మేలు. తర్వాతి దశల్లో వెలుగులోనికివచ్చిన శీయులు తమ ముందున్న పేరెన్నికగన్న ప్రముఖులనుండి రసత్వాన్ని అందుకోబూనటం మధ్యాంధ్ర చరిత్రలో సుస్పష్టం. నిజమూకావచ్చు, అబద్ధమూకావచ్చు. దాన్ని పేర్కొన్న ఆధారం ాత్రం తర్వాతి దశల్లో చోటు చేసుకున్నదే. ఈ చాళుక్యవంశాన్కి మకాలీనులైన కొండపడుమటి వంశీయులు తమ పూర్వీకుడైన బుద్ధ ర్మకు కుబ్జవిష్ణువరనుడు దెబ్బదిమూడు పట్టణాలపై ఆధిపత్యమొసంగి ట్లు చెప్పుకొన్నారు.[14] ఈ చెప్పుకోవటం పదకొండు, పన్నెండు తాబ్దిలో జరిగింది. ఈ విషయం వాస్తవమే అయినా ఆ ఆధిపత్య ఇవ్వటమన్నది నాటికి సుమారు నాలుగున్నర శతాబ్దుల క్రిందటిమాట. ఈ నాలుగున్నర శతాబ్దులలో యీ విషయమెక్కడనూ ప్రస్తావింప డలేదు. ఇలాంటి విషయాల్లో యింతటి కాలవ్యత్యాసం రావటమే టిని విశ్వసించ లేకపోవటాన్కి కారణం. ఈ జననాథపుర ాళుక్యులుకూడ తర్వాతి దశల్లో వెలుగులోనికి వచ్చి ముందటివంశీయు తో తమని కలుపుకుందికి చేసిన ప్రయత్నమే తమ సత్యాశ్రయుని బేతవిజయాదిత్యుని కుమారుడిగా చెప్పటాన్కి కారణం కావచ్చు. కాని ముందు పేర్కొన్నట్లు వీరి వీరి కాలాల్నిబట్టి సత్యాశ్రయుడు బేత విజయాదిత్యునికి తర్వాతి కాలమున వారసుడుకాగలడు గాని పుత్రుడు మాత్రము కాడు. కనుక ప్రస్తుతము నిర్మించు వంశ, కాలానుక్రమణి కలయందు బేత విజయాదిత్యుని సత్యాశ్రయుని తండ్రిగా గుర్తించుట జరుగదు. సత్యాశ్రయుడే తెలిసినంతలో యీ వంశమునకు మూల పురుషుడు.

పై శాసనములు మూడింటిలో విజయాదిత్య, విమలాదిత్య, విక్రమాదిత్య, విష్ణువర్ధన, మల్లప, కామ, రాజమార్తాండులను ఏడుగురును సత్యాశ్రయునికి గౌరీదేవి వలన కల్గిన పుత్రులని పేర్కొన బడింది. కాని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారును, శ్రీ కాశీభట్ల తమ్మయ్య శాస్త్రిగారును మద్రాసు ఓరియంటలు మాన్యుస్క్రిప్ట్సు లైబ్రరీలోని ఓ గ్రంథమున సేకరించిన వివరము లాధారముగా యీ సోదరుల నామ ములు మరియొక విధముగా పేర్కొనిరి.[15] వారి పాఠమననుసరించి. త్రయీవీర, విజయాదిత్య, విమలాదిత్య, విక్రమాదిత్య, విష్ణువర్ధన త్రైలోక్యమల్ల, కామ రాజమార్తాండ అనునవి వారిపేర్లు. ఇందు పై శాసనస్థ క్రమమునకు త్రయీవీరుని చేర్చుటయును, కామ, రాజ మార్తాండులను యిర్వురిని ఒక్కరిగా గుర్తించుటయును జరిగినది. శ్రీయుతులు మల్లంపల్లి సోమశేఖరశర్మ, ఆదిత్యశర్మగారలు కూడ తమ వ్యాసమున[16] సత్యాశ్రయుని జ్యేష్ఠపుత్రునిగా 'వీరు' ని చెప్పుట జరిగినది. తర్వాతివానిగా విజయాదిత్యుని పేర్కొనుట జరిగినది. కాని యీ సందర్భమున వీరవిజయాదిత్యుని ఒక్కనిగనే పరిగణించుట యుక్తము. ఈ వంశానుక్రమణికలో అట్లే శాసనస్థ విషయమును యథాతథా గ్రహించుట జరుగును.

పై వంశ క్రమమున సత్యాశ్రయుని మనుమనిగా నొక మల్ల పుడు గుర్తింపబడినాడు. అతడు విష్ణువర్ధనునికి సోదరుడు మాత్రమే. కాని మద్రాసు మ్యూజియపు శాసనమున ఆ భాగము శిథిలమగుటచే సివెలు[17], ఫ్లీటు[18] పండితులు యీ మల్లపుని విష్ణువర్ధనుని పుత్రునిగా అభిప్రాయపడిరి. శ్రీయుతులు ప్రభాకరశాస్త్రిగారును, తమ్మయ్య శాస్త్రిగారును కూడ అట్లే భావించిరి.[19] మల్లపుడు విష్ణువర్ధనుని రాజ్యమునకు వారసుడైనాడు గాని పుత్రుడుకాడు. ఎడరుపల్లి తామ్ర శాసనమందును, పిఠాపుర శాసనమునందును స్పష్టముగా మల్లపుడు విష్ణువర్ధనుని సోదరుడని చెప్పబడినది.[20]

ముందు పేర్కొనిన వంశక్రమమున చివరిగా నొక విష్ణువర్ధన మల్లపుడు పేర్కొనబడ్డాడు. ఇతడు విజయాదిత్యుని పుత్రుడు. ఎడరుపల్లి పునర్దత్తశాసనమందును, మద్రాసు మ్యూజియపు శాసనమం దును యీ వివరములిట్లేయున్నను యీతని తల్లి లక్ష్మీదేవియని చెప్ప బడింది. కాని అన్నివివరములనిట్లే తెల్పినపిఠాపుర శాసనమున మాత్రము సుస్పష్టముగా నీతనితల్లి గంగాంబయనియున్నది. దీనిని బట్టి విజయా దిత్యునికి లక్ష్మీదేవి, గంగాంబ అను యిర్వురు రాణులుండినట్లును, వారి వలన ఒకేపేరుకల యిర్వురు పుత్రులు జన్మించినట్లును గుర్తింపగలము. ఈ యిర్వురు పుత్రులును సుమారు ఒకేకాలమున ఒసంగిన శాసనము లలోవేర్వేరు చోట్ల విష్ణువర్ధన, మల్లప, విష్ణువర్ధనమల్లప అని వివిధము లుగా పేర్కొనబడింది.

ఈ విధముగా ఒకే ప్రాంతమున, ఒకే కాలమున యీ యిరువురి శాసనములు లభ్యమగుట ఒకరి శాసనములు మరొకరివిగా భావింపబడి, పొరపడుటకు కారణమగుచున్నవి. వంశ, కాలనిర్ణయముల నిర్ధారణ మరింత జటిలమగుచున్నవి. దీని వలననే సివెలు పండితుడు[21] మల్లపుని పట్టాభిషేక సంవత్సరమును సరిగా గుర్తింపక విడిచిపెట్టుట జరిగినది. దీనిని బట్టియే విష్ణువర్ధన మల్లపుడు క్రీ. శ. 1202లో సింహాసనారూఢుడైనట్లు తెలిసినను శ్రీమతి యశోదాదేవి[22] నాటికి ముందు సుమారు పాతిక సంవత్సరములనుండి లభ్యమగుచున్న శాసనముల నాతనివనియే తీర్మానించి, అతడు రాజ్యమునకు రాక పూర్వము చాలా సంవత్సరములనుండి రాజ్యాధికారిగా శాసనముల నొసంగుచుండెనని భావించి పొరపడుటజరిగినది. కాని యిప్పుడుమనకు లభ్యమగుచున్న సాక్ష్యాధారములను బట్టి రూఢిగా విజయాదిత్యుని యిర్వురు పుత్రుల శాసనములను వేర్వేరుగా నిర్ధారింపవచ్చును.

వీరి శాసనములలో పేర్కొనబడిన విజయాదిత్యుని రాణులైన లక్ష్మీదేవి, గంగాంబలను వేర్వేరుగా గుర్తించి శ్రీ సోమశేఖరశర్మగారును, ఆదిత్యశర్మగారును కొన్ని సంవత్సరముల క్రిందటే యీ విష్ణువర్ధన మల్లపులను యిర్వురిగా పేర్కొనుట జరిగినది.[23] వారట్లు పేర్కొనుటను గమనింపక పోయిననూ శ్రీ ముసునూరి సాంబశివరామమూర్తిగారుకూడ తమ ఎడరుపల్లి శాసనవ్యాసమున అదే నిర్ణయమునకు వచ్చి[24] యీ విష్ణువర్ధన మల్లపులు వేర్వేరు రాజులు కాదగుదురను అనుమానము వెలిబుచ్చిరి. నేటివరకు లభ్యమైనయీ రాజుల మొత్తము శాసనములను సమీక్షించినచో నిర్ద్వంద్వముగా వీరి నిర్వురిని వేర్వేరు రాజులుగా నంగీకరింపవచ్చును. వీరిలో మొదటివాడైన లక్ష్మీదేవి పుత్రుడైన విష్ణువర్ధన మల్లపుడు క్రీ. శ. 1173వ సంవత్సరమున సింహాసనమధిష్ఠించినవాడు. రెండవవాడైన గంగాంబ కుమారుడు క్రీ. శ. 1202వ సంవత్సరమున పిఠాపురపు కుంతీ మాధవస్వామి ఆలయమునందు పట్టాభిషిక్తుడైనవాడు. వీరి శాసనములలో విష్ణువర్ధన, మల్లప, విష్ణువర్ధన మల్లప నామములు యథేచ్ఛగా నుపయోగింపబడినను, యీ పట్టాభిషేక సంవత్సరమును బట్టి వీరి శాసనములను వేర్వేరుగా గుర్తింపగలము. ఎడరుపల్లి పునర్దత్త శాసనమునందును, మద్రాసు మ్యూజియము శాసనమునను వర్ణితమైన విష్ణువర్ధన మల్లపుడు లక్ష్మీదేవి పుత్రుడు. పిఠాపుర శాసనమున కుంతీ మాధవునకు దానసమర్పించిన విష్ణువర్ధన మల్లపుడు గంగాంబాదేవి కుమారుడు. ఈ ముఖ్య శాసనములనే కాక వీరి యితర శాసనములను కూడ విభాగింపవచ్చును. (పేజీ 24లో గమనింపుడు.)

ఆ సూచించిన వంశానుక్రమణికలో కొన్ని అంశముల పేర్కొనబడలేదు. విజయాదిత్య లక్ష్మీదేవులకు పై యిర్వురిలో మొద వాడైన విష్ణువర్ధన మల్లపుడే కాక విష్ణువర్ధన బిరుదాంకితుడైన వీరనరేంద్రుడను మరియొక పుత్రుడు కూడ కలడు. ద్రాక్షారామ, సామర్లకోటలలో లభ్యమైన రెండు క్రీ. శ. 1176 నాటి శాసనముల మూలమున యీ విషయము తెలియుచున్నది.[26] కనుక ప్రస్తుతము వంశ క్రమమును ఏర్పరుచునపుడు దీనిని గమనింపవలెను.

ఇక కడపటి రాజులైన ఉదయచంద్ర, చంద్రశేఖరుల శాసనములు కూడ లభ్యమగుట వలన వారినికూడ వంశావళియందు చేర్చవలసియున్నది. శాసనముల మూలమున వీరి వివరములు పూర్తిగా తెలియకపోయినను ఇతరాధారములను బట్టి సివెలు పండితుడు,[27] యశోదాదేవి[28] మున్నగువారు వీరిని గంగాంబ తనయుడైన విష్ణువర్ధన మల్లపుని యిర్వురి పుత్రులుగా అభిప్రాయపడిరి.

రూఢిపరచు ఆధారము లేకపోయినను ప్రస్తుతమునకు వారి అభిప్రాయము నంగీకరింపవలసినదే. వీరుకాక సివెలు పండితుడు సేకరించిన ఒక తామ్ర శాసనములో[29] యీ కుటుంబమునకు చెందిన కడపటి రాజులు మరియొక అయిదుగురి వివరము తెలియుచున్నది. ఆ శాసన మొసగిన శ్రీ సేనసారధి, క్రీ. శ. 1202లో కుంతీమాధవాలయమున పట్టాభిషిక్తుడైన మల్లపునికి అయిదవ తరము వాడట. మల్లపునికి యీతనికిని నడుమ, భూప, ప్రతాప భూధర, విష్ణువర్ధన మహాదేవులను రాజులు కలరట. ఈ శాసనమున్నదనుట తప్ప దీని విషయమును నిర్ధారించు యితరాధారములు లేవు. ఈ శాసనమైనను ప్రస్తుతము లభ్యముకాదు. ఇందు పేర్కొనబడిన రాజుల నామములలో విష్ణువర్ధన, మహాదేవులనునవి కాకపోయినను, భూప, ప్రతాపభూధర అనునవి మాత్రము పూర్వమెరుగనివి. వీనిని నామములుగా గ్రహించుట కన్న బిరుదములుగా గ్రహించుట కొంత యుక్తమేమో! విష్ణువర్ధన, మహాదేవులను పేర్లు చాళుక్య వంశముల చరిత్రలో పూర్వమెరిగినవే. విజయవాడ, జుత్తిగ, పాలకొల్లు, తడికలపూడి మున్నగు ప్రాంతాల్లోని శాసనాల్లో[30] చాళుక్య రాజులుగా కొందరు మహాదేవులు కానవస్తున్నప్పటికీ వారు నిరవద్యప్రోలు శాఖకు చెందినవారగుటచే వారెవరిని యీ శ్రీ సేవసారధి ముందువానిగా గుర్తించటానికి వీలుకాదు. కనుక సమకాలీనమైన యితరాధారాల వెలుగులో యీ శ్రీ సేనసారధి తామ్ర శాసనపు విషయ ప్రామాణ్యాన్ని శంకించవలసి వస్తోంది. నిరూపణకందే సాక్ష్యాధారాలు లభ్యమయ్యేంత వరకు వీరిని మల్లపుని వారసులుగా గుర్తించటానికి ఆధారం చాలదు.

లక్ష్మీదేవి పుత్రుడైన విష్ణువర్ధనమల్లపుని శాసనములు (పట్టాభిషేకము క్రీ. శ. 1173)			
క్రమ సంఖ్య	సంవత్సరము క్రీ. శ.	ప్రదేశము	ప్రచురణ వివరము
1.	1176 (3వ రాజ్యవత్సరము)	సామర్లకోట	యస్.ఐ.ఐ. V, 91, ఏ.ఆర్.ఇ.2487అఫ్ 1893
2.	1177 (3వ రాజ్యవత్సరము)	,,	V, 90, 486 ఆఫ్ 1893
3.	1177 (4వ రాజ్యవత్సరము)	ద్రాక్షారామ	IV, 1168, 297 ఆఫ్ 1893
4.	1177	సామర్లకోట	V, 70, 481-ఎ ఆఫ్ 1893
5.	1179[25] (6వ రాజ్యవత్సరము)	ద్రాక్షారామ	IV, 1201, 320 ఆఫ్ 1893
6.	1183 (9వ రాజ్యవత్సరము)	సామర్లకోట	V, 89, 485 ఆఫ్ 1893
7.	1183 (10వ రాజ్యవత్సరము)	,,	V, 67, 479 ఆఫ్ 1893
8.	1187	జుత్తిగ	X, 203 739 ఆఫ్ 1920,

గంగాంబ పుత్రుడైన విష్ణువర్ధన మల్లపుని శాసనములు (పట్టాభిషేకము క్రీ. శ. 1202)			
క్రమ సంఖ్య	సంవత్సరము క్రీ. శ.	ప్రదేశము	ప్రచురణ వివరము
1.	1202	పిఠాపురము	ఎపిగ్రాఫియా ఇండికా IV, పే. 226, 492 ఆఫ్ 1893
2.	గవర్నమెంటు ఎపిగ్రాఫిస్టుచే క్రీ. శ. 1202గా గుర్తింపబడినది.)	సామర్లకోట	యస్. ఐ. ఐ. V, 93 ఏ.ఆర్.ఇ. 489ఆఫ్1893
3.	1218	ద్రాక్షారామ	IV, 1221, 338-ఎ ఆఫ్ 1893
4.	1234	,,	IV, 1022,
5.	(39వ రాజ్య పాలనాసంవత్సరము)	సామర్లకోట	V, 75, 195-ఎ ఆఫ్ 1893. 482-డి ఆఫ్ 1893.

ఆ అంశాలన్నింటినీ పరిగణనకు తీసికొని వీరి వంశానుక్రమణిక నీ క్రింది విధముగా నిర్మించగలము

- బేత విజయాదిత్యుడు
  - సత్యాశ్రయుడు
    - మొదటి విజయాదిత్యుడు
      - విష్ణువర్ధనుడు
      - మొదటి మల్లపుడు
        - రెండవ విజయాదిత్యుడు
          - (రాణిలక్ష్మీదేవి వలన)
            - రెండవ మల్లపుడు
            - వీరనరేంద్రుడు
          - (రాణిగంగాంబవలన)
            - మూడవ మల్లపుడు
              - ఉదయచంద్ర
              - చంద్రశేఖర(?)
      - సామిదేవుడు
    - విమలాదిత్యుడు
    - విక్రమాదిత్యుడు
    - విష్ణువర్ధనుడు
    - మల్లపుడు
    - కామ
    - రాజమార్తాండుడు

ఇక వీరి కాలనిర్ణయ విషయము చర్చింపవలసియున్నది.

ఎడరుపల్లి పునర్దత్తశాసనము, పిఠాపుర శాసనము, మద్రాసు మ్యూజియము శాసనము యీఅంశమై చాల సహకరింపగలవు. సత్యాశ్రయుడు, మొదటి విజయాదిత్యుడు విష్ణువర్ధనుడు మొదటి మల్లపుడు' రెండవ విజయాదిత్యుడు, రెండవమల్లపుడు, మూడవమల్లపుడు వరుసగా పాలకులని శాసనముల మూలమున తెలియుచున్నది. రెండవ విజయాదిత్యుని పట్టాభిషేకకాలమును, మూడవ మల్లపుని పట్టాభిషేకకాలమును శాసనములందు పేర్కొనబడుటచే యీ వంశీయుల కాలనిర్ణయమున కెంతయో వుపకరించుచున్నవి. రెండవ విజయాదిత్యుడు క్రీ॥ శ॥ నందును 1158[31] మూడవ మల్లపుడు క్రీ.శ. 1202 నందును[32] రాజ్యమునకువచ్చిరి. ఈ పట్టాభిషేక సంవత్సరములు రెండును ప్రాతిపదికగా గైకొని, ఇతర శాసనములలోని దానకర్తలైన రాజుల కాలములను పరిగణనకు తీసుకొని చేయబడిన యీ వంశీయుల కాలనిర్ణయము దిగువనిచ్చుచున్నాము. పరిశీలింపుడు—

		క్రీ॥ శ॥
సత్యాశ్రయుడు	—	1078–1118
మొదటి విజయాదిత్యుడు	—	1118-1124
విష్ణువర్ధనుడు	—	1124-1151
మొదటిమల్లపుడు	—	1151-1158
రెండవ విజయాదిత్యుడు	—	1158-1173
రెండవ మల్లపుడు	—	1173-1205
వీరనరేంద్రుడు	—	1177–1179
మూడవ మల్లపుడు	—	1202-1241
ఉదయ చంద్రుడు	—	1223-1225
చంద్రశేఖరుడు	—	1225-1255

ఈ కాలానుక్రమణికను ఆమోదించుటకు ముందు దిగువ విషయములను గమనింపవలసియున్నది.

i) శాసనములు పేర్కొనినప్పటికిని ముందు సూచించినట్లు బేత విజయాదిత్యుని యీ వంశమున మొదటి వానిగా పరిగణింప లేదు. అతనికిని, మొదటివాడైన సత్యాశ్రయునికిని నడుమకల రాజుల వివరములు తెలియక పోవుటవలన సత్యాశ్రయునే తొలివానిగా గుర్తించుట జరిగినది.

ii) సత్యాశ్రయుని శాసనములు లభ్యము కానప్పటికిని, యీ అనంతవర్మ చోడగంగు (క్రీ. శ. 1078) బంధువైన దేవిని పరిణయమాడుట వలనను, యీ సత్యాశ్రయుని ప్ర మనుమడైన రెండవ విజయాదిత్యుడు క్రీ. శ. 1158 రాజ్యమునకు వచ్చుటను బట్టియు, తరమునకు 25 స చొప్పున పరిగణించి యీతడు సుమారుగా క్రీ. శ. 10 ప్రాంతమున రాజ్యమునకు వచ్చినట్లు భావింపబడినది.

iii) మొదటి విజయాదిత్యుని కాలమును గూర్చి గతములో శ్రీవ యశోదాదేవి[33] అతని పాలన క్రీ.శ. 1123 నాటికే ముగిసిన పేర్కొనగా, శ్రీ సాంబశివరామమూర్తిగారు[34] యీతని పా ప్రారంభమైనదే క్రీ. శ. 1127 నాటినుండి అని అభిప్రా పడిరి. కాని అనేక శాసనాల్లో లభ్యమైన యీతని పుత్రుడై విష్ణువర్ధనుని రాజ్యాభిషేక సంవత్సరమును ఒట్టి విజయాదిత్యు రాజరికము క్రీ. శ. 1124 నాటికి ముగిసినట్లు గుర్తించవ వస్తోంది. సరిగ్గా కాకపోయినప్పటికీ క్రీ. శ. 1118 నుం అంటే విక్రమ చోళుడు వేంగీసీమను విడిచి దక్షిణప్రాంతాల్కి తరలిపోయిన నాటినుండీ యీతని పాలన ప్రారంభమైయుం వచ్చును.

iv ఇక మొదటి విజయాదిత్యుని పుత్రుడైన విష్ణువర్ధనుని విషయ ఇతనిని గుర్తించుటలో గతములో పండితులు వేర్వే విధాలుగా అభిప్రాయపడ్డారు.[35] కొందరితనిని విజయాదిత్యు సోదరుడైన విష్ణువర్ధనునిగా గుర్తించారు. కాని యీనాడు మ ముందున్న సాక్ష్యాధారాల వెలుగులో, యశోదాదేవి కూ సూచించినట్లు,[36] యీతనిని మొదటి విజయాదిత్యుని పుత్రుడై విష్ణువర్ధనునిగా నిర్ధారించగలం. ద్రాక్షారామ, జుత్తిగ, సామ కోట, రాజమహేంద్రవరం మున్నగు అనేకచోట్ల లభ్యమై యీతని శాసనాల్లోని రాజ్యాభిషేకవత్సరాల్ని బట్టి[37] యీతడ క్రీ. శ. 1124లో రాజ్యానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈత పాలన క్రీ. శ. 1145 నాటికి ముగిసినట్లు యశోదాదే పేర్కొన్నారు.[38] కాని యిరువది ఆరవ రాజ్య సంవత్సరమ కూడ ఒక శాసనమున[39] చెప్పబడడాన్ని బట్టి, అలా చెప్పి శాసనాన్ని యితరాధారాల కారణంగా యీతనిదే అని శ్రీ యన్. లక్ష్మీనారాయణగారు పరిగణించడాన్ని బట్టి,[40] యీతని పాల క్రీ. శ. 1151 వరకు చెప్పటం జరిగింది. సరిగ్గాఅదేసంవత్స రంలో మొదటి మల్లపుడు రాజ్యానికి వచ్చినట్లు ఆ సంవత్స రంలో యివ్వబడ్డ ఓ జుత్తిగ శాసనాన్ని బట్టి తెలుసుకోవచ్చు.[41]

v మొదటి మల్లపుని సోదరుడైన సామిదేవుని పాలకునిగా పరిగణించలేదు. అతని శాసనాలేమీ లభ్యం కాకపోవటమే యిందుకు కారణం.

vi ఈ సందర్భంలో ముఖ్యంగా గమనింపదగిన అంశం, రెండవ విజయాదిత్యుని రాజ్యాభిషేక సంవత్సరపు నిర్ధారింపు విషయం. ఎడరుపల్లి పునర్దత్త శాసనములోను,[42] పిఠాపురపు శాసనము నందును[43] కూడ యిది "నిధి జలధి వియత్చంద్రగే" అని చెప్పబడి శక సం॥ 1049గా అంటే క్రీ. శ 1127గా గుర్తింపబడింది. కాని ఆ సంవత్సరమునాటికి పైన సూచించినట్లు యీతని పెదతండ్రియైన విష్ణువర్ధనుడు పాలకుడని చాల శాసనములు చాటుచున్నవి. ఆ సంవత్సరమునకే యీతని పట్టాభిషేకమైనట్లు ప్రస్తుత శాసనములందున్నది. కనుక వివాదగ్రస్తమైన యీ అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి.

ఈ ఎడరుపల్లి తామ్ర శాసనములోను, పిఠాపుర శాసనములోను కూడ విజయాదిత్యుని రాజ్యాభిషేక సంవత్సరం సంఖ్యలో సూచింపబడలేదు. కనుక ఆ సంవత్సరాన్ని నిర్ధారించుకుందికి శాసనంలోని నిధి, జలధి, వియత్, చంద్ర- అనే సంఖ్యాసూచితాలేఆధారం. ప్రస్తుతాన్కి సమస్య మొత్తం 'జలధి'లోనేవుంది. దీనిని 'నాలుగు' సంఖ్యగా గుర్తించటం అసంఖ్యాకమైన శాసనాల్లో అనుభవపూర్వకమైనదే. తామ్ర శాసనమందును, శిలా శాసనమందును యిది 'జలధి'గనే చెప్పబడుటచే దీనిని లేఖకుని పొరపాటుగాకూడ పరిగణించుటకు వీలులేదు. దీని సంఖ్యను యథాతథా క్రీ. శ. 1127గా అంగీకరించుటకు, ఆ కాలమునకు రాజ్యము మరియొకని పాలనయందున్నట్లు స్పష్టముగా తెలియుటచే అసలు అవకాశములేదు. ఈ వివాదాంశమును కూలంకషముగా పరిశీలించి, తిథి వార నక్షత్రములను పరిగణించి కిల్‌హార్న్ పండితుడు,[44] యీ విజయాదిత్యుడు క్రీ. శ. 1158, జనవరి, 11వ తారీకున పట్టాభిషిక్తుడైనట్లు గుర్తించెను. దీనినంగీకరించినయెడల యీ సందర్భమున 'జలధి'కి అర్థమును 'నాలుగు'కు బదులు 'ఏడు'గా చెప్పకొనవలసి యుండును. కాని అట్టి పరిగణన సంప్రదాయము కాదు. అసంఖ్యాకమైన మధ్యాంధ్ర యుగపు శాసనములలో 'జలధి'ని 'నాలుగు'కు మాత్రమే పర్యాయముగా వాడుట జరిగినది. సంప్రదాయము కాకపోయినను జలధి, సాగర, అర్ణవ మున్నగు సముద్రపు పర్యాయ పదములు కొన్ని సందర్భములలో 'ఏడు' సంఖ్యను సూచించుట కలదని హుల్ట్జ పండితుని వాదము.[45] తన వాదమునకుదాహరణగా నాతడొక శ్రీ కూర్మ శాసనమున "శాకాబ్దే రవి సాగరాక్షి సహితే" అను దానికి అదే శాసనమున "శకవరుషంబులు 1272" అని యుండుటను పేర్కొనెను.[46] కనుక యీ సందర్భమున కూడ 'జలధి'ని 'ఏడు' సంఖ్యగా గుర్తించి రెండవ విజయాదిత్యుని రాజ్యాభిషేకవత్సరమును క్రీ. శ. 1158గా గుర్తించుట జరిగినది.

vii విజయాదిత్యుని పుత్రులైన విష్ణువర్ధన మల్లపుల యిద్దరి పాలనాకాలములు వారివారి రాజ్యాభిషేక సంవత్సరమును బట్టి పరిగణించుట జరిగినది. క్రీ. శ. 1173 లో రాజ్యమునకువచ్చిన లక్ష్మీదేవి కుమారుడైన మల్లపుని పాలన క్రీ. శ. 1205 వరకు సాగినను, గంగాంబ పుత్రుడైన మరియొక మల్లపుడు, తన సోదరునితో సంయుక్తపాలన నెఱపుటకో, కలహించి ఎదురు నిల్చుటకో క్రీ. శ. 1202 లో పిఠాపురపు కుంతీమాధవాలయమున పట్టము కట్టుకొనెనని భావింపబడినది. అతని పాలన ముప్పది తొమ్మిదవ రాజ్యపాలనా వత్సరము వరకు, అంటే సుమారు క్రీ. శ. 1241 వరకూ సాగినట్లు గుర్తింపబడింది.

viii వీరనరేంద్రుడు పాలకుడుగా ఒకే ఒక్క శాసనములో పేర్కొనబడినా అతని రాజకీయ జీవిత మతిస్వల్పమగుటవలన, రెండవ మల్లపుని సంయుక్త పాలకునిగా మాత్రమే నాతనిని గుర్తించుట జరిగినది.

ఈ అంశములనన్నింటిని పరిగణనకు తీసుకొని, తీరాంధ్ర దేశమునందలి ముఖ్య ప్రాంతమును కీలకసమయమున పాలన నెఱపిన జననాథపుర చాళుక్యవంశీయుల వంశ, కాలానుక్రమణికలను నిర్మించుట జరిగినది. వీరి రాజకీయ చరిత్ర మరొక వ్యాసమున వివరింపబడును.

అధోజ్ఞాపికలు

1. జర్నల్ ఆఫ్ ఆంధ్రా హిస్టారికల్ రీసెర్చిసొసైటీ, సంపుటి, XX, పే. 153.
2. ,, ,, సంపుటిXXXII- పే. 65.
3. ఎపిగ్రాఫియా ఇండికా, సంపుటి IV, పే. 226.
4. భారతి, 1968, జనవరి, పే. 3.
5. ,, ,,

6. ఏ. ఆర్. ఇ. నెం. 10 ఆఫ్ 1916-17. (దీనిని ప్రచురించు నిమిత్తము మద్రాసు మ్యూజియము వారితో సంప్రదించుచున్నాము. త్వరలో ప్రచురింపగలము.)

7. మూడువలె

8. ఇండియన్ ఏంటిక్వరీ, సంపుటి XX, పే. 267.

9. ఒకటివలె

10. హిస్టారికల్ ఇన్స్క్రిప్షన్స్ ఆఫ్ సదరన్ ఇండియా, పే 382

11. మూడువలె

12. మూడువలె

13. పదివలె

14. యస్. ఐ. ఐ. IV, నెం. 662.

15. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక, సంపుటి X, పే. 42.

16. రెండువలె

17. సివెల్సు లిస్టు, నెం. 77.

18. ఎనిమిది వలె

19. పదిహేనువలె

20. "తస్యాంత స్మాద భూద్వ్యష్టవ్విక్షష్టవర్ధన న భూపతిః ధీరో మల్లపదేవో ధసోమిదేవో మితత్సు (తః)"

21. పదివలె

22. ఒకటివలె

23. రెండువలె

24. నాలుగువలె

25. శాసనమున యీ భాగము శిథిలము కాగా గవర్నమెంటు ఎపిగ్రాఫిస్టు గణన చేసి దీని కాలమును శక సం॥ 110 (7)గా సవరించెను. కాని ఇది శక సం॥ 110 (I) కాదగును.

26. యస్. ఐ. ఐ. IV, నెం. 1373-A; V, నెం. 61.

27. పదివలె

28. ఒకటివలె

29. సివెల్సులిస్టు నెం. 77. దీనిని శ్రీ వి. రంగాచార్య రెండవ సంపుటి యందు పేర్కొనెనేగాని ఎచ్చటను ప రితము కాలేదు.

30. ఏ. ఆర్. ఇ. నెం. 280, 281 ఆఫ్ 1892; 5 511, 512, 536, ఆఫ్ 1893; 745 ఆఫ్ 1920.

31. మూడు, నాలుగు వలె

32. ,,

33. ఒకటివలె

34. నాలుగువలె

35. మూడు నాలుగు వలె

36. ఒకటివలె

37. యస్. ఐ. ఐ. IV, నెం. 1191, 1192, 11 1195, 1196, 1197; X నెం. 110, 113, 114, 11

38. ఒకటివలె

39. యస్. ఐ. ఐ. X, నెం. 18.

40. ,, అనుబంధము.

41. ఇన్స్క్రిప్షన్స్ ఆఫ్ మద్రాసు ప్రెసిడెన్సి, రెండవ భాగము కె. టి. 346 అని జె. ఎ. హెచ్. ఆర్. ఎస్. XX పే. 153 న పేర్కొనబడింది.

42. నాలుగువలె

43. మూడువలె

44. ,,

45. ,,

46. ఏ. ఆర్. ఇ. నెం. 355 ఆఫ్ 1896.

గుండెగోడు

ఎడారి దారిలో
దట్టమైన చీకట్లో
ఇసుక తుఫానులో
గుడ్డి దీపాన్నిస్తే
ఏం చేసుకోను ?
ఏం చూసుకోను ?!

నువ్వు (రా) లేని నిశిలో
విరహపు సంద్రంలో
మునక తప్పని సుడిగుండంలో
'బావున్నావా' అని పలకరిస్తే
ఏమని పలుకను ?
ఏమనీ పలుకను !
ఏదైనా ...
వీడు-
నీవాడు !
అందుకే....
నీకి గుండెగోడు !!

మేఘసందేశం

శిశిర మరుదెంచెనేమొ
మహా వృక్షపు
పండుటాకులు
రాలిపోయె,
జేలగా!

మావి చివురించలేదేమొ
ఎలకోయిల
కలకంఠం
మూగబోయె,
బాధగా !

శశి రాలేదేమో
కన్నె కలువ
పసి హృదయం
ముకుళించె,
మొగ్గగా !

రవి రాడనేమో
కొలను కమలం
కమిలి
కుమిలె,
బొగ్గుగా !

నువు రావనేమొ
నా హృదయం భీతితో
పలు దిసలుచూసె,
జాలిగా !

నా ప్రాణాలు నిలుపుమనేమొ
ప్రకృతికి
చేతులెత్తి నమస్కరించె
నాదు హృది,
నిను చూపించుమని !

నా, దేవినివ్వుమనే
పలుదిక్కులు
పిక్కటిల్లేలా
ఘోషించె
నా కవితా కంఠం!

అయినా....
నువు రాలేదని,
దేవీ....
నను కాపాడుమని
అంపుతున్నా ప్రతి దేశం-
ఈ, నా మేఘసందేశం !

శ్రీ ఎన్. సంజీవ్

వీచికలు !

శ్రీ యస్. యస్. రెడ్డి

స్వాంత నిడను
శాంత పరచినవాడు వేదాంతి
క్రొత్త దారిని ఏర్పరచి
స్థిర 'పత్తాను' నిల్పిన వాడు యుగకవి
ఎక్కడికి వెళ్ళినా
ఏకలవ్య శిష్యులను
సంపాదించిన వాడు ప్రవక్త
ఏమి మాట్లాడినా
ఎదల పిండేవాడు వక్త
బిరుదుల, అవార్డులకోసం
అహరహం
పగటి వేషధారణ
నేడు కోకొల్లలు
ఈ తిరోగమన చర్యకు
తిలోదకాలిప్పించినవాడేమల్లుడు.

సీరియల్ ప్రారంభం !

రెడ్డెమ్మగుండు

ఆర్. వసుంధరాదేవి

చిత్తూరుజిల్లా చాల అందమైన ప్రదేశం. ముఖ్యంగా మదనపల్లె, వాయల్పాడు తాలూకాలు అనాదియైన ప్రకృతి ఘనీభవించినట్లు, రమశాంతి రూపు కట్టినట్లు, ప్రకృతిశోభ మూర్తీభవించినట్లుగా ంటాయి.

జ్యేష్ఠమాసపు ఎండల్లో ప్రయాణంతో విసిగిపోయివున్న శివరావు ంగుళూరు - కడప బస్సు మదనపల్లె స్టాండునుంచీ బయల్దేరాక కాస్త రుకున్నాడు. మధ్యాహ్నం నాలుగు గంటలు దాటింది. ఎండతీవ్రత ప్పుడిప్పుడే తగ్గుముఖం పడుతున్నది. అయినా దాని తాలూకు మగత పంచాన్ని వదలలేదు.

బస్సు పరుగెడుతూవుంటే కొండల వరుసలు, ఆ వరుసల ధ్యల్లో వైశాల్యం, చెట్ల పచ్చదనం, మధ్యమధ్యన దూరాల్నుంచీ న్పించే నీలిరంగు చెరువులూ, అక్కడొకటీ యిక్కడొకటీ చిన్న ాళ్లు – అన్నీ మెల్లగా వెనక్కు జరుగుతూ, అతన్నొక స్తబ్ధ ౌందర్యంలోకి జరుపుకు పోతున్నవి.

ఎవరో పెద్దగా 'గుర్రం కొండ!' అన్నారు. శివరావు లిక్కిపడి చూచాడు.

ఎదురుగా ఎత్తైన కొండ!

'గుర్రంకొండ నవాబు తన గుర్రాన్ని పరుగెత్తించుకుంటూ ా కొండను అట్నుంచీ యిటుకి దాటేవాడట! అందుకే దాన్ని ుర్రంకొండ అంటారు.' శివరావు ప్రక్కన కూర్చున్న మనిషి అవతలి ట్లోని ఆడమనిషికి చెప్తున్నాడు. కనుబొమలు బాగా పైకిలేపి, కుడి య్యి బాగా పైకెత్తి, కళ్లు వెడల్పు చేస్తూ చెప్పాడాకొండ గొప్పదనం ురించి.

శివరావు కొండను చూచాడు. చాల ఎత్తుగా, ఠీవిగా వున్నది ొండ. గుర్రంమీద యింతటి కొండను దాటటం సాధ్యమా? ఇది జమా, కాదా? అన్న ఆలోచనలు రాలేదు. ఆ నవాబు గురించి అతను యిదివరకే వినివున్నాడు. బలమైన గుర్రంమీద వేగంగా స్వారీ చేస్తూ కొండను దాటుతున్న సాహసి నవాబు అతని మనసులో మెదిలాడు. అంతా చాలా పరిచితంగా అనిపించింది. ఆ కొండను ఆ గుర్రంమీద తానే దాటేస్తున్నట్లు వేగం అనుభూతి కలిగి ఉత్సాహమూ, ఉద్రేకమూ కలిగాయి.

'యాడదాకా?' అంటూ శివరావును పలుకరించాడతను.

రాయలసీమ ప్రవేశించినప్పటినుంచీ కన్పిస్తున్న తరహా నడి వయసు మనిషి అతను. ఉన్నవయసు కంటే ఎక్కువగా కన్పిస్తూ, పలుచగా నిటారుగా వుండి, పక్కాకు నముల్తూ, ఎదుటి మనిషిని గురించి ఆసక్తితో ఆరాలు కనుక్కునే స్నేహపాత్రుడైన క్రింది మధ్య తరగతి మనిషి అతను.

శివరావు సమాధానం చెప్పలేదు. అతన్ని రూపొందించిన నాగరకత 'నాసంగతి ఈ మనిషికెందుకు చెప్పాలి?' అన్నది.

కాని అతను కుతూహలంతో పట్టువదలని విక్రమార్కుడిలా యిటే చూస్తూండటం గమనించి "రెడ్డెమ్మగుండు!" అన్నాడు విసుగ్గా.

అది వినగానే అతను ఆత్మీయంగా నవ్వాడు. నవ్వుతూనే, అంతా అర్థమైపోయినట్లు తలూపుతూ "మొక్కుబడా?" అన్నాడు.

'జిడ్డుమనిషిలాగున్నాడు' అనుకుని శివరావు అవతలివైపుకి తిరిగిపోయి కిటికీలోంచి బయటకు చూస్తుండిపోయాడు.

అయినా అతను విడిచిపెట్టలేదు. "రెడ్డెమ్మగుండుకైతే నీవు దిగాల్సింది తొట్లోరిపల్లెలో!" అన్నాడు.

శివరావుకిది క్రొత్తవిషయం. అతనివేపు తిరిగి సందిగ్ధంగా చూశాడు.

"రెండూ ఒక దగ్గిరేలే...అంతా ఫర్లాంగు దూరంవుంటుంది... ఇంతకీ ఎక్కడ మకాం?" అడిగాడతను.

"రామిరెడ్డి... రామిరెడ్డియింట్లో" అన్నాడు శివరావు.



ఇప్పుడామనిషి ముఖంనిండుగా నవ్వు విరిసింది,

"అట్లయితే నువ్వూ, నేనూ దిగాల్సింది దద్దాలోరిపల్లిలో!... దీ అనుకునే వుంటదిలే" అంటూ వివరించాడు. శివరావు ముఖంలోని పశ్నార్థకం చూసి, "మాయన్నే రామిరెడ్డి... నాపేరు ఎంకట సామి ంయుడు" అన్నాడు,

శివరావు కొంచెంసేపు గమ్మగా వుండి "రెడ్డి తమ్ముడివైతే ాయుడెట్లాగయ్యావ్? అన్నాడు.

"ఇక్కడ కమ్మోళ్లంతా నాయుళ్లే!... రెడ్డిపనిచేస్తే రెడ్డి... ాయన్న ఆ పల్లెకు రెడ్డి! ముందుకువంగి, వక్కాకు తాలూకు ఎంగిలి స్సు కిటికీలోంచి బయటకు వుమిసి, తలూపుతూ తీరిగ్గా చెప్పాడు. క్కాకు తాలూకు ముద్ద కుడి బుగ్గలోనుంచీ ఉబ్బుగా కనిపిస్తోంది.

"నువ్వు ఇశాకపట్నంనుంచీ వస్తావుండావు గదూ? మాయన్న ామిరెడ్డికి జాబేశావని మావాడు—మా చిన్నెంకటా—అన్నాడు...అబ్బా ాటికిటువంటి వంటే కుశాలు! వాడు బి. ఏ. వరకూ చదివాడు కాలే ిలో—మదనపల్లిలో" అన్నాడు.

శివరావు సమాధానం చెప్పకుండానే దద్దాలోరిపల్లె వచ్చింది· అప్పుడే సంధ్యచీకట్లు అలముకోవటం ప్రారంభమైంది...

2

దాదాపుగా రెండు వందేళ్ల క్రిందటి సంగతి...

చెర్లోపల్లిలో ఒక యింటి అందాల ఆడపడుచు రెడ్డెమ్మ. ఊరికి ఆనుకునే వున్న తమ చేలో కాపలాకాస్తున్నది. ఆమెకు దగ్గర్లోనేవున్న ఒక గుట్టతప్పించి చూపుమేరంతా చేలే! అంతా దాదాపు నిర్మానుష్యంగా వున్నది. సరిగ్గా అప్పుడు గుర్రంకొండ నవాబు అటుగా వెళ్తూ రెడ్డెమ్మను చూచాడు. ఆమెను పట్టడానికి గుర్రాన్ని చేనుకడ్డంగా ఉరికించు కుంటూ వచ్చాడు· రెడ్డెమ్మ అటు పరుగెత్తింది, ఇటుపరుగెత్తింది. ఆఖరికి గుట్టమీదికి వెళ్ళింది·అక్కడున్న పెద్ద గుండుచాటుకు వెళ్లింది. మరి కన్పించలేదు. వెతికి వెతికి వేసారిన నవాబు తిరిగి వెళ్లిపోయాడు. సంగతి తెలిసి ఉరక లెత్తుకుంటూ వచ్చిన ఆమె అన్నలు గుండు దగ్గరకు వచ్చారు... గుండు మధ్యగా చీలివుంది.... మూడంగుళాలవెడల్పు చీలిక... అంతకంటే మరేమీ కన్పించలేదు వాళ్లకి. అక్కడే కూర్చుని దుఃఖిస్తున్న అన్నల్తో గుండులోపలనుండే మాట్లాడింది రెడ్డెమ్మ. వాళ్లని ఓదార్చింది. కాని బయటకు మాత్రం రాలేదు. ఆ తరువాత అటుగా వెళ్తున్న ఆర్తులైన బాటసారులతో మాట్లాడిందనీ వాళ్ల మొక్కుబళ్లు తీర్చిందనీ చెప్పుకున్నారు జనం.

ఆ చీలిక లోపలగా చిన్న శక్తి విగ్రహం వెలిసింది. అక్కడికి వచ్చిన ఎందరికో మొక్కుకున్న కోరికలు తీరాయి. అక్కడ చిన్న కోవెలా, కోనేరూ, చుట్టూ దద్దనాలూ ఏర్పడ్డాయి...

రెండు వందల సంవత్సరాలు గడిచినై.

ఇప్పటికీ పుట్టిన బిడ్డలు దక్కని తల్లులు యిక్కడకు వచ్చి మొక్కుకుంటారు. ఇప్పటికీ ఆ యింటివారు వాళ్లకి 'పసరు' యిస్తారు. ఆ తల్లులు అదిత్రాగి వెళ్లి సుఖంగా ప్రసవించి, బిడ్డతోకూడావచ్చి మొక్కు తీర్చుకుంటారు. ఈ విశేషం తిరుగు లేకుండా జరుగుతూనే వున్నది యిప్పటికీ !

* * *

ఈ కథను శివరావు నమ్మి భక్తిప్రపత్తులతో యిక్కడకు రాలేదు. ...మనుష్యులు తాముఏర్పరచుకున్న నమ్మకం నుంచీ, రూపం నుంచీ వరాలు పొందుతున్న వైనం పరిశోధించడానికి ఒక అమెరికన్ ఫౌండేషన్‌వారు రూపొందించిన ప్రాజెక్టులో భాగంగా ఈ ఊరికి పయనమయ్యాడు. కాని అతను పేరాసైకాలజీ డిపార్టుమెంటులో ఆసక్తితో...ఆర్తితో... కొనసాగిస్తున్న పరిశోధన వేరొకటి వున్నది.

దైనందిన జీవితంలో మనిషి ఎన్నో అనుభవాలకు లోనౌతున్నాడు. అందులో చాలాభాగం అర్థం లేనివీ, ప్రయోజనం లేనివీను. కొన్నిటిని అనుభవిస్తున్నట్లు ఆతనికే తెలీదు. కొన్నిటిని నెమరువేసి, సాగదీసి అనుభవిస్తాడు. కాని ఏ ఒక్కటీకూడా అతనికి శాశ్వతం కావటంలేదు ! రుచికరమైన పదార్థాలెన్నో కోరితింటాడు. ఆ క్రియతోనే 'రుచి' అన్న అనుభవం కూడా మాయమైపోతున్నది. అందమైన దృశ్యాల్ని చూసిన అనుభవం, సువాసన, సుఖం, భోగం, నవ్వు... అన్నీ ఏమైపోతున్నవో! అతి కొద్దిభాగం కొంతకాలం వరకూ జ్ఞాపకాలుగా నిలిచినా క్రమంగా జారిపోతవి... మనిషి కోరుకునే కొన్ని ముఖ్యమైన అనుభవాలను ఇచ్చాను పర్తులుగా మలచుకొని ఆ అనుభూతులను శాశ్వతం చేసుకొగలిగినప్పుడే మానవ జీవితానికి పరిపూర్ణత సిద్ధిస్తుంది! ఇటువంటి సార్వభౌమత కావాలంటే ఆప్రక్రియ శాస్త్రబద్ధం కావాలి. దాని భౌతిక ప్రాతిపదిక నిరూపింపబడాలి. ఇటువంటి ప్రయోగం రూపొందిస్తేతప్ప మానవజాతికి నిజమైన మనుగడ వుండదు ! ఆదే శివరావు బృహత్ ప్రయత్నం. దాన్ని సాధించగల మార్గం అతనికి ప్రస్తుతానికి కనుచూపు మేరలో ఎక్కడా గోచరించడం లేదు ! బహుశా బయోఫీడ్‌బ్యాక్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్‌లద్వారా ప్రయత్నించాలన్న ఆలోచన లీలగా వున్నది. అంతలో ఈ ప్రాజెక్టు పని తగిలింది...

3

రామిరెడ్డిది ఊరి చివర్న చేలకానుకునివున్న మిద్దెయిల్లు. తత్కాలానికి రాతిగుళ్లు ఏరితెచ్చి ఒకదానిపైనొకటి పేర్చిపెట్టినట్లున్న గోడలతో చాల పాతకాలపుదిగా కన్పిస్తున్నది. ఉన్న స్థలాన్ని ప్రయోజనకరంగా వినియోగించుకుందామన్న ఆధునిక ధ్యాస ఏ మాత్రంలేనట్లు యింటి ముంగిటా వెనుకా వరుసా, వైనంలేకుండా ఖాళీగా, తీరుబాటుగా అక్కడక్కడా నిలబడివున్న ముద్దమందార దేవగన్నేరు, అరటి మొక్కలూ, మధ్యన చిన్న గడ్డివామీ – ఆయిల్లూ ఆ పరిసరాల్లో ఎక్కడా ఇరవయ్యో శతాబ్దపు ఛాయ లేనేలేదు! ఆ మనుష్యులూ, ఆ వూరూ, దాని చరిత్ర-మొత్తమంతా ఏదో పురాతన కాలంనుంచీ పట్టుకొచ్చి అక్కడ పెట్టినట్లుగా వున్నది.

శివరావుకి తనరాక మరోలోకంలోకి ప్రవేశంలాగా వున్నది. అతని మనసు గట్టునపడ్డ చేపపిల్లలాగా గిలగిల్లాడింది మొదట్లో. దానికి, శివరావు ఎరిగిన ప్రయోజనాత్మకమూ, హేతుబద్ధమూ, ప్రణాళికా బద్ధమూ అయిన మనసుకూ పొంతన కన్పించలేదు. తాను గుర్తించలేకుండావున్న మరేదో పొంతన యిక్కడ వర్ధిల్లుతున్నట్లు అతనికి లీలగాతోచినా, దాన్ని అర్థం చేసుకోవడానికి అతను ప్రయత్నించలేదు. అది యీ కాలానికి, యీ మనసుకి చెందిందికాదు!

ఇక్కడికి రాకముందు యిక్కడి పల్లెటూరి చల్లని వాతావరణంలో వారం రోజులు విశ్రాంతి తీసుకుందామని అనుకున్నాడు. తన పని సందర్భంగా తిరిగి చూడవలసిన వూళ్లు– యిటువంటి చరిత్రలు కలిగిన వూళ్లు – చాలానే వున్నవి. కాని ఎండల్లో ప్రయాణం చెయ్యటాన కలిగిన నీరసం వల్లనూ, యీవూరి స్థలపురాణంవంటి ఆ కథ విన్నప్పుడు అతని అంతర్యంలో చెలరేగిన అస్పష్ట భావసంచలనం వల్లనూ అలా నిశ్చయించుకున్నాడు. వూరు చూశాక వారం రోజులు అక్కడ వుండటాన్ని ఊహించడానికికూడా సాహసం చాల్లేదు. వారం తిరిగేసరికి తనూ యిక్కడి జడపదార్థాల్లో ఒకటిగా మారిపోతానేమో అనుకున్నాడు.

ఇక్కడి స్తబ్దవాతావరణాన్ని గురించిన అతని ఊహల్ని చెదరగొట్టి కొంత ఊపిరి సలిపేట్లు చేశాడు చిన్న – చిన్నెంకటా – చిన్న వెంకటస్వామి.

బస్సు స్నేహితుడు వెంకటస్వామినాయుడు కొడుకు చిన్నా పేరుకు తగినట్లుగానూలేడు. ఊరికి తగినట్లుగానూ లేడు. మదనపల్లె థియొసాఫికల్ కాలేజీలో బి. ఏ. చదివాడు. అప్పట్నుంచీ వూరికెనే తిరుగుతున్నాడు ఉద్యోగం దొరక్క, మరేం చెయ్యాలో తోచక. చూడటానికి అన్ని పట్టణాల్లో కాలేజీల్లో కన్పడే సగటు విద్యా వున్నాడు.

"మీవంటి చదువుకున్న పెద్దవాళ్లు యిటువంటి పనులు చే బాగోలేదు!" అన్నాడు రావటంతోనే.

అతని ధోరణి శివరావుకి అర్థం కాలేదు. "నేనేం చేస్తున నీ ఉద్దేశ్యం?" అన్నాడు చురుగ్గా.

"చదువుకున్నవాళ్లకి రెడ్డెమ్మ గుండుతో పనేమిటి? కట్టుకథలు! పుక్కిటి పురాణాలు! వీటి కోసం అంతదూరం పనిగట్టుకుని వచ్చారంటేనే మీస్థాయి తెలుస్తున్నది!..." అన చిన్నా.

రామిరెడ్డి చిన్నాని మందలించాడు, 'ఇంటికొచ్చిన మనుషుల్తో యిట్లేనా మాట్లాడేది?' అంటూ. "మీరు మరోలా అ కండి... వీడెప్పుడూ యింతే! పెద్దా చిన్నా లేదు!... "ఏ రేషనలిస్టునంటాడు. మమ్మల్నెవర్నీ నోరు మెదపనివ్వడు! పోనీ తెలివిగలవాళ్లా అంటే వాళ్లకీ వాళ్లకీ కుమ్ములాటలు... తనకొక లేదుగాని అందరికీ బుద్ధులు చెప్తామంటారు!... కుర్రతనం చిన్నాని మందలిస్తూ శివరావుకి సంజాయిషీ చెప్పుకున్నాడు రామి తమ్ముడు వెంకటస్వామికంటె లౌక్యుడిగా కన్పించాడు రామిరెడ్డి.

చిన్నా పెదనాన్నను గుర్రుగా చూశాడు. "అదంతా మీక కాదు! తెలియనప్పుడు తెలియనట్లూరుకోవాలి!..."అని గొణుక్కుం శివరావువైపు తిరిగాడు. "నాస్తిక దృక్పథం కలవాళ్ళమంతా ఒకటి పనిజేస్తే ప్రయోజనకరంగా వుంటుందని మార్క్సిస్టులు, రేషనిస్టు రాయిస్టు హ్యూమనిష్టులు అందరం కలిసివుంటూ వచ్చాంలెండి. భావవాదానికీ, మరొకరి భౌతిక వాదానికీ కుదరక విడిపోయార అదంతా వీళ్లకేం అర్థమౌతుంది గనక!... నామటుకు నాకు నాస్తిక భౌతికవాదం, రేషనలిజం – మూడూ బాగానచ్చేవే!" అన్నాడు.

శివరావు చిన్నాని ఆసక్తితో పరిశీలించాడు.

"హేతువాదానికీ, భౌతికవాదానికీ, చుక్కెదురన్న పరిస్థి రానక్కర్లేదు!... నేనూ రేషనలిస్టునే!... ఆ మాటకొస్తే ఇరవయ్యో శతాబ్దంలో జీవిస్తున్న ప్రతి మనిషి ఏదో ఒకరకం రేషనలిస్ట కాకపోడు!" అన్నాడు శివరావు.

చిన్నా ముఖంలో నవ్వు కన్పించింది. ఆ గదిలో కూర్చున్న వాళ్లందర్నీ చూపిస్తూ "వీళ్లంతా ఏ రకం రేషనలిస్టులంటారు?... వీళ్లకు ఆలోచనల్తో పనేలేదు!" అన్నాడు.

ఆ మాటలు చిన్నూ చెప్తున్న తీరుకు శివరావుకి నవ్వొచ్చింది. రినీ పరికించి చూచాడు. ఇది ఏ శతాబ్దపు జీవితమనవచ్చు! న్నాడు. అందరిమధ్యవున్న చిన్నూ విలక్షణంగా కన్పించాడు. సపు తాకిడికి ఎదురునిలుస్తున్న వీరుడిలా కన్పించాడు. శివరావుకి ్ర ఎడల సద్భావం కలిగింది.

తన నవ్వుని పెదాలచాటున బిగపడుతూ అన్నాడు: "ప్రపంచం ప్రతి విషయాన్నీ అర్థంచేసుకుని, ఆధిపత్యం సంపాదించగలశక్తి వ మేధకున్నదన్న నమ్మకమే నేటి రేషనలిజంకు పునాది.... వ మేధ మహాశక్తివంతమైనది! ఒకవైపు భౌతికశాస్త్ర విజ్ఞానంతో ్రన్ని జయిస్తున్నది. మరోవైపు సైకాలజీని శాస్త్రంగా దిద్ది అవ్యక్త సను జయించుకొస్తున్నది! అది అపరిమితమైనది! సృష్టికి ప్రతి ్రగావించేశక్తి గలది!"

చిన్నూ ముఖంలో ప్రసన్నత కన్పించింది. "మరి...మీరు మ్మ గుండు గురించిన విశేషాల్ని పరిశోధించడానికి వస్తున్నట్లు వ్రాశారు. అందువలన అపోహపడి అట్లా మాట్లాడాను!.... ుపుకున్న ఛాందసులెందర్నో చూస్తున్నాము!" అన్నాడు సంజాయిషీ స్తున్నట్లు.

"మానవ మేధస్సుకు యిప్పటివరకు మనకు తెలియని నిగూఢ క్తులున్నవనీ, దైనందిన జీవితంలో ఆ శక్తిలోని అతి చిన్నభాగాన్ని మాత్రం మనం ఉపయోగించుకుంటున్నామనీ, మానవ శరీర భౌతిక స్త్రం – అనాటమీ – మిగతా శరీరాన్ని ఎంతో క్షుణ్ణంగా, విపులంగా రిశీలించిందిగాని మెదడు యొక్క స్వరూప స్వభావాలను గురించి లుసుకున్నది అతి తక్కువనీ గమనించినప్పుడు యిక్కడ పరిశో ంచాల్సింది చాలా వుందని ఒప్పుకోవాలి! అంతేకాదు, పేరాసైకాలజీ గా వృద్ధిపొందినపుడు మానవబుద్ధి దానినీ ఒక హేతుబద్ధమైన స్త్రంగా రూపొందిస్తుంది! తప్పదు!

"నేనీ విషయాలు అనాలోచితంగా, మూఢనమ్మకాలతో చెప్పడం లేదు!

"ఇప్పుడు పదార్థంనుంచీ శాస్త్రజ్ఞులు ప్రాణం పుట్టించగలిగారు. ఇది విప్లవాత్మక పరిణామం. ఒక రకంగా మెటీరియలిజం – రేషనలిజంలకు జరిగిన కళ్యాణోత్సవమూ, పట్టాభిషేకమూ అనవచ్చు. దీని ప్రభావం వలన ఆధునిక తత్త్వశాస్త్రాలను పునఃపరిశీలించుకోవలసిన ఆగత్యం ఏర్పడింది.

"పదార్థం నుంచీ ప్రాణం, దాని పరిణామ క్రమంలో మానవుని ఆవిర్భావం, అతనిలో విశిష్టమైన చైతన్యపు క్రమవికాసం!.... పరిణామశీలమైన కాలం భవిష్యత్తులోనికి చొచ్చుకొని పోగా, పోగా మనిషియొక్క సమగ్రస్వరూపం సచ్చిదానందం కాకుండా ఎలా వుంటుంది?! మనిషియొక్క భవిష్యత్తులో సర్వజ్ఞతా, సర్వశక్తిమత్వమూ ఉన్నాయన్న అచంచల విశ్వాసం 19, 20 శతాబ్దాల విజ్ఞానపు పరుగునుంచీ స్పష్టమౌతూనే వుంది! ..." శివరావుకళ్లు దూరాల్లోకి చూస్తూ మెరసిపోతున్నవి.

చిన్నూ శివరావుని అనుమానంగా చూస్తూ అసంతృప్తితో నిండిన గొంతుతో అన్నాడు: "మీరెంత చెప్పినా భావవాదాలు నాకు సరిపడవు! ఆత్మ, చైతన్యం, సచ్చిదానందం అన్న పదాలు వింటేనే డోకు!" అన్నాడు వెగటుగా ముఖం పెట్టి.

శివరావు కొంచెంసేపు మౌనంగా వుండిపోయాడు. "హేతువాదం భావవాదం కాదా?" అన్నాడు.

"అటువంటి హేతువాదం నాకఖ్ఖర్లేదు! శాస్త్రీయ భౌతికవాదం ఒక్కటే సత్యం. అదే నిజమైన హేతువాదం!" మొండిగా అన్నాడు చిన్నూ.

శివరావు తెల్లకాగితం తీసుకున్నాడు. దానిమీద ఎలక్ట్రో మాగ్నటిక్, ఎనర్జీ స్పెక్ట్రమ్ గీశాడు. అందులో మనిషి కన్ను గుర్తించగల సన్నని భాగాన్ని చూపిస్తూ అన్నాడు: "విశ్వమంతా నిండివున్న శక్తిలో యీ చిన్న భాగాన్నే మన కళ్లు గుర్తించగలవు. చూసిన దాన్లో అతికొద్ది భాగం మాత్రమే మనిషి చేతనావరణంలోకి ప్రవేశిస్తుందని ప్రసిద్ధ న్యూరోఫిజియాలజిస్టులు చెప్తున్నారు. కాబట్టి నేను నా కంటితో చూసి గ్రహిస్తున్నదే సర్వమూ అనుకుంటే పొరపాటు. అలా అనుకుంటే శాస్త్రీయ విజ్ఞానం పందొమ్మిదో శతాబ్దంతోనే ఆగిపోయి వుండేది.

"మనం చెయ్యగలిగిందేమంటే మన దృష్టికొస్తున్న క్రొత్త విషయాలన్నిటినీ ఇప్పటివరకూ మనకున్న శాస్త్రీయవిజ్ఞానం ఆధారంతో పరిశీలించాలి. ఆ పరిశీలననుంచీ పుట్టిన ఊహలకు ప్రయోగరూపం యివ్వాలి. ఆ ప్రయోగాల్నుంచీ కొత్త జోస్యాలుపుట్టి, అవి ఋజువైతే అప్పుడాకొత్త విషయమూ శాస్త్రీయం అవుతుంది.

"మన శాస్త్రవిజ్ఞానం యీ విధంగా అపూర్వమైన సాంకేతిక ప్రగతిని సాధించింది. కాని యీ విధంగా రూపొందినమేధ తన కొలతల

కందేదాన్నే సత్యమని చెప్తూ, అందని విషయాన్ని అశాస్త్రీయమని కొట్టిపారేసేతత్త్వం పొందుతుంది. వాటిని మరో ఆలోచన లేకుండా మరుపు తెరల్లోకి నెట్టివేస్తుంది. పేరాసైకాలజీలో తటస్థపడే సంఘటనలు కొలతలకూ, పునఃప్రయోగాలకూ అందవు. గత రెండు దశాబ్దాల్లోనూ బయోఫీడ్‌బాక్ పద్ధతులు రూపొందింపబడి శరీరంలోని చలనాల్నీ, సూక్ష్మస్థితుల్నీ కొలవగల మార్గాలేర్పడ్డవి. కనుక యిప్పుడు పేరాసైకాలజీలో తటస్థపడే సంఘటనలు ప్రయోగాలకు అనువుగానివే అయినా పరిశోధనలకు అనువైనవే! ఇంతవరకూ యీ విషయంలో మనకు జరగవలసిన పరిశోధనలు జరగటంలేదు! వాటి కొరకు తగిన ధనం సమకూర్చేంత నమ్మకమూ, ఉత్సాహమూ లేవు! ఆ పేరుమీద ఏం చెప్పినా బూటకమనే మీరూ, చెప్పిందంతా నిజమనుకునే యితరులూ కూడా అశాస్త్రీయపు ధోరణుల్లోనే వున్నారు.... సూర్యునిచుట్టూ భూమి తిరుగుతున్నదని చెప్పినందుకు - అప్పటి శాస్త్రీయతకు అది విరుద్ధం గనుక - గెలీలియోని హింసించిన క్రిష్టియన్ మత గురువుల్లాగా ప్రవర్తించటం శాస్త్రీయ దృక్పథం కాదు! వెర్రి!" అన్నాడు నిరుత్సాహంగా. ఇంతలో ఏదో జ్ఞాపకం వచ్చింది. "ఇవాళ్టి వార్తా పత్రికలో చూసేవుంటావు- ప్రపంచఖ్యాతి గాంచిన మేధావి, నవలా రచయితఅయిన ఆర్థర్ కోస్లర్ తన ఆస్తిలోచాలభాగం పేరాసైకాలజీలో పరిశోధనలకోసం యిచ్చేశారని! ఇది అర్థికంగా తోడ్పడటమేకాక చాల ఉత్సాహాన్ని కూడా కల్గించే విషయం!" అన్నాడు.

చిన్నా సమాధానం చెప్పలేదు. కాని అతని తీరులో శివరావు చెప్పినదాన్ని ఒప్పుకున్న ఛాయలూలేవు.

శివరావుకు విసుగొచ్చింది. 'ఈ పిల్లవాడికి బోధించడం నా బాధ్యత కాదు' అని లోపల విసుక్కుంటూనే పైకి అన్నాడు: "భౌతికత! దాన్ని యాంత్రికంగా భావిస్తున్నావు నీవు! చైతన్యవంతుడైన శాస్త్రజ్ఞుడిలాగా చూడలేకపోతున్నావు! ఆ రెండింటికీ చాలా బేధం వుంది. 'భౌతికత' అన్నదానికి చైతన్య రహితమైన గుడ్డి దాస్యమే యీ 'యాంత్రికత'... మనం సినిమా చూస్తాము. అది నిజంగా జరుగుతున్న విషయం కాదు. కాదని మనకు తెలుసు. దాన్ని చూస్తూ ఏ మాత్రం చలనం లేని అనేక లక్షల విడివిడి ఫొటోల సముదాయంగా భావిస్తూ వుండటమే యాంత్రికత అది మానవ బుద్ధికీ, అనుభవానికీ అణుగుణమైనది కాదు!.... ఆ ఫొటోలను ఒక రీతిలో జరిపినప్పుడు అక్కడ మనకు తెలిసే విషయం వున్నది. దాన్ని గ్రహించటానికి నిరాకరించకూడదు. మనిషి పంచభూతాల సమ్మేళనం మాత్రమేనంటూ జీవితాన్ని నిరాకరించే వెర్రివేదాంతానికి నీవు నమ్మే యాంత్రికతకీ దగ్గరి సంబంధమున్నది! తీరుబాటుగా ఆలోచించుకో! నేనూ భౌతిక వాదినే! ప్రపంచంలో జరిగే ప్రతి కార్యమూ సహజవిధాన ప్రకృతి నియతికి లోబడి జరిగేదే గాని మహత్తులనేవి లేవు! ఆ తిని గ్రహించటమే శాస్త్రజ్ఞుడి లక్ష్యం!....నేను ఇక్కడికి వచ్చా దానికికారణం యీ రెడ్డెమ్మ కథలో నమ్మకం వుండటం కాదు! వంటి సంఘటనలలోని నిజానిజాల్ని శోధించి, మహత్తుల వెనుకన నియతిని కనుక్కోవటమే నా లక్ష్యం!" అన్నాడు శివరావు.

వెనుక గుమ్మం దగ్గర్నుంచీ బంగారు గంటలు మ్రోగిన నవ్వు విన్పించింది. రామిరెడ్డి అటువైపు తిరిగి 'రెడ్డెమ్మా!' కేకేశాడు. ఆలోచనా వీధుల్లో విహరిస్తున్న శివరావు ఆ నవ్వుకీ, వెంటనే వచ్చిన కేకకీ ఉలిక్కి పడ్డాడు. తను నమ్మనని చెప్తు కథలోని రెడ్డెమ్మ తనను సవాలు చెయ్యడానికి వచ్చినట్లు క్షణకా భ్రమకల్గిందతనికి.

సన్నగా, పొట్టిగా, బంగారు తీగెలాగా వున్న పద్దెనిమిదే పిల్ల రామిరెడ్డి కూర్చున్న కుర్చీ వెనక్కి వచ్చి నిలబడ్డది. "ఇంద నవ్వింది ఈ పిల్లే కాబోలు!" అనుకున్నాడు శివరావు.

"మీరు పరిశోధించడానికంటూ వచ్చారే, ఆ రెడ్డెమ్మ వంశలోని పిల్లె యిది!" అన్నాడు రామిరెడ్డి, వెనక్కి తిరిగి ఆప్యాయం రెడ్డెమ్మ చేతిని తన చేతిలోకి తీసుకుంటూ.

అందరూ తనవైపు తిరిగి చూడటంతో రెడ్డెమ్మ మొహ ఎర్రగా చేసుకుని కళ్లు క్రిందికి వాల్చింది. అయినా ఆ పిల్ల నిల్చున్న తీరులో సిగ్గూ, బిడియం కన్పించలేదు. ఏదో చైతన్యం ఆ శరీరంల చిందులేస్తున్నట్లే వున్నది. ఏ క్షణాన్నో గభాల్న ఎగురుతూ, దుమ కుతూ ఏదో చెయ్యబోతున్నదనే అన్పిస్తున్నది.

ఆ అమ్మాయిని చూడగానే శివరావులో అర్థంకాని అలజ రేగింది. ఆ అమ్మాయి తనకు యిదివరకే పరిచితురాలైనట్లు తోచింది అది పూర్తిగా నిరాధారమైన ఊహేనని అతనికి బాగానే తెలుసు!

అతనలా చూస్తుండగానే 'ఒస్తా, మామా' అనేసి తుర్రున పరుగెత్తింది రెడ్డెమ్మ. కాని ఆ అమ్మాయి తనవైపు చూసి, నవ్వి, కన్నుగీటిందని స్పష్టంగా చూసిన శివరావు చాలా ఆశ్చర్యపోయాడు!

4

రెండవరోజు ఉదయం కాఫీ, టిఫిన్లయ్యాక తన చేలోకి వెళ్తున్న రామిరెడ్డి శివరావుని కూడా తీసుకుని వెళ్లాడు. తన చేను ప్రక్కనేవున్న తొట్లోరిపల్లెలోని రెడ్డెమ్మ అన్నల యింట్లో దిగబెట్టాడు.

రామిరెడ్డి బయటికి వెళ్లగానే మెరుపుతీగెలాగా లోనికి వచ్చింది మ్మ.

ఒంటరిగా కూర్చున్న శివరావుని చూసి కొంటెగా నవ్వుతూ హుకాల దర్శనమ్' అన్నది చిన్నగా, రహస్యం చెబుతున్నట్లు.

శివరావు ఉలిక్కిపడ్డాడు. ఆశ్చర్యంగా చూస్తూ "నేనెవరను ంటున్నారు? ఏదో పొరపాటు పడుతున్నట్లున్నారు!" అన్నాడు.

రెడ్డెమ్మ నవ్వుతూ లోపలికెళ్లిపోయింది.

ఆ పిల్ల ప్రవర్తన శివరావుకు అంతుబట్టలేదు.

ఇంతలో యింటి యజమాని రెడ్డెప్ప వచ్చాడు. అతను చాల తభాషి, నిదానస్తుడు. శివరావు వచ్చినపని కనుక్కున్న తర్వాత తనికి మాట్లాడటానికీ, చెప్పడానికీ ఏమీ లేకపోయింది. బుజంమీది వ్వాలుతో ముఖం తుడుచుకుని గమ్మున కూర్చుండి పోయాడు.

శివరావు మనసునిండా రెడ్డెమ్మ వింత ప్రవర్తన గురించిన లోచనలు ముసురుకుని వున్నాయి.

ఎవరో యాత్రీకుల కుటుంబం వచ్చింది. ఇద్దరు ఆడవాళ్లూ, క మగమనిషీను. వారిలో మధ్య వయస్కురాలైన స్త్రీ రెడ్డెప్పను లకరించింది. "నీకు గుర్తుండదులేగాని.... ఆ, అప్పుడు నువ్వెంతు న్నవులే... ఎప్పుడో పద్దెనిమిదేళ్ల క్రిందటి సంగతి! మీ చెల్లెలు ప్పుడే పుట్టింది. నాకు పిల్లలు పుట్టిపోతూవుంటే యిక్కడికొచ్చి, రపడి, పసరుతాగి వెళ్ళాను. ఇదిగో యీ పిల్ల - రెడ్డెమ్మ - పుట్టింది· ానికి పెళ్లిచేసి నాలుగేళ్ళవుతున్నది. దీనికీ యిద్దరు బిడ్డలు కలిగి ోయారు, నాయనా... అంతా నా సొలే వచ్చింది దీనికీను!... ఇహ యిది పనిగాదని కూతుర్నీ, అల్లుణ్ణీ యిక్కడికే తోడుకొచ్చాను... రెడ్డెమ్మ తల్లి ధర్మమా అని యీ పిల్ల యీసారి బిడ్డనెత్తుకోవాలి!" అంటూ లెంపలేసుకుని దణ్ణం పెట్టుకుంది.

ఆమె చెప్పిందంతా ఓపిగ్గా విన్నాడు రెడ్డెప్ప, సమయోచితంగా తల తాటిస్తూ. అంతా విన్నాక గంభీరంగా "గుడికెళ్లిరండి" అంటూ లేచి నిల్చున్నాడు.

శివరావు కూడా లేచి శెలవు తీసుకుని బయటకు వచ్చాడు. ఆ కుటుంబంతో పాటు గుడికి వెళ్దామన్న అభిప్రాయంతో రెండడుగులు వేశాడు. కొంచెం దూరంలో చిన్నూతంత్రి వెంకటస్వామి వెళ్తూ కనిపించాడు. శివరావు త్వరత్వరగా నడిచి అతన్ని కలుసుకున్నాడు... రెడ్డెమ్మ వరుస ఏమిటో కనుక్కోవాలని ఆరాటంగా వుందతనికి.

"రెడ్డెమ్మ అనేపిల్లకి పూనకాలేమన్నా వస్తాయా?" అనడిగాడు.

"ఎబ్బే, అట్లాంటిదేంలేదే!" అన్నాడు వెంకటసామి.

"భూత భవిష్యత్తులు చెప్పటం వుందా?"

"ఎబ్బే, అట్లాంటిదేం లేదు!"

"అతీంద్రియ శక్తులేమైనా వున్నాయా?" అన్నాడు శివరావు పట్టువిడవకుండా.

వెంకటసామి పెద్దగా నవ్వేశాడు. "మీరు ఇట్టాటి పనిమీదే వచ్చారని తెలుసనుకోండి...కాని మా కళ్లెదురుగా పుట్టి పెరిగిన పిల్ల అది....మన చెర్లోపల్లెలో పదో క్లాసు దాకా చదివింది. రెడ్డెప్ప చెల్లెలికి పెళ్లిసంబంధాలు కూడా చూస్తున్నాడు" అంటూ వివరించాడు.

అయినా శివరావుకు సందేహం తీరలేదు. "ఆ అమ్మాయి. మామూలు పల్లెటూరి పిల్లలాగా కన్పించటంలేదు" అన్నాడు.

"మా పల్లె జనం గురించి ఏమనుకుంటున్నారో మీరు! ఎంత తెలివి మంతులైనా పట్టీలు కొట్టించగల చతురులున్నారిక్కడ... రెడ్డెమ్మ చాలా చురుకైన పిల్లలెండి, వాళ్లపూర్వీకురాలు కూడా ఇట్లాంటిదేనంటారు. ఆమె కళలే యీ పిల్లకూ వున్నయ్యని పెద్దోళ్లంటుంటారు." అన్నాడు వెంకటసామి.

"నిజమే! నిజంగానే ఏవో వింతకళలున్నాయీ పిల్లకు అనుకున్నాడు శివరావు వెంకటసామి చెప్పినట్లు యిదంతా కేవలం చాతుర్యమూ, అల్లరీ అనుకుంటే అతని మనసు తేలిక పడింది.

ఆరోజు సాయంత్రం ఎండకాస్త నిమ్మళించాక రెడ్డెమ్మ గుండును చూడటానికి బయల్దేరాడు ఒంటరిగా. మొక్కుబళ్లు చేసుకోడానికో, చెల్లించుకోడానికో వచ్చిన జనం కన్పిస్తే వాళ్ళని పరిశీలించాలనీ, ప్రశ్నించాలనీ అనుకున్నాడు.

శివరావు యిక్కడ వుండాలనుకున్న వారంరోజుల్లో ఒకరోజు గడిచిపోయింది.

చేలుదాటి, కాలిబాట గుండువైపుకు మలుపు తిరుగుతుండగా వెనుకనుంచీ వచ్చింది రెడ్డెమ్మ.

"నమస్కారమండీ నవాబుగారూ!" అన్నది బెరుకులేకుండా!

"నా గురించి నీకు తెలియదు. నన్ను చూసి ఎవరో అనుకుని పొరపాటు పడుతున్నట్లున్నావు!" అన్నాడు శివరావు ఆశ్చర్యంగా.

"మీరు గుర్రంకొండ నవాబుగారు కాదా?" అమాయకంగా ముఖం పెట్టి అడిగింది రెడ్డెమ్మ.

ఈ కాలంలో నవాబు లేమిటి? పదోక్లాసు చదివిన పిల్లకు ఈ మాత్రం తెలియదా? రెడ్డెమ్మ ఎందుకో తనను వెక్కిరిస్తున్నదని అర్థం చేసుకున్నాడు.

"ఊఁ, నేను నవాబునైతే నువ్వెవరు?" అన్నాడు.

"నేను రెడ్డెమ్మనండీ...అదిగో, ఆ కనబడేది మా యిల్లు.... యివాళ ప్రొద్దుట మా యింటికొచ్చారు, మరచిపోయారా?" అమాయకంగా అడిగింది.

శివరావుకు నవ్వొచ్చింది.

"నేను నవాబునీ, నీవు రెడ్డెమ్మవీ అయితే యిప్పుడు నేనేం చెయ్యాలి?" అన్నాడు.

శివరావు యింకా పెళ్లి చేసుకోలేదు, ముప్ఫైయిదేళ్లు దాటుతున్నా. దానికి ఎన్నో కారణాలు. కాని అతనికి ఆడపిల్లలు తెలుసు. ఆడపిల్లల్తో కొన్ని అనుభవాలున్నాయతనికి — అనుకోకుండా తారసపడి, కొద్దికాలంలో సన్నగిలిపోయిన తాత్కాలిక సంబంధాలు. అతనికి ప్రేమలో ఆసక్తి లేదు. అతని దృష్టిలో ఒక ఆడపిల్ల ఒక అనుభవం మాత్రమే. వాళ్లని గురించి ఎప్పుడూ ఎక్కువగా ఆలోచించలేదు. ఇప్పుడు రెడ్డెమ్మను ఆసక్తితో చూస్తూ "నీవు మామూలు అమ్మాయివి కాదు!" అన్నాడు.

"అమ్మయ్య, గుర్తించారా?" అంటూ నవ్వింది. "నేను మామూలు అమ్మాయినెలాగౌతాను? మీకు వేషం మారుతున్నది. అప్పుడు నవాబువేషం, యిప్పుడు శాస్త్రజ్ఞుడి వేషం! అదొకరకం అహంభావం, యిదింకోరకం అహంభావం!.... కాని నేనుమాత్రం అప్పుడూ, యిప్పుడూ కూడా రెడ్డెమ్మనే!" అన్నది దర్పంగా.

ఆ అమ్మాయి నవ్వులాటలుగానే మాట్లాడుతున్నదని నమ్మలేక పోతున్నాడు శివరావు. రెడ్డెమ్మ ముఖంలో విచిత్రమైన చిరునవ్వు. ఆ మాటలు తన మనసులో రేకెత్తిస్తున్న అలజడి...ఈ అమ్మాయి యిలా మాట్లాడటంలోని ఆంతర్యమేమిటి? "నాకేమైనా చెప్పాలని ప్రయత్నిస్తున్నదా?" అనుకున్నాడు.

కల్పనా నిజమూ భూత వర్తమాన కాలాలూ కలగా పులగంగా పెనవేసుకుపోయి అతని మనసు తుఫానులోని సముద్రంలాగ అల్లకల్లోలమై పోయింది.

కొంతసేపటికి నిలవరించుకుని "ఈ పల్లెటూరికొచ్చి ఏదో మాయలో చిక్కుకు పోతున్నాను!" అనుకున్నాడు నిస్సహాయంగా.

ఇద్దరూ రెడ్డెమ్మగుండు దగ్గరకు వచ్చారు.

అక్కడ నిర్మానుష్యంగా వున్నది. కోనేరూ, దద్దనాలూ, చేలూ నిశ్శబ్ద ప్రశాంతిలో మునిగివున్నాయి.

దాన్ని చూడగానే శివరావు మనసులోని కల్లోలం అణగారిపోయింది. అనంతమైన ఆకాశం,— చూపుమేరంతా విస్తరించుకుపోయిన ఖాళీనేల— అంతూ దరీ లేని ఆ వైశాల్యంలో చిన్ని గుట్ట, దానిమీద నిల్చునివున్న గుండు... ఆ శూన్యం అతన్ని ఆశ్చర్యపరచింది. అతణ్ణి వెన్నుతట్టి లేపి, అనంతమైన భావలోకాల్ని స్ఫురణలోకి తెచ్చి అందీ అందనట్లు నిలిపింది.

ఆ వైశాల్యంలో, ఆ అనంతత్వంలో ఆ వరదాత రెడ్డెమ్మ గుండు పూర్తిగా అప్రధానమైనదై, బోసిపోయి నిలిచివున్నది!

ఇద్దరూ రాతి మెట్లెక్కుతూ పైకి వెళ్లారు.

ఆ పెద్దగుండులో తొలిచినట్లు చిన్నిగుహ. అందులో ప్రతిమ. వెనుక రాతి చీలిక.

"ఈ సన్నని రాతి చీలికలోనుంచి ఒక మనిషి — ఎంత సన్ననిదైనా — లోనికి వెళ్లిందంటే — సాధ్యమయ్యే పనికాదు!" అన్నాడు శివరావు పాత కథను గురించి ఆలోచిస్తూ.

"కాని జరిగింది!" ఆమె గొంతులో ధ్వనించిన విశ్వాసానికి, ఆమె చెబుతున్న తీరుకు ఆశ్చర్యంతో ఆమెను పరీక్షగా చూశాడు.

"సాధ్యా సాధ్యాలమధ్య నువ్వనుకునే అంతరం లేదు!" దృఢంగా అన్నది రెడ్డెమ్మ.

ఆమె ముఖంలో నవ్వీనవ్వనట్లు ఒక భావం. నిలుచున్న తీరులో విలాసం. సంధ్యాకాలపు బంగారుకాంతితో ఒక దేవీమూర్తిని చూస్తున్నట్లు భ్రమ కలిగింది శివరావుకు.

ఎదురుగా వున్న దేవీ విగ్రహాన్నీ, ఆమెనూ మార్చి మార్చి చూశాడు.

అజ్ఞాతమూ, అజ్ఞేయమూ అయిన సత్యం కళ్లెదుట ప్రత్యక్ష మైనట్లుగా అనుభూతి మనసులో నిండిపోయింది.

"ఆ రహస్యాన్ని ఛేదించాలనే, దాన్ని సాధించాలనే నా ప్రయత్నం కూడా!" అన్నాడు నిమ్మళంగా.

పెద్దగా నవ్వేసింది రెడ్డెమ్మ. "అట్లయితే నువ్వూ ఆ చీలికలో నుంచీ లోపలికెళ్లు!" అన్నది.

ఆమె తీరు యిప్పుడు ఒక సాధారణ బాలిక కొంటెగా మాట్లాడు కున్నట్లే వున్నది.

ఆమె సంబోధన 'మీరు' నుంచీ 'నువ్వు' లోకి మారిపోయిందని గమనించాడు.

"ఆ లోపలికెళ్ళడం నా లక్ష్యం కాదు! మనిషికోరుకున్న అనుభూతులకు భౌతిక ప్రాతిపదిక నిచ్చి, వాటిని అతని అధీనంలోకి తేవాలి! అదే నా లక్ష్యం!" అన్నాడు చికాగ్గా.

"అనంత తత్త్వం నుంచీ వస్తున్న జీవితానుభవాలు అనుభూతు లుగా రూపొందుతున్నవి. వాటిని పునఃసృష్టి చెయ్యడం జరగదు!" అన్నది రెడ్డెమ్మ తల అడ్డంగా వూపుతూ.

ఆ పిల్ల మాట్లాడుతున్న తీరుకు శివరావుకు కోపమూ, నవ్వూ కూడా వచ్చాయి.

"తల అంత జోరుగా ఊపకు! ఈ పల్లెటూళ్లో, కదలిక ఎరుగని కాలంలో చిక్కుబడ్డ నీకు అన్నీ తెలుసుననుకుంటున్నావు! శబ్దాన్ని ఒక రికార్డులోనో, టేపులోనో పట్టి తిరిగి సృష్టించగలుగు తున్నారని తెలుసా? అలాగే యథార్థ అనుభవం మెదస్సులో అనుభూతిగా మారటం అన్న ప్రక్రియ వెనుకనున్న భౌతిక సూత్రాల్ని గ్రహిస్తే అదీ సాధ్యమౌతుంది! ఈ సాంకేతిక యుగంలో మనిషికి అసాధ్యం అన్నది లేదు! గడచిన రెండు శతాబ్దాల కాలంలో మనిషి పురోగమిస్తున్న తీరు మనిషిని ఏ స్థాయికి తీసుకెళ్లిందంటే – అతను అతీత మానవుడయ్యాడు. అతని ఉత్సాహం అన్నిటినీ సాధ్యంచేసి తీరుతుంది!

చంద్రుడిమీద కాలుమోపగలననీ, నవగ్రహాల్ని పరిశీలించ గలననీ, తోకచుక్క తలలోనుంచీ పదార్థం పట్టుకొచ్చి పరిశోధించాలనీ యాభైఏళ్ళ క్రితం మనిషి ఊహించగలిగే వాడుకాదు. కాని ఈ రోజు అది సాధ్యమౌతున్నది! ఇప్పుడిప్పుడే యీ ప్రపంచంలో స్థిరపడు తున్నది ఎలక్ట్రానిక్స్‌యుగం. ఎలక్ట్రానిక్స్‌ప్రగతీ, జెనెటిక్ ఇంజనీరింగ్ క్లోనింగ్, మాలిక్యులర్ బయాలజీ వంటివి మానవజీవితాన్ని యింకో వందేళ్ళలో ఎలామార్చగలవనేది యీరోజు మన ఊహకుకూడా అందదు! సాంకేతిక యుగం యొక్క పరిపూర్ణత చూపుమేరలోకి వచ్చింది! త్వరలోనే మనిషికి రోగం, చావు అన్నది పూర్తిగా మాయం కావచ్చు..." అంటూ ఆగాడు.

ప్రక్కకు తిరిగి చూశాడు. అక్కడ రెడ్డెమ్మలేదు!

బయటకువచ్చి చుట్టూ చూశాడు.

చూపుమేరంతా చేలు. అంతా నిర్మానుష్యంగావుంది. అతనికి అకారణమైన అదుర్దా కలిగింది. ఇంతవరకూ మానవుని అమరత్వంలో, అజేయతలో మహోన్నతస్థాయిలో విహరించిన మనసు పాతాళంలోకి పడిపోయింది.

....కాల ప్రవాహంలో మునిగిపోయి ముందూవెనుకలెరక్కుండా చీకటి దారుల్లో కొట్టుకుపోయింది...

ఆ అయోమయంనుంచీ బయటికిరాగానే ఎందుకో అతనికి రెడ్డెమ్మ ఆ రాతి చీలికలోనికి వెళ్ళిపోయిందన్న నిశ్చయం కల్గింది.

ఎంతో విలువైన వస్తువును పోగొట్టుకున్నట్లుబాధ. తన జీవితాన్ని అతలాకుతలంచేసే ఏదోఒక అనుభవ విశేషం తన అధీనంలో లేకుండా చర్వితచర్వణం అవుతున్నదన్న భావనలో నిస్సహాయత...

"అయిందా ఉపన్యాసం?" అంటూ నవ్వుతూ గుహలోపలి ఒక చీకటిమూల నుంచీ బయటకు వచ్చింది రెడ్డెమ్మ.

"ఈ పిల్ల ఒఠ్ఠి బుద్ధిలేని ఆటలు ఆడుతున్నది!" అనుకున్నాడు. తనమనసులో యింతకుముందు కల్గిన హేతువిరుద్ధమైన ఆలోచనలకు, ఆదుర్దాకు తనమీద తనకే కోపం, విసుగు కల్గాయి. 'నాబుద్ధి ఏమైంది? ఇంతసేపూ నేను చెప్పింది నా నమ్మకంనుంచికాదా? లేక ఊకదంపుడు ఉపన్యాసమా?....ఎందువలననో నేను నేను కాకుండా పోతున్నాను?" అనుకున్నాడు.

ఏమీ జరగనట్లుగానే సంభాషణ కొనసాగించింది రెడ్డెమ్మ. "మనిషి కేవలం హేతుబద్ధంగా ఆలోచించి, ప్రవర్తించే యంత్రమే

నంటున్నావా? తాను కావాలనుకున్న అనుభూతుల్ని సృష్టించుకుంటూ వుంటే ఆనందమూ, తృప్తీలభిస్తాయని నమ్ముతున్నావా?

...నీవు చెప్పే మహత్తరశక్తులు సాధించిన ప్రపంచం నిలవాలంటే మానవజాతి అంతా కలసి ఒకేఒక యంత్రంఅయిపోవాలి. ప్రతి మనిషీ ఆ బృహత్ యంత్రంలో ఒక మరమేకు అవాలి! అప్పుడు బ్రతుకులోని తీపి, సౌందర్యం, ఆనందం అన్నీమాయమైపోతవి. జాతి సాధించిన శక్తిబరువుకు ప్రతిమనిషి వ్యక్తిత్వమూ చదునైపోతుంది. కాని నీకు సుఖానుభూతుల్ని శాశ్వతంచేసుకోవాలన్న ఆరాటమెందుకు? నీవనుకున్నవన్నీ జరక్కపోయినా యిప్పుడూ ఎప్పుడూకూడా మనిషి తన ప్రవృత్తికి అనుగుణమైనదీ, మరోస్థాయిలో తను కోరి వరించినదీ అయిన జీవితాన్ని అనుభవిస్తున్నవాడే!'' అన్నది.

''అది నీ భ్రమ!... ఒకవేళ నీవు చెప్పేది నిజమే అయినా నేటి మనిషికి కావల్సింది అది కాదు! వ్యక్తిపరంగానూ, మానవజాతి పరంగానూ కూడా ప్రగతిరూపమైన లక్ష్యం వుండాలి! అప్పుడే మానవుడు సృష్టికధిపతియై చిరంజీవి అయ్యే అవకాశం వస్తుంది!'' అన్నాడు శివరావు గట్టిగా.

''సృష్టి నిత్యనూతనం, దాన్లోచలనం ఎప్పుడూవుంటుంది.దానికి ప్రగతి అని పేరు పెట్టుకోవాల్సిన అవసరం లేదు.... నీవు చెప్పే చిరంజీవి త్వరలో జీవం వుండదు! జీవానికి ఒకటే లక్షణం వున్నది. అది ఆనందం. అదే మనుగడకు మూలం. ఏడుపుకీ, నవ్వుకీ, కష్టానికీ దుఃఖానికీ, గెలుపుకీ, ఓటమికి అన్నిటికీ వెనుక ఆనందమే లేకపోతే మానవజాతి యీలోకంలోని దుఃఖంలో ఎప్పుడో నశించిపోయిఉండేది! ఆ ఆనందమే జీవలక్షణం. దాన్ని క్షణక్షణం గుర్తించటమే జీవితానికి లక్ష్యం. దాని మరోరూపమే ప్రేమ! మనిషికీ, జీవితానికీ సంబంధం అదే!'' అన్నది రెడ్డెమ్మ.

ఆమె ప్రతిమను వెనుకగా, రాతిచీలికకు ముందుగా నిలుచుని వున్నది. అదే స్వస్థానమైనట్లు ధీమాగా నిలుచుని, పామరుడికి గీత బోధిస్తున్నమహర్షిలాగా చెబుతున్నది.

ఆ అమ్మాయి యింతకు మునుపు ఎక్కడోదాక్కుని తన ఆటపట్టించిన విషయం జ్ఞాపకం వచ్చింది శివరావుకు. ఈ పిల్ల నమ్మకాలు వెల్లడిస్తున్నదా ? లేక ఊరికే వాక్చాతుర్యం చూపిస్తున్నద ఇది యింకో ఆటా? అన్న సందేహాలూ వచ్చాయి.

'ఎంత తెలివి మంతులైనా పల్టీలు కొట్టించే చతురులున్నా యిక్కడ' అన్న వెంకటస్వామి మాటలు గుర్తుకొచ్చాయి.

'ఇది యింకో ఆట ! ఈ అమ్మాయి ఒక గడుగ్గాయి !' అ కుంటే పెద్ద బరువుదించుకున్నట్లయింది.

ముసురుకు వస్తున్న సంధ్య చీకట్లను చూస్తూ ఇద్దరూ గు మెట్లు దిగారు.

ఇంటికి వెళ్తున్న శివరావుకు తిరిగీ మనస్సు అల్లకల్లోలమై పోయింది. తాను ఉన్నత విద్యావంతుడు. మనస్తత్వ, దర్శన శాస్త్రాలి ఔపోశన పట్టినవాడు. ఆ పిల్ల పల్లెటూరి హైస్కూల్లో పదోక్లాస వరకు చదివింది. తనకు సమస్థాయిలో సమాధానాలు చెప్తున్నద ఆమె చెప్పేదంతా ఉత్తుత్తి వాగాడంబరంగా త్రోసివేయ వీల్లేనిది. ఈ నేలమీద పుట్టినవాళ్లు ఈ గాలిలో నుంచీ ప్రాణవాయువుతోపాటు గ్రహించే ధర్మమూ, తత్త్వమూ ఎంతో ఉండొచ్చు. కాని యితరులలో చాదస్తంగానో, మూర్ఖతగానో మిగిలిపోయేదాన్ని యీమె అనుభ సారంలాగా చెప్పగలుగుతున్నదేమిటి? అసలు యీ రెడ్డెమ్మకు తనకూమధ్యనుండే సంబంధం ఎలాంటిది ? ఈపిల్ల విచిత్రప్రవర్తనకు కారణమేమిటి ?

ఆ గుండులోపల రెడ్డెమ్మ నిల్చున్నతీరు, ముఖంలోని భావం అది తనలో కల్గించిన హేతు విరుద్ధమైన భావ సంచలనం - అన్నీ తిరిగీ జ్ఞాపకంరాగా శివరావులో వర్తమానంతో, అతని ఆలోచన ధోరణితో సంబంధంలేని కలవరం కలిగింది.

ఈ పిల్లపట్ల తన మనసులో యింత ఆసక్తి, ఇన్ని ఆలోచనలు ఎందుకు కలుగుతున్నవి ? ఈ ఆకర్షణకు కారణం ఏమిటి ? అన్నీ ప్రశ్నలే ! సమాధానంలేని ప్రశ్నలు !

[ఇంకా వుంది]

ఆత్మవిశ్వాసం ఉంటే

శ్రీ జి. వెంకటేశ్వర్లు

డ్డువెంట వెళ్తున్నాను.
న్న చిన్నగా
ట్టూ కమ్ముకున్నాయి
కట్లవలె నీళ్ళు.
ర్యం చేశాను
దరిపోతున్న గుండెను
క్కబట్టుకున్నాను
ళ్ళ క్రింద ఒడ్డు కోసుకపోతున్నా కూడా
లంగా నిలదొక్కుకున్నాను.
మంగా ప్రవాహం
తగ్గుతూ వచ్చింది
నెమ్మదిగా ఒడ్డు
లేస్తూ కనిపించింది.
అప్పుడనుకున్నాను—
ఆత్మవిశ్వాసం ఉంటే
చీకట్లలాంటి
కష్టాల ప్రవాహానికి
తట్టుకుని, నెట్టుకుని
ఒడ్డులాగా జీవితం
నిలుస్తుందని
వెలుగుతుందని.

చైతన్యం

శ్రీ ఎస్. మునిసుందరం

ల
ముద్రుడు విసిరిన జలతారు వల.
నువెచ్చని రక్తం కళ్ళ కల.
ప్పుడో.... కొన్ని రెప్పపాట్లు
వ్వెత్తున లేచి
బీలున పడిపోతుంది.
ట్లా సముద్రంలోకి నడిచిపోతే
ల....వల....కల
అంతా కల్ల.
గుండెలో లోపొరల్లో
'చిత్'గా తాగి మత్తు నిద్ర.
అందుకే
ఒడ్డును చప్పగా తాకి
వెనక్కి వెళ్ళిపోతుంది.
నన్ను ముంచెయ్యదు
నేను; నిరాఘాటంగా
పిచుక గూళ్ళు పంచుతూంటాను.

మున్నిటి చేప

ఉపాధ్యాయ

మళ్లీ నలభైయేళ్లకు
చలం రచనల్లా వెనక సముద్రపు హోరూ
సౌరీస్ ఈశ్వర బోధలో ఎదుట 'సాగర సంగమం'.

ఆ నిరంతర మథనానికీ
ఈ శాశ్వత ప్రశాంతికీ మధ్య
హోరుగాలిలో నేర్పుగా వెలిగి నిలిచిన అగ్గిపుల్లలా
నిలబడ్డాడొక సుబ్బారావు.

అనంత వైరుధ్యాల కూడలి నధిగమించాలనే తృష్ణ
ఆ పూటకి రెండురొట్టెలు ఇంత కిచిడీ పెట్టి
ఆపైన 'నేనెవర్ని ?' అనే శోధనకు దిగుమంది.

మంథరపర్వతం ఎత్తుకోలవనా ? లోతు చూడనా ?
అంటూ సాగరఘోషకు అడ్డం తిరిగాడు సుబ్బారావు.

సుదూరంలో విరిసిన నవ్వుల్లా పుట్టున్నాయి కెరటాలు
ఒకటి అరుణ ఒకటి అమీనా ఇంకొకటి రాజేశ్వరి
ఇంకా ఇంకా మొలుస్తూన్న ఆ నవ్వుల్లో
ఏదైనా తీరం చేరిందా ?

ఎందుకు మొలిచింది ? ఎందుకు విరిగింది ?
సుబ్బారావు శోధన మొదలయింది.

ఎఱ్ఱమట్టి దిబ్బలూ, డచ్చి బిల్డింగులూ
ఉప్పునీటి కయ్యలూ, జ్యూట్ మిల్లు శిథిలాలూ
దేశికాచారీ.... ఇలా వెనక్కి పోతే
ముసిలి భీమిలి ఒక వదలని ముసురు.
ఈ సముద్రంలో బుడుంగుమని ములిగి
అరుణాచల శిఖరంపై తేలాలంటే ఎలా ?

"నేను పట్టిన చేప తినరే !"
దీపాలు పెట్టగానే సౌరీస్ ఈశ్వరబోధ.
పిల్లతంబుర తల్లితంబుర ఒకే ఒక్క హార్మోనియమ్.
అరవైయేళ్ల కంఠంలోంచి అనంత ప్రకంపనలు
ప్రళయ వైఫల్యాలను ప్రపంచానుభవాలను
అరుణాచలాన్ని వెంకటచలాన్ని వదలి
నిరంతర సాగర ఘోషను చీల్చుకుంటూ
అరుణాచల శిఖరం మీంచి
భీమిలి సముద్రంలోకి దూకిందా కంఠం
ఒక్కసారి తలుపులు తెరుచుకున్నట్టు నవ్విందా కంఠ
'సాగర సంగమం'లో మరో వెలుగు వెలిగింది భీమిలి.



సాగర సంగమం



ఆర్. ఎస్. సుదర్శనం

పూరీ బీచ్. పది గంటల ఎండలో మెరుస్తున్న ముదురు నీలిమతో, తెల్లని శీర్షాల తరంగాలతో, ఘోషిస్తున్న సముద్రంవైపు చూస్తూ నడిచాము. లక్ష్మీప్రసాద్ నీళ్ళకు దగ్గరగా వెళ్ళి నిల్చున్నాడు. అలవచ్చి అతని పాదాల్ని తాకి వెనక్కి మళ్ళింది.

"నాకు సముద్రుడు పాదాభివందనం చేశాడు" అన్నాడు లక్ష్మీప్రసాద్.

"చేస్తాడు, చేస్తాడు, ఏమరితే కాళ్ళుపట్టి లాగేస్తాడు తనలోకి" అన్నాడు సంగమేశం.

సంగమేశం దోసిట్లోకి నీళ్ళు తీసుకుని అర్ఘ్యం వదిలినట్లు ఆకాశంవైపు చూపి వదిలాడు.

"ఎవరికన్నా తర్పణం విడుస్తున్నావేమిటి?" అన్నాను నేను.

"ఎవరి కోసమో ఎందుకూ? నాకు నేనే!" అన్నాడు సంగమేశం.

బీచ్ కెదురుగా రోడ్డు కవతల వరుసగా సత్రాలూ, గెస్ట్ హౌస్‌లూ.

"మన విడిది దాటి దూరం వచ్చేశామల్లే ఉంది. ఎదురుగా ఏదో మందిరం ఉంది. చూసి వెళ్ళిపోదాం పదండి. ఎండెక్కుతోంది." సంగమేశం ప్రతిపాదన ఆమోదించాం.

అది గౌరాంగుని మందిరం.

అక్కడ ఉన్న గోస్వామి కృష్ణచైతన్యుని గూర్చి చెప్పాడు. చైతన్యుడు జగన్నాథుని ఆలయంలోకి వెళ్లి అదృశ్యుడైనాడని అంటారు. కాదు, సముద్రంలోకి నడచి వెళ్ళిపోయాడు, ఆ చోటుకి ఎదురుగుండానే మందిరం నిర్మాణం అయిందని గోస్వామి మాతో అన్నాడు.

విడిదికి తిరిగివస్తూ చర్చలో పడ్డాము.

"సముద్రంలోకి నడిచివెళ్ళినా, మృతదేహం ఒడ్డుకి రావాలి కదా" అంటూ సందేహం వెలిబుచ్చాను నేను.

"వచ్చిందో లేక షార్క్స్ ఏవైనా నమిలి మింగేశాయో! ప్రతిదాన్నీ ఒక మిస్టరీయో, మిరకిలో చేస్తారు మనవాళ్లు. మోస్ట్ అన్‌సైంటిఫిక్ ఫెలోస్ ప్రపంచం మొత్తం మీదే" అన్నాడు లక్ష్మీప్రసాద్. వృత్తిరీత్యా డాక్టరు. లక్ష్మీకటాక్షం పుష్కలంగా ఉన్నవాడు.

"సైంటిఫిక్ అంటే ఏమిటోయ్? నీకు తెలిసిందే సైన్సా? అయిన్‌స్టీన్ సిద్ధాంతం ఏమిచెబుతోంది? ఒక వస్తువు కాంతివేగాన్ని అందుకోగలిగితే అది అదృశ్యమౌతుందని చెప్పడంలేదూ? శరీరమంటే ఏమిటి? పరిభ్రమించే అణువులూ, వాటిలో మళ్ళీ సూక్ష్మాంశాలైన ఎలెక్ట్రాన్స్ వగైరా పార్టికల్స్, వీటి సమాహారమే మన దృష్టికి ఒక ఆకృతిగా-మేఘం కనిపించదూ, అలాగ-కనిపిస్తోంది తప్ప మరేమిటి? దాని స్థితి మారి కాంతి వేగాన్ని దేహంలోని కణాలు అందుకుంటే, శరీరం కాంతిగా ప్రజ్వలించి అదృశ్యమైపోవడంలో ఆశ్చర్యమేముందీ?" అన్నాడు సంగమేశం.

సంగమేశం జ్ఞాన-విజ్ఞాన పథికుడు. మరో వృత్తీ, వ్యాపకం లేనివాడు. వెనక ఆస్తిపాస్తులు ఉండటమే కాకుండా, అతని భార్య మద్రాసులో లెక్చరర్ ఉద్యోగం చేస్తోంది. సొంత యిల్లూ, యిద్దరు పిల్లలూ. సంగమేశం అన్వేషణ ఒక మార్గంలో, ఒక శాఖలో కాదు - కవిత్వం, వేదాంతం ను కళలూ, పురావాస్తుశాస్త్రంతో బాటు యోగం, ఆధ్యాత్మికత వర ఎప్పుడు దేనిమీద మనసుపోతే దాన్ని పట్టుకుని, ఏ తంజావూ లైబ్రరీలోనో, మధుర దేవాలయంలోనో నెలల పర్యంతం ఉ పోగలడు. విశాఖ వచ్చి నన్నూ, లక్ష్మీప్రసాద్‌నూ పూరీ తీస వచ్చినవాడూ సంగమేశమే. మేం ముగ్గురూ బాల్యస్నేహితుల చిన్నతనంలో కలిసి చదువుకున్నాం.

"సిద్ధాంతం సరేనోయ్. అది అసాధ్యమనేగా శాస్త్ర చెబుతోంది! 'లైట్ బారియర్', అంటే ప్రకృతి ఏర్పరచిన హద్దునే కాంతివేగం అంటున్నప్పుడు, చైతన్యుడు మాత్రం దాన్నె అధిగమించాడు? పోనీ, చైతన్యుని లాంటి కేసస్ యింకా ఏవై ఉన్నాయా?" అని లక్ష్మీప్రసాద్ ఆక్షేపణ.

"అబ్బాయ్, నేను మెటీరియలిస్టుగానే మాట్లాడుతున్నాన మనిషి శరీరం ఒక యంత్రం. అంటే ఒక జనరేటర్, దాన్నుం మెకానికల్, కెమికల్ ఎనర్జీలు మనం నిత్యం ఉపయోగిస్తున్నామ ఎలెక్ట్రికల్ ఎనర్జీ పుడుతోందని దాఖలాలున్నాయి. కాం కూడా పుట్టడం సాధ్యం. కొందరు విశిష్ట వ్యక్తులు గతంల కాంతిమయ శరీరాలను పొంది, శరీరం మట్టిలో కలిశాక తేజశ్శ రాలతో చిరకాలం ఉండినారనే తెలుస్తోంది. పోతే, వాటికీ లిమిట్ ఉందనే అనిపిస్తుంది. అందువల్ల చైతన్యుడు తన శ రాన్ని పూర్తిగా తేజశ్శరీరంగా ప్రజ్వలింపజేసి అదృశ్యుడైనాడం అది అన్‌సైంటిఫిక్ కానేకాదు!" అని సంగమేశం వాదం.

"పురాణాలకూ సైన్స్‌కూ విభజన రేఖ లేకుండా తుడిచే అయోమయంలో అంధకారంలో జనాన్ని తోసే ప్రయత్నం మాత్ర చెయ్యకు బాబూ" అన్నాడు లక్ష్మీప్రసాద్.

"ఇవాళ సైన్స్ ఫిక్షన్, రేపటి సైన్స్ ఎచీవ్‌మెంట్ మన ఊహకూ భావనకూ దూకుడూ, సాహసం ఉండాలి! నువ్వే మంటావ్ బ్రదర్?" అని నా అభిప్రాయం కోరాడు సంగమేశం.

"బాగానే ఉంది. కాని చావడం ఎలా చస్తేనేం? బతక టానికి మార్గాలు చూపితే ఉపయోగంకాని, చచ్చేవాడు మట్టిలో కలిసినా, వెలుగులో కలిసినా మానవజాతికి ఉపయోగంలేద అంటాను. ఎందుకు దాన్నిగూర్చి అన్వేషణ?" అన్నాను.

"అలా కాదోయ్! మనసూ శరీరం కలిసే ఉంటున్నాయి జీవితానికి పర్యవసానమే మరణం. చైతన్యుని జీవితంలో ప్రధా మైన భక్తి పారవశ్యం—ఆయన యితరుల్ని తాకితేచాలు, వాళ్ళ ఆ పారవశ్యం వచ్చేదట — అది చేరుకున్న పరాకాష్ఠ అతి

రాన్ని వెలుగుగా మార్చితే, అదే ఆయన నిష్క్రమణంగా ఈ కం వాళ్ళకి కనిపించిందన్నమాట. సముద్రంలోకి నడిచాడంటే, ఎలెక్ట్రికల్ ఎనర్జీని మరి సముద్రం ఒక్కటేకదా భరించగలదు! ముద్రంలోకి వెళ్ళడమే నిజమని తోస్తుందినాకు" అన్నాడు గమేశం.

లక్ష్మీప్రసాద్ కందుకూరులో పెద్ద నర్సింగ్‌హోమ్ కట్టాడు. శాఖలో మెడికల్ కాన్ఫరెన్స్ జరుగుతూంటే దానికోసంవచ్చాడు. తని రాకకు నాలుగు రోజులు పూర్వమే సంగమేశం మద్రాసు ంచీ వచ్చాడు. నేను విశాఖలో రీడర్‌గా ఉంటున్నాను. చాల రోజులకు ముగ్గురూ అనుకోకుండా కలియడంవల్ల పూరీయాత్ర సాగించాము.

పూరీలో ఆ రెండురోజులూ ఒకరివిషయాలొకరు క్షుణ్ణంగా చర్చించుకున్నాము. లక్ష్మీప్రసాద్‌కు యిద్దరు కూతుళ్లు. కొడుకులు లేరని అసంతృప్తి. పెద్దకూతురు డాక్టరు చదివింది. ఆమెను డాక్టరుకిచ్చే చేశాడు. రెండో అమ్మాయిని ఒక ఐ. ఏ. యస్. సర్రాడికిచ్చి చెయ్యబోతున్నాడు శ్రావణ మాసంలో. మనుమ సంతానంకోసం ఉవ్విళ్లూరుతున్నాడు. విదేశాలు పర్యటించిరావాలనీ ఉంది. ఇంకా ఏవో గుర్తింపులూ, గౌరవ పదవులూ, బహుశా రాజకీయాలూ అతని జీవిత లక్ష్యంగా ఉన్నట్లు చూచాయగా గ్రహించాము నేనూ సంగమేశమూ.

ఎందుకు చెబుతున్నానంటే ఆ ఏడు శ్రావణమాసమూ వచ్చింది, లక్ష్మీప్రసాద్ రెండో కూతురు వివాహమూ జరిగింది. వివాహానికి నేను వెళ్లాను. సంగమేశం వచ్చాడు. మేము పెళ్లినుంచీ తిరిగి వచ్చిన వారం రోజులకే పిడుగులాంటివార్త లక్ష్మీప్రసాద్ పోయాడని!

జరిగిందేమిటి? మనుగుడుపులకు వచ్చిన కొత్త వధూవరులతో, పెద్దకూతురూ అల్లుడూ, తన భార్యా, నర్సింగ్‌హోమ్‌లో యిద్దరు డాక్టర్ల కుటుంబాలతో రామాయపట్నం పిక్నిక్ ఏర్పాటు చేశాడు లక్ష్మీప్రసాద్. రెండు కార్లలో తెల్లవారుజామునే కూతుళ్లూ అల్లుళ్లూ, డాక్టర్ కొలీగ్స్ వాళ్ల పిల్లల్తో, లక్ష్మీప్రసాద్ రామాయపట్నం వెళ్ళిపోయాడు సముద్రస్నానంచేసే ఉద్దేశంతో. డాక్టర్ల భార్యలూ, లక్ష్మీప్రసాద్ భార్యా వంటలూ వార్పులూ చేయించుకుని తొమ్మిదింటికి యితరబలగంతో వాన్‌లోవచ్చే ఏర్పాటు చేశాడు. రామాయపట్నం బీచ్‌లో సముద్రస్నానం ముగించి లక్ష్మీప్రసాద్ తాను ఒడ్డున నిల్చున్నాడు. కూతుళ్లూ డాక్టర్ల పిల్లలూ గెస్ట్‌హౌస్‌కి వెళ్లారు. అల్లుళ్లిద్దరూ, ఒక డాక్టరూ, యింకా సముద్రంలో మునక లేస్తూనే ఉన్నారు. ఇంతలో పెద్దపర్వతంలాంటి అల రాక్షసునిలా వచ్చి ఆ ముగ్గుర్నీ కబళించింది. చూస్తూ నిల్చున్న లక్ష్మీప్రసాద్ క్రిందపడిపోయాడు. తీరాన్ని తాకిన అల అతని శరీరాన్ని లోపలికి తీసుకువెళ్లింది. అలచేత కబళింపబడినముగ్గురిలో డాక్టరూ, రెండవ అల్లుడూ చాకచక్యంగా తప్పించుకుని, స్పృహ తప్పిన పెద్ద అల్లుణ్ణి ఒడ్డుకు చేర్చారు. అల్లంత దూరంలో ఉండిన డాక్టరు కొలీగ్ అతనికి ప్రథమ చికిత్స చేశాడు. వాళ్లకి లక్ష్మీప్రసాద్ కనిపించలేదు. కొంతసేపటికి మరో అల లక్ష్మీప్రసాద్ మృత దేహాన్ని ఒడ్డుకి చేర్చింది. లక్ష్మీప్రసాద్ ఊపిరితిత్తుల్లో నీళ్లులేవు. అల్లుళ్లు సముద్రంలో అదృశ్యం అవడం చూచిన అతనికి షాక్ వల్ల హఠాత్తుగా గుండె ఆగిపోయి వెంటనే మరణించాడనితేలింది పరీక్షలో. వాన్ కందుకూరినుంచీ బయల్దేరకుండానే శవం యిల్లు చేరింది!

లక్ష్మీప్రసాద్ అంత్యక్రియలూ అవశిష్టాలూ అయ్యాక నేనూ, సంగమేశం సింగరాయకొండస్టేషన్‌లో, అతను మద్రాస్‌కీ నేను విశాఖకీ రైళ్లకోసం చూస్తూ కూర్చున్నాము. సంగమేశం అన్నాడు "ఎలా చస్తేనేం, ఎలా బ్రతకటం అనేదికదా ముఖ్యం అన్నావు నువ్వు పూరీలో. గుర్తుందా? సావధానంగా మాట్లాడుకున్నాము .. ఎలా చచ్చాడనేది బ్రతుక్కి ఒక వ్యాఖ్యానంలా ఉంటుందోయ్. అహింసను జపించిన గాంధీగారు ఎలా మరణించారు? హింసాకృత్యం కారణంగా! ఆశలతో, మమకారాలతో బ్రతికిన లక్ష్మీప్రసాద్‌కి వాటితో ఎంతటి తాదాత్మ్యమో అతని మరణం తీరు నిరూపిస్తోంది. ఒక విధంగా అతడు అదృష్టవంతుడు అల్లుళ్లుపోయి తను మిగిలి ఉంటే అతని బ్రతుకెంత దుఃఖభాజనంగా ఉండేదో!"

"అయితే మనం జీవితంలో దేన్ని ఎక్కువగా ప్రేమిస్తామో దాని ప్రతిద్వంద్వమే మరణమా?"

"అంతేగా మరి! జీవితానికి ప్రతిద్వంద్వం మరణంకాక మరేమిటి?"

"జీవితంపట్ల వైరాగ్యం పెంచుకున్నవాడో?"

"వాడు మరణంమీదా జీవితంమీదా విజయం సాధించినట్లే."

"అంటే వాడు మరణించడా?"

"శరీరం ఉంటుందా, పోతుందా, అవి కాదు ప్రశ్న. అతని మనస్థితి ద్వంద్వాతీత మనస్థితి. మామూలు మట్టిశరీరం కాదని, పోనీ తేజశ్శరీర మొకటి నిర్మించుకోగ డా? అవెంతకాలం

ఉంటుంది? దీటికి సమాధానం వాడి తపస్సు లక్ష్యాన్నిబట్టీ సిద్ధిని బట్టీ ఉంటుంది; మామూలు మనిషి విషయంలో కూడా తేజశ్శరీరం వంటి ప్రేతం 15 రోజులు ఉంటుందని 'టిబెటన్ బుక్ అఫ్ ది రెడ్' వగైరా గ్రంథాలనుంచీ, పెద్దకర్మచేసే మన అచారాన్నిబట్టీ తెలుస్తోంది. కొందరు మహాత్ములు లోకోపకారార్థం తేజశ్శరీరంతో కొనసాగుతూనే ఉంటారుట...."

నే నెక్కవలసిన రైలు రావడంతో ఆ చర్చ అక్కడికి ముగిసింది.

ఒక ఏడాది గడిచింది. నేను జబ్బుపడ్డాను. 'డింగీ' జ్వరం అన్నారు. కోలుకొంటూ చాల నీరసంగా ఉన్నాను. అనాడు శ్రావణపూర్ణిమ. కలలో సంగమేశం కనిపించాడు. నన్ను పక్కమీద నుంచీ లేచిరమ్మని పిలుస్తున్నాడు. నవ్వుతూ సరదాగా ఉన్నాడు. నీరసంతో, ఎంత ప్రయత్నించినా నేను లేవలేకపోతున్నాను. "నువ్వు లేవాలనుకుంటే లేవొచ్చునోయ్!" అంటూ చెయ్యి చూపాడు. నాకు అందటం లేదు. చివరకు అందింది అనుకున్నానో లేదో మెలకువ వచ్చేసింది. చేతివ్రేళ్ళతో గోడను తడుముతున్నట్లు తెలుసుకున్నాను.

తర్వాత మూడు రోజులకి నాకు ఉత్తరం వచ్చింది.

బ్రదర్,

నేను తిరిగిన గుడుగుడుగుంచంలో అయిన్‌స్టీన్ సిద్ధాంతం గూరీ, తేజశ్శరీరం గూర్చీ నీతో చెప్పిందంతా మరచిపో! అంతా పట్టిది! ఆనందం తప్ప అంతా వటిదే! ఆనందసముద్రం, సముద్రానందం: చైతన్య సముద్రంనుంచీ వేరుపడి బీచ్‌మీద గవ్వ లేరుకునే పిచ్చివాళ్ళం మనం! అర్థాలూ అనర్థాలూ లేవు. మనస్సు-శరీరం, మట్టిశరీరం-తేజశ్శరీరం అని వేర్వేరుగా లేవు. మతాలూ, సంప్రదాయం, జ్ఞానం, విజ్ఞానం, అంతాహుళక్కి. ఇవన్నీ నాకూ సముద్రానికీ మధ్య తెరలు, అవరోధాలు మాత్రమే. ప్రొద్దున లేవడం, నిత్యకృత్యాలు తీర్చడం, రాత్రి నిద్రించడం - ఏమిటీ బోర్? దీనికి అర్థం ఉందా? ఇలా సముద్రాన్ని పుడిసిళ్ళతో కొలవడం సాధ్యమా? సముద్రం నా ప్రేయసి సముద్రం నా సర్వస్వం. సముద్రం నా చైతన్యం. సముద్రం నేను. మమ్మల్నిక ఏ మాయా వేరుచెయ్యదు. సముద్రం ఆనందం-నేను-ఆనందం-సముద్రం - నేను-సముద్రం - నేను-ఆనందం - నేను-సముద్రం...

సాగరసంగమేశ్వరశాస్త్రి

ఉత్తరం నాకుబోధపడలేదు. సంగమేశం అన్వేషణలో చివరకు మిస్టిసిజమ్ వికటించి పిచ్చికి దారితీస్తోందనిపించింది. తర్వాత తెలిసింది వార్త-సంగమేశం శరీరాన్ని సముద్రం ఎడ్వర్డ్ ఎలియట్స్ బీచ్‌లో ఒడ్డుకి చేర్చిందని! అది స్వచ్ఛంద మరణమో, ఆత్మహత్యో తేల్చుకోలేకపోయాను. ఇంత జరిగాక, ఇద్దరు మిత్రుల్ని కోల్పోయాక కూడ జీవన్మరణాల తాత్త్విక రహస్యం, రహస్యంగానే ఉండిపోయింది నాకు. అప్పటికి ఉన్న నా కొద్ది అవగాహనా పూర్తిగా చెదరిపోయింది. మూగవాడిలా, ఊహలు కూడా మూగవోయి, విశాఖ బీచ్‌లో నుంచుంటాను సముద్రాన్ని చూస్తూ సాయంత్రాలు.

'రసమయం జగత్'

శ్రీ తిరునగరి

నువ్వు పాడగలిగితే
వెదురు వేణువు
నువ్వు చెక్కగలిగితే
శిల శిల్పం
నువ్వు చూడగలిగితే
లోకం నాకం
నువ్వు వ్రాయగలిగితే
జీవితం కావ్యం.

యం. రాజనర్సింగరావు

శ్రీ సి. మనోహర్‌రావు

ఆర్థిక ప్రగతి సాధనలో వాణిజ్య బ్యాంకుల పాత్ర - వరంగల్ జిల్లాలో ఒక పరిశీలన

మన దేశంలో ఆర్థికపరంగా విప్లవాత్మకమైన మార్పులు రావడం యిటీవలి కాలపు పరిణామమనే చెప్పాలి. ఈ మార్పుకు సాంకేతిక, శాస్త్రీయ, పారిశ్రామిక ప్రగతి ఆలంబనంకాగా, మార్పుల పరిణామదశలో ప్రపంచ బ్యాంకింగ్ వ్యవస్థకూడా ఒక ప్రవాహంవలె కాలంతో ఏకీభవిస్తూ కదలి వస్తూన్నది.

నేడు మన దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థ విస్తాత్మమైన మార్పులతో ముందంజ వేస్తున్నది. మన జాతీయార్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ పరిశ్రమ ఒక భాగంగా జీవిస్తూన్నది. ఒక వృక్షం కొమ్మలూ, రెమ్మలూవలె బ్యాంకు బ్రాంచీలు రోజు రోజుకూ విస్తరిల్లి ప్రజలదగ్గరకు వెళుతున్నాయి. మరొక ప్రక్క ధ్యేయాలలో, వ్యవహారాలలో, విధానాచరణలో విప్లవాత్మకమైన మార్పులు రావటంద్వారా బ్యాంకులు దేశ ఆర్థికాభివృద్ధికి, పేదల వెనుకబడిన బలహీనవర్గాలైన ప్రజల ఆర్థికాభ్యుదయానికి యితోధికంగా కృషిచేస్తున్నాయి. ఈ విధంగా విప్లవాత్మకమైన మార్పులు రావటానికి నాందిగా చెప్పుకోదగ్గదే "వాణిజ్య బ్యాంకు"ల జాతీయీకరణ. ఎంతకాలంనుండో మేధావుల మధ్య చర్చనీయాంశంగా ఉన్న బ్యాంకుల జాతీయీకరణ 1969 సంవత్సరం జూలై 19 వ తేదీన అమలులోకివచ్చి దేశంలోని 14 పెద్ద బ్యాంకులు పబ్లిక్ రంగంలోకి చేరిపోవడంతో మన దేశపు వాణిజ్య బ్యాంకుల చరిత్రలో ఒక గొప్ప మార్పు ప్రారంభమైంది. అంతకాలంగా భారీ స్థాయిలో వడ్డీ వ్యాపారం చేస్తూ పెట్టుబడిదారులకు లాభాలను సంపాదించిపెట్టే యంత్రాలుగా పనిచేస్తూన్న వాణిజ్య బ్యాంకులు దేశ ఆర్థిక ప్రగతిలో భాగస్వామ్యాన్ని వహించడం ప్రారంభించినాయి. ముఖ్యంగా సమీకృత గ్రామీణాభివృద్ధికి "మైక్రో లెవెల్ ప్లానింగ్ కార్యాచరణ" యిత్యాదులకు యిది ఎంతగానో సహకారాన్ని అందచేస్తున్నది.

ప్రస్తుత వ్యాసంలో వాణిజ్య బ్యాంకుల అభివృద్ధి మరియు అవి పనిచేస్తున్న ఆర్థిక కార్యకలాపాల గురించి వివరించడమైంది యిందుకు గాను "వరంగల్ జిల్లా" ప్రాంతాన్ని పరిశీలనలోకి తీసుకోవటం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పెద్ద జిల్లాలలో ఈ వరంగల్ జిల్లా ఒకటి. ఈ జిల్లా విస్తీర్ణం 12,875 చదరపు కిలోమీటర్లు. 1981 జనాభా లెక్కల ప్రకారం ఈ జిల్లాలో మొత్తం 2,300,295 జనాభా ఉంది. ఈ జిల్లాలో 14 తాలూకాలుండి ప్రతి తాలూకాకు ఒక పంచాయితీ సమితిని (బ్లాకు) ఏర్పాటు చేసినారు.

వాణిజ్య బ్యాంకుల ఆర్థిక కార్యకలాపాల పరిశీలన నిమిత్తమై ముందు బ్యాంకుల బ్రాంచీల స్థాపన గురించిన వివరాలను ఈ జిల్లాలో పరిశీలించడం జరిగింది. వీటికి సంబంధించిన వివరాలను పంచాయతీ సమితుల రూపకంగా పట్టిక - 1 లో వివరించడమైనది.

పట్టిక - 1

జిల్లాలోని వాణిజ్య బ్యాంకుల బ్రాంచీల వివరాలు

(బ్లాకుల రూపంలో) (30-6-1982 నాటికి

క్ర. సం.	బ్యాంకుల పేర్లు	హన్మకొండ	ఘన్‌పూర్	వర్ధన్నపేట	నర్సంపేట	ములుగు	ఏటూర్ నాగారం	పర్కాల్	చిట్యాల్	జన్‌గాన్	చేరియాల్	కొడకండ్ల	మహబూబాద్	మరిపెడ	గూడూర్	
1.	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	4	1	1	1	2	1	2	3	2	2	1	1	3	1	
2.	స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్	6	1	2	2	1	1	1	—	1	1	—	2	1	—	
3.	ఆంధ్రా బ్యాంక్	7	—	—	1	2	1	—	1	1	—	1	3	1	1	
4.	బ్యాంక్ ఆఫ్ బరోడా	1	2	1	—	—	—	—	—	—	1	—	—	—	—	
5.	బ్యాంక్ ఆఫ్ ఇండియా	2	—	—	—	—	—	—	—	—	—	—	—	—	—	
6.	కెనరా బ్యాంకు	3	1	—	—	—	2	—	—	1	—	—	—	—	—	
7.	సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	2	—	—	1	—	—	—	—	1	1	—	—	—	—	
8.	అలహాబాద్ బ్యాంకు	1	—	1	—	—	—	—	—	—	—	—	—	—	—	
9.	కార్పోరేషన్ బ్యాంకు	2	—	—	—	—	—	1	—	—	—	—	—	—	—	
10.	ఇండియన్ బ్యాంకు	2	1	—	—	—	—	—	—	—	—	—	1	—	2	
11.	ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు	1	—	2	—	—	—	—	—	—	—	—	2	—	—	
12.	పంజాబ్ నేషనల్ బ్యాంక్	1	—	—	—	—	—	—	—	—	—	—	—	—	—	
13.	సిండికేట్ బ్యాంకు	2	—	1	—	1	1	—	—	—	—	—	1	—	—	
14.	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	1	—	—	—	—	—	—	—	—	—	—	—	—	—	
15.	ది వైశ్యా బ్యాంక్	1	3	—	—	1	—	—	—	1	—	—	—	—	1	
	మొత్తం	36	9	8	5	7	6	4	4	7	5	2	10	[illegible]	5	11

ఆధారము: లీడ్ బ్యాంక్, వరంగల్.

పై పట్టిక ప్రకారం మొత్తం 113 శాఖలు ఈ జిల్లాలో ఉన్నట్లు తెలుస్తున్నది ఈ మొత్తం శాఖలు జిల్లాలోని అన్ని బ్లాకులకు విస్తరించి ఉన్నవి. మొదటి బ్యాంకైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - దీనికి సంబంధించిన 25 శాఖలు జిల్లాలోని వివిధ బ్లాకులలో ఉన్నవి. రెండవ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ - దీనికి సంబంధించిన 19 శాఖలు వివిధ బ్లాకులలో తెరువబడి ఎక్కువ భాగం హన్మకొండ బ్లాకులో ఉన్నట్లు పై పట్టిక వల్ల తెలుస్తున్నది. ఆ తర్వాత బ్యాంకు ఆంధ్రా బ్యాంకు. దీనికి సంబంధించిన 19 శాఖలు వివిధ బ్లాకులలో తెరువబడి ఎక్కువ భాగం (7) హన్మకొండ బ్లాకులో ఉన్నవి. యివి ముఖ్యమైన బ్యాంకులని చెప్పవచ్చును పట్టికలోని చివరి బ్యాంకైన 'ది వైశ్యా బ్యాంక్' 7 శాఖలను తెరిచింది. కాని యిది జాతీయం చేయబడలేదు.

ఈ జిల్లాలోని అన్ని బ్లాకులను పరిశీలించినట్లయితే హ కొండ బ్లాకులో 36 శాఖలుండి మొదటి స్థానంలో ఉంది. అంతే ఈ బ్లాకులో అన్ని బ్యాంకులకు చెందిన శాఖలున్నవి. తర్వా మహబూబాద్ బ్లాకులో 10 శాఖలు, ఘన్‌పూర్ బ్లాకులో 9 శాఖ వర్ధన్నపేట బ్లాకులో 8 శాఖలు, ములుగు మరియు జన్‌గా బ్లాకులలో 7 శాఖలు తెరువబడినవి. మిగతా బ్లాకులలో శాఖలకన్నా తక్కువేకాని మించలేదు. అన్ని బ్యాంకులను ప లించినట్లయితే ఒక్క స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన శాఖ మాత్రమే జిల్లాలోని మొత్తం బ్లాకులకు తెరువబడినవి. మిగ బ్యాంకుల శాఖలు, కొన్ని బ్లాకులలో వుండే మరికొన్ని బ్లాకుల లేవు. హన్మకొండ బ్లాకులోని శాఖల పెరుగుదల యి బ్లాకులలోని శాఖల పెరుగుదలను పోల్చిచూసినట్లయితే ఎక్కువగా ఉన్నది. ముఖ్యంగా కొడకండ్ల, పర్కాల్ చిట్యా

ఏల ఆర్థిక అవసరాల దృష్ట్యా మరిన్ని శాఖలు తెరువ అవసరం ఎంతయినాఉంది.

...ృ బ్యాంకుల ఆర్థిక కార్యకలాపాలపై పరిశీలనలు

ఈ జిల్లాలో అతి స్వల్ప కాలంలోనే బ్యాంకుల శాఖల ...ణ ముమ్మరంగా జరిగి అనేక ఆర్థిక కార్యకలాపాలను చేపట్టి ముఖ్యంగా ఈ బ్యాంకులు యిచ్చిన ఋణాలు కొన్ని ...కు చెందినాయి. అవి ముఖ్యంగా 1) వ్యవసాయము, ...వసాయానుబంధము, 3) గ్రామీణ - కుటీర పరిశ్రమలు, ...న్నతరహా పరిశ్రమలు, 5) యితర రంగాలు. వీటికిగాను ...లు అందించిన పరపతి వివరాలను పట్టికలద్వారా వివరిం...ు. మొదట వ్యవసాయ రంగానికి యిచ్చిన పరపతి వివరాలు ...ింది విధంగా ఉన్నాయి.

పట్టిక -2ఎ

...్యవసాయ రంగానికి ఇచ్చిన పరపతి వివరాల పటిక

1-1-1980 నుండి 30-6-1982 వరకు

అంశాలు	యూనిట్ల సంఖ్య	పరపతి రూ.వేలలో	శాతం
పంటకాల ఋణాలు	—	10338	7.12
ఉపాంత,సన్నకారురైతులకు (పంటకాల ఋణాలు)	—	22481	15.59
నీటిపారుదల ఋణాలు			
బావులు	7029	33402	23.18
పూటికలు	20	189	0.13
బావులు & పంపుసెట్లు	2353	15995	11.19
పాతబావుల పునర్ నిర్మాణం	3034	7114	4.93
వ్యవసాయ పనిముట్ల ఋణాలు			
డీజిల్/విద్యుత్ పంపుసెట్లు	3067	13475	9.33
ట్రాక్టర్లు	178	11444	7.92
పనిచేసేఎద్దులు	2869	5814	4.02
ఎండ్లబండి	1337	3884	2.69
గోబర్‌గ్యాస్ ప్లాంట్లు	36	217	0.15
గిడ్డంగులు	668	2157	1.49
ఇతర అంశాలకు	—	17636	12.26
మొత్తం	—	144146	100.00

...రము : లీడ్ బ్యాంక్, వరంగల్.

పై పట్టికానుసారం వ్యవసాయరంగంలోని వివిధ అంశాలకు 1-1-1980 నుండి 30-6-1982 నాటికి 144146 వేల రూపాయల పరపతిని అందించినాయి. ఈపరపతిని రెండు రకాలుగా యివ్వడం జరిగింది. 1. పంటకాల ఋణాలు, 2. గడుపు ఋణాలు. పంటకాల ఋణాలు అనేవి రైతులకు పంటలు పండించే కాలంలోని ఆర్థిక అవసరాలు తీర్చుకొనడానికై అందజేయడంజరుగుతున్నది. యిందుకుగాను ఈ జిల్లాలో వాణిజ్య బ్యాంకులు 10338 వేల రూపాయలను అందించినాయి. అనగా ఈ రంగంలోని పరపతిలో దీని శాతం 7.12 అన్నమాట. అంతేకాక ఇవే ఋణాలు ఉపాంత-సన్నకారు రైతులకు ప్రత్యేకంగా అంద జేసినాయి. వీరికి అందించిన శాతం 15.59.

పంటకాల ఋణాలుపోను మిగతావన్ని (పై పట్టికలో తెలిపి నట్లు) గడుపు ఋణాల క్రిందికి వస్తవి. ఈ ఋణాన్ని నీటిపారు దల అవసరాలదృష్ట్యా, మరియు వ్యవసాయ కారకాల దృష్ట్యా అందించడం జరిగింది. పై పట్టికలో తెలిపినట్లు నీటిపారుదల ఋణాల విషయంలో బావులు, పూటికలు, పంపుసెట్లు, పాతబావుల పునర్ నిర్మాణం మున్నగు అంశాల అవసరాలకుగాను పరపతిని అందించటం జరిగింది. వీటిలో బావుల త్రవ్వకాలకుగాను ఎక్కువ ఋణాన్ని అనగా 23.18 శాతం 7029 యూనిట్లకు అందజేసినాయి. తర్వాత పంపుసెట్లకు 11.19 శాతాన్ని, పాతబావుల పునర్ నిర్మాణానికి 4.93 శాతాన్ని అందించగా పూటికలకుమాత్రం 0.13 శాతాన్నే అందించినాయి. వ్యవసాయ పనిముట్లకు సంబంధించిన డీజిల్ / విద్యుత్ పంపుసెట్లకు 9.33 శాతాన్ని, ట్రాక్టర్లకు 7.92 శాతాన్ని, పనిచేసే ఎద్లకు 4.02 శాతాన్ని, ఎడ్లబండ్లకు 2.69 శాతాన్ని, గోబర్‌గ్యాస్ ప్లాంట్లకు 0.15 శాతాన్ని మరియు గిడ్డంగులకు 1.49 శాతాన్ని ఈ బ్యాంకులు పరపతిని అందచేసినాయి.

మొత్తంమీద ఈ జిల్లాలో వ్యవసాయ రంగానికి యిచ్చిన పరపతిలో నీటిపారుదల వసతులకై ఎక్కువ పరపతిని (39.43%) అందించినట్లు తెలుస్తున్నది. పంటకాల ఋణాలలో సన్నకారు రైతులకు ప్రత్యేకంగా ఋణాలు అందించడం హర్షించదగిన విషయం.

తరువాత రంగం వ్యవసాయానుబంధ ఋణాలకు సంబం ధించినది. ఈ రంగంలో పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకం, చేపల పెంపకం, గొర్రెలు, మేకలు, పట్టుపురుగులు మున్నగువాటి పెంపకానికి సంబంధించిన అంశాలకుగాను ఋణాలు అందించటం జరిగింది. వీటి వివరాలను పట్టిక-2బిలో వివరించడమైనది.

పట్టిక - 2బి

వ్యవసాయానుబంధ ఋణాల వివరాలు

1-1-1980 నుండి 30-6-1982 వరకు

క్ర. సం.	అంశాలు	యూనిట్ల సంఖ్య	పరపతి రూ. వేలలో	శాతం
1.	పాడి పరిశ్రమ	1016	3479	6.44
2.	కోళ్ళ పెంపకం	492	8816	16.34
3.	చేపల పెంపకం	51	275	0.60
4.	గొర్రెల పెంపకం	2836	10584	19.70
5.	మేకల పెంపకం	580	1489	2.77
6.	పందుల పెంపకం	328	621	1.16
7.	పట్టుపురుగుల పెంపకం	595	983	1.82
8.	ఇతర అంశాలకు	—	27629	51.17
	మొత్తం	—	53876	100.00

ఆధారము : లీడ్ బ్యాంక్, వరంగల్

ఈ రంగానికిగాను యిచ్చిన ఋణాల మొత్తం 53876 వేల రూపాయలు. ఈ మొత్తంలో పాడి పరిశ్రమకు 3479 వేల రూపాయలు (6.44 శాతాన్ని) యివ్వటం జరిగింది. దీనిని రెండు విధాలుగా యిచ్చినారు. అనగా ఈ పరిశ్రమకు చెందిన గేదెలను రెండు చొప్పున 894 యూనిట్లకు 2540 వేల రూపాయలను, 5 గేదెల చొప్పున 122 యూనిట్లకు 939 వేల రూపాయలను అందించినాయి. మొత్తంమీద 1016 యూనిట్ల పాడిపరిశ్రమకు 3479 వేల రూపాయల పరపతిని అంటే 6.44 శాతం అందించినాయన్నమాట. తరువాత అంశం కోళ్ళ పెంపకం. ఈ పెంపకానికై పరపతి మూడు దశలుగా ఇవ్వటం జరిగింది. మొదటి దశలో 100 కోళ్ళ చొప్పున 1600 వేల రూపాయలను 405 యూనిట్లకు యిచ్చినారు. తరువాత 500 కోళ్ళ చొప్పున 600 వేల రూపాయలు 30 యూనిట్లకు మరియు 2500 కోళ్ళ చొప్పున 57 యూనిట్లకు 6616 వేల రూపాయల ఋణాన్ని ఈ జిల్లాలో వాణిజ్య బ్యాంకులు అందచేసినాయి. ఈ రంగానికి యిచ్చిన మొత్తం పరపతిలో కోళ్ళ పెంపకానికి యిచ్చిన పరపతి మొత్తం 8816 వేల రూపాయలు. శాతంలో చెప్పాలంటే 16.34% అన్నమాట. దీనిని పై పట్టికలో వివరించినాము. వ్యవసాయానుబంధ ఋణాలలో ఎక్కువ శాతం ఋణాలు గొర్రెల పెంపకానికి యిచ్చినట్లు పై పట్టికద్వారా బోధపడుతున్నది. చేపల పెంపకానికి అతి తక్కువ శాతాన్ని (0.60%) అందచేసినాయి. వ్యవసాయానుబంధ ఋణాలలోని ముఖ్య అంశాలకన్న యిదే రంగంలోని యితర అవసరాలకు సగానికన్నా ఎక్కువ (51.17%) శాతాన్ని యీ బ్యాంకులు అందజేసినాయి. పట్టుపురుగుల పెంపకం వరంగల్ జిల్లాలో ఈ మధ్యకాలంలోనే అభివృద్ధి చెందుతున్నది. ఈ పెంపకం ముఖ్యంగా ములుగు బ్లాకులో అధికంగావుంది. దీనికై 983 వేల రూపాయలను 595 యూనిట్లకు అందజేసినాయి. అంటే మొత్తం పరపతిలో దీని శాతం 1.82 అన్నమాట.

ఈ జిల్లాలోని గ్రామీణ-కుటీర పరిశ్రమల ఆర్థిక అవసరాలకు వాణిజ్య బ్యాంకులు అనేక ఋణాలు అందజేసినాయి. ఈ ప్రాంతంలోని కుటీర పరిశ్రమలలో ముఖ్యమైనది చేనేతపరిశ్రమ. దీని తరువాత తోళ్ళ, కర్రపని, తివాచీలు తయారుచేయటం. ఈ పనివారేకాక, రాళ్ళు ముడిసరుకు తయారు చేసేవారు మరియు గ్రామీణ వృత్తులవారుకూడా ఈ బ్యాంకులనుండి ఋణాలు పొందినారు. ఈ అంశాలకుగాను బ్యాంకులు యిచ్చిన ఋణాల వివరాలను ఈ క్రింది పట్టికలో వివరించడమయినది.

పట్టిక - 2సి

గ్రామీణ-కుటీర పరిశ్రమలకు యిచ్చిన పరపతి వివరాలు

1-1-1980 నుండి 30-6-1982 వరకు

క్ర. సం.	అంశాలు	యూనిట్ల సంఖ్య	పరపతి రూ. వేలలో	శాతం
1.	చేనేత పనివారికి	1097	1100	15.60
2.	తోళ్ళ పనివారికి	304	429	6.09
3.	కర్ర పనివారికి	266	370	5.24
4.	తివాచీలుతయారుచేయువారికి	25	36	0.51
5.	రాళ్ళుకొట్టే వారికి	194	323	4.60
6.	గ్రామీణ వృత్తుల వారికి	368	554	7.96
7.	ఇతర అవసరాలకు	—	4237	60.00
	మొత్తం	—	7049	100.00

ఆధారము : లీడ్ బ్యాంక్, వరంగల్

పట్టిక-2సిలో వివరించినట్లు ఈ రంగానికి యిచ్చిన పరపతి మొత్తం 7049 వేల రూపాయలు. ఈ మొత్తంలో చేనేతపనివారికి 15.60 శాతం ఋణం ఇవ్వగా, తివాచీలు తయారు చేయువారు పొందిన ఋణశాతం 0.51 మాత్రమే. అంతేగాక గ్రామీణవృత్తుల వారుకూడా ఈ బ్యాంకులనుండి ఋణాన్ని పొందినాయి. వీరు పొందిన శాతం 7.96. ఈ విధంగా గ్రామీణ - కుటీర పరిశ్రమల అభివృద్ధికిగాను కావలసిన ఆర్థికవనరులను అందించుటకు వాణిజ్య బ్యాంకులు నిర్విరామంగా కృషి చేస్తున్నాయి. ఈ కృషి వలన గ్రామీణప్రజలు వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాలనుండి విముక్తి అవడమే కాకుండా వారి ఆర్థిక పరిస్థితికూడా మెరుగుపడుతున్నదని చెప్పవచ్చును.

ఈ జిల్లాలో వాణిజ్య బ్యాంకులు చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికికూడా అనేక అంశాలకు ఋణ సహాయాన్ని అందించినాయి. రైస్ మిల్లులు, దంపుడు యంత్రాలు, ఆటోరిపేరుషాపులు, ఇంజనీరింగ్‌షాపులు, కోతమిల్లులు, సాలెమగ్గాలు, నూనెతీయు యంత్రాలు, ఇటుకబట్టీలు, సున్నపు బట్టీలు, సోడాలు తయారు చేయు షాపులు మున్నగునవి వరంగల్ జిల్లాలోని ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమలు. వీటి అభివృద్ధికై ఈ బ్యాంకులు ఎక్కువ మొత్తాలలోనే పరపతిని అందించినాయి. వీటి వివరాలు ఈ క్రింది పట్టికలో వివరించడమైంది.

పట్టిక - 2 డి

చిన్నతరహా పరిశ్రమలకు యిచ్చిన పరపతి వివరాలు

1-1-1980 నుండి 30-6-1982 వరకు

క్ర. సం.	అంశాలు	యూనిట్ల సంఖ్య	పరపతి రూ. వేలలో	శాతం
1.	సాలె మగ్గాలు	14	398	0.83
2.	దంపుడు యంత్రాలు	19	111	0.22
3.	నూనె మిల్లులు	5	68	0.13
4.	కాటిల్‌ఫీడ్‌మిక్సింగ్‌ప్లాంట్స్	4	795	1.70
5.	కోత మిల్లులు	19	617	1.31
6.	కర్రతోవస్తువులుచేయువారికి	21	207	0.43
7.	ఇసుక బట్టీలకు	57	211	0.44
8.	సున్నపు బట్టీలకు	3	13	0.02
9.	సోడా తయారుచేయు వారికి	31	72	0 14
10.	ఇంజనీరింగ్ యూనిట్లకు	40	2314	8.40
11.	ఆటో రిపేరు షాప్స్	3	61	0.12
12.	రైస్ మిల్లులు	128	16725	34.80
13.	హెక్సిస్టింగ్ ఎస్. ఎస్. ఐ. యూనిట్స్	445	8203	16.60
14.	ఇతర పరిశ్రమలకు	—	16734	34.86
	మొత్తం	—	46529	100.00

ఆధారము: లీడ్ బ్యాంక్

పట్టిక-2డి ప్రకారం చిన్నతరహా పరిశ్రమలకుగాను యిచ్చిన ఋణాల మొత్తం 46529 వేల రూపాయలు. ఈ మొత్తంలో రైస్ మిల్లులకు ఎక్కువ ఋణాన్ని అందచేసినాయి. శాతంలో చెప్పాలంటే 34.80% ఋణాన్ని 128 యూనిట్లకు అందించినాయి. అతితక్కువ ఋణాన్ని సున్నపుబట్టీల పరిశ్రమ- ఇది పొందిన ఋణశాతం 0.02 మాత్రమే.

ఇంతవరకు వాణిజ్య బ్యాంకులు నాలుగు రంగాలయిన- వ్యవసాయము, వ్యవసాయానుబంధం, గ్రామీణ కుటీరపరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు వీటికేకాక కొన్ని యితర రంగాలకుకూడా ఋణానువసతులు కల్పించినాయి. ఈ రంగంలో ఏయే అంశాలకు ఎంతెంత పరపతిని అందించినది ఈ క్రింది పట్టికలో వివరించడమైనది.

పట్టిక - 2 ఇ

ఇతర రంగాలకు యిచ్చిన పరపతి వివరాలు

1-1-1980 నుండి 30-6-1982 వరకు

క్ర. సం.	అంశాలు	యూనిట్ల సంఖ్య	పరపతి రూ. వేలలో	శాతం
1.	ట్రక్కులు	48	6503	15.95
2.	ఆటోరిక్షాలు	14	407	1.00
3.	రిక్షాలు	367	390	0.95
4.	చిల్లర వ్యాపారస్థులకు	4696	17110	41.90
5.	పిండి గిర్నీలకు	43	292	0.80
6.	చిన్న హోటళ్ళు	235	673	1.75
7.	డాక్టర్లకు	100	863	2.11
8.	కుట్టు మిషన్‌లకు	344	433	1.06
9.	జాబ్ టైపిస్ట్సు	24	187	0.45
10.	బుక్ స్టాల్స్	17	150	0.36
11.	మంగలి వారికి	46	65	0 15
12.	పెట్రోలు/డీజిల్ బంక్‌లు	18	201	0.49
13.	కిరాయి సైకిల్స్	604	1079	2.63
14.	ఇతరత్రా	—	12362	30.40
	మొత్తం	—	40715	100.00

ఆధారము: లీడ్ బ్యాంక్ (వరంగల్)

పట్టిక - 2ఇ లో ఈ రంగానికి యిచ్చిన మొత్తం పరపతి 40715 వేల రూపాయలు. ఈ రంగంలోని వివిధ అంశాలు అర్థికంగా వెనుకబడివున్న ప్రజల జీవనవిధానానికి అధారభూతమైనవి. అవి ముఖ్యంగా ట్రక్కులు, అటోరిక్షాలు, రిక్షాలు, చిల్లర వ్యాపారం, పిండి గిర్నీలు, చిన్నహోటళ్ళు, బుక్‌స్టాళ్ళు, పెట్రోల్/డీజిల్ బంకులు, కిరాయి సైకిళ్ళు మొదలగునవి ప్రాముఖ్యం వహిస్తాయి. వీటిలో ట్రక్కులు, అటోరిక్షాలు, రిక్షాలు వీటికిగాను వాణిజ్య బ్యాంకులు ప్రత్యక్షంగా రూపాయలు అందించకుండా వస్తురూపకంగా అందచేసినవి. మిగతా అంశాలకు కొంత డబ్బు రూపకంగా, మరికొంత వస్తురూపకంగా అందచేసినవి. దీనికి కారణం, డబ్బు రూపకంగా ఋణాలు తీసుకున్నవారు ఏ అంశానికైతే ఋణం తీసుకున్నారో ఆ అంశానికి సద్వినియోగం చేసుకోవటంలేదు. అందుకే ఈ పద్ధతిని బ్యాంకులు అనుసరిస్తున్నాయి.

పై రంగానికి కేటాయించిన మొత్తం పరపతి పట్టికలో తెలిపిన వివిధ అంశాలకు చెందింది. ఇందులో ట్రక్కులకు 15.95 శాతాన్ని అందచేసినవి. ఈ శాతం 48 యూనిట్లకు చెందినది. తరువాత అటో రిక్షాలకు 1.00 శాతాన్ని, రిక్షాలకు 0.95 శాతాన్ని, పిండి గిర్నీలకుగాను 0.80 శాతాన్ని, చిన్న హోటళ్ళకు 1.75 శాతాన్ని, కుట్టు మిషన్‌లకు 1.16 శాతాన్ని, జాబ్ టైపిస్టులకు 0.45 శాతాన్ని, బుక్‌స్టాల్స్‌కు 0.36 శాతాన్ని, మంగలివారికి 0.15 శాతాన్ని, పెట్రోల్/డీజిల్ బంక్‌లకు 0.49 శాతాన్ని, కిరాయి సైకిల్స్‌కు 2.63 శాతాన్ని యింకా యితరత్రా అంశాలకుగాను 30.40 శాతాన్ని అందచేయగా, చిల్లర వ్యాపారస్థులకు గాను 41.90 శాతం పరపతిని ఈ జిల్లాలోని వాణిజ్య బ్యాంకులు అందచేసినవి. చిల్లర వ్యాపారస్థులకు అందచేసిన పరపతి శాతం 4696 యూనిట్లకుసంబంధించినది. ఈ రంగంలోని అన్ని అంశాల కంటె ఈ అంశానికే ఎక్కువ మొత్తం చెందింది. ఈ రంగానికి అందచేసిన పరపతి ప్రజల జీవన విధానాన్ని మెరుగుపరచుటకు మరియు కొంతవరకు నిరుద్యోగితను తొలగించుటకు ఉపయోగపడుతున్నదని చెప్పవచ్చును.

ఇంతవరకు వరంగల్ జిల్లాలోని వాణిజ్య బ్యాంకులు వివిధ రంగాలకు మరియు ఆ రంగాలకు సంబంధించిన అంశాలకు అందచేసిన పరపతి వివరాలను పరిశీలించడమైనది. ఆ రంగాలు ముఖ్యంగా వ్యవసాయము, వ్యవసాయానుబంధము, గ్రామీణ కుటీర పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు మరియు యితర రంగాలు ప్రాముఖ్యం వహించాయి. వీటన్నింటిని కలిపి "ప్రియారిటీ సెక్టార్" అంటారు. 1980 నుండి 1982 ఈ రెండున్నర సంవత్సరాల కాలవ్యవధిలో వరంగల్ జిల్లాలో పైన తెలిపిన 5 రంగాలకు అందించిన మొత్తం పరపతి 292315 వేల రూపాయలు. మొత్తంలో ఏరంగానికి ఎంతశాతం చెందిందీ అనే వివరాలు క్రింది పట్టికలో వివరించడమైనది.

పట్టిక - 3

వివిధ రంగాలకు అందించిన పరపతి వివరాలు

1-1-1980 నుండి 30-6-1982 వరకు

క్ర. సం.	రంగాలు	పరపతి రూ. వేలలో	శాతం
1.	వ్యవసాయము	141146	49.30
2.	వ్యవసాయానుబంధం	53876	18.45
3.	గ్రామీణ కుటీర పరిశ్రమలు	7049	2.40
4.	చిన్నతరహా పరిశ్రమలు	46529	15.90
5.	ఇతర రంగాలు	40715	13.95
	మొత్తం	292315	100.00

పై పట్టికానుసారం వ్యవసాయ రంగానికి అందించిన పరపతిశాతం 49.30. తరువాత వ్యవసాయానుబంధ రంగానికి 18.45 శాతాన్ని, గ్రామీణ కుటీర పరిశ్రమలకు 2.40 శాతాన్ని, చిన్నతరహా పరిశ్రమల రంగానికి 15.90 శాతాన్ని మరియు యితర రంగాలకుగాను 13.95 శాతాన్ని వాణిజ్య బ్యాంకులు అందచేసాయి. ఈ మొత్తం రంగాలలో వ్యవసాయ రంగానికి ఎక్కువ శాతం పరపతి లభించిందని చెప్పవచ్చును. కాని జాతీయోత్పత్తి దృష్ట్యా పరిశీలించినట్లయితే ఈ రంగానికి చెందిన శాతం తక్కువ అని చెప్పవచ్చును. ఎందుకంటె పరిశీలనలోకి తీసుకున్న ఈ వరంగల్ జిల్లాప్రాంతం వ్యవసాయిక ప్రాంతం. ఇక్కడి వ్యవసాయ రంగంలో ఎక్కువశాతం వరి. తర్వాత యితర పంటలు పండించటం జరుగుతున్నది. కొన్ని సంవత్సరాల క్రిందట ఉన్న వ్యవసాయ పద్ధతికి, ప్రస్తుతం వున్న వ్యవసాయ పద్ధతికి చాలా వ్యత్యాసం వున్నది. వ్యవసాయ రంగంలో నూ

తులు అనగా రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక ...దులు, నూతన వంగడాలు మున్నగు సాంకేతిక పద్ధతులు ...ద్ధిచెందుతున్నకొద్దీ ఈ రంగానికి కావలసిన ఆర్థిక సహాయం ...సరం పెరుగుతున్నది. జాతీయోత్పత్తిలో దాదాపు సగానికి ...చి ఆక్రమించుకొన్న ఈ వ్యవసాయ రంగానికి పరపతి ...యం చేయడంలో వెనుకంజవేయడం సమంజసంకాదు.

వ్యవసాయిక దేశమయిన మనదేశంలో (ప్రథమ పంచవర్ష ...ణాళికా కాలంనుంచి, ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలంవరకు ...వరకు) మనదేశ జాతీయోత్పత్తి లెక్కలు పరిశీలించి ...యితే మొత్తం జాతీయోత్పత్తి విలువలో ఉత్పత్తి కారకాల ...ష్ట్యా అగ్రగామిగా కనిపించే ఈ వ్యవసాయరంగమే యిప్పటికీ ...టున దాదాపు సగం జాతీయోత్పత్తి వ్యవసాయరంగంనుంచే ...స్తుంది. ఐతే ఈ మధ్యకాలంలో జాతీయోత్పత్తి విలువలలో ...తర రంగాల ప్రాముఖ్యం పెరిగినప్పటికీ మరి ఏ యితరరంగం ...న్నికూడ, వ్యవసాయరంగంయొక్క శాతం ఎక్కువగా ఉన్న ...న్న విషయం నిర్వివాదాంశము. ఐతే జాతీయ ఉత్పత్తి విలువ ...లో యింతటి ప్రాముఖ్యమున్నదృష్ట్యా ఈ రంగానికి పరపతి ...హాయంలో ఐతేనేమి, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఐతే ...మి, యివ్వవలసినంత ప్రాముఖ్యత అందివ్వడం లేదన్నది ...ర్వివాదాంశము. పారిశ్రామిక దేశమయిన ఇంగ్లాండ్‌లో వ్యవ ...సాయరంగం వాటా దాని జాతీయోత్పత్తిలో కేవలం 4 శాతమే. ...యినప్పటికీ ఆ రంగానికి అవసరమైన ఋణావసరాలలో 10 ...శాతం ప్రభుత్వం అందజేస్తుంది. దీనినిబట్టి మనదేశంలో వ్యవ ...సాయ రంగానికి యివ్వవలసినంత ప్రాముఖ్యం చిత్తశుద్ధితో ...వ్వడంలేదని చెప్పవచ్చు. ఈ విధంగా వ్యవసాయ రంగానికి ...గినంత ఋణావసరాలు కల్పించక పోవటానికి అనేక కారణా ...లున్నాయి. కొన్ని కారణాలు ప్రభుత్వదృష్ట్యా వర్తించినా మరి ...కొన్ని వ్యవసాయదారులకు వర్తిస్తాయి.

వ్యవసాయపరపతి సహాయం విషయంలో (ప్రభుత్వం ...దృష్ట్యా) నిర్మాణాత్మకమైన వ్యవస్థ లేకపోవడం ఒక ముఖ్య ...కారణము. పారిశ్రామిక రంగానికి పరపతిసహాయంకోసం జాతీయ ...స్థాయిలో "ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా", 'ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా" వంటి సంస్థలను నెలకొల్పడమేకాకుండా వాటిమధ్య సన్నిహిత సహకార సంబంధాలు నెలకొల్పడం వీలయినపుడు, అటువంటి సంస్థలు జాతీయస్థాయిలో, జాతీయోత్పత్తి విలువలో అధిక ప్రాధాన్యం కలిగిన వ్యవసాయరంగంకోసం నెలకొల్పక పోవడం విచారకరమైన విషయము.

పైన వివరించిన విషయాలను దృష్టిలో ఉంచుకొంటే సమగ్ర గ్రామీణాభివృద్ధి లక్ష్యాన్ని ఒక ఫలవంతమైన కార్యక్రమంగా చేపట్టటానికి ప్రధానంగా ఈ క్రింది విషయాలు గుర్తించవలసి ఉంటుంది.

1. వాణిజ్య బ్యాంకులకు, యితర పరపతి సంస్థలకు ఖచ్చితమైన, కొలబద్ధమైనటువంటి లక్ష్యాలను ఉద్దేశించాలి.
2. గ్రామీణ ఋణావసరాలకు సంబంధించిన సరిఅయిన సమాచారము సేకరించి దానిని వివిధ సంస్థలకు అందేవిధంగా ఏర్పాట్లు చేయాలి.
3. ఏ బ్యాంకు ఋణానికైనా పటిష్ఠమైన పర్యవేక్షణ అవసరము. చిన్నతరహా వ్యవసాయరంగాలు, ఉత్పత్తిదార్ల విషయంలో ఇది మరింత అవసరము.
4. వ్యవసాయ రంగానికి యిస్తున్న పరపతి విషయంలో వడ్డీ రేటును యితర రంగాలదానికన్నా తగ్గించడం సమంజసం.
5. అధిక మొత్తాలలో ఋణాలను తీసుకునేవారి విషయంలో కూడా బ్యాంకులు ఆ సంస్థల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించాలి. వాస్తవానికి తాము ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న సంస్థ, ఆర్థిక పరిస్థితిని బ్యాంకు పూర్తిగా తెలుసుకొనగలగాలి.
6. వాణిజ్య బ్యాంకుల యొక్క బ్రాంచీల స్థాపన యిదివరకు లేని గ్రామీణ ప్రాంతాలలో జరగటం చాలా అవసరం.

ఈ విధంగా బ్యాంకులు తమ కార్యకలాపాలను విస్తరింపజేసి పెట్టుబడికి సంబంధించిన సలహా, సహాయాలు దేశ పురోభివృద్ధికి సంబంధించి ఇంకా కృషి చేయాలి. బ్యాంకుల సహాయంతో నడుపబడే వివిధ రంగాలలో సన్నిహితత్వం కలిగి ఉండటం అవసరము. ఒక బ్యాంకర్ ఒక పోలీసుగా, స్నేహితునిగా, మార్గ

దర్శిగా, తత్వవేత్తగా, మధ్యవర్తిగా వ్యవహరించాలి. కేవలం ఋణాలను ఇవ్వడమే పెట్టుకొనకూడదు. అవి సద్వినియోగం కావటానికి కృషిచేయాలి.

ఇటీవల ప్రభుత్వం, యిదివరకు జాతీయం చేసిన 14 బ్యాంకులేకాక అదనంగా 6 బ్యాంకులను కూడా జాతీయం చేసింది. ఈ విధంగా బ్యాంకులు జాతీయం చేయడంలో ప్రభుత్వం యొక్క ఉన్నత లక్ష్యాలు ఉత్తమమైనవే. కాని వాటిని అమలు పరిచే విధానం నిరుత్సాహాన్ని కలిగించకూడదు. ప్రభుత్వం అన్ని స్థాయిల్లోను కేవలం ఉద్బోధ కాకుండా ఖచ్చితమైన అలంబన ఉండేటట్లుగా కృషిచేయాలి. వ్యవస్థాపరంగా కూడా బ్యాంకులు మరింత సమర్థవంతంగా పనిచేసినట్లయితే వీటియొక్క ప్రగతి సార్థకమవుతుంది.

ఇక వ్యవసాయదారుల దృష్ట్యా పరిశీలించినట్లయితే మన దేశ వ్యవసాయదారులు ఎక్కువగా నిరక్షరాస్యులు. ఈకారణంగా వీరు బ్యాంకుల ఆర్థిక కార్యకలాపాలవల్ల కలిగే లాభాలగురించి తెలుసుకోలేక పోతున్నారు. తద్వారా వీరు కొంతవరకు వడ్డీ వ్యాపారుల సాన్నిధ్యాన్ని పొందవలసి వస్తున్నది. అంతేకాక కొందరు వ్యవసాయదారులు బ్యాంకులనుండి తీసుకున్న ఋణాలు సద్వినియోగం చేయక యితర అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఈకారణంగా రైతులు బ్యాంకుల దృష్టిలో విశ్వాసాన్ని కోల్పోతున్నారు. మరి కొందరు వ్యవసాయదారులు బ్యాంకులు కోరే "హామీ"ని చూపలేక పోతున్నారు. దీనికి బ్యాంకులు బాధ్యులుకారు. కావాలంటె పరపతిని తక్కువ వడ్డీకి అందించగలవే కాని హామీని చూపలేవు కదా.

మొత్తంమీద వాణిజ్య బ్యాంకులు అందిస్తున్న ఆర్థికసేవ, దేశ ఆర్థిక ప్రగతిసాధన దృష్ట్యా అతి ముఖ్య సాధనం అని చెప్పటలో సందేహంలేదు. దేశాభివృద్ధి ముఖ్యంగా గ్రామీణాభివృద్ధిపై ఆధారపడి ఉన్నది. ఇట్టి గ్రామీణాభివృద్ధికై ఒకవైపు వ్యవసాయరంగానికి, మరొకవైపు గ్రామీణ - కుటీర పరిశ్రమల రంగానికి యితోధిక సహాయాన్ని అందజేస్తున్నాయి. చిన్నతరహా పరిశ్రమలకు మరియు యితర రంగాలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ కొంతవరకు నిరుద్యోగితను తగ్గించుటకు, మరియు ప్రజల జీవన విధానాన్ని మెరుగుపరుచుటకు మధ్యేమార్గంగా ఉంటున్నది. ఇంతటి ప్రాముఖ్యాన్ని వహించిన ఈ బ్యాంకింగ్ వ్యవస్థయొక్క కార్యకలాపాలను "అభివృద్ధికి కారకాలు"గా వినియోగించుకోవలసిన బాధ్యత మనపై ఉన్నదన్న విషయం మనం మరువకూడదు.

ఈ వ్యాస రచనలో సహకరించిన

1) డా॥ శివరామకృష్ణ, (అధిపతి, కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్థిక శాఖ)

2) మేనేజర్ (లీడ్ బ్యాంకు, వరంగల్)

3) పి. ధనలక్ష్మి గారలకు

మా కృ త జ్ఞ త లు.

వరంగల్ జిల్లాలో వివిధ బ్యాంకులు వివిధ రంగాలకు యిచ్చిన పరపతి వివరాలు

1—1—1980 నుండి 30—6—1982 వరకు

(రూపాయలు వేలలో)

క్ర. సం.	బ్యాంకుల పేర్లు	వ్యవసాయము: పంటకాల ఋణాలు	శాతం	వ్యవసాయము: గడువు ఋణాలు	శాతం	వ్యవసాయానుబంధ ఋణాలు	శాతం	గ్రామీణ కుటీర పరిశ్రమలు	శాతం	చిన్నతరహా పరిశ్రమలు	శాతం	యితర రంగాలు	శాతం	రంగాల మొత్తం	శాతం
1.	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	6444	19.54	12530	11.25	2763	5.12	1367	19.39	5816	12.49	4973	12.22	33868	11.58
2.	స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్	3700	11.29	19500	17.51	3957	7.34	2759	39.14	8182	17.59	8852	21.74	46950	16.06
3.	అలహాబాద్ బ్యాంకు	228	0.69	448	0.40	616	1.14	61	0.87	327	0.70	120	0.29	1800	0.61
4.	ఆంధ్రా బ్యాంక్	3222	9.81	9242	8.30	3836	7.12	200	2.83	8331	17.90	1563	3.83	26394	9.10
5.	బ్యాంక్ ఆఫ్ బరోడా	555	1.69	2721	2.44	256	0.48	263	3.73	913	1.97	2489	6.11	7197	2.46
6.	బ్యాంక్ ఆఫ్ ఇండియా	10	0.03	1031	0.92	675	1.26	—	—	4243	9.11	4842	11.89	10801	3.69
7.	కెనరా బ్యాంకు	1543	4.70	662	0.59	1246	2.31	137	1.95	66	0.14	1992	4.89	5646	1.93
8.	సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	564	1.72	4111	3.70	2740	5.09	441	6.26	1946	4.18	2599	6.38	12401	4.24
9.	కార్పొరేషన్ బ్యాంకు	1262	3.84	385	0.34	337	0.62	8	0.11	77	0.17	468	1.14	2537	0.86
10.	ఇండియన్ బ్యాంక్	851	2.60	1093	1.09	37	0.07	47	0.67	1031	2.21	930	2.29	3995	1.36
11.	ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు	2831	8.62	5561	5.00	3226	6.00	329	4.67	2105	4.52	1238	3.04	15290	5.23
12.	పంజాబ్ నేషనల్ బ్యాంక్	57	0.19	800	0.72	23	0.04	85	1.20	2113	4.54	375	0.92	3453	1.18
13.	సిండికేట్ బ్యాంకు	1659	5.06	1365	1.23	2906	5.39	184	2.61	1202	2.60	4723	11.60	12042	4.11
14.	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	—	—	357	0.32	160	0.30	26	0.37	31	0.07	863	2.17	1437	0.49
15.	ది వైశ్యా బ్యాంక్ లిమిటెడ్	876	2.67	836	0.76	1485	2.76	42	0.60	265	0.57	1924	4.72	5428	1.85
16.	వరంగల్ డి. సి. సి. బి.	9041	27.56	6108	5.49	25694	47.69	1100	15.60	—	—	—	—	41946	14.34
17	ఎ. పి. సి. సి. ఎ. డి. బి.	—	—	44574	40.03	3916	7.27	—	—	—	—	—	—	48490	16.59
18.	ఎ. పి. ఎస్. ఎఫ్ సి.	—	—	—	—	—	—	—	—	9881	21.23	2759	6.77	12640	4.32
	మొత్తం	32819	100.00	111327	100.00	53876	100.00	7049	100.00	46529	100.00	40715	100.00	29.316	100.00

ఆధారము : లీడ్ బ్యాంక్, వరంగల్.

[రచయితలు కాకతీయ విశ్వవిద్యాలయంలో పరిశోధన కొనసాగిస్తున్నారు]

నిను వెదకు...

"శ్రన్న"

ఏ శారికను బాసి
ఈ శుకము వడలెనో
ఏ తీపి పలుపు తెగి
ఈ నేల వణకెనో

ఏ పాల కడలిలో
పున్నములు మలిగెనో
ఏ పూల గుండెలో
పుప్పొడులు చెదరెనో

ఏ కలిమి నీడ చెడి
ఈ గువ్వ కుమిలెనో

ఏ కలల కనులలో
ఆకసము నిలిచెనో

ఏ తపము తాపమై
ఈ తావు చేరెనో
ఈ శూన్యస్థలి నేను
వేసారి నిలిచాను

నను చూచి వ్రయ్యలై
నీలాల మేఘమ్ము
నెలవంక నీడలో
నిను వెదకు పాయలై.

పర్యవసానం

మాధవుడు

ప్రళయం ముగిసిన
వెను వెంటనే
నక్షత్రాల కాంతిలో
మృత కళేబరాల్ని చూసాక
సృష్టిపై కోపం వచ్చి
పిచ్చిగా బిగ్గరగా కేకలేసాను_

నా కేకలు కొండలలో
ప్రతిధ్వనిస్తుంటే
తల బ్రద్దలు కొట్టుకుని
ప్రేతాత్మనై
మరణాన్ని జయించానను కున్నాను!

—()—

సీరియల్ ప్రారంభం

థాంక్యూ మిస్టర్ గ్లాడ్

మరాఠీ మూలం
అనిల్ బర్వే

తెలుగు అనువాదం
కేసు జనాదేవి



గేటు దగ్గరి సెంట్రీ ఒక్కసారిగా మేలుకున్నట్టు లేచి సెల్యూట్ కొట్టాడు. కాని గ్లాడ్ సాబ్ వాడికేసి చూడనన్నాలేదు. గ్లాడ్ సాబ్ తార్రోడ్డుమీద బూట్లు టకటకలాడిస్తూ నడుస్తుంటే చెట్ల మీద పక్షుల కలకలారావం కూడా ఆగిపోయింది.

మరి గ్లాడ్ సాబ్ అంటే అందరికీ హడలే.

గ్లాడ్ సాబ్ మేన్‌గేట్ దగ్గరకు వచ్చాడంటే రాజమండ్రి సెంట్రల్ జైల్ గోడలు మాత్రమే తలవంచవు. మిగతా అందరూ నడుముదాకా వంచి నమస్కరించాల్సిందే. పన్నెండు జైళ్ల నీళ్లు తాగిన "కాలా టోపీ" కానీ, యాభైయ్యారు జైళ్ల నుంచి పారిపోయి వచ్చిన "లాల్ టోపీ" కానీ .... గ్లాడ్ సాబ్‌ను చూస్తే గజగజలాడాల్సిందే. చిల్లర నేరస్థులైతే గ్లాడ్ సాబ్ పెట్టే ఒక్క దెబ్బతో బట్టలు తడుపుకుంటారు. రోజూ ఉదయం రూళ్ళకర్ర

ఎవరి వీపుమీదా విరక్కపోతే గ్లాడ్ సాబ్ టిఫిన్ ముట్టుకోడు. అది అతని నియమం.

నిజానికి రోజూ చీకటి పడేవేళకి గ్లాడ్ సాబ్ తన బంగళా వరండాలో తన పెట్ బుల్‌డాగ్‌తో ఆడుతూ కూర్చుంటాడు. కాని ఈ సాయంత్రం కొంచెం విశేషమనే చెప్పాలి.

శ్రీకాకుళం సెషన్ కోర్టు, పోలీసు స్టేషన్ తెరిచి ఏడుగురు పోలీసుల్ని, ఓ సబిన్స్‌పెక్టర్ని చంపిన నేరం మీద ఓ నక్సలైట్‌కు ఉరిశిక్ష విధించి పంపించింది.

ఉరిశిక్షతో ఎవరన్నా జైలుకొచ్చారంటే గ్లాడ్‌సాబ్‌కు ఏదో తాయిలం దొరికినట్టు సంతోషం కలుగుతుంది. మామూలుగా ఎవరినన్నా ఉరితీయాలంటే ఇతర జైళ్ళ సూపరింటెండెంట్‌లు నర్వస్‌గా, ఉదాసీనంగా ఫీలౌతారు. కాని గ్లాడ్ సాబ్ తీరే వేరు. ఒక్కొక్కర్నే ఉరితీస్తుంటే ఏదో పుణ్యకార్యం చేసిన సాత్వికానందం అతని ముఖంలో ప్రస్ఫుటమవుతుంది. అవును మరి! ఎంతలేదన్నా తన ఇరవై ఎనిమిదేళ్ళ సర్వీసులోనూ వంద మందికి పైగానే "హేంగ్" చేసుంటాడు. ఇవ్వాళైతే అతడికి పండగ. కాదూ మరి? "స్వామి భక్తు"డైన గ్లాడ్ సాబ్ చేతికి "రాజద్రోహి" నక్సలైట్ చిక్కాడు, పండక్కాక మరేమిటి?

ఏదేమైనా గ్లాడ్ సాబ్ స్వామి నిష్ఠ గొప్పది. ప్రాణం పోయినాసరే, ఎవరి ఉప్పు తింటున్నామో వారి పని సరిగాచేసి తీరాల్సిందే. 1942లో ఉద్యమం నడిపే నాయకుల్ని వెదకీ వెదకీ కొట్టేవాడు. సత్యాగ్రహ వాదులతో జైలు నింపేసేవాడు. కాని యూనియన్ జాక్ దిగిపోయి మువ్వన్నె జెండా ఎగురగానే గ్లాడ్ సాబ్ దుఃఖాన్ని దిగమ్రింగి ఒక శాల్యూట్ కొట్టి తన నిష్ఠను మువ్వన్నె పతాకానికంకితం చేశాడు. యూనియన్ జాక్‌కెంత విలువనిచ్చేవాడో మువ్వన్నె జెండాకూ అంతే విలువ నిచ్చాడు. అందుకే .... అందుకే ఆ రాజద్రోహి, ఆ హరాంఖోర్ నక్సలైట్ వెధవను చర్మం చిట్లేవరకూ బూట్లకాళ్ళతో తన్నందే అతనికా రాత్రి నిద్రపట్టదు. అందుకే ఆ అతి మహత్తరమైన ఖైదీ చెకింగ్‌కు తను స్వయంగా వచ్చాడు.

పెద్ద నక్సలైటెవరో డెత్ సెంటెన్స్‌తో వచ్చాడని జైల్ కంతా 'వైర్‌లెస్' అందింది. అసలు ఖైదీ కమ్యూనికేషన్ లైన్ చాలా గ్రేట్, పర్‌ఫెక్టూను. అయినా అంత పెద్ద పహారాలోనూ ఎవరికన్నా వారం రోజుల శిక్ష మాఫీ అయిందన్నా, ఎవరి అపీలన్నా నిరాకరించబడిందన్నా ఇలాంటి చిన్న చిన్న వార్తలు కూడా ప్రతి యాప్డులోనూ ప్రతి ఖైదీకీ తెలియాల్సిందే. ఇవాళెవరో నక్సలైట్ వచ్చాడనీ, చెకింగ్‌కు స్వయంగా గ్లాడ్ సాబ్ వచ్చాడనీ తెలి అందరూ మేన్‌గేట్ దగ్గరేం జరుగుతుందాని చెవులు రిక్కించా ఇంకా సేపట్లో గ్లాడ్ సాబ్ బూట్లనాడాలు ఎవర్ని గాయపెడతా అతని నోట ఎవర్ని హద్దూ పద్దూ లేకుండా తిడుతుందో, ఎ వీపుమీద అతని రూళ్ళ కర్ర విరుగుతుందోనని అంతా ప్రాణా చేతిలో పెట్టుకుని ఎదురుచూస్తున్నారు.

చీకట్లో మానవాకృతి వస్తున్నట్టు కనపడగానే అలవా ప్రకారం గార్డ్ డ్యూటీ హెడ్ కానిస్టేబుల్ టార్చ్ వేశాడు. గ్లా సాబ్‌ను చూస్తూనే సెల్యూట్ చేశాడు. మిగతా అందరూ సెల్యూ చేశారు. ఇంతలో కొద్దిగా గూనిగా నుంచున్న ఓ వ్యక్తికే సాబ్ తీక్షణంగా చూశాడు. సాబ్ దృష్టి పడగానే ఇంకొన్నాళ్ళలి రిటైరవబోయే ఆ అర్భకుడు పాపం సరిగా నిలబడ్డాడు. ఇంతల మేన్ గేట్ తలుపులు కిర్రుమంటూ తెరుచుకున్నాయి. గేటు దగ్గ పోలీసు వ్యానును చేతిలో రూలుతో కొడుతూ, లోపలి కడుగ పెడుతూనే గర్జించాడు గ్లాడ్ సాబ్ "ఎక్కడున్నాడా వెధవ" అంటూ.

సీనియర్ జైలరు వినయంగా ముందుకొస్తూ "ఇన్ చెకిం రూమ్ సర్" అన్నాడు.

గిఱ్ఱున తిరిగి కుడివైపున్న చెకింగ్ రూమ్‌లోకి వెళ్తూ గ్లాడ్ సాబ్ మళ్ళీ అరిచాడు "వేరీజ్ దట్ బాస్టర్డ్ నక్సలైట్."

"ఐ డోంట్ నో హూ ఈజ్ దట్ బాస్టర్డ్. బట్ ద నక్సలైట్ ఈజ్ హియర్." గదిలో ఎడమవేపునుంచి ఈమాటలు వినిపించగానే గ్లాడ్‌సాబ్ అటు తిరిగి చూశాడు. చూస్తూనే ఉండి పోయాడు.

ఖాదీ పైజామా, లాల్చీతో సుమారుగా ముప్ఫై ముప్ఫై రెండేళ్ల యువకుడు - పెద్ద పెద్ద కళ్ళు, తిన్నని కోటేరు ముక్కు, చామన ఛాయగల యువకుడు ఓ చేతిలో మైకోవస్కీ పోయెమ్స్ పుస్తకం, ఇంకో చేతిలో సిగరెట్ పట్టుకుని సిటింగ్ రూమ్‌లో కూర్చున్నంత ఈజీగా కూర్చున్నాడు.

ఒక్క లిప్తపాటులో గ్లాడ్‌సాబ్ సవరించుకున్నాడు. పళ్ళు కొరుకుతూ నక్సలైట్ చేతిలోని సిగరెట్ లాగేసుకోబోయాడు. ఇంతలో నక్సలైట్ బలమైన చెయ్యి గ్లాడ్‌సాబ్ మణికట్టుపై పడింది. తాపీగా సిగరెట్ దమ్ము ఒక్కసారి గట్టిగాలాగి నక్సలైట్ అన్నాడు "స్మగుల్డుకాదు జైల్లోదే. చార్మినార్ .... తీసుకుంటారా?" చేతిలోని ప్యాకెట్ ముందుకు చాపుతూ సిగరెట్ ఆఫర్‌చేశాడు నక్సలైట్. సాబ్‌కు అరికాలుమంట నెత్తికెక్కింది.

"భడవా ? ఉరిశిక్షపడినా నీమదం అగలేదట్రా. నిన్ను.... చూ డేంచేస్తానో ...."

నక్సలైట్ ఒక్కసారి గ్లాడ్‌సాబ్‌కేసి సూటిగా చూశాడు. ెం తిరస్కారంగా, తాపీగా జవాబిచ్చాడు. "ఉత్తుత్తి ఉరి తో అణిగే మదంకాదు మాది. అది చాలా గొప్ప మదంలే. కాకీ యూనిఫాంతో వచ్చిందికాదు."

ఖైదీనుండి అనపేక్షితంగావచ్చిన ఈ జవాబువిని చెకింగ్ మొత్తం గంభీరంగా మారిపోయింది. 'చర్మం ఊడేలా ్కాళ్ళతో తన్నా'లనుకున్న గ్లాడ్‌సాబ్ సీనియర్ జైలర్‌తో ్డు "చెకింగ్‌ముగించి త్వరగా బేడీలు తగిలించండి. అప్పుడు ా పీడిపని."

"మిస్టర్ గ్లాడ్" దృఢంగా, తీక్షణంగా మాట్లాడాడు లైట్. "బిహేవ్ లైకె జంటిల్‌మ్యాన్ ఆర్ ఎ వారియర్. ని పట్టాలనే అనుకుంటే బేడీలు తగిలించకుండా మైదానం పద. నీ కండబలం ఎక్కువో, నా గుండెబలం ఎక్కువో ుకుందాం."

గ్లాడ్‌సాబ్ అవమానంతో దెబ్బతిన్నాడు. తన ఇరవై ఎనిమి సర్వీసులో హయ్యర్ అథారిటీస్ కూడా తననిలా అవ ంచలేదు. ఇవ్వాళ ఈ ఉరిశిక్షపడ్డ వెధవ హెడ్‌కానిస్టేబుల్, ర్ల ముందు తననింత అవమానిస్తాడా? పట్టరానికోపంతో టేబుల్ రూళ్ళకర్ర తీసుకుని ముందుకురికాడు. ఇంతలో పోలీస్ ్పెక్టర్ అడ్డుకుని "సర్, స్టిల్ హీ ఈజ్ ఇన్ మై కస్టడీ. కాన్ట్ బీట్ హిమ్." అన్నాడు. గ్లాడ్‌సాబ్‌కు పోలీస్ ఇన్స ర్ని మింగెయ్యాలన్నంత కోపం వచ్చింది. అతనికేసి కొర ి చూస్తూ చేయి దించేశాడు. తనకన్నా తక్కువ ర్యాంక్‌వాడైనా ్పెక్టర్ తన డిపార్ట్‌మెంట్ వాడుకాడు. చట్టబద్ధంగా మాట్లాడు ్నడు. చెకింగ్ పూర్తయేవరకూ ఖైదీ పోలీసుల చేతిలో ాల్సిందే. గ్లాడ్‌సాబ్ చేతులు నులుముకుంటూ, పళ్లు కొరు ుటూ కూర్చోవలసిందే. కొంతసేపు నిశ్శబ్దంగా గడిచాక యర్ జైలర్ ముందుకొచ్చి ఖైదీ చెకింగ్ మొదలెట్టాడు.

ఖైదీ నంబర్ 842, పేరు వీరభూషణ్‌పట్నాయక్, వయసు ారు 30 ఏళ్లు. తరువాత నక్సలైట్ నెమ్మదిగా షర్టు విప్పాడు. ్ కానిస్టేబుల్ గుర్తులు చూడసాగాడు. ఎడమ భుజంమీద ని పుట్టుమచ్చ. కుడి చేతిమీద నల్లని పుట్టుమచ్చ ... చెబుతూ, తూనే కాన్‌స్టేబుల్ 'సాబ్' అంటూ ఆగిపోయాడు. రిజిస్టర్ చి సీనియర్ జైలరూ, గ్లాడ్ సాబూ ఒకేసారి నక్సలైట్‌కేసి చూశారు. అతని కాలి పిక్క మీద సుమారు నాలుగంగుళాల లోతు ఓ గాయం తాజాగా కనబడుతోంది.

"ఇక్కడేమయింది ?" సీనియర్ జైలరడిగాడు.

"త్రీ నాట్ త్రీ గుండు తగిలింది, ఖమ్మం అడవిలో ఎస్. ఆర్. పి. తో జరిగిన సంఘర్షణలో." శాంతంగా జవా బిచ్చాడు. గ్లాడ్ సాబ్ విప్పారిన కళ్ళతో ఖైదీకేసి చూస్తూ అతని మాటలు వింటున్నాడు.

"ఆపరేషన్ ఏ హాస్పిటల్లో జరిగింది ?" సీనియర్ జైల రడిగాడు.

"హాస్పిటలేమిటి ? నాకు నేనే చేసుకున్నాను."

"ఏమిటి ?" జారిపోతున్న కళ్ళజోడు సవరించుకుంటూ సీనియర్ జైలర్ అరిచాడు.

"ఎక్విప్‌మెంట్స్ ఉన్నాయి నా దగ్గర. గోవింద్‌పేట నుంచి పెట్రోమాక్స్‌లు తెప్పించాను. నేను సర్జన్ని." ఎంతో సహజంగా చెప్పాడతను.

గ్లాడ్ సాబ్‌ను తప్ప ఎవర్నీ, ఎప్పుడూ రెస్పెక్టుఫుల్‌గా చూడని సీనియర్ జైలర్ 23 ఏళ్ళ సర్వీసులో మొట్టమొదటి సారిగా ఒక ఖైదీకేసి రెస్పెక్టుఫుల్‌గా చూశాడు. మళ్ళీ బుర్ర రిజిస్టర్‌లోకి వంచాడు. చెకింగ్ పూర్తయింది.

సబిన్స్‌పెక్టర్ గ్లాడ్‌సాబ్‌కు సెల్యూట్‌కొట్టి "నా కన్‌విక్ట్ ఈజ్ ఇన్ యువర్ పొసెషన్ సర్" అన్నాడు. ఒక్క క్షణం ఆగి మళ్ళీ అన్నాడు "కన్‌విక్ట్ ఇజె ధరో జంటిల్‌మ్యాన్. అదుపులో పెట్టాల్సిన అవసరమేమీలేదు. సర్ ఇఫ్ యూ కైండ్‌లీ అలో మీ.... ఈ పోయెమ్స్ పుస్తకాలతనికివ్వా లనుకుంటున్నాను."

"గివ్ దెమ్ టు హిమ్." ఎలాగోలా గ్లాడ్‌సాబ్ నోట్లోంచి ఆ మాటలూడిపడ్డాయి.

ఇన్స్‌పెక్టర్ ఖైదీచేతికి పుస్తకాలిచ్చి స్నేహపూర్వకంగా అతని చేయినొక్కి మౌనంగా సెలవు తీసుకున్నాడు. మళ్ళీ ఓ సారి గ్లాడ్‌సాబ్‌కు సెల్యూట్‌కొట్టి కానిస్టేబుల్‌ని తీసుకుని మేన్‌గేట్ నుండి బయట పడ్డాడు. అతను వెళ్ళిన దారికేసి తుచ్ఛంగాచూస్తూ "ఈ వెధవకు ఏ పంతులుపనో ఇవ్వక, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఏ గాడిద చేర్చుకున్నాడో" అన్నాడు సీనియర్ జైలర్‌తో గ్లాడ్‌సాబ్.

నక్సలైట్ తన సామానంతా సర్దుకుని ఉరి గేట్ జైలర్‌తో కలిసి వెళ్ళసాగాడు. లోలోగా "చర్మం చిట్లేలా, బూటుకాళ్ళతో"

తన్నాలనుకున్న గ్లాడ్‌సాబ్ ఆవేశం చాలావరకు చల్లారింది. అయినా ఖైదీకి తనపట్ల భయం ఉండాలని బూట్లు టకటకలాడిస్తూ ఖైదీ దగ్గరికెళ్ళి అతన్ని మెడపట్టి తనకేసి తిప్పుకున్నాడు. కాని గ్లాడ్‌సాబ్ చెయ్యెత్తేలోగా మిత్రుడి భుజం తట్టినట్లు ఖైదీ గ్లాడ్ సాబ్ భుజంతడ్తూ 'అయాం టూ మచ్ షైర్డ్ మిస్టర్ గ్లాడ్. రేపే నన్నెవరూ ఉరి తీయరుకదా? ఏడాదంతా మనం కలిసే ఉంటాం. ఇప్పుడే తొందరేముంది? మీ కోపతాపాలు తర్వాత కూడా చూపొచ్చు. నౌ యూ ఆల్సో రిలాక్స్. గుడ్‌నైట్' జైలర్‌తో కలిసి నక్సలైట్ వెళ్ళిపోయాడు. కాని గ్లాడ్‌సాబ్ అడుగులుమాత్రం భూమికే అతుక్కుపోయాయి. ఇలాంటి ఖైదీ అతనికి ఇరవై ఎనిమిదేళ్ళలో మొదటిసారిగా కనబడ్డాడు. నిజానికి ఉరిశిక్ష భయం కన్నా గ్లాడ్‌సాబ్ అంటేనే ఖైదీలకు భయం ఎక్కువ. అలాంటిది, వీడెవడో అందరికీ మొనగాడల్లే ఉన్నాడు.

అవమానం వల్ల ఆ రాత్రి గ్లాడ్ సాబ్‌కు నిద్రపట్టలేదు.

ఠణ్ ఠణ్ .... .. అలవాటుగా జైలు గడియారం ఆరు గంటలు కొట్టింది. ఖైదీల జీవితంలో మరో భయంకరమైన రోజు. క్రితం రాత్రి స్వయంగా గ్లాడ్ సాబ్ వచ్చి కూడా ఖైదీలెవరూ ఏడ్చినట్లూ, అరచినట్లూ గలాభా ఏమీ వినరాకపోవడంతో ఖైదీలందరూ ఏదో జరక్కూడనిది జరిగినట్టు అస్వస్థతగా ఫీలయ్యారు. దాంతో హెడ్ కానిస్టేబుళ్ళకు టీలు అందిస్తూ, మంచి చేసుకునే ప్రయత్నం చేస్తూ జరిగిన సంగతేమిటో అడుగుతున్నారు. వాళ్ళు కూడా జరిగిందానికి మరింత మెరుగులు దిద్దుతూ ఖైదీలకు చెపుతున్నారు. దాంతో కొళాయి మీదా, బాత్ రూంలో ఆఖరికి మరుగు దొడ్లో కూడా నక్సలైట్ చర్చే. ఇంతలో క్యాంటిన్ బండిలో టీ వచ్చింది. చర్చ మరింత జోరుగా సాగింది. దాంతో ఫస్ట్ వార్డర్ వచ్చి అందర్నీ తమ తమ పనుల్లోకి వెళ్ళగొట్టాడు. ఇక లాభంలేదని ఈ చర్చ వంటశాలకూ, ఇతర డిపార్టుమెంటులకూ నడిచింది. గ్లాడ్ సాబ్‌ను కూడా చప్పగా చల్లబరిచేసిన ఆ ఎవరో నక్సలైట్ మీద ఖైదీలందరికీ విపరీతమైన ప్రేమ పుట్టుకొచ్చింది. అంత ధైర్యవంతుడైన యువకుడికి ఉరిశిక్ష విధించిన సెషన్స్ జడ్జీని ఖైదీలంతా నోటికొచ్చినట్టు తిట్టసాగారు. ఏదో నెపంతో ఫాసీ గేట్‌కెళ్ళి ఆ నక్సలైట్‌నోసారి చూసిరావాలనీ, వీలైతే రెండు మాటలు మాట్లాడిరావాలనీ ఖైదీలందరూ పోటీలు పడసాగారు.

తన కన్నుగీతుర్నే రేప్‌చేసిన ఓ దుష్టుకు కబుర్లరాయుడు "వాళ్యా" వార్డర్ మాత్రం తను నక్సలైట్‌తో కలిసి కబుర్లాడుతూ కాఫీ తాగివచ్చానని ఖైదీలందరి ముందూ లేతలేత సొరకాయలు కోయసాగాడు.

2

పక్షుల కిలకిలారావం ఆగిపోయింది. రోడ్డు నిర్మానుష్యమై పోయింది. నల్లని తారోడ్డుపై బూట్ల అడుగులు టకటకమంటూ పడుతున్నాయి. గార్డ్ డ్యూటీ సిపాయిలు సలాం కొట్టారు. మేన్ గేట్ కిరకిర లాడుతూ తెరుచుకుంది. గ్లాడ్ సాబ్ జైల్లో అడుగు పెట్టాడు. అతడు రాగానే జైల్లోని మర్రి, రావి చెట్లు కూడా ఆకులైనా కదల్చకుండా అటెన్షన్ పోజులో నుంచున్నాయి. చాటుగా ఎంత సణుక్కున్నా అతని ముందు మాత్రం అంతా తలలొంచుకునేవాళ్ళే. గ్లాడ్ సాబ్ పని మొదలుపెట్టాడు.

ఎ. క్లాస్ స్మగ్లర్ జైల్లోకి దొంగతనంగా రమ్, బీర్ తెచ్చిన నేరానికి ముందు నిలబెట్టబడ్డాడు.

గ్లాడ్ సాబ్ అతనికేసి చూసి ఏదో గుర్తుతెచ్చుకో ప్రయత్నించాడు. ఈ నెల "హస్తా" (ఇన్‌స్టాల్‌మెంట్) క్రిందటి వారంలోనే అందింది. కాబట్టి స్మగ్లర్‌ను గట్టిగా మందలించి వదిలేశాడు. ఎ. క్లాస్ జైలర్‌కు సీసాలు ఖైదీకిచ్చేయమని ఊరికే నోటితో ఆర్డరు జారీచేశాడు.

తరువాత ఓ పల్లెటూరి ముసలి ఖైదీ. మూడో నంబర్ యార్డ్‌లో ఆరో నంబర్ వసారాలో తిరుపతి దేవుని పూజచేసి దొంగతనంగా మిఠాయి తెప్పించి పంచిన నేరం అతనిది. గ్లాడ్ సాబ్ ముసలాడ్ని దగ్గరగా పిలిచి "క్యోంబే? బయట అడ్డమైన గడ్డీ తినివచ్చి జైల్లో దేవుడు. దేవుడంటావా?" అంటూ రెండు లెంపకాయలు బలంగా తగిలించాడు. గ్లాడ్ సాబ్ వంతుకాగానే హవాల్దార్ ముసలాడి వీపుమీద రూళ్ళకర్ర విరగ్గొట్టాడు. ముసలాడు నురుగులు కక్కుతూ క్రిందపడగానే ఇద్దరు వార్డర్లు వాణ్ణి ఈడుస్తూ తీసుకెళ్ళి హాస్పిటల్లో పడేశారు.

ఇలా రోజుకంతా సరిపడే భయం ఖైదీల్లో కలిగించాక మిగిలిన ఖైదీలకు కేవలం పెన్‌తోనే శిక్ష విధించాడు. కొందరి మాఫీ రద్దు చెయ్యడం, కొందరికి సెపరేట్ బంద్ చెయ్యడం, కొందరికి బేడీలు మరింత గట్టిగా బిగించమనడం ఇలా ఇలా .... తరువాత రౌండ్‌కు బయల్దేరాడు.

రోజూలాగే జైలంతా రౌండ్ చేస్తున్నా నిజానికి అతనికి ఫాసీగేట్‌కు ముందుగా వెళ్లాలనుంది. ఏదో విధంగా నిన్నటి ఆ దేశద్రోహి నక్సలైట్‌ను చర్మం చిల్లేవరకూ తన్నందే అతనికి తోచదు. ఎలాగో కిచెన్ దగ్గరికి వెళ్ళివచ్చాడు. పప్పు, పంచదార తన బంగళాకు పంపించమని ఆర్డర్ కూడా జారీచేయలేదని కిచెన్ జైలర్ ఆశ్చర్యపడ్డాడు.

గ్లాడ్‌సాబ్ ఫాసీగేట్‌లోకి రాగానే హవల్దార్, వార్డర్లు అంతా అతని చుట్టూ చేరారు. ఉరిశిక్షపడ్డ ఖైదీలు డెస్పరేట్ అయ్యారంటే సాబ్ మీద పడొచ్చు. సాబ్ ఒకటో నెంబర్ కోఠీ దగ్గరి కొచ్చాడు.

"నేను హత్య చేయలేదు .... నేను హత్య చేయలేదు" అంటూ రాత్రింబవళ్లు అరచి పిచ్చివాడైన ఖైదీ ఏడ్చి, ఏడ్చి అలసిపోయాడు. బొంతమీద ముడుచుకు పడుకున్నాడు. వాడు నిద్రపోవడం చూడ్డంతో గ్లాడ్‌సాబ్‌కు అరికాలిమంట నెత్తికెక్కింది. హవల్దార్‌తో అన్నాడు "కళ్లు పోయాయా? అలా చూస్తావేం? బకెట్లతో లోపలికి నీళ్ళు కుమ్మరించండి."

హవల్దారు పది పన్నెండు బకెట్లు నీళ్లుతెచ్చి గబగబా కుమ్మరించాడు. చలికి వణుకుతూ పిచ్చి ఖైదీ లేచాడు. గ్లాడ్ సాబ్‌ను చూస్తూనే ఆపాదమస్తకం వణికిపోతూ తలుపుదగ్గరి కొచ్చి కటకటాల్లోంచి గ్లాడ్‌సాబ్ కాళ్లు పట్టుకున్నాడు. కాని ఈపాటికి గ్లాడ్‌సాబ్‌లోని రాక్షసుడు పూర్తిగా మేలుకున్నాడు. క్రూరంగా నవ్వుతూ బూట్లనాడాలతో ఖైదీ చేతులు బలంగా తొక్కాడు. పిచ్చి ఖైదీ చేతులు, వేళ్ళు రక్తసిక్తమై పోయాయి. అది చాలదన్నట్టు చేతిలోని రూళ్ళకర్ర విసిరి మూలనున్న కుండ బద్దలుకొట్టాడు. దాంతో గదంతా మలమూత్రాలతో నిండిపోయింది. గ్లాడ్‌సాబ్ అది చూసి భయంకరంగా, బిగ్గరగా నవ్వుతూ "పిచ్చి కుక్కా, నిద్దరోతావుకదూ! ఇప్పుడు నిద్రపో ...నిద్ర పొమ్మంటుంటే" అంటూ గద్దిస్తూ కదిలాడు. నక్సలైట్ గది దగ్గరి కొచ్చాడు.

గ్లాడ్ సాబ్‌ను చూస్తూనే నక్సలైట్ "హల్లో మిస్టర్ గ్లాడ్, హౌ అర్ యూ?" అంటూ చిరునవ్వుతో ప్రశ్నించాడు. తరువాత గ్లాడ్ సాబ్ ఉన్న సంగతే పట్టించుకోకుండా బెడ్ పరుచుకుని హాయిగా పడుకున్నాడు.

నక్సలైట్ ప్రవర్తనతో గ్లాడ్ సాబ్ మండిపోయాడు. కోపంతో అతని నోటినుంచి మాట కూడా రాలేదు. ఈలోగా నక్సలైటే అరిచాడు. "హవల్దార్, కళ్ళుపోయాయా? అలా చూస్తావేం? బకెట్లతో లోపలికి నీళ్ళు కుమ్మరించు. ఆఁ .... మిస్టర్ గ్లాడ్, మీరు సబ్బు విసిరేయండి నేను నా స్నానం ముగించుకుంటాను."

అవమానంతో గ్లాడ్ సాబ్ గిరుక్కున తిరిగి బూట్లు టకటకలాడించుకుంటూ ఫాసీ గేట్‌నుంచి బయటపడ్డాడు. కోపంతో అతని ముఖం ఎర్రబడింది. ముక్కుపుటాలదురుతున్నాయి.

3

"పోలీసుల్తో జరిగిన సంఘర్షణలో ముగ్గురు నక్సలైట్ల మృతి." పేపర్లో హెడ్ లైన్సు చదివి గ్లాడ్‌సాబ్ సంతోషపడ్డాడు. ఆ ఆనందంలో బ్రేక్‌ఫాస్టు కోసం నాలుగు గుడ్లతో ఆమ్లెట్ చేయమని ఆర్డరిచ్చాడు. టైమ్సులోని ఆ వార్త మళ్ళీ మళ్ళీ చదువుకోసాగాడు.

నిజానికి గ్లాడ్ సాబ్‌కూ, రాజకీయాలకూ ఏమాత్రం సంబంధం లేదు. యూనియన్ జాక్ జాగాలో మువ్వన్నె జెండా వచ్చిందే తప్ప, స్వరాజ్యం అంటే వేరే ఏ అర్థం అతనికి కనిపించలేదు. స్వాతంత్ర్యం వచ్చాక జైల్లోకి కొత్త కొత్త చట్టాలెన్నో వచ్చాయి. కాని కరప్షన్‌కు వీలయ్యే చట్టాలు తప్ప మిగిలిన అన్ని చట్టాలనూ బుట్టదాఖలు చేశాడతను. తన పాత పద్ధతుల్నే అవలంబించసాగాడు. ఐనా ఆ నక్సలైట్ రావడం, గ్లాడ్ సాబ్‌తో ప్రచ్ఛన్న యుద్ధం సాగించడం ఇవన్నీ చూస్తుంటే గ్లాడ్ సాబ్‌కు నక్సలైట్ మీద కోపంతోబాటు కొంత కుతూహలం కూడా కలగసాగింది.

ఈ దేశద్రోహులైన పంచమాంగదళం ఉద్దేశం, ఆశయాలూ ఏమిటో తెలుసుకోవాలని రెణ్ణెల్ల క్రితం ఓ ఏడెనిమిది లావాటి పుస్తకాలుతెచ్చి చదవ నారంభించాడు గ్లాడ్‌సాబ్. కాని మార్క్స్, లెనిన్, మావోల పుస్తకాల్లో నాలుగు కాలమ్స్ కూడా చదవలేకపోయాడు. అసలీ గ్రంథాలతని సబ్జెక్టేకాదు. అతడు చదవగలిగిన పెద్ద పుస్తకమల్లా "జైల్ మాన్యుయల్."

అయినా నక్సలైట్స్ చంపబడ్డారంటే అతనికి పట్టరాని ఆనందం. నక్సలైట్స్ ఆందోళనలు చేస్తుంటే అతడికి భయం వేసేది, నిజంగా మనదేశంలో కమ్యూనిస్ట్ రివల్యూషన్ అవుతుందేమోనని. అయితే నిజానికి కమ్యూనిస్ట్ రివల్యూషన్ దేశంలో వచ్చినా ఏం మునిగిపోయేదిలేదు. త్రివర్ణ పతాకం స్థానే ఎఱ్ఱబావుటా ఎగురుతుంటే దుఃఖాన్ని దిగమింగి గ్లాడ్‌సాబ్ సెల్యూట్ కొట్టేవాడే. తన సేవను నిస్వార్థంగా ఎఱ్ఱజెండా కర్పించేవాడే.

కాని ఇంతవరకూ మూడు నెల్లయినా నక్సలైటును ఒక్కనాడైనా తను తన్నలేకపోయాడు. "తనంటే జైల్లో భయం తగ్గిపోయిందా? తను ముసలివాడయ్యాడా? ఇలా రకరకాల ఆలోచనల్తో గ్లాడ్‌సాబ్ సదా సర్వదా చింతాగ్రస్తుడై ఉండేవాడు. రోజూ చర్మం చిట్లేవరకూ బూటుకాళ్ళతో నక్సలైట్‌ను తన్నాలని ప్రతిజ్ఞచేసి బంగళానుంచి బయటపడే గ్లాడ్‌సాబ్, జైలు గేట్‌లో అడుగు పెడుతూనే సగం నీరుకారి పోయేవాడు. నక్సలైట్‌ను చూస్తూనే ఏమీ మాట్లాడకుండా కోపంతో బుసలు కొడుతూ ఇల్లు చేరుకునేవాడు.

అసలీ నక్సలైట్ వచ్చినప్పటినుంచీ గ్లాడ్‌సాబ్‌కు జైలంటేనే శిక్షలా తోచేది. ప్రతి సారీ క్రిందటి మాటేమీ జరుగలేదన్నంత సహజంగా పలకరించేవాడు నక్సలైట్. మాట్లాడేప్పుడు ఓ మిత్రుడిలాగా ట్రీట్‌చేసేవాడు. అసలందర్నీ పేరుతోనే పిలిచేవాడతను. ఎవర్నీ సాబ్ అనిఎరగడు, గ్లాడ్ సాబ్‌కు ముఖ్యంగా అదే నచ్చేదికాదు. హయ్యర్ అథారిటీస్‌తప్ప మేమ్‌సాబ్‌కూడా అతన్ని సాబ్ అనే పిలిచేది. అలాంటిది ఓ సామాన్యఖైదీ తనను పేరుతో పిలవడమా?

కాని ఆ నక్సలైట్‌మీద కోపం అర్థంలేనిది. గ్లాడ్‌సాబ్ ఎంత పెడసరమో అతడు అంతకన్నా పదిరెట్లు ఎక్కువ పెడసరంగా ప్రవర్తించేవాడు. గ్లాడ్‌సాబ్ గొంతు యార్డ్‌కంతా వినవస్తే, నక్సలైట్ కంఠం జైలంతా మారుమ్రోగేది. పైగా జీవితం అంటే ఏమాత్రం లెక్కలేదు. ఉరిశిక్షపడ్డా ఈ మూడు నెలల్లో నాలుగు పౌండ్లు బరువు పెరిగి, మృత్యువుకు భయపడని వ్యక్తి తన్నులు, దెబ్బలకేం భయపడతాడు? అతన్ని కొట్టాలంటే ఇప్పుడు గ్లాడ్‌సాబ్‌కే భయం వేస్తున్నది. ఒక్క గ్లాడ్‌సాబ్ తప్ప అతనికెవరన్నా వైరంలేదు, పైగా మంచి స్నేహం ఉంది. సీనియర్ జైలరూ, ఆ నక్సలైటూ కలిసి గంటలు, గంటలు కబుర్లు చెప్పుకోవడం గ్లాడ్‌సాబ్‌దాకా వచ్చిందికూడా.

“ఒక్కసారైనా ఆ వెధవ ఎముకలు ఏ కీలు కాకీలు ఊడగొట్టాల్సిందే.” గార్డెన్ చైర్లోకోపంతో ఊగిపోతూ అనుకున్నాడు. ఇంతలో ఫోన్ మోగింది. గ్లాడ్‌సాబ్ రిసీవరందుకున్నాడు. అవతల్నించి సీనియర్ జైలర్ మాట్లాడుతున్నాడు “సర్ ఖైదీ నంబర్ 842, వీరభూషణ్ పట్నాయక్ అపీలు సుప్రీంకోర్టు త్రోసివేసింది డెత్ సెంటెన్సు కన్‌ఫర్మ్ చేసింది.”

సుప్రీంకోర్టు డెసిషన్ విని గ్లాడ్‌సాబ్ మైమరచిపోయాడు. బ్రేక్‌ఫాస్ట్‌లో స్లైస్‌కు వెన్న బాగా దట్టించమని వంటవాడికి ఆర్డర్ వేశాడు.

గ్లాడ్‌సాబ్ తీరే వేరు. అతని బ్రేక్‌ఫాస్టంటే చిన్న సైజ్ డిన్నర్. దాదాపు గంటసేపు తీరిగ్గా కూర్చుని బ్రేక్‌ఫాస్ట్ తీసుకున్నాడు. లేచి బ్రేవుమంటూ కాకీడ్రెస్ వేసుకున్నాడు. ఆ కాకీ డ్రెస్‌లో అతన్నిచూస్తే సాక్షాత్తూ కాలపురుషుడు కూడా గడగడలాడాల్సిందే. కాని ఆ నక్సలైట్ ?

“ఇంకానయం డెత్ సెంటెన్సు కన్‌ఫర్మ్ చేశారు. ఆ నక్సలైట్ చెప్పే నీతులన్నీ ఈపాటికే విస్మరించి ఉంటాయి. ఇప్పుడే వాణ్ణి చర్మం చిట్లేలా బూటుకాళ్ళతో తన్నాలి. అవును, ఇదే సరైన సమయం” అనుకుంటూ జైలుకేసి నడవసాగాడు.

సాబ్ అఫీసుకు రాగానే జైలర్ సెల్యూట్‌చేసి నక్సలైట్ డెత్ సెంటెన్సు సుప్రీంకోర్టు కన్‌ఫర్మ్‌చేసినట్టు సాబ్‌తోచెప్పాడు. గ్లాడ్‌సాబ్ తల ఊపుతూ టేబిల్ సొరుగులోంచి కొన్ని కాగితాలు తీశాడు. నక్సలైట్‌కు రాష్ట్రపతి దయాభిక్ష కోరుతూ దరఖాస్తు పెట్టుకోమని చెప్పడం అతనిపని. అందుకే అతడు స్వయంగా ఫాసీగేట్ కేసి నడిచాడు.

ఎప్పటిలాగానే కటకటాలకు ఆనుకుని నుంచున్న నక్సలైట్ గ్లాడ్‌సాబ్‌ను చూస్తూనే రోజూలాగే మాయని మందహాసంతో “హల్లో మిస్టర్ గ్లాడ్. హౌ ఆర్యూ” అన్నాడు.

“హల్లో ఖైదీ నంబర్ 842” తన మాటల్లో చేతనైనంత క్రూరత్వాన్ని కక్కుతూ” నేను ఉరితీసేవాళ్ళలో నీవు నూటపన్నెండో వాడివి తెలుసా? హహహ. నిన్ను ఉరి తీయాలంటే నాకెంత ఆనందంగా ఉందో నీకేం తెలుసు? ఉరితాడుకు చిక్కుకుని కొట్టుకుంటూ నీవు చస్తుండగాచూస్తే నాకెంత ఖుషీగా ఉంటుందో తెలుసా? వోహ్ బహుత్ ఖుష్, బహూత్ ఖూష్” నక్సలైట్‌కేసి చూస్తూ అన్నాడు. హిస్టీరియా రోగిలాగా నిలువెల్లా వణికిపోతున్నాడు కోపంతో గ్లాడ్‌సాబ్.

“యూ ప్రేటర్ నక్సలైట్. ఉరికంబమెక్కుతుంటే నీకెలా తోస్తుందో చెప్పనేలేదు. ఎలా ఉంటుందంటావు ?” గ్లాడ్‌సాబ్ అడిగాడు.

ముఖంమీద చెఱగని చిరునవ్వుతో నక్సలైట్ జవాబిచ్చాడు “పెద్ద గోపురం గల చర్చిలోకి ప్రవేశిస్తున్నట్టు తోస్తుంది.”

గ్లాడ్‌సాబ్ స్తబ్దుడయ్యాడు. అతని కళ్ళలోని క్రౌర్యం మెల్లిగా తప్పుకుని దాని స్థానే కుతూహలం తొంగిచూసింది. తన జేబులోని కాగితాల్ని నక్సలైట్ చేతిలో ఉంచుతూ నెమ్మదిగా అన్నాడు “యూ కెన్ రైట్ యువర్ మర్సీ పిటిషన్ టు ది ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా.”

గ్లాడ్‌సాబ్ ఇచ్చిన కాగితాల్ని నక్సలైట్ ఓసారి పైనుంచి క్రిందిదాకా పరిశీలించాడు. తరువాత వాటిని చక్కగా మడతపెట్టి గ్లాడ్‌సాబ్ జేబులోదోపి, అతని ఛాతీ తడ్తూ "కీపిట్ విత్ యూ మిస్టర్ గ్లాడ్. నన్ను ఉరి తీశాక ప్రమోషన్‌కోసం అప్లై చేయడానికి పనికొస్తుంది." అన్నాడు.

నిజానికి నక్సలైట్ చేసిన ఈ పనికి గ్లాడ్‌సాబ్‌కు కోపంతో పిచ్చెత్తాల్సింది. కాని అతడు బిత్తరపోయాడు. రాత్రి నిషా తగ్గ లేదా అని గిల్లి చూసుకున్నాడు.

ఉరిశిక్ష అనగానే ఖైదీ తన కాళ్ళమీద కుప్పకూలాల్సింది. కాని ఈ పొగరుబోతు వెధవ .... అలాకాదు! గ్లాడ్‌సాబ్ ఓసారి చేతుల్తో మొహం రుద్దుకున్నాడు. నక్సలైట్‌తో ఇలా అన్నాడు "యూ సీ .... నీకు ఎనిమిది రోజుల గడువు మాత్రమే ఉంది. నీ అహంకారం అణిగేలోగా గడువు పూర్తవకుండా చూసుకో!" నక్సలైట్‌ను కలిసి కూడా క్రోధం, అట్టహాసం లేకుండా బయట పడ్డాడు.

[స శే షం]

నిరుద్యోగి పరుగు...

శ్రీ డి. లక్ష్మణాచార్య

దూరంగా కనిపించే
"నింగి నేలల సంగమం" దగ్గర
ఉద్యోగం ఇచ్చేవాడు
ఉన్నాడంటే
గంపెడు సర్టిఫికేట్లను
చంకన బెట్టుకొని
గబగబా పరుగెత్తాను.

కాని_
"న్యూటన్ స్థిరాంకంలా"
నాకూ 'వాడికీ' మధ్యదూరం
మారడం లేదని,
ముప్ఫై ఏళ్ళకే
ముసలి ముడతల్ని చేర్చుకున్న
నా మొగానికి
ఆయాసం వచ్చిన తర్వాతగాని
అర్థం కాలేదు.

జమ్మికొమ్మ నీడలోన

శ్రీ చేరెడ్డి మస్తాన్‌రెడ్డి

జమ్మికొమ్మ నీడలోన
జరిగిన కథ చెబుతున్నా
ఆకుపచ్చదనం చాల
ఆనందం పంచుతోంది.

గనిమ మీద శమీశాఖ
గాలికి తల ఊపుతోంది
గాజుల మల్లారంలా
కల ధ్వనుల మినప చేను.

లోకం శోకం మొత్తం
ఆకారం దాల్చినట్లు
పచ్చని ప్రకృతికి మాయని
మచ్చ ఒకటి పడ్డట్లుగ.

తన ఆకలి రూపిస్తూ
డొక్క చేత చూపిస్తూ
దేవుడిపై కోపిస్తూ
పీక్కుపోయి బుగ్గలన్నీ
లొక్కుపోయి కళ్ళన్నీ
ఎండిపోయి గుండెకాయ
ఏడుస్తూ బరువుగ బ్రతు
కీడుస్తున్నో డొక్కడు.

అమ్మ ఎవరో! అయ్య ఎవరో!
అతన్నెందు కొదిలారో!
వాడి మొగం చూస్తేనా
బండలైన కరుగుతాయి.

*   *   *

ఆ పొల మెంతో వుండిన
కాపుది; ఆ కాపాతడు_
వందకు ఆరో ఏడో
వడ్డీలను లాగుతాడు.

తాకట్టుల తోటి ఊరు
నే కొన్నాడనవచ్చును
అయినా ఊళ్ళో ఇతరుల
కాస్తి కాస్త మిగిలిందని
ఏడుస్తూ బరువుగ బ్రతు
కీడుస్తూంటా డెప్పుడు.

పొలం సూడొచ్చాడు దొర
బోజనాన్కి వేళయింది
పెద్ద స్టీలు క్యారియర్లో
బేగి వచ్చి వాలిందిగ
జాగు కాస్త జరిగితేన
చావెవరికో మూడేదే!

*   *   *

బాబుగారు తీరిగ్గా
బాసిక పొట్లేసినాడు
నాలుగు కూరల సొగసును
నాలుకతో చూస్తున్నడు.

కాపువైపు చూసి పేద
కన్నీళ్ళను కార్చినాడు
అయ్యగారు! ఆకలి! అని
కొయ్యబారి అడిగినాడు.

బూతులెన్నో మేళవించి
నీతులెన్నో బోధిస్తూ
శ్రమజీవన వైశిష్ట్యం
సర్వం దొర చెబుతూంటే
ఆగలేని పేదచేతు
లాసామిని త్రోసివేసి
అన్నపాత్ర లందుకోని
అందకుండ ఉరికాయి.

జమ్మికొమ్మ నీడలోన
జరిగే దంతా చూస్తూ
నిమ్మకు నీరెత్తినట్లు
నేనుంటం న్యాయమేన?

కలగూరగంప

్రాక్షారామము శిలాశాసనములలోని ్రతిజ్ఞలు - ఒక పరిశీలన

ఈ వ్యాసమునందు తూర్పుగోదావరిజిల్లా ద్రాక్షారామము ందలి ఏడు (7) శిలా శాసన[1] విషయములను పరిశీలించుటకు ఁకల్పించితిని. ఈ శాసనములలో దేవాలయమునకుగాని, దాని ంబంధ మఠములు, సత్రములకుగాని లేక భీమేశ్వర మహా వరకు ఎటువంటి దానము లొసగినట్లు ప్రస్తావించబడలేదు. క్కలి ఆసక్తికరముగా ఆంధ్రదేశములోని కొందరు మహా ండలేశ్వరులు ద్రాక్షారామములోని భీమేశ్వర మహాదేవర సమక్ష ంలో కొన్ని కఠిన ప్రతిజ్ఞలు గైకొన్నట్లు చెప్పబడినది. అందు లనే ద్రాక్షారామములోనున్న దాదాపు నాల్గువందల శిలా శాసన ంలలో ఈ శాసనములు కొంత ప్రత్యేకతను సంతరించుకొన్నవి. ంతియేకాక మొదటి చాళుక్య చోళరాజైన మొదటి కులోత్తుంగ ోళుని రాజ్యపాలనలో ఆంధ్రదేశమునందు సంభవించిన కొన్ని ాజకీయ సంఘటనలను వెలుగుకు తీసికొని వచ్చుటకు కూడ ోహద పడుచున్నవి.

ద్రాక్షారామము నందలి భీమేశ్వరాలయములోని ఉత్తర కు గోడమీద ఐదు, ఆరు స్తంభములమధ్యగా ఏడు శాసన ులు ాజేంద్రచోడ ఆచారి, మరియు డాకరేమి యందలి వీర ాజేంద్రచోడ ఆచారులచే లిఖింపబడినవి. అదే ఆలయములోని ొన్ని తమిళ శాసనములు[2] కూడ డాకరేమిలోని సూరాచారి ుయిన వీరరాజేంద్రచోడ ఆచారిచే లిఖించ బడినట్లుగా శాసన ్రింది భాగమున తెలుగులిపిలో వ్రాయబడి యున్నది. దీనినిబట్టి ూచినచో సురాచారి అను నతడు ఈ కాలములో రాజుచే నియ ుంప బడిన లేఖకుడుగాను, వీరరాజేంద్రచోడ అనునది అతని ియబడిన బిరుదుగాను భావింప వచ్చును. మొదటి కులోత్తుంగ ోళునకు [క్రీ. శ. 1070 నుండి క్రీ. శ. 1118] రాజేంద్రచోడ ునునది సింహాసన మధిష్ఠించుటకు పూర్వము వున్న పేరు. ఇది ిల్హణుని విక్రమాంకదేవ చరిత్రలోను, జయంగొండారుని కలిం గత్తుప్పరణిలోను స్పష్టముగా చెప్పబడినది. కావున ఈశాసనములు మొదటి కులోత్తుంగుని రాజ్యకాలములో నతని అధికార లేఖకుడైన వీరరాజేంద్రచోడ ఆచారి లిఖించినట్లుగా మనకు స్పష్టపడు చున్నది.

ఆంధ్రదేశములోని కొందరు మండలాధికారులు సర్వ లోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజులు కోనేరి మ్మయిం గొణ్డారు శ్రీ పరాంతక దేవరకు భీమేశ్వర మహాదేవర సమక్ష ములో తీసికొన్న కొన్ని ప్రతినలే ఈ శాసనములలోని ముఖ్యాం శము. శక సంవత్సరముగాని, రాజ్యకాల సంవత్సరముగాని ఈ శాసనములలో ప్రస్తావించ బడలేదు. శాసనములలో వాడిన భాష పన్నెండవ శతాబ్దినాటి తెలుగు. ఈ శాసనములలో వేర్వేరు మహా మండలేశ్వరుల పేర్లు ప్రస్తావించబడినప్పటికిని శాసనముల పూర్తి పాఠమంతయు ఒకే విధముగా నున్నది.

"సర్వలోకాశ్రయుడు, విష్ణువర్ధనుడునైన పరాంతక దేవుడు తప్ప ఎవరైన తననుగాని, తన వంశమునుగాని పరిపా లించినచో వారి భార్యను మాకిచ్చెదరు. అట్లుగాక మేము పరాంతక దేవునితప్ప మరెవరైన రాజుయొక్క ఆజ్ఞలను పాటించినచో మా భార్యలను వారి కిచ్చెద"మని భీమేశ్వర మహాదేవుని సమక్షమున సత్య ప్రమాణములు చేయుచున్నామని అరుగురు మహామండ లేశ్వరులు ఈశాసనములను వ్రాయించిరి. మచ్చునకు రెండు శాసన పాఠములను ఈ దిగువ నిచ్చుచున్నాను.

సౌత్ ఇండియన్ ఇన్స్క్రిప్షన్స్, వాల్యూం IV, నెం. 1271

1. స్వస్తి [।*] సర్వ్వ లోకాశ్రయ శ్రీ విష్ణువర్ద్ధన మ -
2. హారాజులు కోనేరిమ్మయింగొణ్డారు శ్రీ ప -
3. రాంత్త [క] దేవరకు బీరగొట్టమున సూ -
4. రయ పూనిన పూనికి శ్రీ పరాంతక -
5. దేవణ్డుగాక ఒరు నన్ను నా వంశమున -
6. వారినేలెడి వాణ్డు తనయాలి మా కి -
7. చ్చెడి వాణ్డు యేము శ్రీ పరాంతకదేవని -
8. ంగాక ఒరిం గొలిచితిమేని మా(యా)ణ్డ్రి వానికి -
9. చ్చిన వారము [।*] యీ మాగ్గాము భీమేస్వర మ -
10. హాదేవర సన్నిదిని సత్యము సేసి యో -
11. గుం గొంటిమి [।*] లిఖితం డకరేమి భీమేస్వరపాద -
12. ఆ సరిమైన వీర రాజేంద్రి ఆచ(రి) [॥*]

సౌత్ ఇండియన్ ఇన్స్క్రిప్షన్స్, వాల్యూం IV, నెం. 1273

1. స్వస్తి [1*] సర్వ్వలోకాశ్రి[య*] శ్రీవిష్ణువర్ద్ధన మ -
2. హారాజులు కోనేరిమ్మయిం గొణ్డారు శ్రీ -
3. పరాంతక దేవరకు రాపత్తి బేత -
4. య పూనిన పూనికి ఏ[ను] నా వంశము -
5. న వారును శ్రీ పరాంతక దేవణ్డుగాక
6. ఒణ్డు మమ్మేలెడి వాణ్డు తన యా
7. లి మాకిచ్చెడి వాణ్డు [1*] యేము శ్రీపరాంత -
8. క దేవనిగాక యొరిణి గొలిచితి మేని మా యా -
9. ణ్డ్రి వాని కిచ్చిన వారము [1*] ఇమ్మాగ్గణము శ్రీ భీ -
10. మేశ్వర దేవర సన్నిధిని సత్యము సేసి యో -
11. గుం గొంటిమి [1*] లిఖితం డకరెమి రాజేంద్రచోడ అచార్య్యణః [11*]

ఒడ్డవాదిని పాలించు మహా మండలేశ్వర చోడయ బీర గొట్టమునకు అధినేత అయిన మహా మండలేశ్వర చోడయ4, సూరయ5, జంతురు నాడును పాలించు మహా మండలేశ్వర భీమన6, నరుదునాటి మహామండలేశ్వరుడైన వీరచోడుడు7, రాపత్తిలోని బేతయ8, మరియు రాజాధిరాజు9 అను నతడు ఇట్లు వేంగిదేశ రాజ ప్రతినిధి యైన పరాంతకదేవునితప్ప వేరొకరిని సేవించమని తీవ్ర పదజాలముతో ఘోరమైన ప్రతినలు చేసిరి. ఈ శాసనములు పరిశీలింపగా నాటి సమాజములో ఒకరి భార్యను వేరొకరికిచ్చుటనునది ఎంతటి ఘోరాపరాధముగా నెంచెడివారో మనకు స్పష్టమగుచున్నది. ఈ శాసనములలో విష్ణువర్ద్ధన మహారాజుగా ప్రస్తుతించబడిన పరాంతక దేవుడెవరో సమగ్రముగా పరిశీలింతము.

విరాట వంశమునకు చెందిన యాదవరాజు కుమార్తె అయిన రాజేంద్ర చోడికి, మొదటి కులోత్తుంగ చోళునికి పుట్టిన వాడే పరాంతకుడు10. క్రీ. శ. 1111 నుండి క్రీ. శ. 1118 వరకు (అనగా, మొదటి కులోత్తుంగ చోళుని పరిపాలనాంతము వరకు) నీతడు వేంగిదేశరాజప్రతినిధిగా నుండెను.11 పండితులైన కె. ఎ. ఎన్. శాస్త్రి,12 బి. వి. కృష్ణారావు13 తదితరులు విక్రమచోడుడే మొదటి కులోత్తుంగ చోళుని పరిపాలనా చివరికాలములో వేంగీ దేశరాజప్రతినిధి యని అభిప్రాయపడిరి. మరియును బి. వి. కృష్ణారావుగారు పిఠాపురము శిలా శాసనము14 నాధారముగా చేసికొని పరాంతకదేవుడే విక్రమ చోడుడని నిర్ధారించిరి. ఈ శాసనములో నీవిధముగా చెప్పబడినది. "అపూర్వ పురుషుడైన కులోత్తుంగుడు యాభయి సంవత్సరముల కాలముపాటు అంధ్రదేశముతో కలిపి పంచ ద్రవిడములను పరిపాలించిన తదుపరి త్యాగసముద్రుడు చోళదేశమునకు వెడలగా, వేంగిదేశమంతయు నాయకుడు లేనట్టి దయ్యెను (వేంగిభూమి నాయక రహితజాత)". ఈ శాసనముతక్క మరి ఏ ఇతర శాసనములలోగూడ నిట్టి ప్రస్తావనలేదు. ద్రాక్షారామమునందు మొదటి కులోత్తుంగుని శాసనములు వరుసగా నాతని 49 వ రాజ్యకాల సంవత్సరము వరకు (క్రీ. శ. 1118) నున్నవి.15 ఇవియేగాక కులోత్తుంగుని శాసన మొకటి అతని 52 వ రాజ్య కాలమున వ్రాయబడినది. దీనినిబట్టి కులోత్తుంగుడు క్రీ. శ. 1122 వరకు జీవించియుండెనని విదితమగుచున్నది.16 మొదటి కులోత్తుంగుని తరువాత సింహాసన మధిష్టించిన విక్రమచోడుడు కులోత్తుంగునికి మధురాంతకికి పుట్టినవాడు. ఈతని ప్రస్తావన కులోత్తుంగుని శాసనములందెచ్చటను కానరాదు. మరియును సింహాసన మధిష్టించుటకు పూర్వము ఈతడొసగిన శాసనములు అంధ్రదేశ మందెచ్చటను లేవు. కాని, పరాంతకదేవుడు తన శాసనములలో రాజసర్వజ్ఞ, చక్రవర్తి, త్రిభువన చక్రవర్తి17 అని ఆతని తండ్రి కాలముననే చెప్పుకొనుట వలన నీతడు యువరాజుగా వ్యవహరించెనని తోచుచున్నది. పరాంతకుని శాసనములు కులోత్తుంగుని 49 వ రాజ్య సంవత్సరము (క్రీ. శ. 1118) వరకు ద్రాక్షారామమందున్నవి.18 క్రీ.శ. 1118 మధ్యకాలమున కల్యాణిచాళుక్య రాజైన కుమార సోమేశ్వరుడు తాను త్రికళింగాధిపతిగా (గంజాంలోని మహేంద్రగిరినుండి గోదావరివరకుగల ప్రాంతము) చెప్పుకొని యున్నాడు.19 దీనినిబట్టి బహుశ ఆకాలముననే అంధ్రదేశము నందలి కొందరు మహామండలేశ్వరులు పరాంతకదేవుని తప్ప వేరెవ్వరిని కొల్వమని ఘోర ప్రతినలుచేసి యుండవచ్చును. కులోత్తుంగచోళుని అనంతరము పరాంతకుని రాజుగాచేయుటకో, లేక కల్యాణి చాళుక్యరాజుల దండయాత్రల సమయమున తమ రాజ ప్రతినిధియైన పరాంతకదేవుని పక్షమున నిలుచుటకో నిట్టి ప్రతిజ్ఞలు చేసిరని భావింప వచ్చును.

సింహళదేశపు రాజైన విక్రమ బాహుని మంత్రి ద్రాక్షారామమునందీ కాలమున నున్నట్లుగా అతని శాసనము20ల వలన మనకు తెలియుచున్నది. తమిళములో వ్రాయబడిన ఈశాసనములు మొదటి కులోత్తుంగుని 43 వ, 49 వ విజయరాజ్య సంవత్సరములలో వ్రాయబడినవి. వీనిలో రెండు శాసనములు సురాచారి అయిన వీర రాజేంద్రచోడ ఆచరిచే లిఖింపబడినవి. ఈ శాసనములలోని అంశములు ఒకదాని కొకటి సరిపోవుచున్నవి. సింగ్గల భడారను సింహళదేశపు మంత్రి ప్రతి దినము మహేశ్వర మఠములోని

0 మందికి భోజన వసతి కలిగించుటకుగాను ఇచ్చిన వివిధరకము లైన దానములు ఈ శాసనములలోని ముఖ్యాంశములు. ఈ దాన ములు వేంగిదేశ రాజప్రతినిధియైన పరాంతకదేవుని సమక్షమున వ్రాయబడినవి. ఈ శాసనాంశములకు సరిపోవునట్లుగా ద్రాక్షారామ ములోని దక్షిణపు గోడపై నాలుగు, ఐదు స్తంభముల మధ్యన పైన చెప్పబడిన తమిళ శాసనముల దిగువన ఒక తెలుగుశాసన మున్నది.21 ఇదియును కులోత్తుంగుని 43 వ విజయరాజ్య సంవత్సరమున సింగ్గల భడారు డిచ్చినట్లుగా వ్రాయబడినది. ఈ శాసన పాఠమును యథాతథముగా నీ దిగువ పొందుపరచు చున్నాను.

1. శకవర్ష ౧౦౩౪ స్వస్తి [।*] సమస్త భువనాశ్రయ శ్రీ ప్రిథ్వీవల్లభ మహా (రాజాధిరాజ) రాజపరమేశ్వ -
2. ర పరమ భట్టారక రవికుల తిలక చోళకుల శేఖర పాణ్డ్య కులాంతక సమస్త రాజాశ్రి
3. య రాజ రాజేంద్ర వీర మహేంద్ర విక్రమచోడ విజయాభరణ రాజకేసరి వర్మ్మపె -
4. మ్మానడిగలు గంగ్గాకావేరీ పర్య్యంత సప్తమ విష్ణు వర్ద్ధనులైన త్రిభువన చక్రి
5. వర్తి శ్రీ కులోత్తుంగ్గ చోడదేవర ప్రవర్ద్ధమాన విజయ రాజ్య దివ్యసంవత్సర ౪౩ శ్రిహి
6. గంగ్గగొణ్డచోడ వలనాంటి గుద్దవాదినంటి పెద్దడాకరేమి శ్రీ భీమేశ్వర మహాదేవర యుత్తర -
7. దిక యయిన మహేశ్వర (దేవ) దానమైన వెల్పూరిం రట్ట డికము (గం) డ్లం య శేషస (ర్వ్వ) స -
8. ంపదలతోం (గూ)డం జక్రివర్తి శ్రీ పరాంతక దేవరకు ముప్పది మాడలు పెట్టి సింగ్గల భడా -
9. రుణ్డు విల్లిచ్చికొని శ్రీ భీమేశ్వర మహాదేవర గుడి ఉత్తర దిక్కునం బితుస్థానమునం మహే
10. శ్వరదేవర సన్నిధానమునం బచ్చిమ శ్రోత (మై)న సప్త గోదావరీ క (ర్త) సింగ్గల భడా -
11. రల పెట్టిన మటమునం గుశ్వంగల నానాదేశి యాగతులైన తపసులు బ్రాహ్మలు
12. నుంగా ముప్పణ్డ్రికుం బేరొక్కం కం బది ఎన్మిది మైన సం గ్గుబ్రాలకు ౧ మ ౧ గా బ్రాహ్మణ
13. . ంద్రకు దిన ౧ ణ్టికి విశ్వం. డంగ్గు బ్రాకు ౨౨ మర పప్పు (కు) ౩ నెయి మ ౩ చల్లకు (వ)
14. .... ౪౦ ణ్టికి మ ౩ వ ౩
15. ....
16. జీతమునకు మా (కుటి) గొణ్డనకు వ . ఖ ౧౬ ... పెద్దియు నిడ్లు ద్రవం (బో) యు
17. వానికి జీవిచి ౫ (వ) డ్ల ఖ ౨ కట్టులు వెట్టువానికి (కొలపు) ౧ నుం గుడి గొల్వునకు వడ్ల ఖ -
18. ౧౫ కడువలు వెట్టు కుమ్మరి ఒక్కనికి జీత(ము) వడ్ల ఖ ౯ బోయునికి జీతమునకు నెల
19. ఖ ౩ ను నాచంద్రాక్కర్మము బోయుణ్డుదేవ .... నాయకునికి తోంట వ ఱఱు నేల
20. న ౧౦ ను ఈ శాలకు వరువడ్లు ౩ (ఖ) ను .... పాణ్డి మొదవులు ౧౦ ను ఈందుల కీ బ్రా -
21. హ్మల కుం గుద్వంగల యులు (వ) టి వని .... వలలు ౧౫౦ ను వడ్డించు చట్టువము ౧
22. ణ్డి నైన వల ౪ నంగా నిమ్మాగ్గమును వడవంగలవారుగా వరాహదేవ రైన సిగ్గ -
23. ల* (*అసంపూర్తిగా వదలివేయబడినది.)

దీనినిబట్టి ద్రాక్షారామములోని భీమేశ్వరాలయమునకు ఉత్తర దిక్కునందు మహేశ్వరదేవర సన్నిధియందొక మఠమును సింహళ దేశమునుండి వచ్చినవారు నిల్పినట్లుగా తెలియుచున్నది. అంతియే గాక వివిధ దేశములనుండివచ్చు తపసులు, బ్రాహ్మణుల భోజన సౌకర్యార్థము కొరకు వీరి వసతి సౌకర్యములకొరకును ముప్పయి మాడలను మరియు వెల్పూరి రట్టడకమును అశేష సర్వ సంపద లతోగూడ సింగ్గల భడారుడు చక్రవర్తి అయిన శ్రీ పరాంతక దేవరకు ఇచ్చినట్లుగా చెప్పబడినది. ఈ శాసనములన్నియు కులోత్తుంగుని 43 వ 49 వ విజయరాజ్య సంవత్సరములలో (అనగా క్రీ. శ. 1112, క్రీ. శ. 1118 – 19) వ్రాయబడినందు వలన సింహళదేశపు రాజైన విక్రమబాహునికి చాళుక్య – చోళ రాజైన కులోత్తుంగునికి మధ్యన సఖ్యత వున్నట్లుగా తెలియు చున్నది.22 మరియును పరాంతక దేవుని సమక్షమునందీ దానములు వ్రాయబడుట వలనను, అతనిని "చక్రవర్తిగా" శాసనములో చెప్పి నందువలనను సింహళ దేశమునుండి వచ్చిన మంత్రులు, ఇతరులు కష్టకాలమున ఈతని పక్షమున నిలబడి యుందురనుటకు వీ గు చున్నది. లేదా, కల్యాణి చాళుక్య రాజుల వేంగి దండయాత్రల నెదుర్కొనుటలో సాయపడుటకైనను వీరు ఆంధ్రదేశమునకు వచ్చియుండవచ్చును. ఏది ఏమైనను ఇట్టి క్లిష్ట దశలోనే విక్రమ బాహుడు రాజ్యాధికారము చేపట్టకుండ నిరోధించుటకైనను లేక

కల్యాణి చాళుక్యులు వేంగి దేశమును ఆక్రమించకుండ చేయుట కైనను ఆంధ్రదేశములోని మహామండలేశ్వరులు అట్టి కఠిన ప్రతినలు తీసికొని యుండవచ్చును.

ఈ శాసనములకు కాలనిర్ణయము చేయుటకు ద్రాక్షారామము లోని శాసనమొకటి దోహద పడుచున్నది. ఈ శాసనము[23] బీర గొట్టము మహామండలేశ్వరుడైన సూరపరాజు భార్య సెజ్జమదేవి శకసంవత్సరము 1034 మరియు మొదటి కులోత్తుంగుని 43 వ విజయరాజ్య సంవత్సరము నందొసగినది. ఈ శాసనములో చెప్ప బడిన బీరగొట్టము మహామండలేశ్వరుడైన సూరపరాజు పరాంతక దేవునితప్ప వేరెవ్వరిని కొల్వమని ప్రతిజ్ఞలు తీసికొన్న మహా మండలేశ్వరులలో నొకరు. దీనినిబట్టి ద్రాక్షారామములోని ఈ ఏడు శాసనములును మొదటి కులోత్తుంగుని 43, 49 వ రాజ్యకాల సంవత్సరముల మధ్య కాలములోనిదిగా గుర్తించుటకు వీలగు చున్నది.

ఈ విధముగా మొదటి కులోత్తుంగుని పరిపాలన చివరి కాలములో ఆంధ్రదేశమునందు జరిగిన కొన్ని రాజకీయ సంఘ టనలను అంచనా వేయుటకు ఎంతో ఉపయోగ పడుచున్నవి. కల్యాణి చాళుక్యుల సేనాని అనంతపాల దండనాయకుడు జననాథ పురమునందు జరిగిన యుద్ధములో ఒక 'కుమారు'ని ఓడించి "చోళ కటక చూర కార" అని బిరుదు వహించినట్లుగా చెప్పు కొనినాడు.[24] ఇందు చెప్పబడిన జననాథపురము ద్రాక్షారామమునకు దగ్గరలోనున్న ఆంధ్రదేశములోని చాళుక్యచోళుల రాజధాని. అనంతపాలుడోడించిన కుమారుడు యువరాజైన పరాంతకుడు కావచ్చును. ఇట్టితరుణమున, కులోత్తుంగుని పరిపాలనానంతరము విక్రమచోడుడు రాజ్యమునకు వచ్చెను (క్రీ. శ. 1118.) కాని అతని పరిపాలనాధికారము 8 సంవత్సరముల వరకును (అనగా క్రీ. శ. 1126) ఆంధ్రదేశమున విస్తరించలేదు[25] దీనికి కారణము కల్యాణిచాళుక్యులే. వారి శాసనములు ఆంధ్రదేశములో ఈ కాల మున కన్పట్టుచున్నవి. క్రీ. శ. 1126 సంవత్సరమున ఆరవ విక్రమాదిత్యుడు మరణించెను. అట్టి తరుణమున విక్రమచోడుడు ఆంధ్రదేశములో తన పరిపాలనను సుస్థిరము చేసికొనెను.[26] విక్రమచోడుడు చోళసింహాసన మధిష్ఠించుటకు వెళ్ళగా వేంగి దేశమునందు నాయకుడులేక అరాచక పరిస్థితులు నెలకొన్నవని పిఠాపురము శాసనము వర్ణించిన కాలమిదియే అయి యుండవచ్చును. అంతియేగాని, పరాంతకదేవుడే విక్రమచోడుడనుటకు ఎట్టి ఆస్కారమును లేదు.

అధోజ్ఞాపికలు

1. సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్స్, వాల్యూం IV, నం. 1269, 1270, 1271, 1272, 1273, 1274, 1274-A.
2. పైది, నం. 1225, 1227, 1246.
3. పైది, నం. 1269.
4. పైది, నం. 1270.
5. పైది, నం. 1271.
6. పైది, నం. 1272.
7. పైది, నం. 1274.
8. పైది, నం. 1273.
9. పైది, నం. 1275-A.
10. ఎన్. రమేశన్ — స్టడీస్ ఇన్ మిడీవల్ డక్కన్, ఆంధ్ర ప్రదేశ్ యాన్యువల్ రిపోర్టు ఆన్ ఎపిగ్రఫి, కాపర్ ప్లేటు నం. 1 ఆఫ్ 1965, VI ప్లేటు, లైను నం. 2.
11. సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్స్ వాల్యూం IV, నం. 737, 1384, 1296, 1246, 1226.
12. కె. ఎ. ఎన్. శాస్త్రి—చోళులు 2వ ముద్రణ, పేజి 320.
13. బి. వి. కృష్ణారావు — ఈస్టర్న్ చాలుక్యాస్ ఆఫ్ వేంగి, పేజి 467; ఎపిగ్రాఫియ ఇండిక, వాల్యూం XXIX, పేజి 233.
14. ఎపిగ్రాఫియ ఇండిక, వాల్యూం IV, నం. 33, వ. 22-4, పేజి 226.
15. సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్స్, వాల్యూం IV, నం. 1224, 1226, 1246, 1384.
16. పుదుకోట్టై 127, కె. ఎ. ఎన్. శాస్త్రి — చోళులు, పేజి 330.
17. సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్స్, వాల్యూం IV, నం 737, 1017, 1384; కాపర్ ప్లేటు నం. 1 ఆఫ్ 1965; ఎన్. రమేశన్—స్టడీస్ ఇన్ మిడీవల్ డక్కన్.
18. సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్స్, వాల్యూం IV, నం. 1384, 1014.
19. తెలంగాణ ఇన్‌స్క్రిప్షన్స్, పార్టు I, నం. 38, 35, 36.
20. సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్స్, వాల్యూం IV, నం. 1246, 1227, 1225.
21. సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్స్, వాల్యూం IV, నం. 1248.
22. ఎపిగ్రాఫియ ఆంధ్రిక, వాల్యూం I పే. 15 - 29 వరకు.
23. సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్స్, వాల్యూం IV, నం. 1327.
24. పైది, వాల్యూం IX, పార్టు I, నం. 212; యాన్యువల్ రిపోర్టు ఆన్ ఎపిగ్రఫి ఆఫ్ 1906, పార్టు II, పేరా 39.
25. సౌత్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్స్, వాల్యూం IV, నం. 1228, 1229, 1216; ఎపిగ్రాఫియ ఇండిక, IX, పేజి 261.
26. ఎపిగ్రాఫియ ఇండిక, వాల్యూం VI, పేజి 225.

డా॥ మైనేని కృష్ణకుమారి

నన్నయ్యగారి ఋషాత్మ - ఉదంకుడు మునియా? ఋషియా?

సెప్టెంబరు 1983 'భారతి' లో "ఉదంకుని కథ- నన్నయ్యగారి ఋషాత్మ" అను సుదీర్ఘ వ్యాసమును వ్రాసిన శ్రీ కాజ లక్ష్మనరసింహారావు గారు ముగింపులో ఉదంకుడు మునియా? ఋషియా? అనే మీమాంసలో పడి ఉదంకునికి లేని ఔన్నత్యాన్ని ఆపాదించారు। గురువైన పైలుని పత్ని కుండలాలను తెమ్మని ఉదంకుని ఆదేశించుట అతని చదువులో ఒక భాగమే। కుండలాన్ని తేవడంలో ఉదంకుడు పొందిన అనుభవాల్ని గురించి ప్రశ్నించి తెలిసికొని, ఆ అనుభవాల అంతరార్థమేమిటో పైలుడు వ్యాఖ్యానించిన కీలకమైన సీసపద్యాన్ని (119 పద్యం) వ్యాసకర్త దాటవెయ్యడం చిత్రంగా ఉన్నది: "అప్పురుషుండింద్రుఁ, డయ్యుక్షమైరావతంబు, గోమయ మమృతంబు నాగ, భువనంబులో గన్న కొలతు లిద్దరు ధాతయును విధాతయు, వారి యనువయించు సితకృష్ణ తంతురాజిత తంత్రమది యహోరాత్రంబు ద్వాదశారములు గలుగు చక్రంబు మాసాత్మ సంవత్సరంబు, కుమారు లయ్యార్వురు సహిత ఋతువు, లత్తురంగ మగ్ని, యప్పురుషుండు పర్జన్యుఁ డింద్ర సఖుడు, సమ్మనీంద! యాది నింద్రుగాంచి యమృతాశి వగుట నీ కభిమతార్థసిద్ధి యయ్యెనయ్య." ఇది కుండలినీ విద్య. చెప్పిన వేదవిద్యకు పరకులాయమానమైన ఆత్మానుభవసారము. ఆ మార్గంలో 'ముని'యైన ఉదంకుడు (సమ్మనీంద్ర అని సంబోధనతో ప్రాక్టికల్ పరీక్షలో నెగ్గి, డిగ్రీ అర్హత పొందినట్లుగా పట్టాప్రదానం చేశాడు గురువు।) తర్వాత పయనించి ఉంటే అతనికి 'తక్షకుడు' ఎవరో ఏమిటో ఆధ్యాత్మికంగా బోధపడి ఉండేదీ ఋషి అయ్యేవాడు కూడ। ఇంద్రుడు, ఐరావతము, అమృతము, పర్జన్యుడు, అగ్ని మనిషిలోని అంతర శక్తులకూ, అనుభూతులకూ ప్రతినిధులైనట్లే, తక్షకుడు మనిషిలోని అజ్ఞానానికీ, పాపులకోటికలకూ ప్రతినిధులు. ఉదంకుడు తర్వాత 'అనేక కాలంబు తపంబు' చేసినా తక్షకుడ్ని మరువలేకపోయాడు; అంతేకాదు తక్షకుణ్ని తనలోని అజ్ఞానంగా కాక, పాముగానే భ్రమించి, గురువు చెప్పిన చివరి పాఠం గ్రహించలేక, తనకేదో అపకారం జరిగిందనీ దానికి ప్రతీకారం చెయ్యాలనీ అన్ని రోజులు గడిచాక, ఉద్యమించాడు। ఇది పగ; కొంగున ముడిచిన అగ్ని; జ్ఞానికీ సంయమికీ తగని ప్రవృత్తి। తక్షకుడు కుండలాల్ని దొంగిలించినప్పుడు కలిగిన ఆగ్రహం కాని, పౌష్యుని మీద ఆతిథ్యమిచ్చినవాని మీద అలిగి శాపమివ్వడం కాని, సమర్థనీయం కాకపోయినా మానవ సహజమైన బలహీనతగా, విద్యార్థి దశలో ఉన్న యువకుని చేష్టగా అర్థం చేసుకోవచ్చు. కాని దీర్ఘకాలం ప్రోదిచేసుకున్న పగని, జనమేజయుని పురికొల్పి, తద్వారా సాధించబూనుకోవడంలో ఉదంకుని స్థాయి, 'చదువుకున్నవాడూ చాకలివాడూ ఒకటే' అనే సామెతకు అనుగుణమైన స్థాయిలో ఉన్నది. కావ్యదృష్టితో చూస్తే, భారత కథలో కీలకమైన 'పగసాధింపు' అనే యితివృత్తం యిక్కడ ఉదంకుని కథలోనే ప్రప్రథమంగా సూచితమై, తర్వాత ఎన్నో విధాల పునరావృత్తమౌతూ ప్రతిధ్వనించింది।

ఏతా వాతా తేలిందేమిటంటే 'ముని' గా డిగ్రీ పుచ్చుకున్నా, మన నేటి గ్రాడ్యుయేట్లలాగే, తన చదువుని తర్వాత సార్థక పరచుకోలేకపోయాడు। వ్యాసకర్త ఉదంకునికి ఆత్మజ్ఞానాన్నీ, భవిష్యద్దర్శనాన్నీ ఆపాదించుటకు కావ్యంలో ఏ ఆధారమూ లేదు। అతడు కథలో ఒక సాధనం కావచ్చు, జగన్నాటకంలో పాత్రధారి కావచ్చు. కాని దర్శనం అతనికి ఉన్నదాఖలాలు లేవు। పోతే తాపసి అంటే ఎవరు? తపశ్శక్తి పోగుచేసుకునే సాధకుడు, పూర్వవాసనల్ని అధిగమించేదాకా, కామానికీ, కోపానికీ చలించి, పోగుచేసిన శక్తిని వృథాచేసుకుంటూనే ఉంటాడు। ఆత్మదర్శనం పొందిన ఏ వ్యాసుడో తప్ప భారతంలో కనిపించేవాళ్లు చాలమంది ఋషి శబ్దానికి అనర్హులు. ఆ స్థాయిని పొందే మార్గంలో, తరతమ భేదాల్తో, చాలమంది ఋషులుగానే వ్యవహరింపబడ్డారు. అది వేరు సంగతి।

పోతే నన్నయ్య గారిది ఋషాత్మ అన్నారు. 'నా నృషిః కురుతే కావ్యం' అనే సూత్రం దృష్ట్యా భారతం రచించిన నన్నయ్యగారిని అలా పిలిస్తే ఫరవాలేదు। కాని ఆయన ఉదంకుని కథలోనే ఒక మార్పు చేశారు. అది ఔచిత్యం దృష్ట్యా చేసిందని మన పండితులంటారు। ఉదంకుడు ఉరగలోకంలో చిక్కుపడి, 'అతి ప్రమాణ తురంగంబు నెక్కిన మహాతేజస్వి' ని చూచి మార్గం చూపమంటే, ఆ దివ్యపురుషుడు "ఈ అశ్వకర్ణ రంధ్రాధ్మానంబు సేయు" మన్నట్లు నన్నయ్య చేసిన మార్పు, మూలంలో "ఏవ మశ్వ మపానేధమ" అని ఉన్నది. 'అపానమును' 'కర్ణముగా' మార్చుట ఔచిత్యమట। ఉదంకుడు చూచిన అశ్వము 'అగ్ని' తప్ప అశ్వం కాదు. అది మనకు తెలిసిన అగ్ని కాదు। మూలాధార చక్రంలో ఉండే అగ్ని, అనగా కుండలినీ శక్తి. దాన్ని ఊది ప్రజ్వలింపజేస్తే ఫలితం ఉంటుంది గాని, చెవిలో ఊదటమేమిటి? చెవి అంటే ఏ చెవి? ఇడా, పింగళా అని రెండు నాడులున్నాయి, మధ్యది సుషుమ్న. యోగశాస్త్ర రహస్యాన్ని ప్రకటించే ఉదంకుని అనుభవం చెప్పడంలో నన్నయ్యగారు చేసిన మార్పు తెలిసిచేసిందా, లేక తెలియక చేసిందా? ప్రాశస్త్యమేమిటి? అపానంలో ఊదటమేమిటి? యిది జనసామాన్యానికి పనికిరాదు। అనే భావంతో, లౌకిక పరిస్థితులకు తలయొగ్గి, నన్నయ్య చేసిన మార్పా? విజ్ఞులే నిర్ణయించాలి. దాన్నిబట్టే నన్నయ్య 'ఋషాత్మ' స్థాయి కూడా నిర్ణయం అవుతుంది।

శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం

ఆంధ్ర మహాభారతావతారికా విమాంస

'భారతి' 1983 అక్టోబరు సంచికలోని 'ఆంధ్ర మహాభారతావతారికా మీమాంస' అను వ్యాసమున శ్రీ చింతలపూడి వెంకటేశ్వర్లుగారు ఆంధ్రభారతమునకు ఈనాడున్న అవతారిక నన్నయ రచన కాదనిరి. నన్నయ రచించిన అవతారిక శిథిలము కాగా 'నన్నయను ఆదికవిని చేయుట, బ్రాహ్మణాధిక్యమును కాపాడుట, జీర్ణభాగమును పూరించుట అను నీ మూడు ముఖ్య ప్రయోజనముల నాశించియే భారతావతారిక మార్చబడినదని' అభిప్రాయపడిరి. అయితే యీ అవతారిక ఎప్పుడు మార్చబడినది? ఎవరిచే మార్చబడినది? అనువానికి సమాధానములేదు సరికదా బలమైన ఉపపత్తులతో తగిన ప్రతిపాదన కూడ చేయబడలేదు. "ఏది యేమైనను యీ విషయము యిదమిత్థమని తేల్చ వీలుగానిది" అని వ్యాసకర్తయే చెప్పినపుడు ఇక ఈ విషయమై చర్చను ప్రారంభించుటలో ఔచిత్యమేమిటో! నన్నెచోడుడు నన్నయకు పూర్వుడను వ్యాసకర్త అభిప్రాయమును బలపరుచు నూతనాధారములు లేవు. ఆనాటి మతకలహముల ఫలితముగ నన్నయ భారతమునకు ఒకే ప్రతి మిగిలినదని, దానిని 'అతి భద్రముగ దాచుట వలన' 'ఆద్యంతములు దెబ్బతిన్నవి' అని కల్పించిన కథ చరిత్ర కాజాలదు. నన్నయ భారతమును రచించిన తరువాత దానికి విశేషాదరము లభించినట్లు అనేకాధారములు గలవు. నన్నయభట్టు నందమపూడి శాసనములోని రచనకు అతని భారతావతారికలోని రచనకు పోలికలు గలవు. నన్నయ పద్యముల ఎత్తుగడల నెన్నిటినో నన్నెచోడు డనుకరించినాడని, కంద పద్యమును నాల్గవ పాదమున జగణమును నిల్పి వ్రాసే నన్నయ సంప్రదాయమును పండితారాధ్యులు అనుసరించారని పరిశోధకు లేనాడో నిరూపించారు. నన్నయ భారతమునకు ఆనాడేగల విశేష ప్రచారమునకివి నిదర్శనములు. మతకలహాలలో ఆంధ్ర భారతమునకు ఒకే ఒక తాళపత్ర ప్రతి మిగిలియున్న నన్నయ భారతమింత ప్రచారమెట్లు పొందినది? శిథిలమైన ఆ ఒకేప్రతి గోదావరి మండలమును దాటి నెల్లూరు, గుంటూరు మండలములలోని తిక్కన, ఎఱ్ఱనలకు ఎట్లు లభించినది? 'శారద రాత్రులు' పద్యం తరువాతి అరణ్యపర్వభాగము ఎఱ్ఱాప్రగడ కవిత్వమని స్పష్టముగా వ్రాసుకొన్న వ్రాయసకాండ్రు అవతారిక కూడ తిక్కనో, ఎఱ్ఱనో పూరిస్తే ఇది ఫలానావారి పూరణమని వ్రాయక విడుతురా? ఇప్పుడు మనకు లభించే ఆంధ్ర భారతావతారికాభాగము నన్నయభట్టు రచనయే అగును.

రాజరాజ నరేంద్రుని నన్నయ రాజమహేంద్రవర పాలకునిగా ఆశ్వాసాద్యంతములందు పేర్కొనని మాత్రమున రాజరాజు "రాజమహేంద్రపురమునందు" నివసించినట్లు అవతారికలో చెప్పిన విషయమును ఎట్లు కాదనగలము? క్రీ. శ. 606 నాటిదని భావించే విష్ణువర్ధనుని పెద్దచెరుకూరు శాసనములోనే రాజమహేంద్రవరమా పేరున చెప్పబడినదిగదా! (విష్ణువర్ధన మహారాజః జయతి రాజమహేంద్రవరే స్థితః — చూ. భారతి 9/72 పు. 19). పైగా, నన్నయ రాజరాజును నిరవద్యపురీశ్వరునిగా స్పష్టముగా చెప్పలేదు. 'నిరవద్య నరేశ్వర', 'నిరవద్య యువతీ మదన', 'నిరవద్య రవిప్రభ'ల లోని నిరవద్య శబ్దము నిరవద్య పురమును స్పష్టముగా సూచించుటలేదు. నిరవద్య శబ్దము విశేషణమే కాని నిరవద్యపుర సూచకము కాదు. 'శ్రీ నిరవద్యుండు చిత్రజాత సముండు' అని పండరంగడు కందుకూరు శాసనమున పేర్కొనబడుట ఇట గమనింపదగినది.

ఆంధ్ర భారతమునకుగల ప్రాచీన తాళపత్ర ప్రతులలో కొన్నింట అవతారికలోని 'పాయకపాకశాసనికి' ఇత్యాది పద్యము మాత్రము కన్పించుటలేదుగాని మిగిలిన యవతారికా పద్యములన్నియు కన్పడుచున్నవిగదా! శతాబ్దాలుగా ఈ పద్యములు నన్నయ రచించినవిగనే కవిపండితులంగీకరించిరి. శ్రీ వెంకటేశ్వర్లుగారు అవి నన్నయ కృతముకాదని అభిప్రాయపడుట విచారించదగినది. అగష్టు 1983 'భారతి' లో శ్రీ వంతరాం రామకృష్ణారావుగారు చెప్పినట్లు ప్రాచీన సాహిత్య కర్తృత్వ విమర్శ విషయమున కొన్ని నియమము లేర్పరచుకొనుట ఆవశ్యకము. వారు చెప్పినట్లు 'కళంకాపాదకములగు రచనల విషయమునతప్ప గ్రంథస్థ ప్రమాణములను కాదనరాదు'.

శ్రీ సూర్యదేవర రవికుమార్

పాడి పశువులు - పంట పశువులు

నవంబరు 1983 భారతిలో శ్రీ సూర్యదేవర రవి కుమార్‌గారి వ్యాసం "మన పాడిపరిశ్రమ" చదివినాను. వారు చాలా వివరాలు తెల్పినారు.

నాటు ఆవులను విదేశీ ఆబోతుల వీర్యంతో సంకర పరచి ఎక్కువ పాలు ఇచ్చే సంకర జాతి ఆవులను ఉత్పత్తిచేయటం మన జాతీయ విధానంగా నిర్ణయించబడింది అని వారు తెలియజేసినారు. దీన్నిబట్టి పాల యుత్పత్తిమీదనే కాటిల్ బ్రీడింగు (యూజెనిక్సు) అంతా దృష్టి యుంచబడిందని తేలింది. ఇంకొక అంశం కూడా వుంది. అదేమంటే కృషియంతా ఆడ పశు అభివృద్ధి మీద కేంద్రీకృతమైయుంది అని. ఆబోతు విదేశీయం కదా! అంటే మగపశువుల యభివృద్ధి యగుట లేదు. కృత్రిమ గర్భోత్పత్తివలన పశుశాస్త్రజ్ఞుల దురదృష్టం మేర కొకవేళ మగ దూడలు పుట్టితే అవి అటు వీర్యానికి అర్హతలేక, ఇటు సాగుచేయడానికీ చేత గాక ఆకార పుష్టి నైవేద్యనష్టిగా తయారవుతాయి.

నాటు పశువులకు, విదేశీ పశువులకు చాలా భేదాలున్నాయి. వీటిని శ్రీ రవికుమార్‌గారే చక్కగ వివరించినారు. జన్యుశాస్త్రదృష్ట్యా మనదేశపు పశువులే మిన్న. అలనాపాలనాలేక కాలక్రమేణ పాలిపోయినాయి. మన గోవుల గురించిన వర్ణన మహాభారతంలో ఈలాగుండె "కుందశంఖ చంద్రహార హీర నీహార డిండీర పటీర ముక్తాహార హీర సంకాశములును, కాదంబ కాలేయ కాదంబినీ నీలజాల తమాలికా సన్నిభములు, ప్రౌఢ బంధూక పల్లవ సదృశములును. వికచకాంచనచంపక విస్ఫుటములును, నైనవర్ణములొప్ప నేత్రాభిరామభంగి నలరారు గోకదంబములు." ఎత్తయిన మూపురములు కల్గియుండు మనదేశపు ఎద్దుల ప్రత్యేకత. వీటిని "జెబు" లంటారు. మొహెంజొదారో త్రవ్వకాలలో చిక్కిన బిళ్ళలమీద కనపడే వృషభాలు "జెబు"లే. పెద్దగంగడోలు, మూపురములు, శృంగములు కల "జెబు" లతి సుందరములు, గభీరములు. ఒంగోలుజాతి ఎద్దులు ("తూరుపుసీమ కోడె"), పుంగనూరు జాతి ఎద్దులు ("బెల్లపుసీమకోడె") ల నడక నయనాభిరామం. "వృషభగతిరగడ" అనే తెలుగు ఛందస్సు వీటి నడకనుచూచి తయారయినట్టిదని నేననుకొంటాను. వీటిముందర పాశ్చాత్యజాతి వృషభాలు అందవికారంగా వుంటాయి. భారతదేశానికి సంబంధించిన దాన్నంతా ఈసడించే స్వభావంగల ప్రఖ్యాత మేధావి, రచయిత, "ఆంగ్లేయ మానసపుత్రు" డనదగిన నీరద చౌదరి సైతం భారతదేశీయ వృషభాల గాంభీర్యంముందు పాశ్చాత్య ఎద్దులు దిగదుడుపే అని తన "కాంటినెంట్ ఆఫ్ సిర్సి" అనే గ్రంథంలో ఒప్పుకొన్నాడు.

స్వదేశీ ఎద్దుల వైశిష్ట్యం, ప్రాముఖ్యం తెలుసుకొందాం. పాశ్చాత్యులకు గోజాతి యుపయోగమెల్లా పాలు, మాంసం ఇవ్వడానికే. వారు ఎద్దులను వేరే పనికి ఉపయోగింపరు.

ఎద్దులు కేవలం వీర్యప్రదానం చేసే పురుషజీవాలు. అవి యుడిగితే చంపి మాంసం చేసుకొంటారు. మనకో? ఎద్దులే సర్వస్వం. బరువుల గుంజుట, బండ్లులాగుట, సేద్యం చేయుట అన్నీ ఎద్దులే చేస్తాయి. రాయలసీమలోని రైతింట ఒకేనాడు, కొడుకు, ఆబోతుదూడ పుట్టితే ముందుగ దూడను ఫోటో తీయిస్తారు. అంతటి ఆప్యాయం! బెంగళూరులోవుండే ఇండియన్ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంటు డైరెక్టరు అయిన డా॥ యస్. ఎస్. రామస్వామిప్రకారం మనదేశంలో బొగ్గు, పెట్రోలియంల మూలకంగా వుత్పత్తిఅయ్యే శక్తికంటే మనఎద్దులవలన ఉత్పత్తిఅయ్యే శక్తి వెరసి ఎక్కువ. ప్రపంచానికీ, మన దేశానికీ దగ్గిరలోనే దాపురించబోతున్న శక్తి సంక్షోభం (ఎనర్జీ క్రైసిస్)కు ఎద్దులే శరణ్యం.

మన పశుశాస్త్రజ్ఞులు కేవలం ఎక్కువ పాలిచ్చే యావులను పెంపొందించడమేకాక భారవాహక, యాన సాధక, వ్యవసాయకృషి సమర్థకములైన వృషభ రాజములకూడా పెంపొందింపవలెను. పాడి పశువులనే కాక పంట పశువులనుగూడ వృద్ధిచేసుకొనుట యవసరమని హెచ్చరించుటకే ఇది వ్రాసినాను.

"త్రి"

లేఖ

కృతజ్ఞతలు ....

నా 'భారతి' అగష్టు వ్యాసం "భాష-సంస్కృతి, అప్పుడు-ఇప్పుడు" మీద, 'తిరు' - 'శ్రీ' అన్న పదాలను గురించి శ్రీ 'తి' గారి ఉత్తరానికి (నవంబరు 'భారతి') సర్వదా కృతజ్ఞుణ్ణి. 'తిరు' 'శ్రీ' యొక్క శబ్దానికి రూపాంతరమే అన్నారు. దీనిని తమిళుల సంకుచిత తత్వముగా భావించుట సమంజసము కాదన్నారు, నిజమే.

కాని ఒక్క విషయమే బాధాకరమైంది. ఈనాటి తమిళులు అలా భావిస్తున్నారా అని. ద్రావిడవాద ప్రభావంతో, అతి ధోరణులు ప్రబలటంతో వారిలో చాలా కాలం నుండీ వేర్పాటువాద ప్రభావం కనపడుతున్నది. 'శ్రీ' తద్భవంగానే 'తిరు' ను వారు స్వీకరించగలిగితే సంతోషమే.

ఈ విషయం వారికి పూర్తిగా అర్థమయితే వేరే పదం కోసం వెతుక్కుంటారేమో నన్న భయం కూడా నాకుంది సుమా!

'తి' గారికి ఇంకోకసారి నా కృతజ్ఞతలు.

కాకుమాను తారానాథ్

గ్రంథ విమర్శలు

ఒడియా సాహిత్య చరిత్ర

[రచయిత: డా॥పురిపండా అప్పలస్వామి. వెల : రు. 6-00. ప్రతులకు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణలు, హైదరాబాదు-4.]

ప్రస్తుతం కీర్తిశేషుడు శ్రీ అప్పలస్వామి జన్మనా ఉత్కళుడు. పెరగడం, చదవడం, వ్రాయడం – అంతా తెలుగునాటనే. నేను బాగా ఎరుగుదును. అలాటి ఇలాటి గ్రంథాలుకాక పేర్కొనదగిన గ్రంథాలు తెలుగులో చక్కగా వ్రాసిన రచయిత. అలాగే ఒరియా నుంచి తెలుగులోకి కొన్ని గ్రంథాలు తర్జుమా చేశాడు. ఖద్దరు వస్త్రాలు ధరించడమేకాక స్వదేశ వస్త్రగౌరవం కలిగించే ప్రచారం చేసిన స్వదేశాభిమాని. సారస్వత జీవితములో కూడా గిడుగు వారికి ఆత్మీయానుచరుడై 'కవితా సమితి' నాలుగు కాలాల పాటు నిలవడానికి సజీవ కృషి చేసిన సవ్యసాచి. చరమ దశలో మాత్రం కొంచెం దారితప్పి సంస్కృతాన్ని కంటగించినవాడు. ప్రకృత మనుసరామః-

'ఇరుగు పొరుగు సాహిత్యాలతో మన సంబంధ బాంధవ్యాలు పేర్కొనకపోతే తెలుగు సాహిత్య చరిత్ర పరిపూర్తి కాదు.'

'ఇది దేనికీ అనువాదం కాదు.'

'సమగ్రంకాదు. నిర్దుష్టమూ కాదు'-ఇవి రచయిత మాటలు. ముమ్మాటికీ నిజం. అప్పలస్వామి గర్విష్ఠి కాడు. 'సర్వజ్ఞుడను' అని తల ఎగరవెయ్యలేదు.

పదిహేనో శతాబ్దం నుంచి ఇరవైయో శతాబ్దంలో నేటి చిన్న కథ వరకు గల ఒరియా సాహిత్యములో వచ్చిన ప్రక్రియలను, ఆయా రచయితలను చక్కని తెలుగులో పాఠకుని ముందుంచి అకాడమీ వారి సంకల్పాన్ని సఫలం చేశాడు.

ఆ భాషకు గల అచ్చులను ఉచ్చరించే పద్ధతి కూడా చెప్పాడు. ఇంత విశ్వప్రయత్నం చేసి అప్పలస్వామి సంతరించిన యీ గ్రంథం సాహితీప్రియులందరూ చదివి విజ్ఞులు కావాలి. అకాడమీ వారు చేసిన మంచిపనులలో యీ గ్రంథ ప్రకటన బహుధా ప్రశంసనీయం.

సింహాసన ద్వాత్రింశిక

[కొరవి గోపరాజు ప్రణీతము. పరిష్కర్త : శ్రీ గడియారం రామకృష్ణశర్మ. వెల : రు. 10-00. ప్రతులకు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణలు, హైదరాబాదు-4.]

గోపరాజు కృతి ఇంతకాలానికి సమగ్రంగా చూడడమయింది. అచ్చుతప్పుల మాటకేమిగాని అకాడమీవారి ప్రయత్నం పాఠకులకు గొప్ప కానుకగా మాననీయ ఫలప్రదమయింది.

చాలాకాలం క్రితం సాహిత్య పరిషత్తు (కాకినాడ) వారు రెండు భాగాలుగా వేసినది లభించగా చదివాను. ప్రస్తుతం గడియారం వారి పరిష్కృతముగా అకాడమీవారు ముద్రించిన యీ కృతి తెలుగు సాహితీలక్ష్మికి అమూల్య రత్నాలంకృతిగా భాసిస్తుందని గట్టిగా చెప్తాను.

సింహాసన ద్వాత్రింశిక స్వరూప స్వభావములను ముక్తసరిగా మూడు మాటలలో చెప్పారు ఇరివెంటి కృష్ణమూర్తిగారు. ఆ మాటలు చదివితే కావ్యాన్ని చదవాలని బుద్ధిపుడుతుంది. తరువాతిది శ్రీ రామకృష్ణశర్మగారి పీఠిక. ఓపికగా దానిని చదివితే 'ఇక గ్రంథం చదవనక్కరలేదనిపిస్తుంది' వెంటనే చదవాలనే తహతహ కలుగుతుంది. శర్మగారి ఓర్పుకి నేర్పుకి ఎలాటి చదువరియైనా జోహారులర్పిస్తాడు.

గోపరాజు స్వతంత్రుడు. అలాగే అతని తెలుగు కూడా అంత సొంపుగా ఉంటుంది. ఒకొక్కచోట నాచనసోముడు కనిపిస్తాడు. వేరొకచోట తిక్కనమఖి దర్శనమిస్తాడు. పెద్దమాట లక్కరలేక చిన్నమాటలలో పెద్దభావాలు సూచించడములో గోపరాజు ఘటికుడు.

'మదనుని యేనమ్ములు నా
హృదయాగ్నిని భస్మమయ్యె నిది మొదలుగ నీ
పదునాలుగు లోకములును
బ్రదుకుంగదా వీనిచేతి బాధకు వెలియై'

ఇలాటి పద్యాలు ఎంత హృదయంగమములో చూడండి. సంస్కృతం ఉపయోగించిన చోట కూడా అంత పట్టుగానే కనిపిస్తాడు.

'సార దయామృత పతియగు
శారద కృపవడసి యతి విశారదుడగు నా
నారదుడు పమిత శారద
నీరదుడా విక్రమార్క నృపతిం జెప్పెన్'—

వెతకకుండా తీసిఇచ్చిన పద్యాలివి

ఈ పటిష్ఠమైన కృతికి మంచి ప్రచారం కలిగించే బరువు కూడా అకాడమీ పెద్దలు వహిస్తే వారి ప్రయత్నం ఫలిస్తుందని నా నమ్మకం.

విశిష్టాద్వైత సిద్ధాంత దర్పణము

[గ్రంధకర్త: శ్రీ కుంటిమద్ది శేషశర్మ. ప్రాప్తిస్థానం : గ్రంథకర్త పేర 2-228, 4వ అడ్డరోడ్డు, అనంతపురంకు వ్రాసేది. వెల : రూ. 6-00]

ఏకైక పదార్థాన్ని రెండుగా విభజించి శివుడనీ కేశవుడనీ పేర్లుపెట్టి ఏవో గొప్పదనాలు చెప్పుకుంటూ అటు కొందరూ ఇటు కొందరూ దండె మొయ్యడం 'ద్వైతం'—

శివుడే అను - కేశవుడే అను. దేవుడొక్కడే అనే నిర్ణయాన్ని ప్రపంచించడం 'అద్వైతం'—

శివుణ్ణి కాస్త ఒక మెట్టు క్రిందికి దించి కేశవునకు సర్వాధిపత్యం పట్టం కట్టడం 'విశిష్టాద్వైతం'—

మత ప్రచారకుల ధోరణి ఇదీ అని తెలిసిన పెద్దలంటారు. ఆ ధోరణికి ఆధారణం లాంటిది యీ 'సిద్ధాంత దర్పణం'....

'ఆలోడ్య సర్వశాస్త్రాణి విచార్యచ పునః పునః
ఇదమేకం సునిష్పన్నం ధ్యేయోనారాయణ స్సదా'
... న దైవం కేశవాత్పరమ్'—

సర్వశాస్త్రాలూ విమర్శించి తేల్చినది ఒక్కటే. నారాయణుడే ధ్యానింపదగిన దేవుడు. అతని కంటె పరదైవం లేడు—సర్వగుణగణ గరిష్ఠుడూ, వరిష్ఠుడూ నారాయణుడే-అనే వ్యాసోక్తిని ప్రమాణీకరిస్తూ శ్రీమన్నారాయణ దైవ ప్రాధాన్యాన్ని సప్రమాణంగా సిద్ధాంతీకరించి శ్రీ వేదాంతదేశికుల హక్కులను తెలుగులో సంతరించి శ్రీ శేషశర్మగారు విశిష్టాద్వైత విశిష్టతను జిజ్ఞాసువులకు సులభగ్రాహ్యం చేశారు. ఎల్లరూ అవశ్యం పఠనీయమైన విశిష్ట కృతి ఇది.

శ్రీ యామిజాల పద్మనాభస్వామి

రాఘవ పావనీయము

[కావూరి పూర్ణచంద్రరావు. వెల :- రు. 6-00 లు ప్రతులకు :- కావూరి పూర్ణచంద్రరావు, 18-4-51, రెండవ పైపు, కేదారేశ్వరపేట, విజయవాడ - 3.]

రాముని కథను గూర్చిన సంగ్రహ రామాయణ కావ్యాన్ని రాఘవ పావనీయంగా రచించారు పూర్ణచంద్రరావుగారు. మళ్ళీ రామాయణం ఎందుకని ప్రశ్నించిన వారికి విశ్వనాధ సత్యనారాయణ గారు కల్పవృక్ష అవతారికలో సమాధానమిచ్చారు. తిన్న అన్నమే తినటమెందుకో, చేసిన సంసారమే చేయటమెందుకో అందుకే నా రామాయణం అని వారి సమాధానం. ప్రాగ్విపశ్చిన్మతమున రసము వేయిరెట్లు గొప్పదని చెప్పటమేకాక కవి ప్రతిభయందే కావ్యగతమైన శతాంశము లుంటాయని వక్కాణించారు. పూర్ణచంద్రరావుగారు అదే ప్రశ్నకు సమాధానం ఈవిధంగా ఇస్తున్నారు.

"ఎందఱొ వ్రాసినట్టి కథ
యింకను వ్రాయగనేల యన్న వా
రందఱు వ్రాసిసి రెందులకో
అందులకే రచియించు చుంటి వే
రెందఱొ తిందురన్నమని
యెవ్వడు మాను స్వకీయ భోజనం
బందము రామచంద్ర కథ
అన్నము జీవునకన్న దోసమే!"

రామాయణ కథను వీరు అతి సంగ్రహంగా, ఔచిత్యవంతంగా, రసోచితంగా, పఠనానుకూలంగా కావ్యీకరించారు. వీరి కవితాశక్తిని గురించి శనగన నరసింహస్వామి గారి మెచ్చుకోలు కంటె వేరొక సమీక్ష అనవసరం.

"పద్య మొకండు హృద్యముగఁ
బల్కుటె కష్టము శిల్పచాతురీ
విద్య పొసంగ కబ్బమున
పీన గుణాఢ్యము జేసి భావుకా
స్వాద్యముగాగఁ జెప్పుట త
పస్సు: రసప్రచురోక్తి యుక్తితో
నాద్యుల మార్గ మందుకొని
నట్టి భవత్కృతి మెత్తు నెచ్చలీ!"

ఈ పద్యమే వారి కవిత్వానికి మెచ్చుకోలు.

నల్ల తపాలా కోర్

[సాహిణి వేంకట లక్ష్మీపతిరావు. వెల : రు. 12-00 లు ప్రతులకు : శ్రీ సాహిణి వేంకట లక్ష్మీపతిరావు, సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్, విశాఖపట్నం.]

ఇది ఆధునిక సమాజంపై పాత పద్ధతిలో రాసిన కవిత్వం బ్లాక్ మార్కెటీర్‌కి నల్ల తపాలాకోర్ సమానార్థక అనువాదం. ఈ కావ్యానికి ఎమ్. ఆర్. అప్పారావుగారు, పసల సూర్యచంద్రరావు గారు, నండూరి సుబ్బారావు గారు, పోచిరాజు శేషగిరిరావు గారు, వేగుంట కనక రామబ్రహ్మం గారు సోదాహరణంగా ముందు మాటలు రాశారు. పోచిరాజు శేషగిరిరావు గారు 'కేచిత్ కవీనాం నవా దృష్టిః' అనే గీర్వాణ సూక్తిని, దృష్ట పూర్వా అపి హ్యర్థాః కావ్యే రస పరిగ్రహాత్ సర్వే నవా ఇవా భాంతి మధుమాస ఇవద్రుమాః అనే ఆలంకారిక వాక్యాన్ని ముందు మాటలోకి తెచ్చి అన్వయించటం అప్రస్తుతం. ముందు మాట రాయమని అడిగినపుడు పొగడటమే ఆ రాత పరమార్థమైతే ఎవరూ అభ్యంతర పెట్టరు. సహజ కవి అన్నారు ఎమ్. ఆర్. అప్పారావుగారు, సహజ కవులు అసహజ కవులు అని ఉండరు కదా ! ఉంటే కవులే ఉంటారు. నిజమైన కవిత్వం ముందుమాటల్లో, వెనక మాటల్లో బతకదు. దాని శక్తితోనే అది బతుకుతుంది.

సమకాలీన సంఘంలోని లొసుగులను, వంచనను బహిర్గతం చెయ్యటానికి కవిగారీ పద్యాల్ని రాశారు. వస్తువిశ్లేషణ ఇక్కడ అనవసరం. వారి పాత పద్యానికి ఒక ఉదాహరణ-

"బ్రతుకుటకు కోటి రకముల
యతినీచపు మార్గములను అన్వేషణతో
పతనము చెందిన హీనుల
నతి దయతో మార్చిబ్రోవుమమ్మా ! జననీ"

ఇందులో ఇంకా సూక్తులు, హితవాక్యాలు మొదలైనవి చాలా ఉన్నాయి. సంకర సమాసాలు చెప్పనేఅక్కర్లేదు. వ్యావహారిక భాష పేరుతో దాని వికృతి కావలసినంత చోటుచేసుకుంది ఈ కావ్యంలో. ఇట్లాంటి పుస్తకాలు చదువుతున్నప్పుడు కవిత్వానికి కాలం చెల్లిపోయి పద్యమే కవిత్వ భ్రాంతిని కలిగిస్తోందా ? అనిపిస్తుంది.

స్వేచ్ఛా భారతి

[ఆచార్య తిరుమల. వెల : రు. 5-00. ప్రతులకు : 1) దేశీ బుక్ హౌస్; నారాయణగూడా, హైదరాబాద్-29. 2) మాధురీ పబ్లికేషన్స్; 1-1-385/21, "నాగార్జున" గాంధీనగర్, హైదరాబాద్-500 380.]

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంవారు ప్రసారం చేసిన సంగీత రూపకాన్ని తిరుమలగారు పుస్తకంగా అచ్చువేశారు. ఈ పుస్తకంలో స్వతంత్ర భారతం రూపకల్పన కావించబడింది. కర్షకులు, కార్మికులు, శ్రామికులు, మేధావులు అందరూ ఒకపైతేనే అభ్యుదయమని వీరు నమ్మారు.

"చీకటిని చీల్చే కిరణంలాంటి నాగలితో
ఆకలిని చీల్చే అమృతమూర్తి కర్షకుడు-
ఏదేశానికైనా వెన్నెముక"

అంటున్నారు నిజమే. స్వాతంత్ర్యానంతరం ఇన్ని సంవత్సరాల తరువాత కూడా శ్రమజీవి వెన్నెముక మీదే స్వార్థజీవుల సౌధాలకు పునాదులు లేస్తున్నాయి. తిరుమలగారి కన్నూ, కలం ఆ వైపుకు తిప్పితే కవిత్వం మరో రూపుదాలుస్తుంది.

గ్రహణం

[కొనకంచి లక్ష్మీనరసింహారావు. వెల : రు. 2-00. ప్రతులకు : కె. ఎల్. నరసింహారావు, ఇంటి నెం. 8-8-31, ఖైలాస్ట్రీట్, ఖమ్మం-507001 లేక సూర్యా పబ్లికేషన్స్, ఏలూరు రోడ్, విజయవాడ-520002.]

ఇది ఒక లాంగ్ ఫ్రీవర్స్ పోయెమ్. ఒకనాటి భావకవిత్వ వియోగ వేదనను ఈ యువకవి మరొక పద్ధతిలో స్వయంగా చెప్పాడు. "భగ్నహృదయుడైన ఒక వ్యక్తియొక్క ఉన్మత్త వేదనా తరంగం" ఈ కావ్యం.

"సూర్యకాంతుల ప్రవాహాల్లో
చంద్రరశ్మి ధారల్లో
వడగాడ్పుల్లో
శీతల పవనాల్లో
అల్లుకుపోయే నా ఆత్మగానం
యువలోకంలో ప్రతిధ్వనిస్తుంది
అజరామరంగా నిల్చిపోతుంది"

అనే విశ్వాసం ఈ కవికుంది. శుభం.

శిష్య ద్విశతి

[దూడం నాంపల్లి. వెల : రు. 3-00. ప్రతులకు : దూడం నాంపల్లి. బి. వో. యల్., పోస్టు రేపాక, వయా బెజ్జంకి, కరీంనగర్ జిల్లా-505528.]

203 పద్యాల శతకంలాంటి పుస్తకం ఇది. దీంట్లో మనిషికి సంబంధించిన నీతులు బోలెడున్నాయి. ఆ నీతులకోసం ఈపుస్తకాన్ని చదవవచ్చు. చౌడప్పశతకం, మరికొన్ని సెక్స్ పుస్తకాలు చదివి అట్లా తనకు కూడా రాయాలనిపించి ఈ పద్యాలురాసి వేరొకరి సలహాపై బూతుపద్యాలు తొలగించి ఈ పుస్తకంవేసినట్టుగా రచయిత చెప్పుకొన్నారు. వారి సూక్తి ఒకటి -

"ముందర మోమోటముకై
మందస్మిత మొలయబల్కి మరి ఆ వెన్కన్
మందాత్ము శీర్షఛేతను
కందరమున ద్రోతురు మదిగనరా! శిష్యా!"

పన్నగేశ శతకము

[కె. రామమూర్తి. వెల : రు. 5-00. ప్రతులకు : ప్రకృతి సేవాసదనం, గాండ్లవీధి, కొత్తపేట, చంద్రగిరి-517101.]

కులవ్యవస్థ, విగ్రహారాధన, మంత్రాలు, తంత్రాలు, మూఢనమ్మకాలు, అసమానతలు మొదలైన విషయాలమీద విప్లవ భావాలున్నాయని, దేవుని ఉనికిమీద సందేహం ఉందని, జన్మలు, ఆత్మలు లేవని, మతాలంటే ఆసక్తి లేదని జన్మాంతర వాదాన్ని, ఆత్మవాదాన్ని తీసేస్తే బౌద్ధమతం ఇష్టమని ఈయన చెప్పుకున్నారు. ఆయనే "నేను పద్నాలుగు సంవత్సరాలు వేంకటేశ్వర స్వామివారి సొత్తు తిన్నాను. ఆ స్వామి నా నోటికి అందించిన ప్రసాదాన్ని తొలగద్రోసుకొని రైల్వేలో చేరి అనేక ఆపదల పాలయ్యాను. అందువల్ల 12వ, 13వ పద్యములో శ్రీ స్వామిని స్మరించి కృతజ్ఞతను తెలుపుకొన్నాను" అన్నారు. పొంతన, కుదిరికలేని అభిప్రాయాలివి.

"చాకిరొకరిదయ్యె సౌఖ్య మింకొకరిది
పాటు పడసివాడు ఫలముగాంచు
కష్టజీవికెపుడు కలికాలమందున
ఎన్న సుఖములేదు పన్నగేశ."

ఇట్లాగే మిగతాపద్యాలు. దైవం, భక్తి, మానవుడు, సంఘధర్మం మొదలైన అంశాలపై సుదీర్ఘమైన వ్యాసం కూడా ఈ శతకానికి జతచేర్చారు.

శ్రీ వేంకటేశ్వర కర్ణామృతము

[కొండేపూడి సుబ్బారావు. వెల : రు. 3-00. ప్రతులకు : శ్రీ కొండేపూడి సుబ్బారావు, 47-10-5, ద్వారకానగరు, విశాఖపట్నం-16.]

వేంకటేశ్వర మకుటంతో రాసిన పద్యాలివి. ఇందులో వేంకటేశ్వరుని ఆవిర్భావం, దివ్యదర్శనం, ఆదివిష్ణుస్వరూపము, దశావతారములు, స్వామివారికి జరుగు వివిధ సేవలు, తిరుపతి యాత్రానందము, స్తోత్రపాఠము, ఆత్మార్పణము, ఫలశృతి అనే ఆశ్వాసాలున్నాయి. భక్తి యందనురక్తిగలవారు చదివి పుణ్యాన్ని, పురుషార్థాలను పొందవచ్చు. ఎంత రాసినా ఆయన అనంత మహిమ తరగదనే భక్తిపారవశ్యంలో రాసిన పద్యాలివి.

"ఇరవుగ నిన్ను గూర్చి యిటు
లెంత వచించిన నెంత వ్రాసినన్
తరుగదు నీయనంతమహి
తాద్భుత దివ్యచరిత్ర మింతయున్
ఎఱుగదు తృప్తి మా మన సొ
కింతయు నెన్ని యుగమ్ములేగినన్
మఱువగలేము నీ మధుర
మంజుల నామము వేంకటేశ్వరా!"

లాంటి సులువైన పద్యాలు భక్తులు పాడుకొని తన్మయస్థితిని పొందటానికి బాగుంటాయి.

శ్రీ భాస్కర స్తవము

[అరిపిరాల వేంకట సోమాచార్యులు. వెల : రు. 2.00 ప్రతులకు : శ్రీ ఎ. వి. సోమాచారి, రిటైర్డు ఇంజనీరు పి. డబ్ల్యు. డి., బాపూజీ నగర్, కొవ్వూరు-534350.]

ఈ పుస్తకంలో తల్లిదండ్రులను స్తుతించే పద్యాలతోపాటు సూర్యుని స్తుతించే పద్యాలు ఉన్నాయి కనుక దీనికి భాస్కర స్తవ అని పేరు పెట్టారు.

"నీ కరుణా ప్రభావ కమ
నీయ కరంబుల సంస్పృశించ నీ
రాకరముల్ వికస్వర స
మంచిత పద్మ సుమాలవాల ల
క్ష్మ్యకర సుందరాలయ స
మాహిత సంతస శోభితంబు కా
వా కనుదమ్మి నట్లు తగ
నవ్యత(గూర్పు(గదయ్య భాస్కరా!"

'ంటి పద్యాలు ఈ కవిగారు భక్తితో రాశారు.

౹రుణ కిరణాలు (ప్రత్యేక సంచిక)

[అరుణ భారతి, సాహితీ సాంస్కృతికసంస్థ. బనగాన ల్లి, కర్నూలుజిల్లా. సంపాదకులు: ఎన్. వేణుగోపాల్, స్. ఎమ్. ముస్తఫా, జి. వేంకటరెడ్డి. వెల : లేదు]

ఈ ప్రత్యేక సంచికలో వివిధ రచయితల వ్యాసాలు, థలు, కవితలు ఉన్నాయి. 24 అక్టోబరు 1976 న ఆరంభమైన ఈ సంస్థ ఇప్పటివరకూ దిగ్విజయంగా సాగుతున్నట్టు సంస్థవారు లియజేస్తున్నారు. సాహిత్యసభలు, సన్మానాలేకాక సాంఘికసేవా 'ర్యక్రమాలను చేపట్టటం ఈ సంస్థ ప్రత్యేకత.

— పుష్యమి

భారతరత్న' డా॥ యం. విశ్వేశ్వరయ్య

[రచన : హెచ్. వి. ఆర్. అత్రే. పుటలు : 135. ౹ల : 60 రూ॥లు. ప్రచురణ : మైసూర్ ఎకనమిక్ ౹వ్యూ, 69, సరస్వతి బిల్డింగ్, శ్రీ నరసింహరాజ రోడ్, ౹ంగుళూర్ - 560 002.]

వెల చాలా ఎక్కువయిన గ్రంథం. కాని మరుపు గాని 'కర్మయోగి' జీవితగాథ.

విశ్వేశ్వరయ్య పూర్వీకులు కర్నూలుజిల్లాలోని మోక్షగుండం వాస్తవ్యులు. మూడు శతాబ్దాల క్రితం మైసూరు వలస పోయారట.

సొంత ఖర్చుమీద 6 సార్లు విదేశీపర్యటన చేసిన మహామహుడు, 1898లోనే జపాన్‌ను చూసిన ఇంజనీరు, దేశంలో సిమెంటు పరిశ్రమ లేనపుడే సున్నంతో 1931లో కృష్ణరాజసాగరాన్ని నిర్మించిన మహావ్యక్తి, 1924లో భద్రావతిలో ఉక్కుకర్మాగారాన్ని నిర్మించటమే కాకుండా, లండన్ పత్రికల్లో తక్కువధరకు ఇనుము అమ్ముతామని ప్రకటింపచేసిన ధీశాలి, నిండు 100 సంవత్సరాలు దాటి బ్రతికిన పూర్ణపురుషుడు— శ్రీ విశ్వేశ్వరయ్య.

ఇలాంటి జీవితచరిత్రలు మన పాఠ్యగ్రంథాల్లో చోటు చేసుకోక పోవటం మన దౌర్భాగ్యం.

పరిపాలకుడుగా, ఇంజనీరుగా, సలహాదారుగా, పారిశ్రామికవేత్తగా విశ్వేశ్వరయ్య బహుముఖ ప్రతిభను చాటిచెప్పే గ్రంథమిది.

మహిళ, హాస్యతోరణము

1. మహిళ — పుటలు 164. వెల రు. 5-00 లు.

2. హాస్యతోరణము — పు 270. వెల రు.6-00 లు.

[ప్రచురణ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్-4.]

ఈ రెండూ అకాడమి ప్రచురణలు.

మొదటిది 1980లో బందరులో జరిగిన పదవ ప్రదేశ్ తెలుగు రచయిత్రుల మహాసభల సందర్భంగా ప్రచురించబడింది 'నేటి కవిత - మహిళలు' మీద 5 వ్యాసాలు, ఏవోవిధంగా సినిమాలమీద 7 వ్యాసాలు ఉన్నాయి (మొత్తం 18 వ్యాసాలలో). శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారు అధ్యక్షత వహించారు.

'నేటికథ - లోటుపాట్లు' వ్యాసంలో కె. వసుంధరాదేవి గారు తనలో వచ్చిన పరివర్తనను గురించి ప్రస్తావించారు. అలాగే "ఇది నిజం" అన్న చిన్న కథని ఉదాహరించి పురుషుల మనస్తత్వాన్ని బయటపెట్టారు.

ఒకగృహిణి తన ఇంటికి వచ్చిన అతిథి, భర్త లేకుండాచూచి 'ఐ లౌ యూ' అంతే ఇలా అంటుంది నింపాదిగా "మేము చాలా ప్రగతిని సాధించాం, సాంఘికంగా ఎంతో ముందంజ వేశాం అనుకునే మీ లాంటి చాలామంది మగవాళ్లకు - తమ ఇల్లాలు - ఆమె చేసే పనులకన్నా - ఎదుటివారి భార్య - ఆమె చేష్టలే బాగానచ్చుతాయి. అందుకే మావారు మీ భార్యంటే చాలా ఇష్టమన్నారు. మీరేమో 'ఐ లౌ యూ' అంటున్నారు. ఇది మీ తప్పుకాదు, మీరు నడుస్తున్న దారిది తప్పు, మీ ఊహలది తప్పు"....

''హాస్యతోరణము''లో 41 వ్యాసాలున్నాయి. ఎప్పటివో అయిన (1926) 'నీలగిరి' పత్రిక నుంచి 1980 నాటి పత్రికల దాకా ఎన్నిక చేయబడిన వ్యాసాలివి.

ప్రముఖులు పానుగంటివారు, మునిమాణిక్యం వారు మొదలైన వారెంతమందో ఇందులో మనకు కనపడతారు సుమా !

శ్రీ కాకుమాను తారానాథ్

శ్రీ గాయత్రీ కల్పవృక్షము

[ద్వితీయ భాగము. గ్రంథకర్త : శ్రీ కల్లూరి సూర్యనారాయణ, ఎం.ఎస్.సి. క్రౌన్ సైజు. 20+12+192 పేజీలు. వెల 15 రూ.లు. ప్రకాశకులు- సాంఖ్యాయన పబ్లికేషన్స్, రాజమండ్రి. ప్రాప్తిస్థానం- గ్రంథకర్త, సాంఖ్యాయన పబ్లికేషన్స్, హౌస్ నెం. 12-69, ప్రకాశం నగరు, రాజమండ్రి - 533 103.]

గాయత్రీ మంత్రాన్ని మించిన మంత్రం మరొకటి లేదని వైదిక సంప్రదాయజ్ఞులందరూ తెలుపుతున్నారు .... "అహరహః సంధ్యాముపాసీత" అని సంధ్యావందనం నిత్యం చేయదగినది. గాయత్రీ మంత్రం విడిచి సంధ్యావందనంలేదు. దానికి గాయత్రీ జపమే ప్రధానం. ఆ గాయత్రీ మంత్రాన్ని గురించిన విషయాలనన్నింటినీ గ్రంథకర్త కల్లూరి సూర్యనారాయణగారు ఇందులో వివరించారు.

గ్రంథకర్త సాంగోపాంగంగా ఈ మహా మంత్రాన్ని ఉపాస్తున్నవారు. దానిని గురించిన సమగ్ర విషయాలను అవగాహన చేసుకున్నవారు. తమకు తెలిసిన విషయాలనన్నింటినీ జిజ్ఞాసువులందరికీ అందచెయ్యడానికి "గాయత్రీ కల్పవృక్ష" రచనకు పూనుకుని ఇదివరకే ప్రథమ భాగాన్ని ప్రచురించి అభిజ్ఞుల ప్రశంసలను అందుకున్నారు. ఇప్పుడీ ద్వితీయ భాగాన్ని ప్రచురిస్తున్నారు. తృతీయ భాగాన్ని కూడా రచించి ప్రకటించాలని సంకల్పించినట్లు తెలుస్తున్నది. ఈ రీతిగా ఈ కల్పవృక్షం "గాయత్రీ సర్వస్వం" గా ఉండగలదని భావించవచ్చును.

ఇందులో గాయత్రీ జపానికి ప్రధానోపకరణమైన యజ్ఞోపవీత విషయం, సంధ్యావందన ప్రాముఖ్యం, సంధ్యాకాల నిర్ణయం, ఆచమనం, కేశవాది చతుర్వింశతి నామాల అర్థం, ప్రాతఃకాల, మాధ్యాహ్నిక సంధ్యాకాల తర్పణ విధి, గాయత్రీ ఆవాహనం అంగన్యాస, కరన్యాసాలు, ధ్యానం, గాయత్రీ ముద్రలు, సూర్యోపస్థానం, దిగ్దేవతల నమస్కారం, దేవర్షి పితృ వందనం, ఈశ్వర ధ్యానం, భగవన్నమస్కారం, సంధ్యావందన ప్రక్రియను బోధించే ప్రధాన శబ్దార్థాలు, సంధ్యావందనం వల్ల కలిగే ఆరోగ్యాది ఫలాలు, సంధ్యావందన మంత్రప్రయోగం, దాని అర్థం, ప్రాణాయామం, యమనియమాదులు, జపాన్ని గురించిన వివరాలు, గాయత్రీ మంత్రాన్ని ఉచ్చరించే విధానం- మొదలైన అనేక విషయాలు చెప్పబడిఉన్నవి. గాయత్రీ మంత్ర జపానికి ఉపనయనం అయితేగాని అర్హతలేదు కనుక, గ్రంథాదిని ఉపనయనం గురించి వివరంగా చెప్పబడింది.

గాయత్రీ విషయంతోపాటు సంధ్యావందనం గురించి- ప్రారంభం నుంచి చివరివరకూ అది యెలా జరపవలసినదీ ఎంతో వివరంగా- మంత్రాదుల అర్థాలతోపాటు ఇందులో ఉన్నందున సంధ్యావందనంచేసే అందరికీ అత్యంతోపకారకంగా ఉంటుంది. ప్రధానంగా ఆంగ్ల విద్యనే అభ్యసించి వైద్యారోగ్యశాఖలో ఉన్నతమైన ప్రభుత్వోద్యోగం నిర్వహిస్తూ, గాయత్రీ విషయంలో ప్రగాఢ కృషిచేసి, సక్రమంగా ఉపాసిస్తున్న రచయిత అభినందనీయులు.

మరొక ముఖ్య విషయం. గాయత్రీ ముద్రలు 24 ఉన్నాయని అందరికీ తెలుసు. "సుముఖం సంపుటం చైవ వితతం విస్తృతం తథా ..." అంటూ కొందరు చతుర్వింశతి ముద్రలనూ ఏకరువు పెడతారు. ఆ ముద్రల స్వరూపం తెలిసినవారు చాలా అరుదు. ఆ ముద్రలన్నీ సుస్పష్టంగా ఇందు రేఖా చిత్రాలలో ఈయబడినవి.

ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రకటించే సాధన గ్రంథమాలా వ్యవస్థాపకులు బులుసు సూర్యప్రకాశ శాస్త్రి గారు, సుప్రసిద్ధ

విద్వాంసులు శ్రీ భాష్యం అప్పలాచార్యులు గారు, శ్రీ ప్రజ్ఞానానంద స్వామి వారు, ఈ గ్రంథాన్ని ప్రశంసిస్తూ సదభిప్రాయాలను ఇచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానాలవారి ఆర్థిక సహాయంతో ఈ గ్రంథం ముద్రించబడినది. గాయత్రిని గురించిన కల్పవృక్షమే యిది అని చెప్పవచ్చును. రచన సరళ శైలిలో జరిగింది. సంధ్యావందనంపైనీ గాయత్రిపైన ఆసక్తికలవారందరూ తప్పక చదవవలసిన గ్రంథం ఇది.

"ఆంగీరస"

కూచిపూడి భాగవతులు

[గ్రంథకర్త : విద్వాన్ శ్రీ చింతలపాటి లక్ష్మీనరసింహశాస్త్రి, రిటైర్డ్ I గ్రేడ్ తెలుగు పండితులు. డెమ్మీ 12+362 పేజీలు. వెల 30 రూ. లు. ప్రతులకు : విద్వాన్ శ్రీ చింతలపాటి పూర్ణచంద్రరావు, గ్రేడ్ I తెలుగు పండితుడు, పరిషత్ హైస్కూలు, పెడసనగల్లు, మొవ్వతాలూకా, కృష్ణాజిల్లా.]

నేటి చలనచిత్రాలు, నాటకాలు, భరతనాట్య ప్రదర్శనలు జనసామాన్యాన్ని ఆకర్షిస్తున్నట్లే పూర్వం పగటివేషాలు, తోలుబొమ్మలాటలు, వీధి భాగవతాలు ఆకర్షించేవి. తెలుగునాట చాలా ప్రాంతాలవారు వీధి భాగవతాలను ప్రదర్శిస్తున్నా, కూచిపూడి గ్రామనివాసుల ప్రదర్శనాబుమాత్రం ఎంతో ప్రఖ్యాతి చెందాయి. దానికి శ్రీ సిద్ధేంద్రయోగి రూపకల్పనయే కారణం. ఆ ప్రదర్శనలు సంగీత, నాట్యశాస్త్ర సంప్రదాయాలను అనుసరించి, చిరతరాభ్యాసం మూలంగా ప్రతిష్ఠను సంపాదించాయి. ఆ గ్రామంలోని కొన్ని కుటుంబాలు కళారాధన దృష్టితో దీనికి అంకితమయాయి. కూచిపూడి భాగవతులమని చెప్పుకోవడమేకాని, అనుస్యూతంగా, ప్రదర్శనలు సాగిస్తూ, దానికి వారసులను తయారుచేసిన మహనీయులను గురించి చాలామందికి తెలియదు. కథా కాలక్షేపాలు చేస్తున్న హరిదాసులను గురించీ, రంగస్థల నటులను గురించీ, తదితర కళాకారులను గురించీ వ్రాయబడిన చరిత్రలు కొన్ని వచ్చాయి. కాని కూచిపూడి భాగవతుల చరిత్రను గురించిన గ్రంథం వెలువడినట్లులేదు. ఆ లోపాన్ని ఈ గ్రంథం తీరుస్తున్నదని చెప్పవలసి ఉన్నది.

రచయిత సంస్కృతాంధ్ర హిందీ భాషలలో విద్వాంసులు, గ్రంథ రచయితలు, ఉన్నత పాఠశాలల్లో అధ్యాపకులుగా ఉండి మంచి అనుభవం సంపాదించినవారు. ఈయనకు కూచిపూడి కళాభిజ్ఞులను గురించి తెలుసుకొనుటకు ప్రగాఢమైన ఆసక్తి కలిగింది. పెక్కు సంస్కృతాంధ్రాంగ్ల గ్రంథాలను పరికించి, స్థానికులవల్ల అనేక విషయాలను సంగ్రహించి ఆయన యీ బృహద్గ్రంధరచనకు పూనుకున్నారు. కూచిపూడిభాగవతుల ఛాయాచిత్రాలను, వంశవృక్షాలనూకూడా సంపాదించి ఈచరిత్రలోచేర్చారు.

ఈ గ్రంథాన్ని గురించి వ్రాస్తూ రచయిత "కూచిపూడి భాగవతులు-అను ఈ గ్రంథం శ్రీ సిద్ధేశ్వర కళాక్షేత్ర చరిత్ర, కూచిపూడి అగ్రహార చరిత్ర" అని అంటున్నారు. అందువల్ల ఇందులో అక్కడి నాట్యకళా తపస్వులచరిత్ర మాత్రమేకాకుండా, వారికి సంబంధించిన విషయాలన్నీ ఉన్నవని తెలుస్తున్నది.

ఇందులో మొదట కూచిపూడి అగ్రహార విశిష్టత, పగటి వేషాల భేదాలు, వాటి వృత్తాంతం, కూచిపూడివారి భాగవత వేషధారణ మంత్రశాస్త్ర ప్రావీణ్యం, కొన్ని సంఘటనలు, లలిత కళలు-దేవదాసీలు-నాయక రాజుల నాట్యకళాపోషణ, సిద్ధేశ్వర యోగి వృత్తాంతం, గోల్కొండ నవాబుల వృత్తాంతం, సిద్ధేశ్వర కళాకేంద్రం, కూచిపూడినాట్యం శాస్త్రీయమైనదని వివరణ-కూచిపూడి నాట్యపద్ధతియొక్క విశిష్టత, నాటి కూచిపూడి భాగవతులు-నేటివారు, జాతీయస్థాయిలో నృత్యోత్సవాలు వివరింపబడినవి. చివర భాగవతుల వంశ వృత్తాంతాలు తెలుపబడినవి.

ఈ గ్రంథాన్ని చూస్తే రచయిత లక్ష్మీనరసింహశాస్త్రిగారు దీని రచనకు ఎంత శ్రమపడినదీ తెలుస్తుంది. తీరికలేని ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తూ, ఇన్ని విషయాలను సంగ్రహించడం ఛాయాచిత్రాలను, వంశవృక్షాలను సంపాదించడం వీరి నిరవధిక కృషికి తార్కాణం.

సుప్రసిద్ధ విద్వద్విమర్శకులు డాక్టర్ ప్రసాదరాయ కులపతి గారు, విధానమండలి సభ్యులుగా ఉండిన గొట్టిపాటి బ్రహ్మయ్య గారు శ్రీ శాస్త్రిగారి కృషిని ప్రశంసించారు. తిరుమల తిరుపతి దేవస్థానాలవారి ఆర్థిక సహాయం దీని ముద్రణకు లభించినది. గ్రంథం చక్కగా తయారయింది.

కూచిపూడి నాట్యకళను గురించీ, కళావేత్తలను గురించీ తెలుసుకోవాలంటే ఈ గ్రంథాన్ని తప్పక చదవవలసి ఉంటుంది.

శ్రీ బులుసు వేంకట రమణయ్య

తూర్పు రేఖలు (కథా సంకలనం)

[రచయితలు : చక్కా సత్యనారాయణమూర్తి, యు. ఆశీర్వాదం, పి. వి. యన్. రాజు. ప్రచురణ : సమతా రచయితల సంఘం, అమలాపురం. వెల: ఎనిమిది రూపాయలు. పేజీలు:104.]

ఇవి పై చెప్పిన ముగ్గురి రచయితల కథా సంకలనం. మొదటి రచయితవి ఏడు, రెండో రచయితవి ఐదు, మూడో రచయితవి ఐదు, మొత్తం పదిహేడు కథలు.

మొదటి రచయిత కథల్లో 'బొమ్మా బొరుసు' కథ కాస్త చెప్పుకోతగ్గది. వెట్టి చాకిరి చేసే ఎంకన్న కొడుకు కిట్టయ్య పట్నం పారిపోయి ఒక 'ఫాదర్' దయవల్ల చదువుకుని జిల్లా కలెక్టరవుతాడు. తన తండ్రి ఎవరి దగ్గరయితే వెట్టిచాకిరీ చేసాడో, ఆ భూస్వామి కొడుకు పరిస్థితులు తారుమారయి, వెట్టిచాకిరీ చేస్తూ, దాని నుండి తనకి విముక్తి చెయ్యమని కోరటానికి వస్తాడు. మిగతావి చాలా చిన్నకథలు. విషయం, రచన చెప్పుకోతగ్గవికావు.

రెండో రచయిత రాసిన కథల్లో 'డెలివరీ' హాస్య రచన. అలాగే 'దేవుళ్ళ మహాసభ' 'తుఫాను రాత్రి' పూనకాల పేట-మంచి కథల్లా రాయటానికి చేసిన ప్రయత్నం.

మూడో రచయిత రాసిన కథల్లో 'లవ్ మేరేజి' కథ బాగుంది. 'అవశ్యతులు' కొనమెరుపువున్న చిన్న కథ.

ప్రతి కథా అచ్చులో చూసుకోవాలనే తపనకన్నా, తగినంత కృషిచేసి, మంచి కథలు రాసి ప్రచురిస్తే అది రచయితలకు, సంస్థకు మంచిది.

అనామకుడి డైరీ (కథల సంపుటి)

[రచయిత : కె. రాంమోహన రాజు. ప్రతులకు : సృజన, హన్మకొండ - 506 001. వెల : అయిదు రూపాయలు. పేజీలు : 96.]

ఇది ఏడు కథల సంపుటి.

నీతిగా బ్రతకటం కోసం ఆరాటపడే ఓ యువకుని స్వగతం 'అనామకుడి డైరీ'. మనిషికి మోరల్స్ ముఖ్యం అనుకుంటే పైకి రావటం కష్టం. తనలో తాను 'నేను నీతిపరుడ్ని అని సంతోషించే వాడు మూర్ఖుడు; అసమర్థుడు - అనుకునేవాళ్లు అన్నీ వదిలేసుకుని హాయిగా బ్రతుకుతున్నవాళ్ళే. ఈ ప్రపంచం అంతా నటనతో నిండివుంది. ఒకర్నొకరు వంచించుకోవటం నేటి జీవిత విధానం. ఈ ప్రపంచంలో బాధలుపడుతున్న వాళ్లు ఎందరో వున్నారు, వాను ఆ బాధను వ్యవస్థమీద ఆగ్రహంగా మార్చుకుని, పాత ప్రపంచాన్ని పెకలించి కొత్త ప్రపంచాన్ని స్థాపిద్దామని చూస్తున్నారు. వాళ్ళతో కలిసిపోవటమే తన కర్తవ్యం' అనుకుంటాడు.

గ్రామాల్లో ఎంత అస్తివున్నా, కూలీ సంఘాల్తో ప్రశాంతత వుండదు. కాబట్టి పట్నం చేరి ఎక్కువ లేబర్ అక్కర్లేని వ్యాపారాలు - అంటే సినిమాహాలో, బ్రాందీ షాపో, బట్టల దుకాణమో పెట్టాలి అని ఎంతో అనుభవంమీద తన మిత్రుడికి సలహాఇస్తాడు - ఇది 'కొత్త పురుగులు' కథలో.

హోటల్లో సర్వరుగా చేసే సోములుకి ఒంట్లోబాగోలేక పడుకుంటే, యజమాని అది పట్టించుకోకుండా నాలుగు తన్ని పని చేయించబోతాడు. సోములు ఎదురుతిరిగి యజమానిని కొడతాడు. తర్వాత అతనిమీద దొంగతనం, దొమ్మి, హత్యాప్రయత్నం. కేసులు బనాయిస్తారు - వర్క్ టు రూల్ కథలో.

లేడీ డాక్టరు నిర్లక్ష్యం తెలియజెప్పే కథ 'ఖూనీ - ఖూనీ' ఒకరి ఆకలి అరుపులు, ఆర్తనాదాలు మరొకరు పట్టించుకునే స్థితిలో లేరు. ఎవరి అవసరం వారిది - అని వివరించే కథ 'అవసరం'.

రామయ్య షావుకారు దగ్గర-నర్సయ్య, వెంకన్న-ఇద్దరన్నదమ్ములు అప్పు తీసుకుంటారు, వ్యవసాయం కోసం. నర్సయ్య అకస్మాత్తుగా మంచాన పడతాడు. మరణశయ్యమీద వున్న అతని వేలిముద్ర వేయించుకుంటాడు రామయ్య షావుకారు-తన అప్పు వసూలు క్రియగా. ఇందులో ఊరి పెద్దల చెయ్యి వుంటుంది. అదే క్షణాన వెంకన్న కూడా వాళ్ళు చెప్పినట్టే అదే కాగితంమీద సంతకం పెడతాడు. ఓ సంవత్సరంలో అప్పు తీర లేకపోతే, వారి ఆస్తి షావుకారుకు చెందేటట్టు ఆ కాగితంమీద వుంటుంది. వెంకన్న తన పొలంలో పండిన పప్పులూ, కాయగూరల రూపంలో షావుకారు బాకీ తీర్చాననుకుంటాడు. ఆస్తిని స్వాధీనపరుచుకునే సమయంలో గ్రామస్థులందరూ ఏకమై వెంకన్నకు అండగా నిలబడి, వూరిపెద్దలకు ఎదురుతిరిగి, దస్తావేజులు చించిపారేస్తారు. ఇది తీర్మానం కథ.

వైద్యం పేరుతో నాటువైద్యులు గ్రామాల్లో అమాయక ప్రజల్ని ఎట్లా మోసం చేస్తారో వివరించబడింది. గొల్లకథలో వైద్యుడి వలలో చిక్కుకుని వూళ్లో ఎవరూ తన సహాయానికి రాకపోయినా, బుచ్చయ్య కొనవూపిరితోవున్న తన భార్యను భుజాల మీద వేసుకుని వూరుదాటి వెళ్తాడు.

నేటి వ్యవస్థమీద ఎంతో అవగాహన వుంటేగానీ, ఇట్లాంటి రచనలుచేయటం సాధ్యంకాదు. ఇందుకు కథల్లోచేసిన వ్యాఖ్యానాలు రచయిత ప్రతిభకు నిదర్శనాలు. ఎక్కడా ఆగకుండా చదివించగలిగిన వచనం ఈ కథల్లోవుంది. మంచికథల సంపుటి ఇది.

వేకువ రేకలు (కథల సంపుటి)

[రచన : డి. సుజాతాదేవి. ప్రచురణ : స్పందన సాహితీ సమాఖ్య, 26 - 162, బుట్టాయిపేట, మచిలీపట్నం - 521001 వెల : ఎనిమిది రూపాయలు. పేజీలు: 120.]

ఇది పది కథల సంపుటి. కథలన్నీ ఎక్కువగా గ్రామీణ వాతావరణాన్ని చూపిస్తూ చెప్పినవి. పాత్రల సంభాషణకూడా వాటి ధోరణిలో రాయటం కొత్తవిషయం కాకపోయినా, అట్లారాసి గ్రామీణ వాతావరటాన్ని సహజంగా చెప్పటానికి ప్రయత్నించడం జరిగింది. కథలు రాయటం అంటే, మామూలు ప్రేమకథలు వూహించి రాసుకోవచ్చు. కానీ రచయిత్రి అట్లాకాక, ఎంతో పరిశీలనతో అవి రాయటం అభినందించతగ్గవిషయం.

కథల 'విషయం'లో కొంత వైవిధ్యం కనపరచినా కథనంలో మలుపులు, కొసమెరుపుయా లేక నిరాడంబరంగ వున్నాయనిపిస్తుంది.

పరో సావిత్రి కథ (యథార్థ గాథలు)

[రచన : వాసిరెడ్డి సీతాదేవి. ప్రచురణ : స్పందన సాహితీ సమాఖ్య, 26-162, బుట్టాయిపేట, మచిలీపట్నం - 521 001. వెల : పన్నెండు రూపాయలు. పేజీలు : 180.]

ఇరవై యొక్క యథార్థ గాథల సంపుటి యిది. ఒక్కొక్కటీ పది పేజీలకు మించనివి. ఒకటి అరా అలా మించినవి కూడా ఉన్నాయి.

ముఖచిత్రం చూడగానే ఇది నవల అన్న భ్రమ పాఠకుడికి కలుగుతుంది. లోపల పేజీలు తిరగేస్తేగానీ యథార్థ గాథల సంపుటి అని తెలుసుకోలేరు.

వాసిరెడ్డి సీతాదేవి రచయిత్రిగా ఒక ప్రత్యేకత సంపాదించుకున్నవారు. ఆమె రచనలు వాస్తవిక దృష్టితో వుంటాయన్న పేరు తెచ్చుకున్నారు.

మనుషుల్లో వివేకాన్ని తెప్పించటంకోసం కష్టపడి కథలు రాసేకన్నా, ఇలాంటి యథార్థగాథలు, పాఠక లోకానికి ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తాయనిపిస్తోంది—ఈ సంపుటి చదివాక.

ఈ సంపుటిలో యథార్థగాథలు నేరాలకు సంబంధించినవి. ఎక్కువగా స్త్రీ, పురుషుల మధ్య అక్రమ సంబంధాలు ఎట్లాంటి వైషమ్యాలకు, కక్షలకు దారితీస్తాయో తెలియజెపుతాయి. వాటిల్లో 'వింత అనుభవం', 'విచిత్ర సదనం' గాథలు మూఢ నమ్మకాలకు సంబంధించినవి. ఆ గాథల్లోని విషయం అభూతకల్పనని ఎవరూ నిరూపించకపోవటంచేత అవి వింత యధార్థంగానే మిగిలిపోతాయి. 'తీహారు జైల్లో హత్య' పోలీసువాళ్ళ అమానుష చర్యల్ని తెలియజేస్తుంది. 'మానవత్వం బ్రతికివుందా?' గాథలో, వ్యభిచార గృహాన్ని నడిపే ఒకామె తనింటికి మోసంతో తీసుకురాబడిన ఓ పిల్లను మళ్ళీ వాళ్ళ తల్లిదండ్రులకు ఒప్పజెపుతుంది. ఆమె అలా చేయటం అద్భుతమనిపిస్తుంది. ఆడవాళ్ళుకూడా ఎట్లాంటిపరిస్థితుల్లో నేరాలు చేస్తారో 'మంచికి వంచన', 'పాపం రజియా' గాథలు చెపుతాయి.

మామూలు కథల సంపుటికన్నా ఇట్లాంటి యథార్థ గాథల వల్ల ఎంతోమంది ఆరాటపడే 'సాంఘిక ప్రయోజనం' కలుగుతుంది.

— బాబు

గ్రంథ స్వీకారాలు

తమసోమా జ్యోతిర్గమయ : 'మాతృశ్రీ' జిల్లెళ్ళమూడి అమ్మకు శ్రీ రాచకొండ నరసింహామూర్తి గారు వినిపించి, విన్నవించుకొన్న ఖండకృతి. వెల : మూడురూపాయలు. ప్రతులకు : మాతృశ్రీ పబ్లికేషన్స్ ట్రస్ట్, బాపట్ల.

రుక్మిణీ కళ్యాణం: (పురాణము) రచన "దిట్టకవి". వెల : రు. 3/- లు. పోస్టేజి అదనం. నేటి కాలానికి తగినట్లు మానవులకు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించాలన్న సంకల్పానికి రూపకల్పనే ఈ పురాణకథ. ప్రతులకు : దిట్టకవి, ఎం. ఎ., వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయము, పిడుగురాళ్ళ-522 413 అన్న చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చును.

శ్రీనివాస శతకము : రచయిత : కొంగె సుధాకర రావు, బి. ఎ. తిరుమల తిరుపతి దేవస్థానముల వారి ఆర్థిక సహాయముతో వెలువడిన ఈ పుస్తకము వెల : రెండురూపాయలు. ప్రతులు కావలసినవారు కె. సుశీలా బాయి, 3/351, సదాశివ పేట, ఆదోని - 518 301 (కర్నూలుజిల్లా) అన్న చిరునామాకు వ్రాయవచ్చును.

నవత : అభ్యుదయ సాహితీవేదిక. సంవత్సర చందా పది రూపాయలు (సభ్యులకు మాత్రమే). ప్రచురణ : సింహపురి సాహితీ సమాఖ్య, 10-170, సంతపేట, నెల్లూరు-524 001.

ఎక్స్‌రే : ఆధునిక కవితావేదిక. ఎడిటర్ : కొల్లూరి సాలుచందా ఆరు రూపాయలు. ప్రతులకు : ఎక్స్‌రే కొల్లూరి హవుస్, అమలాపురం-533 202.

వెల్లువ : నూతన సాహితీ వేదిక. వెల : ఒక రూపాయి. ప్రతులు కావలసినవారు తోట మహదేవ్ 10-3-121, గచ్చుబావి, సిరిసిల్లా - 505 301 అన్న చిరునామాకు తెలుపుకోవచ్చును.

Printed & Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrik Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 61247.